ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
18-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 288, పేజీలు : 10+6 వెల : 6.50

ఇక ఎల్‌పిజి సిలిండర్లకు క్యూఆర్ కోడ్

కువైట్‌లో ఏడుగురికి సామూహిక మరణశిక్ష
5లో

# 'నవరత్న' సంక్షేమం నిరంతరం

## ● ఖర్చుకు వెనుకంజ వేసేది లేదు.. ● పట్టణాల్లో తక్కువ ధరకు ఇళ్లు ● మూడు కేటగిరీల్లో ప్లాట్ల కేటాయింపు ● రైతులకు తోడుగా ఆర్బీకేలు: సిఎం జగన్



**విజయవాడ.నవంబరు17, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు విషయంలో ఆర్థికంగా ఎంతటి వ్యయాన్ని చేయడానికైనా ప్రభుత్వం వెనకడుగు వేయదని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. నవరత్నాల పథకాల పరిధిలోని అన్ని సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సూచించారు. ప్రయోజనంకోసం అర్జీలు దాఖలు చేసుకున్న వారికి అర్హత ఉంటే నిర్దిష్ట వ్యవధిలో లబ్ధికలిగించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలోను రైతులకు అంతంత దగ్గరగా ఈ వ్యవస్థ ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబడ్డాయన్నారు.

ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు. రైతులందరికి శాశ్వతంగా ఆర్డీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ నిర్మాణాలు నిర్దిష్టవ్యవధిలో పూర్తయ్యే విధంగా ఒక ప్రణాళికను అనుసరించి చేపడుతున్నట్లు వివరించారు. రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు. సూచనలు ఇస్తునే ఆర్డీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు. విత్తనాల దగ్గరనుంచి పురుగు మందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు. నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనంగాని, ఎరువుగాని, పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి, వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు. ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయసహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు. ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు, సాగునుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ≫2

# అన్నీ తీరుస్తాం

## ఆందోళన వద్దు : ఉద్యోగులకు సూచించిన మంత్రి బొత్స

## ఉద్యోగులను రాజకీయాలకు వాడుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదు : సజ్జల

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వానికి ఉద్యోగులంటే క్రియాశీలక బాధ్యత ఉందని విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఉద్యోగుల సమస్యలన్నింటిని ప్రయత్నించే దిశలో ప్రభుత్వం ముందడుగులు వేస్తోందన్నారు. ఇదే సందర్భంలో వారి సమస్యలకన్నా రాష్ట్రంలోని కోట్ల మంది ప్రజల సమస్యలే ముఖ్యమన్నారు. సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతాంశాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారుగా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారుల సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఉద్యోగులకు జీతాల రూపంలో ప్రభుత్వం రూ.80వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. పీఆర్సీ వల్ల ఉద్యోగులకు నష్టం జరిగిందంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. ఉద్యోగుల సమస్యలు ఎప్పుడూ ఉంటాయన్నారు. వారికి తీరే కోరికలు ఉంటే మంచిదని వ్యాఖ్యానించారు. ఉద్యోగుల సమస్య లను ఆర్థికంశాలకు లోబడి పరిష్కరిస్తోం దన్నారు. 12వ పీఆర్సీ వేయమని కోరడం తప్పు లేదన్నారు. ఉద్యోగుల సమస్యలన్నింటిని సీఎం జగన్ సానుకూల రీతిలో తీసుకుంటారన్నారు. అయితే ప్రభుత్వాన్ని అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవడానికి, పరిష్కారం చేయడానికి అవకాశం ఇవ్వాలన్నారు. ఉద్యోగులు కొన్ని అంశాలపై కోర్డులకు వెళ్లటంవలన ప్రభుత్వానికి ≫2



రోడ్డు షోలో మాట్లాడుతున్న మాజీ సిఎం చంద్రబాబునాయుడు

# సంపద సృష్టించే పార్టీ 'తెలుగుదేశ'మే

## ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసింది నేనే..... కానీ అది కనుమరుగైంది

### 'బాదుడేబాదుడు' రోడ్ షో కార్యక్రమంలో మాజీ సిఎం చంద్రబాబు

**ఆదోనిలీగల్ / ఎమ్మిగనూర్ నవంబరు17, ప్రభాత వార్త ;** సంపదను సృష్టించేపార్టీ తెలుగుదేశం పార్టీయేనని, నాకు డబ్బు సంపాదించేమార్గం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంబాగాతెలుసునని టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. 'బాదుడేబాదుడు' కార్యక్రమంలో భాగంగా ఆదోని, ఎమ్మిగనూర్ రోడ్ షో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గురువారం పట్టణంలోని చేకూరి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సంప్రదించారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు కె.మీనాక్షినాయుడు, జయనాగేశ్వరరెడ్డి, తిక్కారెడ్డి, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు బాబు వెంట ఉన్నారన్నారు. స్థానిక పోలీస్ కంట్రోల్ రూం (వైజీఆర్ సర్కిల్)నందు భారీ జన సందోహం మధ్యలో చంద్రబాబునాయుడు ప్రసంగించారు. ఆదోనిలో భారీగా కర్నాటక మద్యం, ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లుతోందని విమర్శించారు. అధికార పార్టి నేతలు ఇంత అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఆదోని అన్ని విధాలుగా వెనకబడి ఉందని వైఎస్సార్సీ పాలనలో ప్రజలకు కష్టాలు అదికమయ్యాయన్నారు. డీజిల్, పెట్రోల్, నిత్యావసర ధరలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. అలాగే ఆస్తి పన్ను, నీటి పన్నులతో పాటు చెత్తపై కూడా పన్నులు విధించే ఇలాంటి చెత్త సిఎంతో ప్రజలు విసుగు చెందారన్నారు.

హైదరాబాద్‌లో ఐటీరంగాన్ని అభివృద్ధి చేసింది తానేనని, అలాంటి ఐటీరంగంలో ఎందరికో ఉపాధి లభించిందన్నారు. యువత ఉపాధి లేక కష్టాలు పడుతున్నారన్నారు. వైఎస్సార్సీ పాలన గుండాలు, రౌడీల పాలనగా మారిందని, ≫2

# జనసేనతో కలిసి పోటీ

## ◆ టిడిపితో పొత్తు ఉండదు.. ◆ జనసేన ఆ పార్టీతో కలవదు.. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ (జెఎస్పీ)తో కలిసే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని బిజెపి ఎపి అధ్యక్షుడు సోము వీర్రాజు స్పష్టం చేసారు. తెలుగుదేశం వారసత్వపు పార్టీ అని, టిడిపితో తాము కలిసి ముమ్ముందుకు వెళ్లే ప్రసక్తే లేదన్నారు. పవన్ తమతో ఉంటారని తమ పార్టీ అధిష్టానం తెల్చిచెప్పిందని వివరించారు. ఆ మేరకు మీడియాతో ఆయన మాట్లాడారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు, అభ్యంతరాలకు తావులేదని స్పష్టంచేసారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు గతనెల నుంచి విశాఖ కేంద్రంగా కొనసాగుతుంది. జోరున వాన కురుస్తున్నా ఆ నగరంలో గత నెల15 విశాఖ గర్జన జరిగింది. ఈ గర్జనపై ఆయా రాజకీయ పార్టీలు బిన్న భాష్యాలు చెప్పినా, అధికార పార్టీ కార్యక్రమం విజయవంతమైనట్లు సంతోషాన్ని వ్యక్తం చేసింది. అదే రోజు రాత్రి జనసేన కార్యకర్తలు విశాఖ విమానాశ్రయంకు వస్తున్న అధికారపార్టీనేతలు. మంత్రుల వాహనాలపై దాడులు చేసారు. మంత్రి రోజా స్వల్పంగా గాయపడ్డారు. వీరంతా గర్జనలో తమ నాయకునిపై వైకాంగ్రెస్ నాయకులు విమర్శలు చేసారు.

ఆ సందర్భంలో పోలీసులు జనసేనాని పవన్‌ను తమ అదుపులోకి తీసుకుని ఓహోటల్ తరలించారు. ఇది పెద్దవివాదంగా మారింది. అధికార పార్టీ నేతలపై జరిగిన దాడిలో జెఎస్పీ కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేసారు. న్యాయస్థానం జోక్యంతో ఈ కేసుల పరిధిలో నిందితులకు బెయిల్ మంజూరైంది. కొన్ని సెక్షన్లులో మార్పులు జరిగాయి. ఆ తరువాత జెఎస్పీ నేత జనవాణి కార్యక్రమాన్ని రద్దు చేసుకున్న పరిస్థితి. ఆయన విశాఖ నుంచి విజయవాడ వచ్చి నోవాటెల్‌లో బస చేసిన సందర్భంలో టిడిపి నేత చంద్రబాబు ఆయనను కలిసారు. ఉభయ నాయకులు రాజకీయ పొత్తులు ఎలా ఉన్నా, అధికార పార్టీపై కలిసి పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనలో ఏపీ రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది.

నిజానికి ఈ ప్రకటను ముందే విశాఖ పరిణామాలపై పవన్ బిజెపినేత సోము వీర్రాజు, విష్ణువర్దన్‌రెడ్డి, సత్యకుమార్‌లు తీవ్రంగానే స్పందించారు. వీర్రాజు పవన్‌ను నేరుగా కలిసి ఆయనను పరామర్శిం చారు. ఇది జరిగిన తరువాత కుడా మంగళగిరి జెఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో తన మిత్రపార్టీపై విమర్శలు చేసారు. మోడీ అంటే గౌరవం ఉందంటునే బిజెపి వ్యవహారంలో ఆలోచన చేస్తామన్నట్లు అన్యాపదేశంగా మాట్లాడారు. అయితే పవన్ విశాఖలో ఇటీవల ప్రధాని పర్యటనల్లో భాగంగా ఆయనను విశాఖలో కలిసి 20 నిమిషాలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పవన్ వ్యవహారసరళిపై ప్రధాని మోడీ పలు సూచనలు చేసినట్లు సమాచారం. తమ పార్టీ అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా అడుగులు వేస్తోందని మోడీ పవన్ సూటిగా ≫2



# తొలి ప్రైవేటు రాకెట్ నేడు ప్రయోగం

## 'షార్'లో అంతా సిద్ధం

**శ్రీహరికోట (తడ), నవంబరు 17 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు శుక్రవారం ఒక కీలక మలుపు. ఆరు దశాబ్దాల పరిశోధనా యజ్ఞంలో పూర్తిస్థాయిలో ప్రైవేటు వారు ఒక రాకెట్‌ను తయారు చేసి ప్రయోగిస్తున్నారు. ప్రపంచంలో మేటి ప్రైవేటు సంస్థలు స్పేస్‌ఎక్స్ తదితర అంతరిక్ష పరిశోధన దిగ్గజాల సరసన మన స్కై రూట్ చేరనుంది. ఎక్కడికక్కడ విద్యార్థులు అంతరిక్ష పరిశోధన పాఠాలు నేర్చుకొని రాకెట్ల తయారీకి ముందుకు రావడం తథ్యమని శాస్త్రవేత్తలే అంటున్నారు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి విక్రమ్-ఎస్ పేరుతో భారతీయ మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ≫2



# మంత్రి ఉషాశ్రీచరణ్‌కు నాన్‌బెయిలబుల్ వారంట్


**అనంతపురం, నవంబరు 17 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి ఉషాశ్రీ చరణ్‌పై కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ కోర్టు బుధవారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఇందులో భాగంగా వివరాల్లో వెళ్లే 2017లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ర్యాలీ నిర్వహించడంతోపాటు నియమావలి ఉల్లంఘన కింద బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్‌లో అప్పటి తహాశీల్దారు డివి సుబ్రహ్మణ్యంఫిర్యాదు చేయడంతో పోలీసులు సెక్షన్ 188 కింద కేసు నమోదు చేశారు. విచారణకు పదే పదే గైర్హాజరు కావడంతో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు తెలిసింది

# ● లిక్కర్ కుంభకోణం శరత్, బినయ్‌కి మరో 4 రోజులు కస్టడీ

## బుచ్చిబాబు, అరుళ్‌పిళ్లైనికూడా విచారణ జరుపుతాం: సిబిఐ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు17:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో శరత్ చంద్రారెడ్డి, వినయ్‌బాబులకు ఈడీ కస్టడీ గడువును మరో నాలుగు రోజులకు పొడిగిస్తూ సిబిఐ స్పెషల్‌కోర్టు తీర్పు ఇచ్చింది. శరత్ చంద్రారెడ్డి, బినయ్‌బాబు ఇన్వెస్టిగేషన్‌కి సహకరించట్లేదని, మరో వారం పాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ వాదనలు వినిపించింది. విచారణ సందర్భంగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని ఈడీ తరఫు లాయర్ వెల్లడించారు. బినయ్‌బాబు విచారణలో వెల్లడైన విషయాలు ఆధారంగా కొన్ని సోదాలు నిర్వహించి, కొన్ని డిజిటల్ ఆధారాలు సేకరించినట్లు ఈడీ కోర్టుకు తెలిపింది. సేకరించిన ఆధారాల ద్వారా తదుపరి విచారణ కోసం శరత్ చంద్రారెడ్డి, బినయ్‌బాబు కస్టడీకి పొడిగించాలని కోరింది. ఈడీ దర్యాప్తునకు శరత్ చంద్రారెడ్డి సహకరించడం లేదని కోర్టుకు ఈడీ తెలిపింది. అదే కేసులో బుచ్చిబాబు, అరుణ్ పిళ్లైలనుకూడా విచారించాల్సిన అవసరంఉందని పేర్కొంది. వీరి ద్వారా మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని కోర్టుకి విన్నవించింది. శుక్రవారంనాడు విచారణకు రావాలని వారికి సమన్లు ఇచ్చామని కోర్టుకు వివరించారు. బుచ్చిబాబు, అరుణ్ పిళ్లై ఇచ్చే స్టేట్మెంట్ ఆధారంగా కేసులో అనేక విషయాలు బయటు వచ్చే అవకాశం ఉందని, ఈ సమయంలో ఇద్దరికీ బెయిల్ ఇస్తే వారిని ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు.

శరత్ చంద్రారెడ్డి తరఫు లాయర్ వాదనలు వినిపిస్తూ,, 'కస్టడీలో ఎలాంటి విషయాలు ఈడీకి దొరకలేదు. కావాల్సిన సమాచారం మొత్తం ఈడీకి ఇప్పటికే శరత్ చంద్రారెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లోని శరత్ కార్యాలయంలో సోదాలు నిర్వహించినా ఏమీ దొరకలేదు. శరత్ చంద్రారెడ్డికి సంబంధించిన కంపెనీ ఉద్యోగులను కూడా ఈడీ అధికారులు వేధిస్తున్నారు. రెండు ≫2






గురువారం న్యూఢిల్లీలో జరిగిన సిఐఐ సమ్మిట్‌లో పాల్గొన్న కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తదితరులు

# జనసేనతో కలిసి పోటీ

≫ చెప్పారంటున్నారు.ఎవ్వరో ప్రోత్సహించారని సున్నిత పరిస్ధితులు రెచ్చగొట్టే రీతిలో నాయకుడే కార్యకర్తలను ప్రభావితం చేయడం మంచి కాదని ఆయన పవన్‌కు హితవు చెప్పారంటున్నారు.బిజెపి స్టాండ్ అనుగుణంగా ఏపీ బిజెపికి ఉంటుందని వ్యాఖ్యానించినట్లు జెఎస్పీ వర్గాలే చెబుతున్నాయి.నిజంగా జనంలో అసంతృప్తి ఉన్న అంశాలపైన దృష్టి కేంద్రీకరించాలని ప్రధాని సూచించినట్లు సమాచారం.ఆయా సందర్భంలో తనకు ఒక ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను కోరడాన్ని ప్రధాని కార్నర్ పాయింట్‌గా ప్రస్తావించారంటున్నారు.దీంతో ఈ సమావేశంలో బయటకు వచ్చిన పవన్ రాష్ట్రానికి మంచి జరుగుతుందని ఒక రకంగా వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.పవన్ ,మోడీ సమావేశంలో ఏమీ జరిగిందనే దానిపై సామాజిక మాధ్యమాల్లో పలు కథనాలు వచ్చాయి.అయితే ప్రధానితో కలయిక సందర్భంలో జరిగిన బేటీ తరువాత క్వశ్చన్ మార్కు కామెంట్ చేసిన పవన్ ట్వీటరు వేదికగా తన స్వరం మార్చారు.ప్రధానితో సహా బిజెపి అధిష్టానాన్ని పొగిడారు.రాష్ట్ర తాజా పరిణామాలపై భిన్నమైన వ్యాఖ్యలు చేసారు.జగన్న కాలనీలు, ప్రజల కన్నీళ్ళు కార్యక్రమం పేరిగి కాలనీలపై ఆయన సోషల్ ఆడిట్ చేసారు.దీనిపై విభిన్న కథనాలు వచ్చాయి.ఈ రాజకీయ పరిణామాల నడుమ గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మీడియాతో సంచలన వ్యాఖ్యలు చేసారు.ఎట్టి పరిస్థితుల్లో తమ పార్టీ జెఎస్పీతోనే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుందని తెలిపారు.ఇందులో మార్పు ఉండదన్నారు.తమకు ఈ విషయాన్ని అధిష్టానం స్పష్టం చేసిందన్నారు.ఎందుకు పవన్ తమతో ఉంటారనే అంశంపై తాను వేచిచూడాలన్నారు. టిడిపితో పోటీ ఉండదని,వంశపార్యపర పార్టీలను తమ పార్టీ పూర్తి వ్యతిరేకమని స్పష్టం చేసారు.2024తో జెఎస్పీతోనే తాము పోటీ చేస్తున్నామన్నారు.బిజెపితోనే జెఎస్పీ పొత్తు కచ్చితంగా ఉంటుందని భారతీయ జనతాపార్టీ ఎంపీ జెవీఎల్ నరసింహారావు కుడా మీడియాకు తెలిపారు.వచ్చే ఎన్నికల్లో జెఎస్పీతో పొత్తు ఉండదంటూ తెలిసిన తరువాత చంద్రబాబు వైరాగ్యంతో మాట్లాడుతున్నారు.

# నితిన్ గడ్కరీకి అస్వస్థత

న్యూఢిల్లీ, నవంబరు 17: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అస్వస్థతకు గురయ్యారు. ఉత్తర బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో నేషనల్ హైవేల శంకుస్థాపనకు హాజరైన సమయంలో స్టేజిపై ఆయన అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అధికారులు కార్యక్రమాన్ని ఆపేశారు. ఆయనను పక్కనున్న గ్రీన్ రూమ్‌లోకి విశ్రాంతి కోసం తీసుకెళ్లారు. అక్కడ ఆయనకు ప్రథమ చికిత్స చేసిన సెలైన్ ఎక్కించారు. ఆయనకు బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గినట్లు డాక్టర్లు తెలిపారు. ఆ తర్వాత గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేసి సిలిగిరి నుంచి సీనియర్ డాక్టర్ణఉ ఆగమేఘాలపై రప్పించారు. ఆయన ఆధ్వర్యంలో చికిత్స కొనసాగింది. అనంతరం డార్జిలింగ్ బిజెపి ఎంపి రాజు బిస్తా నితిన్ గడ్కరీని తన నివాసానికి తీసుకెళ్లారు. మటిగారలోని తన నివాసంలో గడ్కరీకి చికిత్స అందించేందుకు ఏర్పాట్లుచేశారు. వైద్య బృందం రాజు బిస్తా నివాసానికి చేరుకుంది. రూ.1,206 కోట్ల విలువైన మూడు నేషనల్ హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసేందుకు నితిన్ గడ్కరీ వెళ్లారు.

# సంక్షేమం నిరంతరం

≫ ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9.899 చోట్ల బల్క్‌మిల్క్‌కూలింగ్(బీఎంసీ) సెంటర్లును ఏర్పాటు చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. సెప్టెంబరు నెల్లో బీఎంసీలను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.పార్లమెంటరీ నియోజకవర్గ భూసేకరణలోగాని, ఇతరత్రా ఏ విషయంలోనైనా సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.అప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుందామన్నారు.ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు,.కొత్తగా నిర్మాణం అవుతున్న ఆస్పత్రులు,బోధనాస్పత్రుల నిర్వాహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.ఎవరైనా ఆస్పత్రులకు వెళ్లేటప్పుడు ఎలాంటి సదుపాయాలు, సౌకర్యాలు కోరుకుంటామో అవన్నీ కుడా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదవాడికి లభ్యం కావాలన్నారు.బేడ్‌షీట్ల దగ్గర నుంచి.శానిటేషన్ సహా అన్ని అంశాల్లోను ఉత్తమ ప్రమాణాలు పాటించాలన్నారు.పేషెంట్‌కు ఇచ్చిన గది,పడక దీంతో పాటు ఆస్పత్రి వాతావరణం,రోగులకు అందిస్తోన్న భోజనం ఈ మూడు అంశాల్లో మార్పులు కచ్చితంగా కనిపించాలని తెలిపారు. ఎక్కడా కుడా అపరిశుభ్రత అన్నది కన్పించకూడదన్నారు.ఇందుకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన విధానాలపై ఎస్‌ఓపీలను తయారు చేయాలని తెలిపారు.ఆస్పత్రిలో పరికరాలు పనిచేయట్లేదన్న మాట ఎక్కడా వినిపించకూడదన్నారు.ప్రతి ఆస్పత్రిని కుడా నిర్వహించే యంత్రాంగం సమర్ధవంతంగా ఉండాలని తెలిపారు.ఆస్పత్రుల నిర్వాహణలో అనుభవమున్న నిపుణులను ఇందులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఆస్పత్రిలో కార్యనిర్వాహణ, క్లినికల్ వ్యవహారాలు రెండింటిని వేర్వేరుగా చూడాలన్నారు.విలేజీ క్లినిక్‌ల దగ్గర నుంచి భోదనాస్పత్రులు వరకు ఈ విధానం అమలు కావాలన్నారు.దీనికి ఎస్ఓపీలను తయారు చేయాలని తెలిపారు. సామాజిక తనిఖీలసమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా పథకాలకు సంబంధించి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు.తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు.వాటిని వెంటనే పరిష్కరించి,మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు.అప్పటితో ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్లు అవుతుందన్నారు. దరఖాస్తుచేసిన 90రోజుల్లో ఇంటిపట్టా అందాలన్నారు.నిర్ణీత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు.దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నారు.ఈ విషయంలో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతో వ్యవహరించాలన్నారు. నవరత్నాలు పేదలకు ఇళ్ల కార్యక్రమంలో 15.5లక్షల ఇళ్లను నిర్మించే కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నా యన్నారు..తొలి విడుతలో 8692 ఇళ్ళను బోరు,విద్యుత్తు సౌకర్యం ఉండే విధంగా లక్ష్యానికి అనుగుణంగా నిర్మిస్తామన్నారు.పట్టణాల్లో తక్కువధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల కేటాయిస్తామన్నారు. ఇందుకోసం పట్టణాలు నగరాల్లో 100 నుంచి 150 ఎకరాల స్థలం సేకరించాలన్నారు.

# సూపర్ స్టార్ కృష్ణ పేరుతో మెమోరియల్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** సూపర్ స్టార్ కృష్ణ పేరు మీద హైదరాబాద్‌లో మెమోరియల్‌ను ఏర్పాటు చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. కృష్ణ జ్ఞాపకాలను ఎప్పటికీ పదిలంగా ఉండేలా కుటుంబ సభ్యులు అంతా ఈ నిర్ణయానికి వచ్చారు. అయితే దీన్ని హైదరాబాద్‌లో ఎక్కడ ఏర్పాటుచేయాలనే విషయంపైచర్చలు జరుగుతున్నాయి. పద్మాలయా స్టూడియోస్‌లోనా, లేక ఆయన సొంత ఫామ్‌హౌస్‌లోనా, మరెక్కడైనా అనేదానిపై తర్జన భర్జనలు చేస్తున్నారు. అయితే అందరికీ అందుబాటులో ఉండే చోట ప్రధానంగా పద్మాలయా స్టూడియోస్‌లో ఏర్పాటు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మెమోరియల్‌లో కృష్ణ కాంస్య విగ్రహంతో పాటు, ఆయన నటించిన 350 చిత్రాలకు సంబంధించిన వివరాలు,రీల్స్, ముఖ్యమైన ఫొటోలు, మెమోంటోలను ఇందులో ఉంచాలని ప్రాధమికంగా నిర్ణయించుకున్నారు. వీటితోపాటు, రాజకీయ రంగంలో రాణించిన కృష్ణ జ్ఞాపకాలు, ముఖ్య సంఘటనలు, వాటి తాలూకా చిత్రాలను కూడా ఈ మెమోరియల్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభిమానుల సందర్శనార్థం దీన్ని అందరికీ అందుబాటులోఉండేలా ప్లాన్‌చేస్తున్నారు. ఈ హాల్‌లో అభిమానులు ఎంత సేపు అయినా ఉండి వాటిని తిలకించే అవకాశం కల్పించాలని భావిస్తున్నారు.



గురువారం న్యూఢిల్లీలో రక్షణ కార్యదర్శి గిరిధర్ అరమనెతో భేటీ అయిన అమెరికా నౌకాదళ కార్యదర్శి కార్లోస్ డెల్‌టోరో

# అన్నీ తీరుస్తాం

≫ఇబ్బందేమీ లేదన్నారు.కోర్డు నిర్ణయం మేరకు ముందుకు వెళితే ఉద్యోగులకే సమస్య అని మంత్రి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి జగన్ దృష్టిలో ఉద్యోగులంతా సమానమునని ఏపీ ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ఈ సమావేశంలో భాగంగానే తెలిపారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఉద్యోగుల పట్ల అత్యంత ప్రేమాభిమానాలతో ఉంటారన్నారు.వారి సహకారంతోనే సంక్షేమాభి వృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించ గలుగుతున్నామనే గౌరవ భావంతోనే ఆయన ఉన్నారన్నారు.గత ప్రభుత్వాలు ఉద్యోగులను వాడు కోవాలనే ధోరణిని కనబరిచాయన్నారు.ఉద్యోగులకు రాజకీయాలు వద్దని సీఎం జగన్ స్పష్టంగా చెప్పారు. పథకాల అమలులో మంచి ఫలితాలు రావాలంటే ఉద్యోగుల పాత్ర ముఖ్యమన్నారు. ఉద్యోగులను రాజకీయా లకు వాడుకునే ఉద్దేశం తమకు లేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉద్యోగుల మరింత భాగస్వామ్యం కావాలన్నారు.

# 4 రోజులు కస్టడీ

≫రోజులు మాత్రమే ఈడీ కస్టడీని పొడిగించాలి' అని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న సీబీఐ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి 4 రోజుల కస్టడీ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు.తదుపరి విచారణను సోమవారం మధ్యాహ్నం 2 గంటలకి వాయిదా వేసింది. మరోవైపు లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన సమీర్ మహేంద్ర జ్యుడీషియల్ కస్టడీ గడువును కూడా పెంచారు. ఈనెల 26వరకు ఆయన కస్టడీని పెంచిన సిబిఐ స్పెషల్ కోర్ట్, శుక్రవారం,శనివారం జైలులో సమీర్ మహేంద్రుని విచారించేందుకు పోలీసులకు అనుమతి ఇచ్చింది. దీంతో తీహార్ జైలులో 2 రోజుల పాటు ఈడీ అధికారులు వీరిని ప్రశ్నించనున్నారు. కాగా, శుక్రవారంనాడు అరుణ్ పిళ్లై, బుచ్చిబాబును ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. ఈనెల 21న రాజ్‌కుమార్ విచారణకు హాజరవుతారని ఈడీ కోర్టుకు తెలిపింది,

## వారం - వర్జ్యం

**18-11-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
దశమి పూర్తి; పుబ్బ రా.08-10
వర్జ్యం తె.3-46 ల 05-27
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

# తెలంగాణ కొత్త సచివాలయం రెడీ!

## పనుల పురోగతిని పరిశీలించిన సిఎం కెసిఆర్

### 9 లక్షల చ.అ. విస్తీర్ణం, ఆరు అంతస్తుల్లో, అధునాతన సౌకర్యాలతో నిర్మాణం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,నవంబరు17:** నూతన సచివాలయ నిర్మాణ పురోగతిని టిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గురువారం సాయంత్రం పరిశీలించారు. సిఎం వెంట మంత్రులు, ఉన్నతాధికారులు ఉన్నారు. సచివాలయ ప్రాంగణంలో గంటన్నరపాటు ఉన్న కెసిఆర్ పనుల గురించి ఇంజనీర్లను,అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. పనులు దాదాపుగా పూర్తి కావొచ్చాయి. ఇంటీరియర్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దాదాపు 9లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 6 అంతస్తుల మేర భవనాన్ని నిర్మిస్తున్నారు. రాష్ట్ర అవసరాలకు పనికొచ్చే విధంగా పటిష్టంగా నిర్మాణం చేస్తున్నారు. చాంబర్లు, ఇంటీరియర్ డిజైన్,ఎలక్ట్రికల్,ప్లంబింగ్,కలరింగ్,ఫ్లోరింగ్,మార్బుల్స్ ,పోర్టికోల నిర్మాణం ఏకకాలంలో చేపడుతున్నారు. గ్రీన్ బిల్డింగ్ పద్ధతిలో సచివాలయానికి ఇప్పటికే డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ పేరు పెట్టారు. త్వరలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో సిఎం కెసిఆర్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. భవనం లోపల కలియ తిరిగిన సిఎం పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనుకున్న సమయానికి నిర్మాణంపూర్తయ్యేలా అధికారులు,ఇంజనీర్లకు సిఎం కెసిఆర్ పలు సూచనలు చేశారు. అనంతరం సచివాలయం నుంచి ముఖ్యమంత్రి అక్కడ నుంచి బయల్దేరి వెళ్లారు. తొలుత 6లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో సచివాలయ భవన సముదాయాన్ని నిర్మించాలని నిర్ణయించినా ప్రస్తుతం అది 8.60 లక్షల చదరపు అడుగులకు చేరింది. గ్రౌండ్ ఫ్లోర్ కాకుండా ఏడు అంతస్తులు నిర్మిస్తున్నారు. 2019 జూన్‌లో సచివాలయ నూతన భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపన చేశారు. నమూనాలు సిద్దమై తొలి స్లాబు వేసేందుకు 2021 జనవరి అయింది. కరోనా కారణంగా నాలుగు నెలల పాటు ఆశించిన స్థాయిలో పనులు జరగలేదు. ఆ తర్వాత నుంచి పనుల వేగాన్ని పెంచారు. అన్ని అంతస్తుల్లోనూ పనులు ఒకేసారి జరిగేలా రహదారులు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రణాళికను రూపొందించడంతో పాటు పనుల తీరుతెన్నులను రోజులవారీగా సమీక్షిస్తున్నారు. త్వరలో భవన ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో అందజేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు బాధ్యతలు అధికం. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మిథునం:** వివాదాలు సమసిపోతాయి. వ్యవసాయ భూమి కొనుగోలు సూచన.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**సింహం:** ఆలోచనలు ఫలిస్తాయి. శత్రువులు మిత్రులవుతారు. గృహ యోగం.

**కన్య:** ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**తుల:** ఎదురు చూస్తున్న శుభ సమాచారం తెలుస్తుంది. ఉద్యోగులకు స్థాన చలనం.

**వృశ్చికం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**ధనుస్సు:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి వ్యాపారస్తులకు సామాన్యం.

**మకరం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందలే కపోవచ్చు. ప్రముఖులతో పరిచయం.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**మీనం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సంపద సృష్టించే పార్టీ'తెలుగుదేశ'మే

≫విశాఖపట్నంలో మెడల మీద కత్తులు పెట్టి ఆస్తులు రాయించుకుంటున్నారన్నారు. పోలీసుల అండతో నా మీద ఎన్నో కేసులు పెట్టారని, భయపడే ప్రసక్తే లేదన్నారు. నా మీద కోపంతో అన్నా క్యాంటీన్‌లను మూసివేసి పేదల కడుపు కొట్టారన్నారు. చేయి అడ్డం పెట్టి సూర్యకాంతిని ఎవ్వరూ ఆపలేరని, నేను చదివింది తిరుపతి యూనివర్సిటీలో ఎంఏ ఎంఫిల్ చదివానని, వైస్ జగన్ ఎక్కడ చదవారో ఎవ్వరికీ తెలియదన్నారు. ఎన్నికలుఎప్పుడొచ్చినా తెలుగు తమ్ముళ్లు సిద్ధంగా ఉండాలన్నారు. అదేవిధంగా ఎమ్మిగనూర్ శివసర్కిల్ నుండి తేరు బజారు వరకు బాబు రోడ్ షో కొనసాగింది. వైఎస్సార్సీ పాలనలో చేనేత వర్గాలు కుదేలయ్యాయన్నారు. స్థానికంగా ఇసుక దొరకడంలేదని హైదరాబాదు,బెంగళూర్ నగరాలకు పెద్ద ఎత్తున ఇసుక తరలిపోతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కోట్ల సుజాతమ్మ, నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి గుడిసె క్రిష్టమ్మ, సీనియర్ నాయకులు దేవేంద్రప్ప, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మదిరె భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఫకృద్దీన్, సాదీరావూఫ్, రామస్వామి, రామచంద్రా, బుద్ధారెడ్డి, కె.భూపాల్‌చౌదరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ప్రయోగం

≫ ఈ రాకెట్ ప్రయోగం చిన్నది అయినప్పటికీ మన స్పేస్ టెక్నాలజీకి పెద్ద మలుపు. భూమికి 120 కిలోమీటర్ల ఎత్తులో ఈ రాకెట్ మూడు పేలోడ్లను ప్రవేశపెట్టనుంది. వాతావరణ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి ఈ పేలోడ్లు విక్రమ్-1, విక్రమ్-2, విక్రమ్-3 పేరుతో తయారు చేశారు.

**గతంలో శాటిలైట్లు, ఇప్పుడు రాకెట్లు**

అంతరిక్ష పరిశోధనలో ప్రైవేటు సహకారం ఇస్రోకు ఎప్పటి నుంచో ఉంది. కొన్ని ప్రైవేటు సంస్థల శాటిలైట్లను మన శ్రీహరికోట నుంచి ఇస్రో రాకెట్ల ద్వారా ప్రయోగించి ఉన్నారు. రాకెట్ల తయారీలోనూ, కొన్ని విడిభాగాలు రూపొందించడానికి ప్రైవేటు సంస్థల సహకారం తీసుకుంటున్నారు. అయితే ఒక రాకెట్‌ను మొత్తం ప్రైవేటు వారే తయారు చేసి వారే వాణిజ్య లాభాల కోసం ప్రయోగించడం ఇదే తొలిసారి. మన శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి ఈ ప్రయోగం జరగనుంది. భారత ప్రభుత్వం రెండేళ్ల క్రితమే ప్రైవేటు వారికి ద్వారాలు తెరిచింది. రాకెట్ల నిర్మాణం ఈ కారణంగా వేగం పుంజుకుంటుందని అటు భారత ప్రభుత్వ పెద్దలు, ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు కూడా నమ్ముతున్నారు.

**మరిన్ని ప్రైవేటు సంస్థలు సిద్ధం**

భారత ప్రధాని నరేంద్రమోదీ ఆహ్వానం మేరకు రాకెట్ల తయారీలో ప్రైవేటు సెక్టార్లు భాగం పంచుకోవడంతో శుక్రవారం నాటి ప్రయోగం విజయం సాధిస్తే మరిన్ని ప్రైవేటు సంస్థలు తమ తమ రాకెట్లను తయారు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే హైదరాబాద్‌కు చెందిన స్కై రూట్ అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరుతో విక్రమ్-ఎస్‌ను త్వరితగతిన రూపొందించి శుక్రవారం ప్రయోగిస్తున్నారు. చెన్నైకి చెందిన మరో ప్రైవేటు సంస్థ రాకెట్ నిర్మాణాన్ని దాదాపు పూర్తి చేసింది. అది కూడా షార్ నుంచి అతి త్వరలో నింగికి ఎగరనుంది. భారత శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు సరికొత్త పరిశోధనలకు ఉపయోగించిన పీఎస్ఎల్వీ రాకెట్ల తయారీలను కూడా ప్రైవేటు సంస్థలకు అప్పగించింది. కనీసం ఐదు ప్రైవేటు పీఎస్ఎల్వీలు షార్ నుంచి ప్రయోగించనున్నారు. శుక్రవారం స్కై రూట్ వారి విక్రమ్-ఎస్ రాకెట్‌ను ప్రయోగిస్తున్న నేపథ్యంలో శ్రీహరికోటలో సందడి నెలకొంది. ఇన్‌స్పేస్ చైర్మన్ పవన్‌గోయింక స్కై రూట్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ ఈ సంస్థ యజమానులైన యువకులను స్వయంగా అభినందించారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖమంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ ఆధ్వర్యంలో ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.17కోట్లు
మరణాలు-66.20 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 626
మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 39
మృతులు -0

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:17/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 635929
2nd Prize Rs.7000/- 73219
3rd Prize Rs.3500/-
30512 38582 41324 47346 54611
57078 62929 75720 84142 86592
4th Prize Rs.200/-
1163 1454 3240 5541 5618 6795 8268
8348 8434 9401
5th Prize Rs.100/-
0700 1434 2875 4469 5383 5616 5710
7744 8999 9142
6th Prize Rs.50/-
0365 1441 3285 5535 6854 8114 8923
0497 1539 3872 5582 6899 8223 8958
0504 1761 3938 5594 6929 8261 8993
0592 1829 3989 5722 7103 8284 9106
0627 1830 4032 5732 7121 8331 9114
1007 1850 4186 5750 7219 8354 9333
1009 1971 4314 5805 7262 8404 9353
1155 1979 4693 5806 7398 8463 9461
1182 2489 4700 5941 7493 8600 9911
1233 2506 4726 6145 7575 8606 9991
1283 2564 5056 6469 7831 8618
1305 2582 5120 6538 7853 8649
1341 2797 5122 6550 7877 8656
1388 3003 5142 6563 7957 8665
1406 3136 5402 6831 8054 8900

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 563285
2nd Prize Rs.7000/- 65488
3rd Prize Rs.3500/-
02587 05592 15570 30283 33488
50750 53731 55246 65620 73129
4th Prize Rs.200/-
0230 0918 1025 2258 2910 3572 3683
4709 9596 9866
5th Prize Rs.100/-
1413 1511 1712 2134 5848 6362 7360
7814 9346 9582
6th Prize Rs.50/-
0216 1240 3352 4704 6392 7869 9372
0227 1322 3440 4872 6444 7903 9428
0292 1355 3490 4922 6514 8249 9440
0317 1506 3498 4999 6651 8465 9451
0347 1772 3587 5195 6660 8516 9689
0376 1805 3641 5251 6737 8662 9731
0412 2076 3911 5370 6773 8779 9754
0635 2172 3999 5419 6820 8823 9778
0771 2520 4028 5557 6963 8838 9888
0784 2613 4127 5635 7083 8977 9912
0964 2761 4396 5989 7142 8990
1120 2896 4494 5998 7318 9200
1121 2909 4543 6012 7821 9206
1209 3034 4586 6289 7832 9280
1234 3321 4605 6294 7866 9338

## ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:17/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 438592
2nd Prize Rs.7000/- 48837
3rd Prize Rs.3500/-
02525 03106 13453 40366 58052
61434 78390 79887 92242 96694
4th Prize Rs.200/-
2643 3380 3773 4869 5252 5570 5802
6512 6984 8477
5th Prize Rs.100/-
0560 2646 3242 3592 4393 4660 4803
5518 5605 6589
6th Prize Rs.50/-
0129 1536 3065 4568 5720 7004 8407
0357 1574 3068 4651 5842 7022 8936
0745 1757 3307 4747 5959 7114 9135
0753 1854 3350 4797 5969 7299 9141
0832 1914 3358 4976 5978 7363 9236
0992 2019 3458 4977 6009 7572 9310
1038 2073 3589 5002 6149 7575 9485
1087 2258 3629 5020 6265 7736 9552
1105 2276 3843 5060 6440 7743 9935
1175 2386 3910 5161 6516 7774 9977
1177 2526 4037 5243 6558 7856
1222 2812 4168 5412 6569 7984
1225 2895 4355 5502 6627 8061
1369 3011 4432 5589 6880 8083
1394 3033 4511 5712 6950 8349

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 369137
2nd Prize Rs.7000/- 69873
3rd Prize Rs.3500/-
18168 19164 20177 32002 47051
53159 64320 70678 75155 91113
4th Prize Rs.200/-
0216 1319 1398 3802 4429 4578 4634
6609 8220 9854
5th Prize Rs.100/-
0465 2366 3143 4417 5414 6758 7000
8346 8540 9876
6th Prize Rs.50/-
0039 0952 2037 3251 4557 6770 9032
0088 0979 2079 3287 4559 6844 9092
0242 1033 2150 3314 4689 6993 9182
0341 1039 2271 3496 4897 7004 9352
0350 1051 2382 3509 4955 7052 9539
0357 1190 2388 3531 5269 7235 9561
0395 1409 2497 3539 5417 7322 9677
0541 1431 2513 3584 5584 7395 9764
0658 1494 2868 3719 5776 7705 9767
0669 1495 2911 3753 5837 7747 9940
0686 1631 2980 3777 5961 7916
0696 1825 2982 4269 6135 8153
0713 1923 3011 4442 6233 8236
0814 1969 3167 4512 6474 8474
0838 2019 3173 4540 6757 8626

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:17/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 296871
2nd Prize Rs.7000/- 51111
3rd Prize Rs.3500/-
02985 03950 04925 13890 45556
50298 51523 65901 69893 90715
4th Prize Rs.200/-
0431 0600 2479 2493 2938 4100 5261
5337 7537 7660
5th Prize Rs.100/-
2785 2974 3001 3384 3999 4231 5731
7176 7571 8310
6th Prize Rs.50/-
0065 1554 3133 4332 6021 7710 9226
0210 1660 3146 4337 6252 7914 9275
0236 2008 3479 4576 6486 7925 9294
0438 2172 3532 4767 6561 8015 9316
0491 2319 3572 4792 6819 8078 9344
0512 2380 3800 4805 6883 8136 9434
0702 2627 3822 4907 7054 8190 9724
0841 2674 3831 4918 7146 8227 9741
0880 2795 3856 4952 7155 8503 9772
1040 2850 3902 5511 7334 8778 9862
1046 2891 3964 5516 7346 8951
1097 2909 4158 5569 7421 8962
1196 2975 4202 5603 7486 8995
1283 3017 4223 5696 7551 9019
1378 3031 4305 5867 7697 9196

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 107438
2nd Prize Rs.7000/- 96926
3rd Prize Rs.3500/-
10355 21083 25171 29757 38237
60881 63349 63742 84659 91582
4th Prize Rs.200/-
0476 0821 1475 1485 1754 1955 3484
5423 6467 7204
5th Prize Rs.100/-
0512 2344 3431 3670 4681 6731 6852
7366 8479 8617
6th Prize Rs.50/-
0002 1390 3723 5413 6489 8403 9402
0259 1442 3741 5433 6529 8506 9433
0378 1576 3769 5441 6951 8585 9491
0526 2140 3803 5448 7112 8749 9618
0595 2182 3807 5569 7134 8848 9624
0629 2464 3878 5576 7203 8880 9703
0801 2484 4167 5582 7360 8930 9723
0805 2516 4337 5710 7365 8978 9762
0916 2743 4447 5891 7474 9122 9833
0919 3163 4471 5924 7684 9165 9999
1142 3170 4511 6127 7767 9206
1262 3214 4588 6170 7813 9211
1277 3250 4638 6173 7954 9255
1318 3591 5155 6204 7965 9270
1372 3689 5241 6281 8195 9351

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:17/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 156213
2nd Prize Rs.7000/- 71470
3rd Prize Rs.3500/-
00815 02741 26599 36379 55475
76486 80510 91758 97860 98607
4th Prize Rs.200/-
0626 1158 1282 2323 2622 4678 5012
7933 8070 8644
5th Prize Rs.100/-
0825 1202 1730 2943 3096 3176 3696
5717 7106 9200
6th Prize Rs.50/-
0050 1021 2752 4072 5830 7530 9060
0070 1323 3121 4109 5845 7855 9302
0112 1325 3213 4119 5858 7887 9389
0117 1438 3224 4154 5899 7903 9511
0184 1522 3237 4220 5942 8057 9605
0228 1682 3290 4279 5967 8155 9622
0375 1954 3330 4642 6099 8164 9629
0386 2016 3629 4664 6328 8286 9632
0411 2125 3681 4722 6398 8337 9682
0507 2337 3695 4767 6622 8476 9925
0516 2400 3703 4768 6683 8519
0610 2459 3773 4817 6927 8525
0708 2641 3801 5512 7033 8961
0785 2682 3831 5598 7325 8973
0819 2714 3905 5762 7346 9043

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 598321
2nd Prize Rs.7000/- 90938
3rd Prize Rs.3500/-
14404 18995 21655 41887 49114
58693 60376 74883 88580 93369
4th Prize Rs.200/-
0173 0802 2126 3730 3969 4266 4812
7441 7608 9303
5th Prize Rs.100/-
0131 0698 0800 2792 2980 3479 3518
3856 6961 8614
6th Prize Rs.50/-
0022 1909 3412 4800 6022 7988 8963
0512 2140 3596 4802 6064 7998 8968
0547 2344 3638 4816 6130 8049 9065
0553 2376 3642 4845 6223 8153 9169
0577 2604 3723 4865 6235 8241 9220
0644 2617 3861 4951 6259 8268 9234
0767 2765 3881 5077 6577 8276 9280
0776 2825 4387 5108 6716 8326 9314
1109 2851 4570 5112 6772 8353 9666
1117 3015 4577 5139 6855 8484 9852
1191 3041 4599 5207 6859 8687
1324 3084 4630 5288 7363 8719
1464 3291 4677 5605 7383 8770
1555 3323 4738 5652 7458 8805
1611 3370 4767 5845 7666 8817

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:17/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 823820
2nd Prize Rs.7000/- 37460
3rd Prize Rs.3500/-
08197 30008 42883 51564 54086
58460 72004 75616 93316 94665
4th Prize Rs.200/-
0142 0472 0999 1550 1581 3591 4458
6052 8566 8596
5th Prize Rs.100/-
0034 0570 0973 1018 1940 3946 5745
5793 5848 6208
6th Prize Rs.50/-
0137 1173 2761 3821 5334 7005 8763
0151 1468 2899 3905 5744 7103 8890
0160 1499 2909 3924 5854 7210 9134
0239 1627 2914 3935 5992 7249 9225
0272 1738 3103 4112 6028 7424 9298
0373 1814 3119 4264 6206 7431 9393
0392 1893 3173 4267 6227 7617 9486
0450 2098 3239 4352 6301 7886 9497
0470 2101 3412 4448 6320 7964 9831
0686 2191 3503 4656 6349 8039 9972
0848 2311 3555 4725 6415 8510
0850 2429 3564 5096 6752 8515
1026 2499 3587 5128 6838 8625
1035 2558 3667 5221 6916 8677
1129 2624 3679 5282 6938 8729

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 843476
2nd Prize Rs.7000/- 64297
3rd Prize Rs.3500/-
00229 11881 30700 47636 54399
70573 72367 79878 82374 92149
4th Prize Rs.200/-
0012 0562 4085 4547 5668 6063 6261
6855 7587 7591
5th Prize Rs.100/-
1933 2373 2986 3121 4441 5959 8248
9625 9813 9971
6th Prize Rs.50/-
0161 0977 2100 4148 5590 7099 8311
0227 1073 2105 4192 5670 7223 8332
0369 1267 2106 4299 5750 7430 8396
0460 1438 2130 4325 6202 7474 8868
0472 1492 2182 4397 6219 7523 9266
0501 1508 2493 4448 6252 7666 9279
0554 1648 2710 4562 6347 7728 9363
0616 1654 2714 4689 6359 7739 9471
0666 1784 3261 5087 6462 7742 9511
0694 1812 3730 5203 6464 7794 9566
0725 1885 3770 5303 6573 7826
0730 2047 3791 5319 6645 7878
0744 2067 3869 5362 6712 7889
0871 2075 4022 5370 6831 7942
0905 2099 4109 5569 6878 8197

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:17/11/22

SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 564730
2nd Prize Rs.7000/- 86237
3rd Prize Rs.3500/-
18579 28952 29325 31130 42601
53611 64114 75313 86710 97644
4th Prize Rs.200/-
1087 1182 1673 1936 1950 2691 4143
5867 7414 7543
5th Prize Rs.100/-
0137 0324 1460 1794 2328 3489 7183
7420 8143 9503
6th Prize Rs.50/-
0090 1397 2524 3499 5702 6985 9161
0207 1413 2592 3527 5757 7023 9186
0222 1441 2610 3592 5766 7127 9336
0353 1559 2664 3603 5829 7198 9393
0418 1561 2790 3620 6011 7211 9422
0433 1618 2884 3914 6017 7314 9528
0606 1620 2897 3934 6048 7318 9588
0612 1686 2953 4138 6099 7523 9658
0762 1715 2999 4357 6146 7547 9664
0829 1738 3002 4750 6270 7625 9995
0935 1901 3053 4876 6448 7928
1154 2007 3230 5097 6505 8518
1157 2086 3279 5102 6800 8804
1174 2110 3342 5275 6803 8972
1375 2371 3384 5677 6852 9037

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 139873
2nd Prize Rs.7000/- 52202
3rd Prize Rs.3500/-
17480 28197 28908 39106 41262
52792 63469 74938 85610 96631
4th Prize Rs.200/-
0184 0983 3043 4948 5612 5943 8034
8294 8392 9272
5th Prize Rs.100/-
1272 2374 3825 4600 4664 6406 6687
6765 8592 8705
6th Prize Rs.50/-
0068 0939 2625 4831 5865 7155 8890
0164 1072 2720 4835 6044 7267 9112
0177 1208 2886 4840 6132 7335 9117
0239 1231 3159 4856 6284 7395 9607
0278 1590 3239 4881 6336 7464 9735
0281 1705 3587 5132 6411 7503 9798
0403 1781 3876 5165 6416 7663 9800
0410 1898 4002 5175 6527 7740 9859
0494 1925 4296 5195 6545 7755 9920
0531 1969 4366 5318 6789 7802 9927
0677 2045 4540 5470 6854 7901
0697 2051 4556 5479 6874 8121
0710 2140 4617 5492 7036 8190
0810 2196 4742 5523 7089 8304
0824 2298 4808 5712 7152 8809

# స్వర్ణమ్మ హారతులకు సన్నాహాలు



## ఏర్పాట్లను పరిశీలించిన ధర్మకర్తల మండలి చైర్మెన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,నవంబరు 17 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో ఈ నెల 22న చేపట్టనున్న 'స్వర్ణమ్మ హారతుల'ఏర్పాట్లను గురువారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో కలసి నదిలో పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో 'స్వర్ణమ్మ హారతులను' నూతనంగా 2019లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి శ్రీకారం చుట్టారు. ఇదోనూతన సంప్రదాయంగా కార్తీక మాసంలో నదిలో నిండుగా నీరు ప్రవహిస్తుంది కాబట్టి హారతుల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అయితే తరువాత రెండేళ్ళ పాటు 'కరోనా కారణంగా' ఏకాంతంగా నిర్వహించటం జరిగింది. ఈ ఏడాది పరిస్థితులు అనుకూలించటంతో ప్రతి ష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి అధికారులు, అర్చకులు, వేదపండితులతో సమీక్షిం చారు. పలుమార్లు ధర్మకర్తల మండలి చైర్మెన్‌కు పలు సూచనలు ఇచ్చారు. జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమాలు జనరంజకంగా భక్తి భావంతో నిండి ఉండాలని సూచించారు.

**నదిలో పరిశీలనలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయం కార్తీక మాసంలో నిర్వ హించే 'కార్తీక స్వర్ణమ్మ హారుతుల ఏర్పాట్ల'ను గురువారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో కలసి పరిశీ లించారు. ఎంఎల్‌ఏ సూచన మేరకు ఏర్పాట్లను పరిశీలించారు.

జలవినాయక ఆలయం నుంచి నదిలోకి దిగువకు వెళ్లు మార్గంలో ఒక వేళ వర్షం వచ్చినా ఇబ్బంది లేకకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెల 22న మాస శివరాత్రి పర్వదినాన స్వర్ణమ్మ హారతులు నిర్వ హించాలని వేదపండితులు, అర్చకులు నిర్ణయిం చారు. ఈ సందర్భంగా నదిలో ఎలాంటి అపరి శుభ్రత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. హారతులు నిర్వహించటానికి ఇబ్బంది లేకుండా 80కి 80 ప్రత్యేక షెడ్డు నిర్మించాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు. ఈ కార్యక్రమాలకు అత్యధికంగా మహిళలు హాజరౌతారు కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ రోజు మహిళలు నదిలో దీపాలు వెలిగించుటకు ప్రయత్నిస్తారు కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయటానికి ఆలయా ధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఇక భద్రత దృష్ట్యా ముందుజాగ్రత్తగా నదిలో బారికాడ్లు నిర్మించాలని సూచించారు. కాగా అంజూరు తారక శ్రీనివాసులు మీడియాతో మాట్లా డుతూ ఈ ప్రాంతంలో 500 సంవత్సరాలకు పూర్వం ఈ నదీహారతుల కార్యక్రమాలు జరిగేవని కానీ వాటిని విస్మరించారని వివరించారు. శాసన సభ్యుడు వాటిని పునర్దురించారని వివరించారు. సంప్రదాయాలు, సంస్కృతికి ప్రాధాన్యత ఇస్తున్నా మని వివరించారు.

ఈ పరిశీలనల్లో డిఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ కిషోర్, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



వివాహిత స్త్రీల హక్కుల పోరాటంలో అనుసరించాల్సిన అంశాలపై ప్రచురితమైన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్

## వైవాహిక జీవితంలో కష్టాల్లో ఉన్న మహిళలు ఆత్మస్థైర్యంతో

# సమస్యలను పరిష్కరించుకోవాలి: గవర్నర్

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వైవాహిక జీవితంలో కష్టాల్లో ఉన్న మహిళలు ఆత్మస్థైర్యంతో తమ సమస్యల పరిష్కారానికి కచ్చితమైన, స్థిరమైన మార్గాన్ని ఎన్నుకోవాలని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానిం చారు. వివాహితులు తమ హక్కులను నిలబెటు ట్టుకోవడానికి సమయస్ఫూర్తిగా వ్యవహరించాలన్నారు. రాజ్‌భవన్‌లో సుప్రసిద్ధ సామాజికవేత్తలు, స్వాతంత్ర్య సమరయోధుడు రావూరి అర్జున రావు, రావూరి మనోరమలు మార్పు ట్రస్టు ద్వారా ప్రచురించిన "వివాహిత స్త్రీల హక్కులు, హక్కుల కోసం పోరాడుతున్న సందర్భంలో చేయవలసినవి, చేయకూడనివి" అనే హ్యాండ్‌బుక్‌ను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆవిష్కరించారు. విద్య, పోషకాహారం, మహిళా సాధికారత వంటి ఇతర కార్యక్రమాల్లో పనిచేయడానికి అవసరమైన సూచనలను ఈ పుస్తకంలో పొందుపరిచారు. తమ వైవాహిక జీవితంలో ఏవైనా సమస్యలు ఎదురైన ప్పుడు వారి హక్కుల గురించి తెలియజేయటానికి, వారు ఏమీ చేయాలి, ఏమీ చేయకూడదనే తెలియ జేసేందుకు ట్రస్ట్ హ్యాండ్ బుక్‌ను విడుదల చేయడం మంచి పరిణామన్నారు.

గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌సి సిసోడియా మార్పు డైరెక్టర్ సూయజ్, మహిళా కమిషన్ మాజీ డైరెక్టర్ అనుపమ దార్ల, హైకోర్టు న్యాయవాది ఆర్.సాధిక్, మిషాగోరా తదితరులు ఈ కార్యక్రమంలో



## తిరుమలలో భారీగా రద్దీ

**తిరుమల, నవంబరు 17 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం సమీపిస్తుండటంతో కలియుగవైకుంఠం తిరుమలలో గురువారం ఉదయానికే భక్తులు భారీగా తరలివచ్చారు. గత రెండురోజులుగా సాధారణంగా ఉన్న భక్తులు గురువారం ఉదయానికి అనూహ్యంగా పెరిగారు. మధ్యాహ్నానికి కొండపై వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్- 2లో 26 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. పెరిగిన భక్తుల రద్దీతో స్వామివారి సాధారణ సర్వదర్శనానికి 30గంటలు సమయం పడుతోంది. సమయ నిర్ధేశిత సర్వ దర్శనం టోకెన్లు, 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ ఆన్‌లైన్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సుమారు ఆరు గంటల సమయం పడుతోంది. సాయంత్రానికి సర్వ దర్శనంలో 52వేలమంది భక్తులు మహాలఘులో ఇష్టదైవాన్ని దర్శనం చేసుకున్నారు. ఆలయం లోపలకు వెళ్లే భక్తుల సంఖ్యకు తగ్గట్లు స్వామివారి దర్శనానంతరం అంతేసంఖ్యలో భక్తులు వెలుపలకు చేరుకుంటున్నారు. ఈ రద్దీ ఆదివారం వరకు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని సమాచారం.

# శత్రువులను ఎదుర్కొనే ధైర్యం ఇవ్వాలని కోరుకున్నా



## పుట్టినరోజున మంత్రి రోజా సంచలనవ్యాఖ్యలు

**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** తన కుమార్తె అన్షుమాలిక చదువుల్లో రాణిస్తోందని, చిన్నవయస్సులోనే సామాజిక సేవలపట్ల ఆకర్షితురాలై ఓ స్వచ్ఛందసంస్థకు సహాయసహకారాలందిస్తోందని నగరి ఎమ్మెల్యే, రాష్ట్రపర్యాటకశాఖ మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. తన కుమార్తె బాగా చదువుకుని సైంటిస్ట్‌కావాలనే ఆలోచన ఉందని, ఇప్పటివరకైతే తను సినిమాల్లోకి వచ్చే ఆలోచన లేదని తేల్చేశారు. ఒకవేళ తను సినిమాల్లోకి వస్తే మాత్రం ఓ తల్లిగా ప్రోత్సహించి ఆశీర్వదిస్తానని, అండగా నిలబడతానని స్పష్టం చేశారు. తనకుమార్తె, కుమారుడు సినిమాల్లోకి రావాలంటే తల్లిగా, నటిగా సంతోషిస్తానని అన్నారు. తనకు శత్రువులను ఎదుర్కొనేధైర్యం, శక్తిని ఇవ్వమని శ్రీవేంకటేశ్వర స్వామిని మొక్కుకున్నానన్నారు. తనకు ఆరోగ్యం ప్రసాదించమని స్వామివారిని కోరినట్లు తెలిపారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో రాజకీయంగా ఉన్నతమైన స్థానానికిచేరానని ఆనందం వ్యక్తంచేశారు. కార్తీకమాసంలో శ్రీవారిని దర్శించుకున్నానని, ఆ దివ్యమంగళస్వరూపాన్ని ఎన్నిసార్లు చూసినా సంతోషంగా ఉంటుందన్నారు. తన కెరీర్‌లో అన్నమయ్య చిత్రంలో నటించడం గొప్ప అనుభూతి కలిగించిందని అన్నారు. స్వామివారిని చూడగానే మనంకూడా దేవుని కుటుంబసభ్యులుగా అనుభూతి కలుగుతుందని రోజాఅన్నారు. మంత్రిహోదాలో తొలిసారిగా ఆర్‌కె రోజా తన పుట్టినరోజును గురువారం ఉదయం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం జబర్దస్త్ టీం సభ్యులు వర్షినీ, సింగర్ మంగ్లీతో కలసి ఆమె తిరుమలకు చేరుకున్నారు. ఉదయం ఉదయం విఐపి బ్రేక్ దర్శనసమయంలో ఆమె శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో మంత్రి రోజాను వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. ఆలయ అధికారులు శేషవస్త్రంతో, స్వామివారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు బహుకరించారు. కుటుంబసభ్యులతో కూడా మంత్రి రోజా వెంకన్నను దర్శించుకున్నారు. అంతకుముందు తన పుట్టినరోజు సందర్భంగా తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులందుకున్నారు.

# వైద్యశాఖ మంత్రికి కృతజ్ఞతలు



ఆరోగ్యశాఖ మంత్రితో ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు

**విజయవాడ, నవంబరు 17, ప్రభాతవార్త :** గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు డి మంజులాదేవి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని'ని మినిష్టర్ చాంబర్‌లో కలిసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత కొద్ది కాలంగా పిహెచ్‌సి'లలో స్టాఫ్ నర్స్‌లు పడుతున్నటువంటి ఇబ్బందులు, రాష్ట్రంలో అని ప్రభుత్వ ఆసుపత్రులలో కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులను క్రమబద్దీకరించాలని, గత 12 సంవత్సరాల రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ లేనందున నర్సులను రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ క్రింద తీసుకోవాలని ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని మరియు ప్రభుత్వ అధికారులకు వివరించి వినతి పత్రాలు ఇవ్వడంతో వారు సానుకూలంగా స్పందించి 527 స్టాఫ్ నర్సు పోస్టులను వెంటనే భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారని, అందుకు వారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు.

జీవో నెం.143లో గతంలో రాష్ట్రంలో ప్రతి పిహెచ్‌సి'లలో ముగ్గురు స్టాఫ్‌నర్స్‌లతో పనివత్తిడి పెరుగుతోందని, 24 గంటల డ్యూటీలో ఇబ్బంది కరంగా ఉంటోందని, ఏ ఒక్కరు సెలవు పెట్టినా ఇద్దరితో ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నందున 4గురు లేక 5గురు సిబ్బందిని నియమించాలని కోరగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కోరినందుకు మా గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా మని తెలిపారు.

# ఉద్యోగుల సంక్షేమంతో పాటు రాష్ట్ర ప్రజల అభివృద్ధి ముఖ్యమే: సజ్జల



బాధ్యతలు స్వీకరిస్తున్న ఉద్యోగుల సంక్షేమం సలహాదారు చంద్రశేఖర్‌రెడ్డి

**సచివాలయం, నవంబరు 17, ప్రభాతవార్త:** ఉద్యోగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని దీంతో పాటు రాష్ట్ర ప్రజల అభివృద్ధికి పెద్ద పీట వేయాల్సిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం సచివాలయంలోని ఐదో బ్లాకులో ఉద్యోగుల సంక్షేమం సలహాదారుగా ఎం చంద్రశేఖర్‌రెడ్డి ఛాంబర్‌ను ప్రారంభించిన సందర్భంగా పై విధంగా తెలిపారు.

ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య వారధిలాగా ఉంటూ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యతను గుర్తు చేసుకో వాలన్నారు. ఉద్యోగుల డిమాండ్‌కు సంబంధించి అర్థిక వనరులు, ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో కొన్ని ఇబ్బందులు తొలగించలేకపోయామని తెలిపారు. సాధ్యమైనంత మేర ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

**ఉద్యోగుల సహకారంతోనే పథకాలు అమలు: మంత్రి బొత్స**

ఉద్యోగుల సహకారంతో క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని వారి సహకారానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి బొత్స సత్యనారాయణ ఈ సందర్భంగా తెలిపారు. ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ముందుకు వెళుతుందని అన్నారు. ఉద్యోగుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి మా వంతుగా సహకారం అందిస్తామన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచి వారి సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటుందన్నారు.

## సిట్ ఏర్పాటుపై తీర్పు రిజర్వు చేసిన సుప్రీంకోర్టు

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలో భూములు కొను గోళ్ళు, గత ప్రభుత్వ విధాన నిర్ణయాలపై సిట్ ఏర్పాటు అంశంలో సుప్రీం కోర్టులో గురువారం వాదనలు ముగిచింది. తీర్పును రిజర్వు చేసింది. రాజధానిపై రాష్ట్ర హైకోర్టు విధించిన స్టేను ఎత్తి వేయాలంటూ ఏపీ ప్రభుత్వం గతంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీకం కోర్టు ఫిర్యాదుదారుల తరుపు న్యాయవాదులు, ప్రభుత్వ న్యాయవాదుల వాద నలను విన్నది. గత ప్రభుత్వ హయంలో తీసుకున్న విధాన నిర్ణయాలు, ఆర్ధిక, ఇతర అంశాలపై వైకాంగ్రెస్ ప్రభుత్వం 2020 ఫిబ్రవరి 21 సిట్ ఏర్పాటు చేసింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు సిట్ ఏర్పాటుపై స్టే విధించింది.

## రైల్వేస్‌లో ఆధునిక అన్‌మేన్డ్ సిగ్నలింగ్ వ్యవస్థ

**విజయవాడ, నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రైల్వేశాఖ ప్రమాదాలను నివారించే దిశలో పలు చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా త్వరలోనే ఆధునిక అన్‌మేన్డ్ సిగ్నలింగ్ వ్యవస్థను రైల్వేశాఖ ప్రవేశపెట్టబోతుంది. భారతీయ రైల్వే దశాబ్దాలుగా సంప్రదాయ సిగ్నలింగ్ వ్యవస్థనే కొనసాగిస్తోంది. ట్రాక్ సర్క్యూట్లు, యాక్సెల్ కౌంటర్లు ద్వారా రైళ్ళ గమనాన్ని తెలుసుకుంటూ రంగుల లైట్ల ద్వారా రైల్వే లోకో పైలట్లకు సిగ్నల్స్ తెలిపే విధానాన్ని అనుసరిస్తోంది. రైళ్ళగమనాన్ని తెలుసుకోవడానికి ,నియంత్రించడానికి ఈ విధానం సరైనదేననే అభిప్రాయం రైల్వేస్‌ది. అయితే మన దేశంలోని 68,103 కి.మీ పొడవైన రైల్వే ట్రాక్‌లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోడానికి ప్రస్తుత వ్యవస్థ సరిపోవడం లేదన్నారు. అందుకే ప్రస్తుత సిగ్నలింగ్ స్థానంలో ఐ-సీబీటీసీ పేరుతో మానవ రహిత సిగ్నలింగ్ వ్యవస్థను రూపొందిస్తోంది.

దీంతో అనేక దశాబ్దాలూ అమలు ఉన్న సంప్రదాయ సిగ్నలింగ్ వ్యవస్థ స్థానంలో ఇండీజినస్ కమ్యూనికేషన్ బేస్ట్ ట్రెయిన్ కంట్రోల్ సిస్టమ్ (ఇ-సీబీటీసీ) విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)తో ఒప్పందం కుదుర్చుకుంది. రైల్వేస్ ఈ నూతన సిగ్నల్ విధానం అమలుతోపాటుగా బోగిల్లో ప్రయాణీకులకు పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తోంది. స్టేషన్స్ అన్నింటిలోని పలు సాంకేతిక మార్పులు తీసుకుని వచ్చింది.



## తిరుప్పావై ప్రవచనాల నిర్వహణకు 25 లోపు అంగీకారపత్రాల ఆహ్వానం

**తిరుమల, నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ వైష్ణవ ఆలయాలలో పవిత్రమైన ధనుర్మాసంలో ఈ ఏడాది రానున్న డిసెంబర్ 17నుంచి జనవరి 14వతేదీ వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించేందుకు సమర్థులైన శ్రీవైష్ణవ సిద్దాంతం తెలిసిన విద్వాంసుల నుంచి అంగీకారపత్రాలను టిటిడి ఆహ్వానిస్తోంది. 2015వ సంవత్సరం నుండి 2022 వరకు తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించిన విద్వాంసులు ఈ సంవత్సరం కూడా నిర్వహించేందుకు అంగీకారపత్రం తెలపాలని కోరింది. అర్హులైన వారు ఈనెల 25వతేదీ సాయంత్రం 5గంటల లోపు "ప్రత్యేక అధికారి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, శ్వేత భవనం, టిటిడి తిరుపతి-517502" చిరునా మాకు అంగీకారపత్రాలు పంపాల్సి ఉంటుంది. నమూనా అంగీకారపత్రాన్ని "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి" వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. పూర్తి వివరాలకు టిటిడిధార్మిక ప్రాజెక్టుల కార్యాల యాన్ని 9676120226 నంబర్‌కు కార్యాలయం పనిరోజుల్లో సంప్రదించాల్సి ఉంటుంది.

# రెడేళ్లలో రెండులక్షల ఉద్యోగాలిచ్చాం

## రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి





**సచివాలయం, నవంబర్17, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమం ఏపీలో పెద్ద ఎత్తునన్నాయని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గురువారం సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐదేళ్లలో గత ప్రభుత్వం రూ.11 వేల కోట్లు పెట్టుబడులు తెస్తే కోవిడ్ ఉన్న కూడా రూ.13 వేల కోట్లు పెట్టుబడులు మా ప్రభుత్వం సరాసరి రాబట్టిందని అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం అని ప్రజలను మోసం చేసి 34 వేల ఉద్యోగాలే ఇవ్వగలిగారన్నారు. అదే మా ప్రభుత్వం రెండేళ్లలో రెండు లక్షల ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. 2019 తరువాత అధికార చేపట్టిన వైఎస్సార్ ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయించామన్నారు. టిడిపి ప్రభుత్వంలో కొన్నివేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు పెద్ద వయసు కావడంతో ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని కర్నూలు జిల్లాలో జరిగిన బహిరంగ సభలో వ్యక్తిగత విషయాలు చెప్పుకుంటూ రాజకీయ బిక్షాటన చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తేనే రాజకీయాలు చేస్తానంటూ ప్రజలను బెదిరించడం విడ్డూరంగా ఉందని 73 ఏళ్ల వయసు, 45 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉందని చెప్పుకుంటూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడడం సరికాదన్నారు. రాష్ట్రానికిగాని రాష్ట్ర ప్రజలకు మీదు ఏదైనా చేశారు అంటే అది అన్యాయంతప్ప మీరు రాజకీయ జీవితంలో ఏమీ చేయాలేకపోయారని విమర్శిం చారు. ఆర్థిక మంత్రిగా ఉన్న నన్ను అప్పుల మంత్రి అంటూ విమర్శిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి పాలవ్యాపారంచేసిన మిమ్మల్ని పాల నాయుడు, అబద్దాలు మాట్లాడే మిమ్మల్ని అబద్దాల నాయుడని అనాల్సినపరిస్థితి ఉందన్నారు. గతంలో 20 శాతం అప్పు పెరిగితే మా ప్రభుత్వంలో 15 శాతానికి తగ్గించామన్నారు. టీడీపీ ప్రభుత్వంలోనే 20 డిస్టలరీ కంపెనీలకు అనుమతులు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రానికి మూడు రాజధానులపై అర్థం లేని విమర్శలు చేసే మీకు దేశంలో 8 రాష్ట్రాలో హై కోర్టులు రాజధానిలో లేకుండా వేరో ప్రాంతాల్లో ఏర్పాటు చేశారన్నారు.

## స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ప్రభుత్వ సలహాదారుగా పద్మజ

**విజయవాడ, నవం బరు17, ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ స్త్రీ,శిశు సంక్షే మాభివృద్ధిశాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహా దారుగా నారమల్లి పద్మజను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో సలహాదారుగా ఆమె నియామకం తక్షణమే అమలు లోకి వస్తుందని ప్రభుత్వం తెలిపిం ది. ఆ మేరకు స్త్రీ,సం క్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎఆర్ అను రాధ పేరిట ప్రభుత్వ పద్మ జ ని యామక ఉత్త ర్వుల ను జారీ చేసింది. తిరు పతికి చెందిన పద్మజ ప్రభు త్వ ఉత్తర్వులను అను సరించి రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసా గుతారు. ఆమె ప్రభుత్వ సలహా దారుసం బంది త శా ఖాం పట్ల పూ ర్తి శ్రద్ధ తీసుకుం టుం ది. అంగ న్వాడీ ,పూ ర్వ ప్రా థమిక విద్యా ల యాల పర్యవేక్షణతో పాటుగా, దిశయాప్‌పై అవ గాహన కల్పిం చడంలో భాగస్వా మ్యం, సమ న్వయం కలిగి ఉంటుంది.


ఉజ్వల భవిష్యత్తుకు పిలుపునిస్తోంది @ NTPC



NTPC ఈ క్రింది రంగాలలో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన దిగువ తెలిపిన విధంగా అనుభవం గల వృత్తి నిపుణుల కోసం చూస్తోంది:

| పదవి పేరు | ఖాళీల సంఖ్య | కావలసిన అర్హత |
|---|---|---|
| ఎగ్జిక్యూటివ్ (కంబైన్డ్ సైకిల్ పవర్ ప్లాంట్-O&M) | 25 | ఎలక్ట్రికల్/మెకానికల్/ఎలక్ట్రానిక్స్/ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ |
| ఎగ్జిక్యూటివ్ (రీ-వైండ్) | 01 | ఇంజనీరింగ్‌లో డిగ్రీ |

సవివరమైన అర్హతా నియమావళి, కావలసిన అనుభవం, గరిష్ట వయోపరిమితి, పని కాలపరిమితి, నెలవారీ వేతనములు, ఇతర నియమ నిబంధనలు మరియు దరఖాస్తు చేయడం కోసం మా వెబ్‌సైటు careers.ntpc.co.in లేదా కేరీర్స్ విభాగం www.ntpc.co.in ను దర్శించండి. దరఖాస్తునకు కేవలం ఆన్‌లైన్ మాధ్యమం మాత్రమే అంగీకరింపబడును. ఆన్‌లైన్ దరఖాస్తు పోర్టల్ 16.11.2022 నుండి 30.11.2022 వరకు తెరిచి ఉంచబడుతుంది. ఏవేని ఇతరత్రా చేర్పులు/సవరణలు/అప్‌డేట్లు మా వెబ్‌సైట్ పై మాత్రమే ప్రచురింపబడతాయి.

NTPC లిమిటెడ్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) విద్యుత్ రంగంలో ముందంజ

మమ్మల్ని ఫాలో చేయండి: /ntpc1 /ntpclimited ntpcltd1 /company/ntpc /ntpclimited

Advt.25/22

నమోదిత కార్యాలయం: NTPC భవన్, కోర్-7, SCOPE కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూఢిల్లీ 110003

CBC 34126/12/0014/2223


## 26 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత

**రాయచోటి/వీరబల్లి.నవంబరు17 ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో మొత్తం 240 మంది విద్యార్థినిలలో 26 మంది విద్యార్థినిలకు గురువారం ఉదయం కడుపునొప్పి, నీళ్ల విరోచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. దీనికి కారణం బుధవారంరాత్రి కలుషిత భోజనం తినడం వల్ల అనితెలుస్తోంది. వీరిలో ఇద్దరు విద్యార్థులను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మిగతా 24 మంది విద్యార్థినిలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వీరబల్లి నందు చేర్చి ప్రాథమిక చికిత్స చేయడం జరిగింది.

# రాజకీయ దురుద్దేశ్యంతోనే శ్రీధర్‌పై అసత్య ప్రచారం

**మంగళగిరి, నవంబరు17, ప్రభాతవార్త :** రాజకీయ దురుద్దేశ్యంతోనే మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌పై ఆరోపణలు, అభినందన సంస్థపై అసత్య ప్రచారం జరుగుతుందని అభినందన హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గాలిచాణక్య అన్నారు. మంగళగిరి రత్నాలచెరువు అభినందన భూములపై అధికారపార్టీ నేతల ఆరోపణలపై గురువారం మంగళగిరి కార్యాలయంలో సంస్థ ప్రతినిధులు వివరాలను ఆధారాలతో వెల్లడించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు రిట్ పిటీషన్ అర్డర్ ప్రకారం మంగళగిరి సర్వేనెం 134లో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ వారికి రిజిస్ట్రేషన్లు చేయవద్దని ఆదేశాలు జారీ చేసే అధికారం లేదని హైకోర్టు సూచించినట్లు చెప్పారు. రెవెన్యూ వారి అభ్యంతరాలను పట్టించుకోకుండా సర్వే నెం 134లో హైకోర్టును ఆశ్రయించిన 23మందికి చెందిన భూములను రిజిస్ట్రేషన్ చేయాలని సంబంధిత అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అభినందన హౌసింగ్ ప్రైవేట్ సంస్థ మంగళగిరి రత్నాలచెరువు, లక్ష్మీనరసింహాస్వామి కాలనీలో 2004లో సర్వేనెం 134లో 4.70ఎకరాల భూమిలో మాత్రమే లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు.

ఆయా ఉత్తర్వులను సేల్ డీడ్‌లో పొందుపరిచి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. 23.06.2005న గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి హైకోర్టు ఉత్తర్వులు, రిట్ పిటిషన్ల ప్రకారం మంగళగిరి సర్వే నెం.134లో భూముల రిజిస్ట్రేషన్‌కు ఎటువంటి అభ్యంతరం కలుగచేయవద్దని మంగళగిరి సబ్‌రిజిస్ట్రార్‌కు లేఖలో పేర్కొన్నారు. అభినందన సంస్థవారు హైకోర్టును ఆశ్రయించగా రిట్ పిటిషన్ దాఖలు చేయగా 04.10.2017న పై విధంగా ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు స్టేటస్‌కో ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటికి స్టేటస్ కో ఉత్తర్వులు అమల్లో ఉన్నట్లు గాలి చాణక్య తెలిపారు. అభినందన సంస్థ ఎవరిని మోసం చేయలేదని, నిబంధనలు ప్రకారమే అన్ని అనుమతులతో క్రమ విక్రయాలు జరిపినట్లు గాలి చాణక్య పేర్కొన్నారు.

వార్త

మానవత్వం విజయం పొందాలంటే, సాత్వికశక్తి అవసరం.

–బాబా సాహెబ్

# మళ్లీ బరిలోకి ట్రంప్!

అమెరికా చట్టసభల్లో పార్టీలప్రాబల్యాలు మారుతున్నాయి. రెండేరెండుపార్టీలు ఎవరికి వారుపట్టుకోసం పోరాడుతున్నారు. డెమొక్రాట్ అభ్యర్థిగా జోబైడెన్ పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత ఈనెలలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో సెనేట్‌లో తన పట్టును నిరూపించుకోగలిగారు. ప్రతినిధుల సభలో పోటాపోటీగా వచ్చినా స్వల్ప మెజార్టీతో ప్రతినిధుల సభపై రిపబ్లికన్లు పట్టును నిరూపించుకోవడంతో ఒక్కసారిగా అగ్రరాజ్యం సమీకరణాలు మారిపోయాయి. దీనికితోడు బైడెన్‌కు ముందు అధ్యక్షుడుగా కొనసాగిన డొనాల్డ్ ట్రంప్ మళ్లీతాను అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించడంతో సమీకరణాలు కూడా ఒక్కొక్కటిగా మారుతున్నాయి. 435 మంది సభ్యులున్న ప్రతినిధులసభలో రిపబ్లికన్లు ఇపుడు 218 స్థానాలు దక్కించుకోగలిగారు. కేవలం ఒకే ఒక్కస్థానం మెజార్టీతో రిపబ్లికన్లు ఇపుడు బైడెన్‌కు చెక్‌పెట్టే పని మొదలుపెట్టారని తెలుస్తోంది. చివరిస్థానంలో ఎన్నికైన మెక్‌కార్తీ మాట్లాడుతూ అమెరికా ప్రజలు కొత్త దిశగా మారుతున్నారని, రిపబ్లికన్ల ప్రతినిధులసభ ఆ దిశగానే ముందుకు తీసుకువెళుతుందని చేసిన వ్యాఖ్యలు రానున్న ఎన్నికల్లో విజయం దిశగా తాము పనిచేస్తామని సంకేతాలిచ్చినట్లయింది. దీనికితోడు ట్రంప్ హయాంలోనే అమెరికా పార్లమెంటు భవనంపై దాడి ఆయన్ను అప్రతిష్టపాలుచేసింది. అంతేకాకుండా వీధుల్లోకి వెళ్లాలని, నిరసనలు, ర్యాలీలు చేయాలని పిలుపునిచ్చినట్లుగా అప్పట్లో భారీ ఎత్తున జరిగిన ప్రచారం ట్రంప్ వ్యక్తిగత ప్రతిష్టను కూడా కొంత దెబ్బతీసిందనే చెప్పాలి. వీటన్నింటినీ అధిగమించి ముందుకువెళ్లినా ట్రంప్ హయాంలో కొవిడ్ నిర్వహణ పర్యవేక్షణపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. వీటికితోడు ఉత్తరకొరియా అధ్యక్షునితో చర్చలు, చైనాతో మరింత దిగజారిన సంబంధాలతో అమెరికా విదేశాంగవిధానాన్ని కూడా ప్రజలకు అంతగా నచ్చలేదు. ఈనేపథ్యంలోనే అమెరికా ఫస్ట్, అమెరికన్లు ఫస్ట్ అనే ఏకైక నినాదంతో ఎన్నికైన ట్రంప్ గతఎన్నికల్లో డెమొక్రాట్ల విజృంభణతో ఓటమి అంగీకరించక తప్పలేదు. మధ్యంతర ఎన్నికల్లో సహజంగానే అధికార పార్టీపై వ్యతిరేకత ఎక్కువ వస్తుంది. అందరూ అనుకున్నట్లుగానే ద్రవ్యోల్బణం పెరుగుదల డెమొక్రాట్లకువ్యతిరేకతను పెంచుతుందని భావించారు. అందుకు విరుద్ధంగా ఒకే ఒక్కస్థానం మెజార్టీతోప్రతినిధుల సభ చేజారినా సెనేట్‌లో మాత్రం పట్టును పెంచుకోగలిగింది. ఈనేపథ్యంలోనే ట్రంప్ మళ్లీ అధ్యక్ష ఎన్నికల బరిలోకి వచ్చినా ఆయనకు పోటీగా రిపబ్లికన్ల నుంచే ఎక్కువమంది ఉన్నారు. ట్రంప్ తాను బరిలో ఉన్నానని ప్రకటించడంతోపాటు అందుకు సంబంధించిప్రత్యర్థులపై వ్యతిరేక ప్రచారానికి అజెండాను కూడా సిద్ధంచేసుకుంటున్నారు. ఉక్రెయిన్‌పట్ల అమెరికా వైఖరి, బైడెన్ కుటుంబసభ్యులకు విదేశాల్లో ఉన్న వ్యాపారాలతోపాటు తన ప్రసంగంలోప్రధానంగా ద్రవ్యోల్బణం, వలసల విధానం, వాతావరణ మార్పులు, నేరాల్లో పెరుగుదల వంటి వాటిని ప్రయోగిస్తారని అంచనా. మెక్సికోతో సరిహద్దు గోడ నిర్మాణం, ఉత్తరకొరియాతో అనుసరిస్తున్న వైఖరిని కూడా ఆయన ప్రధానంగా ఇటీవలి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ట్రంప్ అధ్యక్ష ఎన్నికలబరిలో సిద్ధమేనని చెప్పినా ప్రతినిధుల సభలో స్వల్పమెజార్టీ సాధించడానికి ట్రంప్‌వర్గానికి చెందిన రిపబ్లికన్ల తీరే కారణమని కూడా పార్టీపరంగా వ్యతిరేకత కనిపిస్తోంది. ఈసారి ఎన్నికల్లో సరైనవ్యక్తిని రంగంలోకి దించాలని చూస్తూ మొదటి వ్యక్తిగా ఫ్లోరిడా గవర్నర్ రాన్‌డిశాంటిస్‌ను సూచిస్తున్నారు. మధ్యంతర ఎన్నికల్లో ఆయన భారీ మెజార్టీతో ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈసారి ట్రంప్‌కు పోటీగా రిపబ్లికన్లనుంచి డిశాంటిస్‌తోపాటు మాజీ ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్, టెక్సాన్ సెనేటర్ టెడ్‌క్రజ్, వర్జీనియా గవర్నర్ గ్లెన్ యంగ్‌కిన్, మాజీ విదేశాంగమంత్రి మైక్‌పాంపియో, మాజీ సౌత్‌కరోలినా గవర్నర్ నిక్కీ హ్యాలీలు కూడా అధ్యక్ష ఎన్నికలవైపు దృష్టిసారించడంతో ఇపుడు రిపబ్లికన్ అభ్యర్థిగా ట్రంప్ తన అభ్యర్థిత్వాన్నినిలుపుకోడానికి అంతర్గతంగానే పరీక్షలను ఎదుర్కొనాల్సి ఉంటుంది. 1884లో గ్రోవర్ క్లీవ్‌లాండ్ ఎన్నికయ్యారు. తర్వాత 1888లో పరాజయం చవిచూసి తిరిగి1892లో మళ్లీ అధ్యక్షుడుగా ఎన్నికయినట్లు ట్రంప్ గుర్తుచేస్తున్నారు. ఈసారి అధ్యక్ష ఎన్నికలకు రెండేళ్లముందుగానే రంగం సిద్ధంచేసుకుంటున్న ట్రంప్ ముఖ్యంగా ప్రజల్లోకి వెళ్లాలంటే జనాకర్షకహామీలు కూడా అవసరం అనిచెప్పాల్సిందే. ఉగ్రవాదంపై ఉమ్మడిపోరు అజెండాతోపాటే అమెరికా ఫస్ట్, అమెరికన్లు ఫస్ట్ నినాదం గతంలో ఎంత మేరకు అమలైందన్న వాదనను పరిగణనలోనికి తీసుకోవాలి. ఆనాడు ట్రంప్ చేసిన ఈ ప్రచారం కార్పొరేట్ సంస్థలన్నింటికీ ఎంతమాత్రం రుచించలేదు. సరికదా తీవ్ర వ్యతిరేకతను వెల్లడించాయి. నైపుణ్యం ఉన్నవారిని తీసుకోవడంలో తప్పేముందని, తద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థకు వారిసేవలు ఎంతో ప్రయోజనకరం అవుతాయని తీవ్ర నిరసన తెలిపిన కార్పొరేట్ రంగంప్రభావంతోనే ట్రంప్‌ఓటమి చవిచూసారని ఒకవిధంగా చెప్పాలి. స్థానిక నినాదం పనిచేసినా ఎన్నికైన తర్వాత ట్రంప్ అనుసరించిన విదేశాంగ విధానం, అఫ్ఘానిస్థాన్ నుంచి సేనలను ఉపసంహరించాలన్న నిర్ణయం కూడా మరోసారి ఇస్లామిస్ట్ తీవ్రవాదం పట్ల అంటీముట్టనట్లు వ్యవహరించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. రక్షణ వ్యయాన్ని నియంత్రించుకునే లక్ష్యంతోనే ట్రంప్ హయాంలోకొన్ని కఠినన్రిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని ఆనాడుశ్వేతసౌధం స్పష్టంచేసినా ప్రత్యేకించి కరోనా కట్టడి వైఫల్యమేట్రంప్‌ను వెంటాడి ఓడించిందని చెప్పకతప్పదు. ఈసారిట్రంప్ తన అధ్యక్ష ఎన్నికల అజెండాపట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని గత ఓటమి స్పష్టం చేస్తున్నదని రిపబ్లికన్లు గుర్తించాల్సిన అవసరం కూడా ఎంతో ఉంది.

కోపావేశంలో ఉన్న శక్తిమంతుని కన్నా, మౌనంగా ఉన్న చిన్నారి హృదయం ఇచ్చే శాపం తీవ్రమైనది.



ఎలిజబెత్ బారెట్ బ్రౌనింగ్

యాచన వల్ల మానవుడు అల్పుడవుతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసి వచ్చింది.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు

రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొందరురోడ్లపై ఇష్టానుసారంగా ఆరబోస్తున్నారు. పగలు, రాత్రి వేళల్లో రోజుల తరబడి అలాగే ఉంచుతున్నారు. పంటను ఆరబెట్టడానికి అడ్డగోలుగా పోయడంవల్ల వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి. ధాన్యం కుప్పలను తప్పించబోయి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవలే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇలాజరిగాయి. ప్రయాణికులకు, ప్రజలకు తీవ్రగాయాలైన సందర్భాలు ఉన్నాయి. అందువల్ల అన్నదాతలు పంటను తమ వ్యవసాయ కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలి. లేదంటే ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలవద్ద ఆర బోసుకోవాలి. ఎవరికీ ఇబ్బంది కలగకుండా పంటను అమ్ముకోవాలి.

–తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### జి20 దేశాల అధ్యక్ష స్థానంలో భారత్

జి20 దేశాల సమూహానికి నూతన అధ్యక్ష స్థానం భారత్ చేపట్టింది. ఇండోనేషియాలో ప్రస్తుతం ముగిసిన సమావేశంలో ప్రధాని మోడీకి బాధ్యతలు అప్పగించారు. ఏడాదిపాటునిర్వహించాల్సిన ఈబాధ్యతలో చివరగావచ్చే యేడాది సెప్టెంబరులో సమావేశాలు జరిపాక బ్రెజిల్ అధ్యక్ష స్థానాన్నిపొందుతుంది. ఇదిమనదేశానికి బాధ్యతతో కూడిన గౌరవం. ప్రపంచంలో60శాతంమంది ప్రజలకు, 80 శాతం స్థూల ఉత్పత్తికి ప్రాతినిధ్యం వహించే 20 సంపన్న, వర్ధమాన దేశాల సమాహారమే జి20. ఈ ప్రభావవంతమైన దేశాలుఉమ్మడిగా ప్రపంచ ఆర్థికస్థితి, వాణిజ్యం, పర్యావరణం సంబంధిత విషయాలపై చర్చిస్తాయి. ప్రస్తుతం ఆర్థిక మందగమనం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం, తదితర కారణాలతో ప్రపంచం అశాంతి, అభద్రతల వాతావరణంలో ఉంది. సంపన్న దేశాల మధ్య సయోధ్య కొరవడి వాణిజ్య బంధాలు బలహీనమయ్యాయి.

–డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### కల్తీలకు అడ్డుకట్ట వేయాలి

ప్రస్తుతం మార్కెట్‌లో దొరుకుతున్న నిత్యావసర వస్తువుల ఆహార పదార్థాల కల్తీ నకిలీ సరుకులకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలి. ముఖ్యంగా ఆహార పదార్థాలు కృత్రిమంగా తయారీ జరుగుతుండడం విచారకరం. ప్లాస్టిక్ బియ్యం, ప్లాస్టిక్ గుడ్లు, కృత్రిమ మాంసం, నల్లబియ్యం తదితర కృత్రిమ నిత్యావసర ఆహార పదార్థాల కల్తీలకు అడ్డుకట్ట వేయాలి. లేదంటే ప్రజల ఆరోగ్యం పై వీటి ప్రభావం పడుతుంది. ఆహార పదార్థాలు సహజంగా ఉంటేనే బాగుంటుంది.

–డి. చాంద్‌బాషా, కర్నూలు

### ప్రజలపై మోపిన భారం మాటేమిటి?

తొంభైఎనిమిది శాతం వాగ్దానాలు అమలు చేశామని ముఖ్యమంత్రి పదేపదే వల్లిస్తున్నారు. నిజానికి ప్రజలకు చేసిన ఏ ఒక్క వాగ్దానమూ సమగ్రంగా అమలుచేయలేదు సరికదా. ప్రజలపై పలురకాల పన్నులువిధించి మోయలేని భారం మోపారు. ఇసుక, మద్యం, డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్, విద్యుత్, బస్ ఛార్జీలు, ఇంటి పన్నులతోసహా అన్నీ పెంచేశారు. ఈ పన్నుల భారం పక్క రాష్ట్రాల కంటే చాలా అధికంగా ఉంది. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. రోడ్ల పరిస్థితి దయనీయం. మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరిగిపోయాయి. రుణాల ఊబిలో చిక్కుకొని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పాలన అంతా వివాదాస్పద, ప్రజావ్యతిరేక నిర్ణయాలతో కోర్టుల చుట్టూ తిరగడంతో పుణ్యకాలం అయిపోయింది.

–జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ముఖ్యమంత్రి చొరవ చూపాలి!

గత మూడున్నర సంవత్సరాలుగా రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు ముందుకు సాగనిపరిస్థితి ఉంది. వర్షాలు సమృద్ధిగా కురిసినా, నీటిని పంట పొలాలకు మళ్లించడానికి జలాశయాలు, పంట కాలువలు లేక వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతోంది. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. వివిధ కారణాలతో పెట్టుబడులుపెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. ఈనేపథ్యంలో ఉపాధిలేక గ్రామాలకు గ్రామాలు వలసలు పోతున్నారు. రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా రాయలసీమకు రావాల్సిన నిధులు కేంద్రం ఇవ్వడం లేదు. అభివృద్ధి కానరాక ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ముఖ్యమంత్రి చొరవ తీసుకొని కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టి వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలి.

–జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### గణాంకాలు వెల్లడించాలి

విశాఖఉత్తర నియోజకవర్గపార్టీ సమీక్షలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఒకలక్ష మూడువేల కుటుంబాల్లో 80వేల కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరినట్లు గణాంకాలు వెల్లడించారు. నిజానికి ఇలా గత ప్రభుత్వంలో కూడా పేద కుటుంబాల వారులబ్ధిపొందారు. అయితే గతంలో లేని విధంగా ప్రభుత్వ పన్నుల బాదుడు మాత్రం మొత్తం లక్షా మూడువేల కుటుంబాలపైన పడింది. ముఖ్యమంత్రి గారు ఆ గణాంకాలు కూడా వెల్లడిస్తే ప్రజలకు వాస్తవాలు తెలిసేవి.

–కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సత్వర న్యాయానికి ఇక మంచిరోజులొచ్చేనా?

**చిన్నచిన్న కేసుల్లోనూ ఏళ్లతరబడి స్టేల వల్ల అత్యున్నత న్యాయస్థానం అంతిమంగా కక్షిదారుకి ఏమి చెప్పదలచుకున్నదో? కోర్టుకెక్కి తప్పు చేశానని బాధ పడటమొక్కటే కక్షిదారుని వంతయింది. అందుచే అన్నదమ్ముల ఆస్తి విభజన వ్యాజ్యాలయితే ఏళ్లు గడిచినా పరిష్కారాలు ఉండవు. అందుకేనేమో 'ఓడిన వాడు కోర్టులో ఏడిస్తే, నెగ్గినవాడు బయట ఏడుస్తాడు' అనే నానుడి ఉండనే ఉంది. తండ్రి చనిపోయే నాటికి ఆస్తి ఎవరి స్వాధీనంలో ఉంటే వారే తాత్కాలికమైన కోర్టుల జాప్యం వలన ప్రయోజనం పొందుతారు. ఇది అందరికీ అవగతం అయ్యే విషయం. ఈ లెక్కన కోర్టుకెక్కితే సత్వర న్యాయం ఎండమావేకదా!**

వరిగొండ కాశీ విశ్వేశ్వర రావు

ఈసారి రెండేళ్లపాటు ఉద్యోగ నిర్వహణలో ఉండే ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయపీఠాన్ని అధిష్టించడం భారత ప్రజల అదృష్టమనే చెప్పాలి. గత రెండేళ్ల కాలంలో తరచూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తుల పదవీకాలం పూర్తికావడం, ఆ వెనువెంటనే కొత్త న్యాయమూర్తి పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగేది. చాలా రోజుల తర్వాత ఆంధ్రప్రదేశ్‌కి చెందిన నూతలపాటి వెంకటరమణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవిచేపట్టి ఒక యేడాది నాలుగు నెలల కాలం మాత్రమే ఆ బాధ్యతలు నిర్వహించారు. ఆయన కాలంలో ఎంతో కాలంగా ఖాళీగా ఉన్న హైకోర్టు జడ్జిల నియామకాన్ని ప్రధాన బాధ్యతగా ముమ్మరంగా చేపట్టారు. చివరికి పదవీ విరమణ చేస్తూ చివరిరోజున కొన్ని కీలక తీర్పులు వెలువరించారు. సుప్రీంకోర్టులో వాదప్రతివాదనలను ప్రసారం చేసేందుకు అనుమతినిచ్చారు. చివరిరోజు కొన్నికీలక కేసుల ప్రసారం కూడా భారత ప్రజలు వీక్షించారు. ఆయన తర్వాత ఆ ఉన్నత స్థానాన్ని అలంకరించిన జస్టిస్ యూ.యు. లలిత్ కేవలం రెండున్నర నెలలపాటు అధికారంలో ఉన్నారు. న్యాయవ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ఆయనకు పెద్దగా సమయం లేకపోవడం గమనార్హం. కానీ 50వ ప్రధాన న్యాయమూర్తిగా అధిరోహించిన డి.వై. చంద్రచూడ్ (ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్)కి మాత్రం పని చేసేందుకు తగినంత సమయం ఉంది. వీరు 44 ఏళ్ల క్రితం తన తండ్రి అధిష్టించిన సుప్రీంకోర్టులో మహోన్నత స్థానాన్ని తన విశేష ప్రతిభతో అలంకరిస్తున్నారు. ఈ సమయంలో న్యాయవ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇప్పటికే పలుమార్లు న్యాయవ్యవస్థ అనేక కుదుపులకు గురైంది. అయినా ప్రతి సందర్భంలోనూ తనకు తానుగా నిలదొక్కుకుంది. తన అస్తిత్వాన్ని నిలబెట్టుకుంది. ఏళ్లతరబడి కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నకేసుల విషయంలో వచ్చిన ప్రతి ప్రధాన న్యాయమూర్తి సత్వర న్యాయం కోసం ప్రణాళికలు వేస్తూనే ఉన్నారు. అయినా అడుగు ముందుకు పడడంలేదు. లోక్ అదాలత్‌ల నిర్వహణ ద్వారా ఎన్నోకేసులు రాజీ అవుతున్నట్లు ప్రకటించినా, చాలా కేసుల్లో సామాన్యుడికి న్యాయం అందని ద్రాక్షగా మాదిరిగానే ఉంది. శ్రీ చంద్రచూడ్ మాత్రం తన పనితీరు ద్వారానే సామాన్యుడికి న్యాయం చేకూర్చడం తన ప్రథమ కర్తవ్యమని ప్రమాణస్వీకారం సందర్భంగా తన మనోగతాన్ని తెలియచేశారు. ఒక ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ తాను మాటల ద్వారా కాకుండా పనిద్వారా మాత్రమే ప్రజలకు విశ్వాసం కల్పిస్తామన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, రిజిస్ట్రీని ప్రభావవంతంగా సంస్కరిస్తానన్నారు. ఇకపై కోర్టు కార్యకలాపాల విషయంలో న్యాయవాదులు, కక్షిదారులకు ఒత్తిడి లేకుండా చూస్తామన్నారు. ఆధునిక స్వేచ్ఛా భావాలున్న న్యాయమూర్తిగా ఆయనకు పేరుంది. చట్టానికి మానవీయ కోణం తీసుకొచ్చిన న్యాయమూర్తిగా తాను గుర్తుండిపోవాలన్నది తన ఆకాంక్షయని ఆయనే స్వయంగా స్పష్టం చేసినందున ఇకపై ఆ దిశగా అడుగులు పడతాయని ఆశిద్దాం.



న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కక్షిదారులకు అనువుగా ఉండే టెక్నాలజీని న్యాయవ్యవస్థలో ప్రవేశపెట్టాలని ఆయన సంకల్పం చెప్పుకున్నారు. కనుక న్యాయవ్యవస్థలో అలాంటి మార్పులు వస్తాయని భావిద్దాం. న్యాయస్థానాల్లో తగినంత మంది న్యాయమూర్తులు లేకుండా, ఖాళీ భర్తీ చేయకుండా సామాన్యునికి సత్వర న్యాయం సాధ్యంకాదు. ఎవరెన్ని చెప్పినా న్యాయస్థానాల్లో ప్రభుత్వ లిటిగేషన్‌లు ఎక్కువయిపోయి సామాన్యుడి కేసుల పరిష్కారానికి అవకాశం దక్కని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వాటినన్నిటినీ క్రోడీకరించుకొని ఏళ్లతరబడి పేర్కొని పోయిన న్యాయ వివాదాలను పరిష్కరించి తగ్గించగలిగినప్పుడే న్యాయస్థానాలకు, న్యాయ ప్రక్రియకు, న్యాయ పరిష్కారానికి ఓ పరమార్థం చేకూరుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లయినా న్యాయస్థానాల్లో వలసవాద విధానాలను అంటిపెట్టుకోవడం మంచిది కాదన్న ఆయన వాదన సరైనదే. కానీ పిల్లిమెడలో గంట ఎవరు కడతారు. ఎలా అన్నదే ఇక్కడి సమస్య. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టాలన్న విషయంపై ఇప్పటికీ న్యాయస్థానాలు, న్యాయవాదుల సంఘాల మధ్య ఒక ఏకాభిప్రాయం కుదరలేదు. అత్యున్నత న్యాయపీఠాన్ని అధిష్టించిన ప్రతి ప్రధాన న్యాయమూర్తికి తొలి ప్రాధాన్యతగా పెండింగ్ కేసుల పరిష్కారంలో చేపట్టాల్సిన అంశాలపైనే దృష్టి పెడతారు. వారి పదవీ కాలం పెద్దదా? చిన్నదా! అన్న సందిగ్ధత లేకుండా కొన్ని చర్యలు తీసుకుంటూనే ఉంటారు. అయినా కక్షిదారులకు సంతృప్తి కలిగించే ముగింపు దొరకడం లేదు. వివిధ రాష్ట్ర హైకోర్టుల్లో ఎన్నో కేసులపై సుదీర్ఘకాలంగా స్టేలు ఉండిపోయాయి. ఆ మధ్య ఇలాంటి స్టేల విషయంలో నిర్ణీతకాల పరిమితినిచ్చి స్టేలు ఎత్తివేయడం అనే ప్రక్రియకు అంకురార్పణ జరిగినా ఎందుకో ఫుల్‌స్టాప్ పడింది. అతి చిన్నచిన్న కేసుల విషయంలో కూడా సంవత్సరాల తరబడి స్టేలు కొనసాగితే, వాస్తవానికి న్యాయం పొందాల్సిన కక్షిదారుడు ఇక్కడే నిస్పృహకులోనవుతాడు. ఇక్కడ ఒక ఉదాహరణ చెప్పాలి. తన ఎకరా పొలానికి కౌలుదారుడు కౌలుసొమ్ము సరిగాకట్టని పరిస్థితుల్లో ఆ భూ యజమాని కౌలుదారునిపై వ్యాజ్యం వేస్తే మక్తా బకాయిల నేపథ్యంలో కింది కోర్టులన్నీ పొలం ఖాళీ చేయమంటే కౌలుదారుడు మాత్రంహైకోర్టు కెళ్లి స్టే తెచ్చుకున్నాడు. ఇది జరిగి ఏడేళ్లయింది. న్యాయం కోసం చాతక పక్షిలా ఆ భూయజమాని ఎదురు చూస్తున్నాడు. ఇక్కడ ఎవరు నెగ్గినట్లు? ఎవరు ఓడినట్లు? న్యాయంకోసం కోర్టుకెక్కి ఆ భూయజమాని ఏమి సాధించినట్లు? ఇంట్లో కూర్చుని ఏడవడం తప్ప. ఇలాంటి చిన్న చిన్న కేసుల్లోనూ ఏళ్లతరబడి స్టేల వల్ల అత్యున్నత న్యాయస్థానం అంతిమంగా కక్షిదారుకి ఏమి చెప్పదలచుకున్నదో? కోర్టుకెక్కి తప్పు చేశానని బాధ పడటమొక్కటే కక్షిదారుని వంతయింది. అందుచే అన్నదమ్ముల ఆస్తి విభజన వ్యాజ్యాలయితే ఏళ్లు గడిచినా పరిష్కారాలు ఉండవు. అందుకేనేమో 'ఓడిన వాడు కోర్టులో ఏడిస్తే, నెగ్గిన వాడు బయట ఏడుస్తాడు' అనే నానుడి ఉండనే ఉంది. తండ్రి చనిపోయే నాటికి ఆస్తి ఎవరి స్వాధీనంలో ఉంటే వారే తాత్కాలికమైన కోర్టుల జాప్యం వలన ప్రయోజనం పొందుతారు. ఇదిఅందరికీ అవగతం అయ్యే విషయం. ఈ లెక్కన కోర్టుకెక్కితే సత్వర న్యాయం ఎండమావేకదా! ●

# పెరుగుతున్న జనాభాను నియంత్రించలేమా?

ఎం.దామోదర్

ప్రపంచంలోని ఏ దేశప్రగతికైనా, పతనానికైనా సహజ వనరులతోపాటు మానవ వనరుల పాత్ర గణనీయంగా ఉంటుంది. ప్రపంచ జనాభా ఎనిమిది వందల కోట్లకు చేరినట్లు ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ప్రపంచ దేశాలన్నీ జనాభా సమస్యను అధిగమించడానికి విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు సమితి ఆదేశాలతో సభ్యదేశాలు నిర్వహిస్తున్నాయి. ప్రపంచాన్ని, మన దేశాన్ని ప్రస్తుతం పట్టి పీడిస్తున్న జటిలమైన సమస్య అధికజనాభా. దీని వలన తలెత్తే దుష్పరిణామాలు ఆహార పదార్థాల కొరత, స్థలం కొరత, పేదరికం, ఉపాధి, ఉద్యోగలేమి సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి పాలకులు చేస్తున్న కృషి సఫలీకృతం కావాలంటే జనస్థిరీకరణ, నియంత్రణ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందనేది వాస్తవం. ప్రపంచంలోని ఏదేశ ప్రగతికైనా, పతనానికైనా జనాభా అతిప్రధాన కారణంగా నిలుస్తుంది. అవసరమైన స్థాయిలో పెరిగేజనం ఆదేశ అభివృద్ధికి దోహదపడుతుంది. మరణాల రేటు తగ్గుతూ అడ్డుఅదుపు లేకుండా జననాల రేటుపెరగడాన్ని 'జనాభా విస్ఫోటనం'గా మారడటంతో అది ప్రగతికిఆటంకంగా మారి అధోగతికి దారితీస్తుంది. అప్పటివరకు సాధించిన ఆర్థికాభివృద్ధిని హరించి అనర్థాలకు దారితీసి సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలను సృష్టిస్తూ పతనానికి కారణమవుతుంది. అందుకనే ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు జనాభానియంత్రణ చర్యలు చేపట్టాల్సి ఉంది. కానీ ప్రపంచమంతటా స్వార్థమే స్వైరవిహారం చేస్తుంది. వేర్వేరు రూపాల్లో మ్యాన్‌పవర్‌ను వాడుకోవాలని ఒకవైపు మూఢనమ్మకాలు, ఆచారాల పేరుతో ప్రాంతం, కులాలు, మతాలు, జాతులు, వర్ణాలు ఆధిపత్య భావజాలంతో అక్షరాస్యులు, నిరక్షరాస్యులనే భేదం లేకుండా ప్రాంతాల నుండి ప్రపంచం వరకు ప్రాంతీయ నాయకుల నుండిప్రపంచ నేతల వరకు బహిరంగంగా ద్వంద్వ విధానాలు అవలంభిస్తున్నారు. చిన్న, పెద్ద దేశాలు జనాభా పెరుగుదలను అడ్డుకోలేకపోతున్నాయి. జనాభా పెరుగుదల విపత్తును నియంత్రించడానికి ఐక్యరాజ్యసమితితో కలిసి ప్రపంచ దేశాలు సామాజిక బాధ్యతతో వ్యక్తులఉండి ప్రపంచం యావత్తు జనాభా నియంత్రణ అమలుకు పూనుకోవాలి. కాదు కూడదంటే పునరుత్పాదన లేని సహజసిద్ధ వనరులను ధ్వంసం చేస్తూ జనాభాను పెంచుకుంటూపోతే మనం తీసుకున్న గోతిలోమనమే పడి చావడం ఖాయం అని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఇలా ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న జనాభాను నియంత్రిస్తూ, మానవ వనరులను పాలకులు సద్వినియోగం చేసుకుంటూ ప్రజల్లో చైతన్యం అవగాహనతో ఆర్థికాభివృద్ధికి బాటలువేయాలి. ఇందులో పాలకులు, పాలితుల సమిష్టి కృషి ఎంతోఅవసరం అనివార్యమని భావించాలి. జనాభా పరంగా భారతదేశం ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉంది. కొద్ది కాలంలోనే మొదటిస్థానం చేరనుంది. మనదేశంలో స్వాతంత్ర్యానికి ముందు జనాభా లెక్కల సేకరణ తొలిసారిగా 1872లో లార్డ్ మేయో చేసినప్పటికీ పూర్తిస్థాయిలో 1881 లార్డ్‌రిప్పన్ కాలంలోచేశారు. ఆ తరువాత మనస్వతంత్ర దేశంలో 1948లో జనాభా లెక్కల సేకరణ చట్టం అమలులోకి వచ్చింది. అనంతరం 1951లో తొలిసారిగా జనాభా గణనప్రారంభించారు. అలా పదేళ్లకోసారి జనాభా లెక్కలు సేకరిస్తారు. ఈ విధంగా1951నుండి 2011 మధ్యఏడుసార్లు జనగణనచేశారు. 2020లో జనాభాగణన జరగాల్సి ఉండగా కరోనావలనవాయిదా పడింది. కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలో జరుగుతుంది. డిజిటల్ విధానంలో చేయాలని చూస్తుంది. మనదేశ జనాభా నియంత్రణకు వ్యక్తిగతంగా, సామాజికంగా సమిష్టిబాధ్యతగా కుల, మత, వర్గ, లింగ వివక్షలుమాని నియంత్రణను నిర్బంధంగా అమలు జరపాలి. జనాభా పెరుగుదలను ఆపితీరాలి. ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా నిలబడాలంటే ఇద్దరు పిల్లలకు మించి ఉండరాదనే చట్టం తెచ్చారు. అది పంచాయతీ నుండి పార్లమెంట్ ప్రజాప్రతినిధుల వరకు ఒకరికన్నా మించితే పదవి అర్హత ఉండకుండా చట్టాన్ని సవరించి కఠినంగా అమలు చేస్తే భావితరాలకు మేలు జరుగు తుంది. శాస్త్రీయంగా సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన మనం భూగ్రహంనుండి ఇతర గ్రహాలపై ఉపగ్రహాలపై నివా సానికి పరిశోధనలు జరపడం అభినందనీయమే. కానీ ఒకవేళ సాధ్యపడినా అది ధనవంతులకే నివాస అవకాశాలుదొరకవచ్చు. జనాభా అంటే ఒక ప్రదేశంలో నివసించే జనసంఖ్యను జనాభా అంటారు. అదేవిధంగా ఒకదేశంలో ప్రతి చదరపు కిలోమీటరుకు నివసించే జనసంఖ్యను జనసాంద్రత అంటారు. మరణాల రేటును ప్రతివెయ్యి మందికిపుట్టేవారి, మరణించేవారి సంఖ్య ఆధారంగా లెక్కిస్తారు. సంతాన ఉత్పత్తి రేటు సగటున ఒకస్త్రీ (15–49 ఏళ్లమధ్య వయస్సు) తన పునరుత్పత్తి కాలంలో జన్మించే పిల్లలసంఖ్యను పరిగణనలోకి తీసుకుంటారు. శిశు మరణాల రేటును పుట్టిననాటి నుండి తొలిజన్మదినం చూడకుండా దేశంలోని ప్రతి వెయ్యి జననాలకు మరణించే శిశువుల సంఖ్యతో లెక్కిస్తారు. జీవన ప్రమాణం అంటే సగటు వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవిస్తాడో తెలపడం, లింగ నిష్పత్తిని దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు, స్త్రీల సంఖ్యతో అంచనా వేస్తారు. యుఎన్‌పిఎఫ్–ఎస్‌ఒడబ్ల్యూపి 2022 నివేదిక ప్రకారం మొత్తం మనదేశ జనాభా 140.66 కోట్లు. ఈ మొత్తం జనాభా లో 0–14 ఏళ్ల వయస్సుమధ్య జనాభా 25 శాతం, 10–19 ఏళ్లవారు 18 శాతం, 10–24 ఏళ్లవారు 27 శాతం, 15–64 ఏళ్ల వారు 68 శాతం, 65 సంవత్సరాలు దాటిన వారు ఏడు శాతం ఉన్నారు. సంతాన ఉత్పత్తి రేటు 2.1 శాతంగా ఉంది. పురుషుల సగటు జీవితం 69 ఏళ్లు. స్త్రీల సగటు జీవిత కాలం 72 ఏళ్లుగాఉంది. జనాభా నియంత్రణ పాటిస్తూ సహజ వనరు లను అవసరాల మేరకువాడుకుంటూ మూఢనమ్మకాలను వీడి, కుల, మతాలకు అతీతంగా మానవులు వనరుగా మారాలే తప్ప, భూమికి భారంగా మారరాదు. ●

# సరిహద్దు సైనికుల సేవలు అనుపమానం

రామకిష్టయ్య సంగనభట్ల

భారతదేశ ప్రజలు అనుక్షణం ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా ఉన్నారంటే కారణం భారత సైనికులు ఇరవై నాలుగు గంటలు సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తూ ఎడారి ఎండల్ని, మంచుకొండల మంచును, నిరంతరం కురిసే వర్షాలను లెక్కచేయకుండా దేశ రక్షణలో ప్రాణత్యాగానికైనా సిద్ధపడి ఉండడం వల్ల మాత్రమే. కోట్లాది భారతీయుల కోసం తమ కుటుంబాలకు దూరంగా మంచుకొండల్లో, ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికిరెప్పలా కాపలా కాస్తూ, కేవలం దేశరక్షణకే పరిమితం కాకుండా వరదలు, భూకంపాల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల రక్షణలోనూ ముందుంటున్న సైనికుల రుణాన్ని ఏవిధంగా తీర్చుకోవడం సాధ్యం. దేశానికి అన్నం పెట్టేది రైతన్న అయితే, దేశాన్ని కాపాడేది సైనికుడు. అందులోనూ త్యాగానికి ప్రతీక సైనికుడు. అందుకే 'జై జవాన్ ఆ తరువాత జై కిసాన్' అని దేశ మలి ప్రధాని లాల్ బహదూర్ లాంటి పెద్దలు అన్నారు. దేశ సేవకోసం ఎంతో మంది సైనికులు, సరిహద్దులో విధులు నిర్వర్తిస్తున్నారు. సైనికులలో మూడు బృందాలుండేవి. మద్రాస్ శాపర్స్, బెంగాల్ శాపర్స్, బాంబే శాపర్స్ ఉండగా 1932 నవంబర్ 18న వీటిని విలీనం చేశారు. అప్పటి నుంచి వీరిఅత్యున్నత సేవలు చరిత్రలో భాగమయ్యాయి. అటు యుద్ధ సమయంలోనూ, ఇటు శాంతి సమయాలలోనూ వీరి సేవలు అసమానంగా సాగుతూ వస్తున్నాయి. భారతీయ సైన్యం చరిత్ర కొన్ని వేల సంవత్సరాలకు పైబడిందే. మహాభారత కాలాల్లో కురుక్షేత్ర సంగ్రామంలో లక్షలాది మంది యుద్ధంలో పాల్గొన్నారు. రథాలు, గుర్రాలు, ఏనుగులపై యుద్ధం సాగించడమే కాకుండా నేలపై నుంచి కూడా యుద్ధం చేశారు. అప్పట్లో విశ్వశాంతి, ధర్మ పరిరక్షణల కోసం అనేక యుద్ధాలు జరిగాయి. క్రమక్రమంగా రాజ్యవిస్తరణ కాంక్షతో, నాగరికత పెరిగే కొద్దీ వాయవ్య దిశగా హిందూకుష్ పర్వతాల ద్వారా చొరబాట్లు పెరిగాయి. ఎన్నో శతాబ్దాల పాటు అక్కడ పర్యవేక్షణ లేదు. ఆ తరువాత చొరబాట్లకు అనేక మార్గాలు ఏర్పడ్డాయి. వీటిని ఎదుర్కొనేందుకు ఆయా ప్రదేశాల రాజ్యాధినేతలు యుద్ధాలు చేయాల్సి వచ్చేది. స్వదేశీ తెగల్లోని సైన్యం ప్రధాన ఆయుధాలు విల్లు, బాణాలు. ఆనాటి యుద్ధకారణాలు పరిమితంగా ఉండేవి. మనుగడ, చొరబాట్లకు సంబంధించినవే ఎక్కువ. భారతీయరాజకీయ చరిత్రలో చెప్పుకోదగ్గ తొలి చొరబాటు క్రీ.పూ.327లో అలెగ్జాండర్ ఆధ్వర్యంలో గ్రీకులది. ప్రాచీన భారతీయ సాహిత్యంలో రాజకీయాల్లో యుద్ధాల ప్రస్తావనలు ప్రముఖంగా కనిపిస్తాయి. చంద్రగుప్త మౌర్యులు కాలంలోని సైన్యం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. ఆనాటి సైనిక చరిత్రకు అర్థశాస్త్రం ప్రామాణికం లాంటిది. కళింగ రాజుల కాలంలో యుద్ధభూమిలోకి ఏనుగులు వచ్చాయి. ఇవి 17వ శతాబ్ది దాకా సాగాయి. మౌర్యులకాలంలో శాంతిస్థాపన జరిగినది. గుప్తుల



కాలంలో మనదేశానికి ప్రపంచ గుర్తింపు లభించినది. ఈ విధంగా రాజ్యాల రక్షణకోసం సైన్యం, సైనిక అవసరాలు కలిగాయి. స్వాతంత్ర్యం సాధించుకున్నాక, స్వతంత్ర రాజ్యమైన కాశ్మీర్ మహారాజు ఇటు భారతదేశంలో లేదా అటు పాకిస్థాన్‌లో విలీనానికి అంగీకరించలేదు. ఈ కారణంగా పాకిస్థాన్ కొంత మంది చొరబాటుదారులను కాశ్మీరుకుపంపి ఊళ్లను ఆక్రమించుకోసాగింది. మరికొద్ది రోజులను తనసైన్యాన్ని పంపి కాశ్మీరును ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మహారాజు భారత ప్రభుత్వాన్ని శరణుకోరి భారతదేశంలో కాశ్మీర్‌ను విలీనం చేయడానికి అంగీకరించి ఒప్పందం చేశాడు. అప్పుడు భారత ప్రభుత్వం జనరల్ తిమ్మయ్య నేతృత్వంలో సైన్యాన్ని పంపి పాకిస్థాన్ సైన్యాన్ని కాశ్మీర్ నుండి వెళ్లగొట్టే చర్యలు చేపట్టింది. ఆ సమ యంలో ఐక్యరాజ్యసమితి రెండు దేశాల మధ్య శాంతి చర్చలు ప్రారంభించి సరిహద్దురేఖను నిర్ణయించడంతో వివాదానికి తెరపడింది. తర్వాత బ్రిటిష్, ఫ్రెంచ్ సైన్యాలు భారతదేశాన్ని విడిచివెళ్లినా, పోర్చుగీసు సైన్యం విడిచి వెళ్లక గోవా, డామన్ దయ్యులను తన ఆధీనంలో ఉంచుకుంది. పోర్చుగీస్ అధికారులు చర్చలకు అంగీకరించకపోవడంతో భారతప్రభుత్వం ఆపరేషన్ విజయ్‌పేరుతో సైన్యాన్నిపంపింది. భారత సైన్యాన్ని తట్టుకోలేక పోర్చుగల్ దేశం భారతదేశంలో సంధికి ఒప్పుకొని అన్ని ప్రాంతాలను విడిచి వెళ్లేందుకు అంగీకరించింది. చైనాతో 1962లో జరిగిన యుద్ధంలో సైన్యం అంతులేని సాహసాలు ప్రదర్శించారు. కాశ్మీర్ ప్రజలు పాకిస్థాన్‌కు మద్దతు ఇస్తారుఅన్న అపోహలతో 1965లో పాకిస్థాన్‌అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ తన సైన్యాన్ని పంపికాశ్మీర్‌ను కొంతమేరకు ఆక్రమించుకున్నాడు. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ఈయుద్ధంలోనేఅత్యధికంగా యుద్ధ ట్యాంకులను ఉపయోగించారు. భారత ఆర్మీ హోరాహోరీగా పోరాడి అందుబాటులోఉన్న యుద్ధ ట్యాంకులన్నీవినియోగించి పాక్‌సైన్యానికి తానేమిటో చూపెట్టింది. భారత్ 128 ట్యాంకులను నష్టపోయింది. 150పాక్ ట్యాంకులను ధ్వంసం చేసి 152 ట్యాంకులను చేజిక్కించుకొంది. 1971లో తూర్పు పాకిస్థాన్‌లో జరిగిన తిరుగుబాటుతో దాదాపు కోటి మంది శరణార్థులు భారతదేశానికి రావడంతో భారత్–పాక్ యుద్ధం మొదలైంది. తూర్పు పాకిస్థాన్‌కు పశ్చిమ పాకిస్థాన్ నుండి విమోచన కల్పించడం భారత్‌కు అన్నివిధాలా శ్రేయస్కరమైంది. తన బలగాలన్నిటినీ పశ్చిమ పాకిస్థాన్ వైపే గురిపెట్టగలిగింది. భారత సైన్యం జనరల్ ఆరోరా నేతృత్వంలో పాక్ సైన్యాన్ని లాహోర్ వరకు తరిమికొట్టి 90వేల యుద్ధ ఖైదీలను పట్టుకొంది. పాక్ ఓటమిని అంగీకరించడంతో ఈ యుద్ధం ముగిసింది. 1999లో పాకిస్థాన్ తన సైన్యాన్ని పంపి తీవ్రవాదులతో కలిసి ఆ ప్రాంతాలు ఆక్రమించుకుంది. నెమ్మదిగా కీలకమైన బటాలిక్, ద్రాస్, టైగర్ హిల్‌లను ఆక్రమించుకోవడంతో భారత్ రెండు లక్షల మంది సైన్యాన్ని సిద్ధం చేసింది. కార్గిల్ యుద్ధం జరుగుతున్న ప్రాంతాలకున్న పరిమితుల వల్ల 30వేల మంది మాత్రమే పాల్గొన్నారు. సైన్యం అనేక కీలక పర్వతాలలో, చెక్ పోస్టుల వద్ద ఉన్న తీవ్రవాదులను సమర్థవంతంగా ఎదుర్కొని రెండు నెలల్లో అన్నింటినీ స్వాధీనం చేసుకుంది. ఇలా భారత సరిహద్దులలో సైన్యం అంతులేని ధైర్య సాహసాలు ప్రదర్శిస్తూ, సకల త్యాగాలకు సిద్ధపడి, ప్రాణాలను పణంగా పెట్టి అనుక్షణం అప్రమత్తులై దేశరక్షణ చేస్తున్నారు. ●

## ఇక ఎల్‌పిజి సిలిండర్లకు
# క్యూఆర్ కోడ్



**న్యూఢిల్లీ, నవంబరు 17:** డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గ్యాస్ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా ప్రత్యేక చర్యలకు ఉపక్రమించింది. ఇందుకోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను తీసుకువచ్చినట్లు కేంద్రం ప్రకటించింది. ఈ క్యూఆర్ కోడ్ కారణంగా గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్, గ్యాస్ సిలిండర్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేయొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. క్యూఆర్ కోడ్‌ని స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేయడం ద్వారా సదరు సిలిండర్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందవచ్చు. ఈ కోడ్ సిలిండర్‌కి ఆధార్ కార్డ్‌లా పనిచేస్తుందని, డొమెస్టిక్ సిలిండర్ల నియంత్రణకు ఇది దోహదపడుతుందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. ఇది విప్లవాత్మకమైన మార్పు అని పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో 20వేలు ఎల్‌పిజి సిలిండర్లకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారు. రానున్న మూడు నెలల్లో అన్ని 14.2 కేజీల డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్లు క్యూఆర్ కోడ్‌తో వస్తాయని, అన్ని పాత సిలిండర్లపై ప్రత్యేక స్టిక్కర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌తో గ్యాస్ సిలిండర్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయొచ్చు. స్కాన్ చేసిన తర్వాత స్క్రీన్‌పై సిలిండర్‌కు సంబంధించిన పూర్తి సమాచారం కనిపిస్తుంది. సిలిండర్ పంపిణీదారు ఎవరు, ఎక్కడి నుంచి సరఫరా అయ్యిందో కూడా అందులో కనిపిస్తుంది. సిలిండర్ ఎప్పుడు, ఎక్కడ విడుదలైంది. దాని డెలివరీ బాయ్ ఎవరో కూడా కస్టమర్‌కు తెలుస్తుంది. ప్లాంట్ నుంచి ఇంటికి చేరే మొత్తం ప్రయాణాన్ని స్క్రీన్‌పై చూడొచ్చు. గ్యాస్ సిలిండర్ బరువు, గడువు తేదీ వంటి పూర్తి వివరాలను కూడా మీరు స్క్రీన్‌పై చూడవచ్చు.

**క్యూఆర్ కోడ్ ప్రయోజనాలు:** గ్యాస్ సిలిండర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ సహాయంతో వినియోగదారుడు సిలిండర్ ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చు. సిలిండర్ బరువు, గడువు తేదీ వంటి వివరాలను కూడా తెలుసుకోవచ్చు.

ఈ సిలిండర్ ఎక్కడ ఫిల్ చేశారో కూడా తెలుసుకోవచ్చు. వినియోగదారులు చాలా సార్లు తమ గ్యాస్ సిలిండర్ పంపిణీదారుని గుర్తించడంలో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి సందర్భంలో క్యూఆర్ కోడ్ ద్వారా తమ సిలిండర్ పంపిణీదారు ఎవరో తెలుసుకునే అవకాశం ఉంటుంది. క్యూఆర్ కోడ్ ద్వారా గ్యాస్ సిలిండర్ భద్రతా పరీక్షలు జరిగాయా? లేదా? అనే వివరాలు కూడా తెలుపుతుంది. క్యూఆర్ కోడ్ సహాయంతో గ్యాస్ సిలిండర్ల దొంగతనం, హోర్డింగ్‌ను నిరోధించవచ్చు.

# పన్నుల పెంపు, ప్రభుత్వ వ్యయంలో కోత
# రుణాలు తగ్గించేందుకు ప్రణాళికలు



## బ్రిటన్ ప్రధాని, ఆర్థిక మంత్రుల
# కొత్త బడ్జెట్

**లండన్, నవంబరు 17:** బ్రిటన్ ఆర్థిక మంత్రి జెరేమీ హంట్ పన్నులను పెంచారు. ప్రభుత్వ వ్యయంపై కఠిన ఆంక్షలు విధించి క్రమబద్ధీకరణకు, హేతుబద్ధతకు పెద్దపీటవేస్తూ బ్రిటన్‌లో కొత్తబడ్జెట్‌ను రూపొందించారు. బ్రిటన్‌పార్లమెంటులో హంట్‌మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే మాంద్యంలో ఉందని, వీటిని అధిగమించేందుకు కఠిన కార్యాచరణ తప్పదని పేర్కొన్నారు. గతప్రధాని లిజ్‌ట్రస్ హయాంలో గాడితప్పిన ఆర్థిక క్రమశిక్షణను ట్రాక్‌లోకి తీసుకురావాల్సి ఉందని ఆయన అన్నారు. వచ్చే ఏడాది మరింత కఠినంగా ఉంటుందని, ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఆర్థిక మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు కొన్ని ఆంక్షలు, పరిమితులు కూడా మనకు అవసరమని అందువల్లనే ప్రభుత్వ వ్యయాన్ని క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రెజరీ వద్ద నగదులభ్యత తక్కువగా ఉందని, భారీస్థాయిలో డిమాండ్ ఉందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో విధించిన 45 బిలియన్ పౌండ్ల పన్నులకోతపై ఇప్పటికే యూటర్న్ తీసుకున్న సంగతి తెలిసిందే. వీటికితోడు మరింతగా వ్యయం క్రమబద్ధీకరించాలని హంట్ చెపుతున్నారు. ఆర్థికవేత్తగా మంచిపేరున్న ప్రధానిరిషిసునక్ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న మూడు వారాల్లోనే దేశ ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించేందుకు కసరత్తులు ముమ్మరంచేసారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఇంధన ధరలు పెరిగిపోవడంతో దేశ ప్రజల్లో ఆర్థిక భారం ఎక్కువవుతున్నదన్న విమర్శలు ఇప్పటికీ చెలరేగుతున్నాయి. ఈ మాంద్యంగా ఏర్పడి చివరకు ఆర్థికవృద్ధిని దెబ్బతీస్తుందని విమర్శలు చెలరేగాయి. సునక్ ఇప్పటికే దీర్ఘకాలిక ప్రణాళికతో దేశంలో ఆర్థిక సుస్థిరత అవసరం అవసరమని ఆయన అన్నారు. ప్రభుత్వ వ్యయంలో 30 బిలియన్‌పౌండ్ల కోతను విధించవచ్చని, పన్నులవరకూ 24 బిలియన్ పౌండ్లమేర పెంచే అవకాశం ఉందని బ్రిటన్‌మీడియా వెల్లడిస్తోంది. ఇంధన కంపెనీల విండ్‌ఫాల్ లాభాలపై పన్నులు పెంచేయోచన కూడా ఉంది. విద్యుత్ బిల్లులు, సహజవాయు కొరతను అధిగమించేందుకు ఈచర్యలు తప్పవనే భావిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ద్రవ్యోల్బణం 41 ఏళ్ల గరిష్టానికి చేరింది.అక్టోబరులో 1.1శాతంగా ఉంది. సంక్షేమ లబ్దిదారులు, పింఛన్‌దారులు కూడా వారికి ఎక్కువ మొత్తం అందుతుందన్న ఆశల్లో ఉన్నారు. అల్పాదాయ కుటుంబాలు స్కూళ్లలో ఉచితభోజన పథకం విస్తరించాలని కోరుతున్నారు. అయితే వనరులు ఇపుడు పరిమితంగా ఉన్నాయి. బడ్జెట్‌లోటు 40 బిలియన్ పౌండ్లవరకూ నమోదవుతోంది. ప్రభుత్వ నిధుల సమన్వయంచేసుకుంటూ ఆర్థిక సుస్థిరతవైపు తీసుకెళ్లేందుకు సునాక్ యోచిస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న జీవన వ్యయాన్ని కట్టడిచేయాల్సిన అవసరం ఉందని, ప్రజలవద్ద సొమ్ములు లేకపోయినా ఖర్చులు మాత్రం పెరుగుతున్నాయని పార్లమెంటులో ప్రతినిదులు వివరించారు. ఇక ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం, కొవిడ్ అనంతర పరిణామాలతో ఆర్థికవ్యవస్థ బీటలు వారింది. వీటికితోడు యూరోపియన్ కూటమినుంచి బ్రిటన్ బైటకు రావడం బ్రిటన్ ఆర్థిక వ్యవస్థపై మరింత భారం పెంచిందన్న అభిప్రాయాలున్నాయి. ఆర్థికవృద్ధి మూడోత్రైమాసికంలో 0.2శాతం క్షీణించిందని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ అంచనావేసింది. మరోరెండేళ్లపాటు ఈ మాంద్యం తప్పదన్న అంచనాలు కూడా ఉన్నాయి. ట్రస్ ప్రకటించిన పన్నులకోతకు ఇపుడు ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని ఆర్థికనిపుణులు విమర్శిస్తున్నారు. ప్రధానిగా సునక్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ట్రస్ విధానాల్లో ఎక్కువశాతం రివర్స్‌చేసారు. రానున్న 15 ఏళ్లలో ప్రభుత్వ రుణాలను తగ్గించడంతోపాటు చెల్లింపులను కూడా తగ్గించాలని అంటే ప్రభుత్వ వ్యయాన్ని క్రమబద్ధీకరించుకోవాలని వారు పేర్కొంటున్నారు. బ్రిటన్‌ప్రభుత్వరుణం 2007లో 36శాతం ఉంటే ప్రస్తుతం ఆర్థిక ఉత్పత్తి అంటే ఆర్థికవృద్ధితో సమానంగా పెరుగుతోంది. 83శాతానికి చేరింది. కొవిడ్‌పరిణామాలు, ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వంటి వాటితో బ్రిటన్ జిడిపిలో ప్రభుత్వ రుణం 98శాతానికిపెరిగిపోయింది. 1963తో పోలిస్తే అత్యంత గరిష్టస్థాయికి చేరింది. రెండోప్రపంచయుద్ధం చీకటిరోజులనుంచి ఇప్పటికీ బ్రిటన్ కోలుకుంటూనే ఉంది. బ్రిటన్‌లోని ఐదో వంతు ప్రజానీకంపై ఇంధనం, ఆహారుత్పత్తులు, హౌసింగ్ ధరలు పెరుగుతున్న తరుణంలో ప్రభుత్వ వ్యయాన్ని భారీగా తగ్గించడం కూడా విపరీతపరిణామాలు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# జ్ఞానవాపి పిటిషన్‌పై విచారణ



## ఆమోదించిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

**లక్నో, నవంబరు 17:** వారణాసిలోని జ్ఞానవాపి మసీదు సముదాయం లోపల బయల్పడిన శివలింగానికి పూజలు, ప్రార్థనలు చేసుకోవడానికి అనుమతించాలని దాఖలైన పిటిషన్ స్థానిక కోర్టులో విచారణకు రానున్నది. జ్ఞానవాపి మసీదు సముదాయంలోకి ముస్లింలను అనుమతించకూడదని, ఆ ప్రాంతాన్ని హిందువులకు అప్పగించాలని కూడా ఆ పిటిషన్‌లో కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్ విచారించదగినదేనని గురువారం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు తెలిపింది. కాగా, జ్ఞానవాపి వివాదానికి సంబంధించిన ప్రధాన పిటిషన్‌పై వారణాసిలోకి మరో కోర్టులో విచారణ కొనసాగుతున్నది. దశాబ్దాల కాలం నుంచి మందిర్, మసీదు వివాదం కొనసాగుతున్నది. ఇదిలా ఉండగా.. దిగువ కోర్టు ఆదేశాల మేరకు ఈ యేడాది మొదట్లో నిర్వహించిన విడియో సర్వేలో జ్ఞానవాపి మసీదు సముదాయంలోని ఓ బావిలో శివలింగం బయటపడిన విషయం విదితమే. మసీదు సముదాయంలో బయటపడిన శివలింగం ప్రాశస్త్యాన్ని, దాని ప్రాచీనతను నిర్ధారించడానికి శాస్త్రీయమైన పరిశోధన నిర్వహించిన అవసం ఎంతైనా ఉందని హిందు మహిళలు దాఖలు చేసిన పిటిషన్‌లో కోర్టుకు విన్నవించారు. అయితే హిందూ మహిళలు తొలుత దాఖలు చేసిన పిటిషన్‌లో జ్ఞానవాపి మసీదు సముదాయంలో ఉన్న ఆ పవిత్ర స్థలంలో యేడాది పొడవునా ప్రార్థనలు, పూజలు జరుపుకునేందుకు అనుమతించాలని కోరారు. ఆ మసీదు సముదాయంలో ఓ శివలింగమే కాకుండా ఇంకా హిందూ దేవీ దేవతల పురాతన విగ్రహాలు ఉన్నాయని ఆ హిందూ మహిళా పిటిషన్‌దారులు పేర్కొన్నారు. అయితే శివలింగానికి దాని పురాతనను నిర్ధారించడానికి శాస్త్రీయ పరిశోధనను మసీదు కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. హిందూ మహిళలు దాఖలు చేసిన పిటిషన్ కేవలం మసీదు సముదాయంలోని మందిరంలో పూజలు, ప్రార్థనలకు సంబంధించే తప్ప మొత్తం జ్ఞానవాపి నిర్మాణానికి సంబంధం లేదన్నారు. హిందువులు శివలింగమని చెపుతున్న ఆ నిర్మాణం వాస్తవానికి మతపరమైన కర్మకాండలు జరుపుకునేందుకు ఉద్దేశించిన ఫౌంటేయిన్ అని మసీదు కమిటీ వాదిస్తున్నది. అయితే హిందువుల తరఫున దాఖలైన పిటిషన్‌కు అసలు చట్టబద్ధతే లేదని వాదిస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను వారణాసిలోని కోర్టు సీనియర్‌మోస్ట్ న్యాయమూర్తి తోసిపుచ్చారు.

# ఆలయ ఆకారంలో ఉన్న బర్త్‌డే కేక్‌ను కట్ చేసిన కమల్‌నాథ్

## ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి



**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఆలయం ఆకారంలో ఉన్న బర్త్‌డే కేక్‌ను కట్ చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌పై బిజెపి నేతలు విరుచుకు పడుతున్నారు. ఇది హిందువులను అవమానించడం తప్ప మరొటి కాదని బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమల్‌నాథ్ కట్ చేసిన కేకు ఆలయం ఆకారంలో ఉండటంతో పాటు పైన హనుమంతుడి బొమ్మ, కాషాయ జెండా ఉంది. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కమల్‌నాథ్ తన సొంత పట్టణమైన చింద్వారాలో మూడు రోజుల పర్యటన సందర్భంగా ఈ ఘటన జరిగింది. మద్దతుదారులు కమల్‌నాథ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన ఇంటి వద్ద వేడుకలు నిర్వహించారు. వైరల్ అయిన వీడియోపై ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ మతపరమైన చిహ్నాలతో కూడిన కేక్‌ను కట్ చేయడం ద్వారా కమల్‌నాథ్ వారి మ ం నో భా వా ల న ు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమల్ నాథ్, ఆయన పార్టీ వారు నిజమైన భక్తులు కాదని, వారికి దేవుడితో ఎలాంటి సంబంధమూ లేదని అన్నారు. ఒకప్పుడు రామమందిర నిర్మాణాన్ని వ్యతిరేకించిన పార్టీకి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారని విమర్శించారు. అయితే అది ఎన్నికల్లో తమకు ప్రతికూలంగా మారుతుందని గ్రహించి హనుమంతుడి భక్తుడిగా మారిపోయారని ఎద్దేవా చేశారు.

# అరుణాచల్‌లోని డోన్యీపోలో ఎయిర్‌పోర్టు సిద్ధం
## నేడు ప్రారంభించనున్న ప్రధాని



**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఈశాన్యభారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రభుత్వం 690 ఎకరాల్లో రూ.640 కోట్లతోనిర్మించిన డోన్యీపోలో ఎయిర్‌పోర్టును ప్రధాని నరేంద్రమోడీ శనివారంప్రారంభిస్తున్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను దేశంలోని ఇతరప్రాంతాలకు కనెక్ట్‌చేసే లక్ష్యంతోనే ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరిగింది. ఇకపై వాణిజ్యం, పర్యాటక రంగపరంగా అరుణాచల్‌ప్రదేశ్ మరింత అభివృద్ధిలోకి వస్తుందని పిఎంఒ ప్రకటించింది. అంతేకాకుండాతన లోక్‌సభా నియోజకవర్గం వారణాసిలో కాశీ తమిల్ సంగమం పేరిట నెలరోజుల పాటు జరిగే దైవ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఎలాంటి వాతావరణంలో అయినా పగటిపూట కార్యకలాపాలకు ఈ ఎయిర్‌పోర్టు అనువుగా ఉంటుందని, అరుణాచల్‌ప్రదేశ్ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగానే ఈ ఎయిర్‌పోర్టుకు పేరుపెట్టినట్లు తెలిపారు. పురాతన సాంప్రదాయం డోన్యీ అంటే సూర్యుడు, పోలో అంటే చంద్రుడు అని అక్కడి భాషల్లో చెపుతారు. ఇద్దరిపేర్లతోకలిపి ఈ ఎయిర్‌పోర్టుకు డోన్యీపోలో ఎయిర్ పోర్టుగా నామకరనంచేసినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. పునరుత్పత్తి విద్యుత్ ఆధారంగానే ఎయిర్‌పోర్టు టెర్మినల్ భవనం పనిచేస్తుంది. ఇందన ఆదా ప్రణాళికలు అమలుచేస్తున్నట్లు పిఎంఒ వివరించింది. అంతేకాకుండా 600 మెగావాట్ల కామెంగ్ హైడ్రోపవర్‌స్టేషన్‌ను కూడా ప్రధాని జాతికి అంకితచేయనున్నారు. 8450 కోట్ల వ్యయంతో ఈప్రాజెక్టునుప ఊర్తిచేసారు. పశ్చిమ కామెంగ్‌జిల్లాలో 80 కిలోమీటర్లమేర ఈ ప్రాజెక్టుపరిధిలోకి వస్తుంది. అరుణాచల్ ప్రదేశ్ ఈ ప్రాజెక్టుతో విద్యుత్ మిగులు రాష్ట్రంగా మారిపోతుంది. అంతేకాకుండా హరితవిద్యుత్‌అమలు ప్రణాళికలో దేశ లక్ష్యాలకు ఈ ప్రాజెక్టు అండగా నిలుస్తుందని పిఎంఒ వెల్లడించింది. తమిళనాడుతో పవిత్ర వారణాసి నగరానికి ఉన్న సంబంధాలను స్పష్టంచేస్తూ నెలరోజులపాటు ఈకార్యక్రమం జరుగుతుందని ఈకార్యక్రమంలోనే పరిశోధకులు, విద్యార్థులు, మేధావులు, వాణిజ్యవేత్తలు, చేతివృత్తులవారు, కళాకారులు ఈ రెండుప్రాంతాలనుంచి వచ్చి పాల్గొంటారని పిఎంఒ వివరించింది. తమిళ నాడు నుంచి 2500 మందివరకూ ప్రతి నిదులు కాశీకి వస్తారు. వీరంతా వివిధ సదస్సుల్లో పాల్గొంటారు. వివిధ పీఠాలను సందర్శించి స్థానిక ప్రజలతో ముఖాముఃజరుపుతారు. చేతివృత్తులు, ఒకేజిల్లా ఒకే ఉత్పత్తి పథకం కింద రూపొందించిన ఉత్పత్తులు, పుస్తకాలు, డాక్యుమెంటరీలు, ఆహారశాలలు, కళావేదికలు పర్యాటక ప్రాంతాల వివరాలు వంటివి ఈ సదస్సుల్లో వివరిస్తారు.


# నగల దుకాణాల్లో చోరీ కేసు
## కేంద్రమంత్రికి అరెస్ట్ వారంట్ జారీ

**న్యూఢిల్లీ, నవంబరు 17:** పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో 13యేళ్ల క్రితం రెండు నగల దుకాణాల్లో చోరీలకు సంబంధించి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిషిత్ ప్రమాణిక్‌పై కోర్టు అరెస్ట్ వారెంట్ జారీచేసింది. ఈ కేసు విచారణ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు చేపట్టింది. మంత్రితో పాటు మరో నిందితుడిపై కూడా నవంబరు 11న అరెస్ట్ వారెంట్ జారీఅయింది. అయితే నిషిత్ ప్రమాణిక్ న్యాయవాది దులాల్ ఘోష్ వారి తదుపరి చట్టపరమైన చర్యను వెల్లడించలేదు. కోల్‌కతా హైకోర్టు ఆదేశాల మేరకు నార్త్ 24 పరగణాస్ జిల్లాలోని ప్రత్యేక ఎంపి/ఎమ్మెల్యే కోర్టు నుంచి అలీపుర్‌దూర్ కోర్టుకు ఈ కేసును బదలీ చేసినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జహర్ మజుందార్ పిటిఐకి తెలిపారు. కాగా నిషిత్ ప్రమాణిక్ ఉత్తర బెంగాల్‌లోని బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంలో ఉన్న దిన్హాటా పట్టణంలో నివాసి. 2019లో తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికైన ఈయన 2019 ఫిబ్రవరిలో బిజెపిలో చేరారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆయనను బహిష్కరించింది. ఈ కేసులపై సంప్రదించగా, అలీపుర్దూర్ పోలీసు సూపరింటెండెంట్ వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

# 26న దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆందోళనలు
## డిసెంబరు ఒకటినుంచి 11వరకూ కిసాన్ ర్యాలీలు

**న్యూఢిల్లీ, నవంబరు 17:** కేంద్రం రైతులకుఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చేస్తున్న జాప్యానికి నిరసనంగా సంయుక్త కిసాన్‌మోర్చా ఈనెల 26వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని రాజ్‌భవన్‌ల ముందు నిరసన ప్రదర్శనలునిర్వహించాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంచిందని ఎస్కేఎం ఆరోపిస్తోంది. రైతుసంఘాల సమాఖ్యగా ఆవిర్భవించిన ఎస్కేఎం కొత్త వ్యవసాయ చట్టాలను రద్దుచేసినతర్వాత స్పష్టమైన హామీలిచ్చిందనివాటిని నెరవేర్చడంలో ఇప్పటికీ జాప్యం జరుగుతోందని ఆరోపించారు. డిసెంబరు ఎనిమిదవ తేదీ భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయిస్తామని ఎస్కేఎం ప్రకటించింది. ఈనెల 19వ తేదీ ఫతేదివస్ లేదా విజయోత్సవ దినంగా పరిగణిస్తారని, కేంద్రం ఆరోజే కొత్త వ్యవసాయ చట్టాలను రద్దుచేస్తామని ప్రకటించిందని, రైతుల నిరవధిక ఉద్యమంతోనే కేంద్రంప్రకటించినందున 19వ తేదీని విజయోత్సవదినంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాఖ్యనేత దర్శన్‌పాల్ వెల్లడించారు. లోక్‌సభ, రాజ్యసభ ఎంపిలు, అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల వద్దకు రైతుల ర్యాలీలునిర్వహిస్తారని, వచ్చేనెల 1నుంచి 11వ తేదీవరకూ ఈ ర్యాలీలు కొనసాగుతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తమకు లిఃతపూర్వకంగా ఇచిచన హామీలను కూడా కావాలనే పెండింగ్‌లో ఉంచిందని ప్రభుత్వ హామీ మేరకే డిసెంబరు 9వ తేదీన ఉద్యమాన్ని నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకూ కనీసమద్దతుధరపై కమిటీని ఏర్పాటు చేయడం కానీ లేదా రైతులు, రైతునేతలపై నమోదుచేసిన అక్రమ కేసులనెత్తివేయడం జరగలేదని ఆయన ఆరోపించారు. కనీసమద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించాలని ప్రభుత్వం అంగీకరించాలన్నారు.

# రిపబ్లికన్ల పట్టుపెరగడంతో భవిష్యత్తుపై నాన్సీపెలోసి వ్యూహాలు
### తన నిర్ణయాలను వెల్లడించనున్న ప్రతినిధులసభ స్పీకర్




**వాషింగ్టన్, నవంబరు 17:** అమెరికా చట్టసభల స్పీకర్ నాన్సీపెలోసీ తన రాజకీయభవిష్యత్తుకు కసరత్తులు చేస్తున్నారు. ప్రతినిధులసభపై గ్రాండ్ ఓల్డ్‌పార్టీ రిపబ్లికన్లు పట్టుసాధించడం, డెమొక్రాట్లకు స్వల్పంగా ఆధిక్యత తగ్గడంతో నాన్సీపెలోసీ మరోసారి స్పీకర్ అయ్యే అవకాశం ఉంటుందా లేక పక్కకు తప్పుకుంటారా అన్నది ఇపుడు చర్చనీయాంశం కావడంతో నాన్సీ ఇపుడు తన వ్యూహాలకు పదునుపెట్టారు. డెమొక్రాట్ నేతగా నాన్సీపెలోసీని రిపబ్లికన్లు కొనసాగేందుకు సుముఖత వ్యక్తంచేస్తారా లేదా అన్నదే ఇపుడు తేలాల్సి ఉంది. తనభర్తపై పాశవికంగా జరిగిన దాడి తర్వాత జరిగిన మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు స్వల్ప ఆధిక్యత సాధించడంతో నాన్సీపెలోసీ స్పీకర్ పదవి కొనసాగుతుందా లేదా అన్నది అంతుబట్టకుండా ఉంది. చట్టసభల్లో రిపబ్లికన్ల పట్టుపెరగడంతో మరో సారి నాన్సీపెలోసీ కొనసాగుతారా లేక పక్కకువెళతారా అన్నది ఇపుడు అంతుబట్టకుండా ఉంది. ఆమె తన సన్నిహితులకు, శ్రేయోభిలాషులకు తన భవిష్యత్తుకార్యాచరణను వెల్లడించనున్నట్లు పెలోసీ ప్రతినిధి డ్రూ హ్యామ్మిల్ తెలిపారు. చట్టసభల్లో సమీకరణలు మారిన తర్వాత ఆమెకు సన్నిహితులు, బంధువులు, మద్దతుదారులనుంచి అనేక ఫోన్‌కాల్స్ వచ్చినట్లు హామ్మిల్ తెలిపారు. కాలిఫోర్నియానుంచి ఎన్నికైన డెమొక్రాట్ అభ్యర్థిగా నాన్సీ పెలోసీ అమెరికా చరిత్రలోనే చట్టసభలకు మొట్టమొదటి మహిళా స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అంతేకాకుండా డెమొక్రాట్‌పార్టీలో వచ్చేనెలలో జరిగే ఎన్నికలను సైతం ప్రభావితంచేస్తుందని నిపుణుల అంచనా. ప్రతినిధులసభలో మైనార్టీపార్టీగా నిర్వహించేపాత్రపైనా పార్టీలో చర్చజరగనున్నది. 1987లో చట్టసభకు ఎన్నికైన స్పీకర్ పెలోసీపై రిపబ్లికన్లు తరచూ చులకనచేయడం కూడా కొనసాగింది.

## 64.17 కోట్లకుపెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు
## 66.20 కోట్లకు చేరుకున్న మృతులు

**జెనీవా, నవంబరు 17:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గురువారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 64.17 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.20 లక్షలమందిచనిపోయారు. మరో 35,951 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.11కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.63 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.53 లక్షలమందిచనిపోయారు. మరో 7621 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.85 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.59 లక్షలమంది చనిపోయారు. మరో 7933 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.66 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.94 లక్షలమంది చనిపోయారు. మరో 9323 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 62.36 లక్షలమంది ఇప్పటికీ మృత్యుతుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.46 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమందిచనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,41,882 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 2,57,984 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,23,616 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాకేసులుంటే వారిలో 21,916 మందిచనిపోయారు.

# సావర్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలు సమర్థించను: ఉద్ధవ్



**ముంబై, నవంబరు 17:** విడి సావర్కర్ అంటే తమకు అపార గౌరవం ఉందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే అన్నారు. అలాంటి వ్యక్తిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సమర్థించబోనని తెలిపారు.అదే సమయంలో బిజెపిపైనా విమర్శలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కర్‌కు కేంద్రం ఎందుకు భారత రత్న ఇవ్వడం లేదని ప్రశ్నించారు.' భారత్ జోడోయాత్ర' లో భాగంగా వాసిం జిల్లాలో నిర్వహించిన ఓ సభలో రాహుల్ గాంధీ సావర్కర్‌పై విమర్శలు చేశారు. భారతీయ జనతా పార్టీకి, ఆరెస్సెస్‌కు ఆయనో చిహ్నామని పేర్కొన్నారు. అండమాన్ జైల్లో 2-3యేళ్ల పాటు ఉన్న సావర్కర్, క్షమాభిక్ష కోరుతూ బ్రిటిష్ వారికి అర్జీలు పెట్టుకున్నారని అన్నారు. సావర్కర్ గొప్ప ధైర్యసాహసాలు కలిగిన వ్యక్తి అంటూ ఆయనే వేరే పేరుతో పుస్తకాలు రాశారని పేర్కొన్నారు. బ్రిటిషర్ల నుంచి పింఛన్ తీసుకుంటూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేశారంటూ రాహుల్ విమర్శలు గుప్పించారు. దీనిపై బిజెపి మండిపడింది. చరిత్రను రాహుల్ గాంధీ వక్రీకరిస్తున్నారంటూ మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడణవీస్ తప్పుబట్టారు. అలాంటి వ్యక్తితో కలిసి కొందరు యాత్రల్లో పాల్గొంటున్నారని శివసేనను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బాల్ థాక్రే ఆశయాలకు వ్యతిరేకంగా ఉద్ధవ్ పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ వ్యవహారంపై ఉద్ధవ్ ఠాక్రే స్పందించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలను తప్పుబట్టారు. సావర్కర్‌పై ఆయన వ్యాఖ్యలను అంగీకరించబోనని చెప్పారు. సావర్కర్‌పై ఆయన వ్యాఖ్యలను అంగీకరించబోనని చెప్పారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 626, ఇద్దరు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,67,311

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 626 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,67,311కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,41,29,590మంది కోలుకోగా 7175 మంది దేశంలోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారు 5,30,546కు చేరినట్లు చెప్పారు.

# కువైట్‌లో ఏడుగురికి సామూహిక మరణశిక్ష

**కువైట్‌సిటీ, నవంబరు 17:** మరణశిక్షల అమలుపైప్రపంచవ్యాప్తంగా భిన్నస్వరాలు వినిపిస్తున్న తరుణంలో కొన్నిదేశాలు ఇప్పటికీ తమ చట్టాలప్రకారం వాటిని అమలుచేస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో అత్యంత అరుదుగా సంభవించే సామూహిక మరణశిక్షలను కువైట్ తాజాగా అమలుచేసింది. హత్యలతోపాటు వివిధ కేసుల్లో దోషులుగా తేలిన ఏడుగురు ఖైదీలకు కువైట్‌కేంద్ర కారాగారంలో మరణశిక్షను అమలుచేసింది. సామూహిక మరణశిక్షను విధించినవారిలోముగ్గురు కువైట్‌కు చెందిన పురుషులు. ఒక కువైట్‌మహిళ ఉన్నారు. వీరితోపాటు సిరియా, పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరుపురుషులు, ఇథియోపియాకు చెందిన మరో మహిళ ఉన్నట్లు అధికారిక మీడియా కునా వెల్లడించింది. అయితే ఏ విధానంలో వారికి మరణశిక్ష అమలుచేసారనే అంశంపై స్పష్టత రాలేదు. సాధారణంగా అక్కడ ఉరితీసే పద్ధతిని పాటిస్తారు. మరణశిక్ష పడిన దోషులను సైనికులతో కాల్చిచంపే విధాన ంకూడా సౌదీ అమలుచేస్తోంది. కువైట్‌లోమరణదండన అరుదనే చెప్పాలి. 2017నుంచి ఇప్పటివరకూ ఒక్క మరణశిక్ష కూడా అమలుకాలేదు. ఆ ఏడాది ఒకేసారి ఏడుగురికి మరణశిక్ష పడింది. అందులో కువైట్‌లో అధికారంలో ఉన్నవారి కుటుంబసభ్యుడు కూడా ఉన్నారు. అంతకుముందు 2013లో ముగ్గురికి మరణశిక్షను అమలుచేసారు. అయితే కువైట్‌లో సామూహిక మరణ శిక్షలను అమలుచేయడాన్ని యూరోపియన్ యూనియన్ తప్పుపట్టింది. ఈ చర్యలవల్ల వీసాలేకుండా యూరోపియన్ యూనియన్‌లో పర్యటించేవారి జాబితాలో కువైట్‌పేరు కోల్పోయే ప్రమాదం ఉందని స్పష్టంచేసింది. ఈ విధానంపై యూరోపియన్ పార్లమెంట్ ఓటింగ్‌నిర్వహించే ఒకరోజు ముందే సామూహిక మరణశిక్షలు అమలుచేయడంతో యూరోపియన్ యూనియన్ ఈచర్యలపై తీవ్ర నిరసన వ్యక్తంచేసింది.

18-11Pg6exHMNWJQE- final:Layout 1 11/18/22 12:32 AM Page 1



## వికేంద్రీకరణకు మద్దతుగా రాయలసీమ వాసుల ర్యాలీలు, దీక్షలు

### వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి

### సామాజిక మాధ్యమాల్లో విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు సానుభూతి కార్డుతో ఆంధ్రుల మనసులు గెలుచుకోలేరని వైయస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా విజయసాయిరెడ్డి ఒక ప్రకటనను విడుదల చేశారు. నాకు 2024 అసెంబ్లీ ఎన్నికలే చివరి ఎన్నికలు, అప్పుడు నన్ను గెలిపించి పంపితేనే నేను రాజకీయాల్లో ఉంటాను అంటూ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటనలో ప్రజలను వేడుకున్న తీరు తెలుగుదేశం రాజకీయ భవితవ్యానికి సంకేతమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో నాకు అధికారం అప్పగించకపోతే నేను శాశ్వతంగా ఇంట్లోనే కూర్చుంటా అనే తీరులో మాజీ హైటెక్ ముఖ్యమంత్రి అఃలాంధ్ర ప్రజానీకాన్ని బతిమాలుకుంటూ బెదిరించడం అం ధ్రప్రదేశ్ పౌరులను దిగ్భ్రాంతి కలిగిస్తోందన్నారు. 1978 నుంచీ క్రియాశీల ఎన్నికల్లో రాజకీయాల్లో కొనసాగుతున్న కుప్పం ఎమ్మెల్యేగారు పొరుగున ఉన్నతమిళనాడు రాజకీయాల నుంచి ఎంతో కొంత నేర్చుకుంటే ఆయనకూ, ఆయన పార్టీకి మంచిదని అన్నారు.



ఎందుకంటే ప్రజల సానుభూతి కార్డునుగాని లేదా లూజర్ కార్డును గాని ముఖ్యమంత్రి పదవి వెలగబెట్టిన నాయకుడు జనం ముందు బయటకు తీస్తే ఓటర్లు మెచ్చరని చెప్పారు. అంతేకాదు, ఈ ప్రాంతీయపక్షం అధినేతకు ఆత్మవిశ్వాసం లేదంటూ ఈసడించుకుంటారు. ఈ సందర్భంగా తమిళనాడు రాజకీయ దగ్గజం, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎంకె. స్టాలిన్ తండ్రి ఎం. కరుణానిధి గారి గురించి గుర్తు చేసుకుందాం. వరుసగా మూడు ఎన్నికల్లో ఓడినా కరుణానిధి బీద అరుపులు అరవలేదు అని గుర్తుచేశారు. 1969-76 మధ్యలో దాదాపు 7 సంవత్సరాలు తమిళనాడు సీఎంగా ఉన్న కరుణానిధి వరుసగా 1977, 1980, 1986 ఎన్నికల్లో ఓడిపోయారు. అంటే ఆయన నేతృత్వంలోని ద్రావిడ మున్నేట్ర కజగం పరాజయం పాలయింది. చివరికి నాలుగో ప్రయత్నంలో ఆయన పార్టీ 1989 జనవరి ఎన్నికల్లో విజయం సాధించింది. కరుణానిధి 13ఏళ్ళ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి పీఠం ఎక్కారు. అంతేగాని చంద్రబాబు మాదిరిగా తాను ఓడిపోయిన ఏ అసెంబ్లీ ఎన్నికల ముందు, నాకివి చివరి అసెంబ్లీ ఎన్నికలు నాపార్టీని గెలిపించి నన్ను సీఎం ను చేస్తే నేను రాజకీఆయల్లో ఉంటా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటా అని తమిళ ప్రజలను వేడుకోలేదు. బెదిరించలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలోఓటమి ఎందురైనా నిరాశ చెందని నాయకులనే ప్రజలు ఇష్టపడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఉన్న దివంగత జననేత వైయస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడినా నిరంతరం జనం మధ్యనే ఉన్నారన్నారు. 2004లో ముఖ్యమంత్రి అయ్యాక ఐదేళ్ళు పదవిలో కొనసాగి 2009 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి మళ్లీ సీఎం అయ్యారు. అంతేగాని ఆయన 2003లో చేసిన పాదయాత్రలో ఎక్కడా నాకు ఇవే చివరి ఎన్నికలు అనలేదు. జనం సానుభూతి కోసం ప్రయత్నించలేదు. దివంగత నేతల కరుణానిధి, రాజశేఖరరెడ్డి రాజకీయ జీవిత చరిత్రలు టీడీపీ అధినేత ఇప్పుడైనా చదివి, సరైన మార్గంలో ముందుకు పోవడం నేర్చుకోవాలని విజయసాయిరెడ్డి హితవు పలికారు. వికేంద్రీకరణతోనే అన్నిప్రాంతాలకు సమాన అభివృద్ధి సాధ్యపడుతుందని ఈ దిశగా చర్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి యజ్ఞంలా చేపడుతున్నారని విజయసాయిరెడి పేర్కొన్నారు. వికేంద్రీకరణ రాయలసీమ అభివృద్ధికి దిక్సూచి అని సీమ ప్రజానీకం ర్యాలీలు, దీక్షలు, సమావేశాల ద్వారా చాటిచెప్పారని అన్నారు శ్రీబాగ్ ఒడంబడికకు 85 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా సీమవ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చా కార్యక్రమాలు, సత్యాగ్రహ దీఓలు నిర్వహించారు. భవిష్యత్‌లో వేర్పాటువాదం రాకుండా పాలనా వికేంద్రీకరణ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలన్న సీఎం జగన్ సంకల్పానికి పెద్ద ఎత్తున మద్దతు పలికారని అన్నారు. జీ 20 దేశాల సదస్సులో ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం సత్తాను సాధించిన విజయాలను ప్రపంచదేశాలకు వివరించారని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రపంచంలో 5వ అతిపెద్ద ధనిక దేశంగా గుర్తింపు పొందిన భారతదేశపు ప్రధాని నరేం ద్ర మోదీ 140 కోట్ల ప్రజలకు ప్రతినిధిగా సదస్సులో ఏమి చెబుతారో అని ప్రపంచ దేశాలు ఉత్సుకతతో ఎదురుచూశాయని అన్నారు. చంద్రబాబుకు రానున్న 2024 ఎన్నికలే చివరి ఎన్నికలని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. 2019 లో బైబై బాబు చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు 204 ఎన్నికల్లో బాబుకు గుడ్ బై చెబుతారని అన్నారు.

# ప్రపంచ టెలికమ్యూనికేషన్‌రంగంలో మహిళల ప్రతిభ

### టెక్నాలజీ అభివృద్ధిలో దేశాలన్నీ భారత్‌వైపు చూస్తున్నాయి! -కుగ్రామం నుంచి ప్రపంచదేశాల జాబితాలోకి.. - ఆర్ఆర్‌బి సభ్యురాలిగా రేవతి ఎంపిక



భారతదేశం తరపున ఆర్ఆర్‌బి సభ్యురాలిగా ఎంపికైన రేవతిని సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు తదితరులు

**తొట్టంబేడు, నవంబర్ 17 ప్రభాతవార్త** ప్రపంచ దేశాల్లో సంచలనాలకు తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలు పెట్టింది పేరు. కంప్యూటర్ మాంత్రికుడు సముద్రాల బాబూ శ్రీకాళహస్తికి సుమారు పది కిలో మీటర్ల దూరంలోని కాటూరు గ్రామానికి చెందిన వారు. అలాగే దోమల నివారణకు ఆకు పసర్లతో తయారు చేసిన వారు గ్రామానికి చెందిన యువకులే. ఇలా ఈ ప్రాంతంలోని ఎందరో మేధావులు ప్రపంచ దేశాల్లో గుర్తింపు పొందుతూ భారత దేశ ఖ్యాతినే కాక, శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్నారు. ఇక ప్రస్తుతం టెక్నాలజీ రంగంలో రాణించి ప్రపంచదేశాల సమావేశంలో ఎన్నికై భారత దేశ పేరు ప్రఖ్యాతులను ఇనుమడింపజేసింది రేవతి. ఈ సందర్భంగా చిన్నకనపర్తి గ్రామానికి విచ్చేసిన ఆమె ఆత్మీయ సభలో మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధిలో ప్రపంచంలోని చిన్న, పెద్దదేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని భారతదేశం నుంచి ప్రపంచ టెలికమ్యూనికేషన్స్ యూనియన్ రంగంలో రేడియో రెగ్యురేటరీ సభ్యురాలు(ఆర్ఆర్‌బి)గా ఎంపికైన మన్నేపల్లి. రేవతి అన్నారు. ప్రపంచంలోని అక్టోబర్ 2న రుమానియాలో జరిగిన ఎన్నికల్లో 180 ప్రపంచ దేశాలు పాల్గొన్న ఎన్నికల్లో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం చిన్నకనపర్తి గ్రామానికి చెందిన కోడలు మన్నేపల్లి. రేవతి 139 ఓట్లు సాధించి భారతదేశ ప్రతిష్టను పెంచి తొలిమహిళగా నిలిచారు. ఈనేపథ్యంలో గురువారం తన అత్తగారిల్లు తొట్టంబేడు మండలం చిన్నకనపర్తి గ్రామానికి చెందిన మన్నేపల్లి రేవతి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు కొండాపురంలో ఓవ్యవసాయ కుటుంబంలో పుట్టింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యాభ్యాసం తర్వాత డిప్లొమాలో బంగారు పతకం సాధించానని ముందుప్రణాళిక రూపకల్పనతో జెఎన్‌టియులో బి.టెక్‌పూర్తిచేసి ఇక్కడ కూడా బంగారు పతకాన్ని సాధించింది. అనంతరం తన తెలివితేటలతో ఇస్రోలో ఉద్యోగం పొందింది. 1996లో జాయింట్ టెలికమ్యూనికేషన్స్ ఉద్యోగం సాధించి అక్కడి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం న్యూఢిల్లీలోని మినిస్టరీ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్‌లో సుమారు 14సంవత్సరాలుగా పనిచేసి రికార్డు సాధించానన్నారు. ఇక్కడ చేసిన ప్రాజెక్టు పనులను గుర్తించిన ప్రధాని, కేంద్రమంత్రులు,ఆమెను ప్రపంచదేశాలు పాల్గొనే టెలికమ్యూనికేషన్స్ రంగంలో ప్రపంచదేశాలు నుంచి పాల్గొనే వ్యక్తుల్లో తొలిమహిళగా బరిలోకి దించింది. ప్రపంచ దేశాలు పాల్గొంటున్న రేడియో రెగ్యురేటరీ సభ్యురాలుగా ఎంపికచేసేందుకు తనను భారతదేశం నుంచి ప్రధానిమోడీ, కేంద్రమంత్రులు ఎంపికచేసి పంపారని, 50 దేశాల రీజియన్‌లో ఆసియా, ఫసిఫిక్, ఆస్ట్రోనేషియా పాల్గొన్నాయని అయితే 2014లో ఇండియా ఈపోటీల్లో ఓడిపోయిందని తర్వాత 2018లో పోటీచేయలేదని ఆమె తెలిపారు. నాలుగేళ్ళ అనంతరం 2022లో తనపై నమ్మకంతో పోటీకి పంపారని వివరించారు. దీంతో తనకు ప్రపంచ దేశాల నుంచి వచ్చిన సభ్యులందరు భారత్ తరపున తొలిసారి తనకు ఓటువేసి గెలిపించారన్నారు. 180దేశాలు ఓట్లు వేయాల్సి ఉందని అయితే అభివృద్ధి చెందిన దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని అయితే దేశానికి చెందిన వారికి ఎంపికచేస్తే మనకేంటని కొన్ని దేశాలు అనుకుంటున్నాయని అయితే భారతదేశం అన్ని దేశాలకు సహకారం అందిస్తుందన్న నమ్మకంతో తనకు ఓట్లు వేశారని ఆమె అభిప్రాయపడ్డారు. తనకు 1999లో తనకు గోగినేని మహేష్‌తో వివాహం అయ్యిందని తనకు అమ్మగారిల్లుతో పాటు అత్తగారిల్లు ఎంతో బాగుటుందన్నారు. ఉమ్మడికుటుంబంలో ఎంతో సంతోషంగా ఉండేవారమని తెలిపారు. టెక్నికల్‌గా ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రపంచదేశాలన్నీ స్విర్జల్యాండ్‌లోని జెనీవాలో ప్రతినిధులు హాజరవుతారన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీలో 12మంది సభ్యులు ఉంటారని వివరించారు. తనపై దేశ ప్రధాని, కేంద్రమంత్రులు ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా టెక్నాలజీని అభివృద్ది చేసే విషయంలో ముందుకురాణిస్తామన్నారు. ఆకాశమే హద్దుగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. తన భర్త మహేష్ సహకారంతో ముందుకెళ్తున్నానని పెద్ద కుమార్తె బిటెక్ పూర్తిచేసి ప్రస్తుతం జపాన్‌లో ఉద్యోగం చేస్తోందని, చిన్న కుమార్తె బిటెక్ చదువుతోందన్నారు.

## పోలండ్ క్షిపణి మాది కాదు: జెలెన్‌స్కీ

**కీవ్, నవంబరు 17:** నాటో సభ్యదేశమైన పోలండ్ సరిహద్దుల్లోని షెవాడో గ్రామంపై క్షిపణి దాడి ఘటనలో తమను నిందించడం సరికాదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. ఆ క్షిపణి తమది కానే కాదని స్పష్టం చేశారు. ఇండోనేషియాలోని బాలి వేదికగా జీ20 దేశాల సదస్సు జరుగుతుండగా ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ సమయంలోనే ఉక్రెయిన్ సరిహద్దు దేశమైన పోలండ్ శివారులోని షెవాడో గ్రామంపై ఓ క్షిపణి కూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇది రష్యా ప్రయోగించిన క్షిపణే అని తొలుత ప్రచారం జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకు న్నాయి. అయితే అది రష్యా నుంచి వచ్చింది కాదని ఆ తర్వాత ప్రాథమికంగా తేలింది. దీనిపై పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ దుడా మాట్లాడుతూ రష్యా దాడులకు ప్రతిగా ఉక్రెయిన్ ప్రయోగించిన క్షిపణుల్లో ఒకటి దురదృష్టవశాత్తూ తమ భూభాగంలో పడిందని, ఇది కావాలని చేసింది కాదని తెలిపారు. ఈ క్రమంలోనే నాటో చీఫ్ జెన్స్ స్టోలెన్‌బర్గ్ స్పందిస్తూ ఉక్రెయిన్‌పై విమర్శలు చేశారు. కీవ్ ఎయిర్ డిఫెన్స్ క్షిపణుల వల్లే పోలండ్ ఘటన జరిగిందని అన్నారు. అయితే దీనిపై జెలెన్‌స్కీ తాజాగా స్పందించారు. అది మా క్షిపణి కాదని టాప్ కమాండర్లు నాకు స్పష్టం చెప్పారు. ఈ ఘటనకు ఉక్రెయిన్‌ను నిందించడం సరికాదు. అయితే నిజానిజాలను తెలుసుకునేందుకు క్షిపణి పేలిన ప్రాంతంలో దర్యాప్తు జరిపేందుకు ఉక్రెయిన్ అధికారులకు అనుమతినివ్వాలని కోరుతున్నా అని జెలెన్‌స్కీ తెలిపారు. కాగా పోలండ్‌లో పడిన క్షిపణి సోవియట్ కాలం నాటిది.

# హౌసింగ్ లే అవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### స్పందన వినతులను సకాలంలో పరిష్కరించాలి

### - గృహ నిర్మాణ స్పెషల్ సి.ఎస్.అజయ్ జైన్

**తిరుపతిరూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త:** స్పందన వినతులను సకాలంలో పరిష్కరించాలని, గడప గడపకు మన ప్రభుత్వ మంజూరైన పనులను సత్వరమే ప్రారంభించి వేగవంతం



చేయాలని గృహ నిర్మాణ స్పెషల్ ఛీప్ సెక్రటరీ అజయ్ జైన్ పేర్కొన్నారు. హౌసింగ్ లే అవుట్‌లలో ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. గురువారం అమరావతి నుండి స్పెషల్ సి.ఎస్. అజయ్ జైన్, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిఫల్ సెక్రటరి గోపాలకృష్ణ ద్వివేది కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వర్చువల్ విధానంలో పలు అంశాలపై సమీక్ష నిర్వహించగా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జె.సి. డికె బాలాజీ, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఛీప్ సెక్రటరీ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం వినతులను నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేయాలని, నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ లే -అవుట్‌లలో అన్ని మౌళిక వసతులు కల్పించి నిర్ధేశించిన గడువులోపల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జగనన్నతోడు ఫేస్-5కు సంబంధించి మెప్మా అధికారులు జాబిత సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న వాలంటీర్ల పోస్టులను భర్తీ చేయాలన్నారు. వైయస్సా ర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ నెల 18.19 తేదీలలో రెండోవ ఫేజ్ క్యాంపులు, మూడోవ ఫేస్ ఈనెల 23,24, 25 తేదీలలో ఆథార్ క్యాంపులు జరిపి, మార్పులు, చేర్పులు ఉంటే సవరణలు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో శానిటేషన్, త్రాగునీరు తదితర అంశాలపై ప్రిన్సిపల్ సెక్రటరీ పిఆర్ అండ్ ఆర్ డి సమీక్షించి దిశా నిర్ధేశం చేసారు.

అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఈనెల 18,19వ తేదీలలో రెండోవ ఫేజ్ క్యాంపులు, మూడోవ ఫేజ్ 23,24, 25 తేదీలలో ఆథార్ క్యాంపులు జరిపి, మార్పులు, చేర్పులు ఉంటే సవరణలు పూర్తయ్యేలా ఎంపిడిఓ లు, మునిసిఫల్ కమీషనర్స్ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సర్వే ఏడి జయరాజ్, జిల్లా ప్లానింగ్, స్టాటికల్స్ అధికారి అశోక్‌కుమార్, డిఎల్‌డిఓ సుశీలాదేవి, డిఇఓ శేఖర్, జిల్లా మహిళ శిశు సంక్షేమశాఖ అధికారిణి జయలక్ష్మీ, హౌసింగ్ పిడి చంద్రశేఖర్‌బాబు, మెప్మా పిడి రాధమ్మ, డిఎంహెచ్ఓ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో భార్యను కడతేర్చిన కసాయి



స్వాతి (ఫైల్‌ఫొటో)

**తెనాలి, నవంబర్ 17, ప్రభాతవార్త:** జీవితాంతం తోడుగా ఉంటానని వివాహం చేసుకుని 17ఏళ్లపాటు కాపురం చేసిన భర్త చెడుఅలవాట్లకు బానిసై భార్యపై అనుమానంతో ఆమెపై కత్తితోదాడిచేసి హతమార్చిన సంఘటన తెనాలిలో సంచలనం రేపింది. టూటౌన్ సిఐ ఎస్.వెంకట్రావు చెప్పిన వివరాల ప్రకారం.. కాకర్ల స్వాతి (34) వెంకట వెంకట కోటయ్యను 17 ఏళ్ల క్రితం వివాహం చేసుకుంది.. అంతేకాదు కట్నం కూడ ఇచ్చి పెద్దలు వివాహం జరిపించారు.. తర్వాత వారికి ఇరువురు సంతానం కలిగారని తెలిపారు. లారీ డ్రైవర్‌గా పనిచేసే వెంకట కోటయ్య తన భార్యపై అనుమానం పెంచుకుని, ఆమెను హతమార్చేందుకు ఎదురు చూస్తున్నాడని, గురువారం గాంధీచౌక్ సమీపంలోని స్వాతి బ్యూటీ పార్లల్‌లో ఉండగా, ఆమెను అత్యంత దారుణంగా హతమార్చాడని, పరిమి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. స్వాతి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు .ఈ కేసును అన్నికోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ తెలిపారు. కాగా నిందితుడు తాలూకా పోలీసు స్టేషన్ వద్ద లొంగిపోయినట్టు ఆయన తెలిపారు.

# త్వరలో విద్యార్థినులకు హెల్త్ కిట్స్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో చదివే బాలికలకు శానిటరీ హెల్త్ అండ్ హైజెనిక్ కిట్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థినులకు ఈ కిట్స్‌ను పంపిణీ చేయనున్నారు.

> ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో చదివే బాలికలకు పంపిణీ
>
> 8 నుంచి 12వ తరగతి వారికి ఇవ్వనున్న సర్కార్
>
> కిట్స్ కొనుగోలు కోసం రూ. 69.52 కోట్లు ఖర్చు

రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేస్తున్న రాష్ట్ర సర్కార్ విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా రాష్ట్రంలో 8వ తరగతి నుంచి 12వ తరగతి చదివే బాలికలకు అడలోసెంట్ హెల్త్ కిట్స్‌ను పంపిణీ చేయనుంది. ఇందులో భాగంగా హెల్త్ కిట్స్ కొనుగోలు కోసం రూ. 69.52 కోట్లకు సంబంధించిన పరిపాలన అనుమతులను వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ గురువారం జారీ చేశారు. రాష్ట్రంలోని సుమారు 11 లక్షల మంది విద్యార్థినులు హెల్త్ కిట్స్ ద్వారా లబ్ధి పొందనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 6 నెలల కోసం 11 లక్షల కిట్లను కొనుగోలు చేయనుంది. ఈకిట్‌లో 6 శానిటరీ న్యాప్‌కిన్ ప్యాక్స్, వాటర్ బాటిల్, ఒక బ్యాగ్ ఉంటుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను మొత్తం 22 లక్షల కిట్లను కొనుగోలు చేయనున్నారు. రాష్ట్రంలోని విద్యార్థినలకు హెల్త్ కిట్స్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించిన నేపథ్యంలో అందుకు సంబంధించిన నిధులను మంజూరు చేసింది. జాతీయ కుటుంబ సర్వే-5 ప్రకారం 15-24 ఏళ్ల మధ్య వయస్సున్న యువతుల్లో సుమారు 32 శాతం మంది న్యాప్‌కిన్ లాగా క్లాత్ వినియోగిస్తున్నారని.. దీంతో గర్భాశయ, మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు వస్తున్నాయని తేలింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం హెల్త్ అండ్ హైజెనిక్ కిట్ల పంపిణీ చేయాలని నిర్ణయించింది. 14 నుంచి 19 సంవత్సరాల వయస్సున కౌమార బాలికలు రుతుక్రమం సమయంలో శుభ్రత పాటించేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి. వీటి వాడకం మూలంగా వారు ఆరోగ్యవంతంగా ఉండే అవకాశం ఉంది. హెల్త్‌కిట్స్ పంపిణీ ద్వారా విద్యార్థినుల హాజరు శాతం పెరిగే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## 24న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షక కమిటీ చివరి సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షణ కమిటీ(ఆర్ఎంసీ) చివరి సమావేశం ఈనెల 24న జరగనుంది. గతంలో నిర్ణయించిన మేరకు 24న కమిటీ 6వ,చివరి సమావేశం నిర్వహిస్తున్నట్లు బోర్డు తెలిపింది. ఈ మేరకు తెలంగాణ,ఏపీ అధికారులకు సమాచారం ఇచ్చారు. జల విద్యుత్ కేంద్రాల నిర్వహణ,వరద జలాలు, రూల్ కర్వ్ మార్గదర్శకాల ఖరారు కోసం ఆర్ఎంసీని కృష్ణా బోర్డు ఏర్పాటు చేసింది. గతంలో కమిటీ సమావేశమై కొన్ని అంశాలపై చర్చించింది. అయితే,గత రెండు సమావేశాలకు రెండు రాష్ట్రాల అధికారులు హాజరు కాలేదు. దీంతో ఇప్పటి వరకు చేసిన కసరత్తు ఆధారంగా రూపొందించిన నివేదిక ఖరారు,దానిపై సంతకాలు చేసేందుకు చివరి సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆర్ఎంసీ తెలిపింది. గతంలో అంగీకరించిన సిఫార్సులను కూడా సమావేశంలో సమీక్షించుకుని మరోసారి ఏకాభిప్రాయానికి రావొచ్చని పేర్కొంది. ఒకవేళ చివరి సమావేశానికి ఏ రాష్ట్రానికి సంబంధించిన సభ్యులు రాకపోయినా,భేటీలో ఏకాభిప్రాయం కుదరకపోయినా లక్ష్యాన్ని చేరుకోవడంలో ఆర్ఎంసీ విఫలమైనట్లు భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో తాజా కేసులు-39

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 39 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,975పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 7369 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,42,187మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,621మంది కోలుకోగా (99.48శాతం) గురువారం 30 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 243కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 21 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## మతప్రబోధకుడికి 8,458 యేళ్ల జైలుశిక్ష!

**ఇస్లాంబుల్, నవంబరు 17:** ముస్లిం మతప్రబోధకుడు అడ్నాన్ అక్తర్‌కు టర్కీలోని ఇస్తాంబుల్‌కోర్టు ఏకంగా 8658 సంవత్సరాల జైలుశిక్షను విధించింది. 66 ఏళ్ల అడ్నాన్ అక్తర్ టివిషోలలో భారీ మేకప్, పొట్టిదుస్తులుధరించిన మహిళల మధ్య కూర్చుని చర్చలు కొనసాగించేవాడు. మహిళలపై లైంగిక దాడులు, మైనర్లపై లైంగిక వేధింపులు మోసం మిలిటరీపై గూఢచర్యం తదితర కేసుల్లో ఆయనకు గత ఏడాదే కోర్టు 1075 ఏళ్ల శిక్షను విధించింది. అయితే పైకోర్టు ఈ తీర్పును కొట్టివేసింది. ఇస్లాంబుల్ హైక్రిమినల్‌కోర్టు ఈకేసును పునర్విచారణచేసి ఆయనతోపాటు ఆయన అనుచరులు మరో పదిమందికి 8658 ఏళ్ల కారాగారశిక్షను విదించింది. 2018లో అక్తర్‌ను ఇస్తాంబుల్ భద్రతా అధికారులు అరెస్టుచేసారు.

## ఎమ్మెల్యేలకు ఎర కేసులో కరీంనగర్‌కు చెందిన శ్రీనివాస్‌కు సిట్ నోటీసు

### కేరళకు చెందిన తుషార్‌కు సైతం నోటీసులు జారీ చేసినట్లు సమాచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిట్ అధికారులు దర్మాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా పలువురికి నోటీసులు జారీ చేశారు. కరీంనగర్‌కు చెందిన న్యాయవాది, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బంధువు,అనుచరుడు బూసారపు శ్రీనివాస్‌కు సిట్ అధికారులు గురువారం 41ఏ సీఆర్‌పీసీ నోటీసు ఇచ్చారు. ఈనెల 21న ఉదయం 10-30 గంటలకు బంజారాహిల్స్‌లో ఉన్న కమాండ్ కంట్రోల్ కేంద్రంలోని సిట్ కార్యాలయంలో హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. దర్యాప్తునకు సహకరించాలని,తాను ఉపయోగించే సెల్‌ఫోన్‌ను సైతం తీసుకురావాలని చెప్పారు. దర్యాప్తును ప్రభావితం చేసే చర్యలకు పాల్పడొద్దని,విదేశాలకు వెళ్లొద్దని పోలీసులు పేర్కొన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఏ1గా ఉన్న రామచంద్ర భారతికి తిరుపతి నుంచి హైదరాబాద్‌కు శ్రీనివాస్ విమానం టికెట్ కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. కేరళకు చెందిన తుషార్‌కు సైతం సిట్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఆయన్ను కూడా ఈనెల 21న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. ఓ రాజకీయ పార్టీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న తుషార్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీపై పోటీ చేసి ఓడిపోయారు. వయనాడ్ నియోజకవర్గం నుంచి ఎన్డీయే తఫున తుషార్ పోటీ చేశారు. మొయినాబాద్ తుషార్,బిఎల్ సంతోష్ పేరును తరచూ ప్రస్తావించారు. తుషార్‌కు రామచంద్ర భారతికి మధ్యవర్తిగా డాక్టర్ జగ్గుస్వామి వ్యవహరించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. కేరళలోని ఓ ప్రముఖ ఆశ్రమానికి అనుసంధానంగా ఉన్న మెడికల్ కాలేజీలో జగ్గుస్వామి వైద్యుడిగా పనిచేస్తున్నట్టు సిగ్ అధికారులు గుర్తించారు. జగ్గుస్వామి కోసం కొచ్చితో పాటు కొల్లంలోనూ సోదాలు నిర్వహించారు. కానీ, ఆయన ఆచూకీ లభించలేదు.

జగ్గుస్వామిని ప్రశ్నిస్తే ఎమ్మెల్యేలకు ఎర కేసులో మరంత సమాచారం వస్తుందని భావిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు మరికొంత మందికి నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. కాగా, ఎమ్మెల్యేలకు ఎర కేసులో పోలీసులు మరో ఇద్దరిని ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ కేసులో ప్రథమ ముద్దాయిగా ఉన్న రామచంద్రభారతికి అత్యంత సన్నిహితులుగా చెబుతున్నారు. నిందితులు ఇచ్చిన ప్రాథమిక సమాచారం,కాల్‌డేటా ఆధారంగా ఫరీదాబాద్‌లో వీరిని అదుపులోకి తీసుకుంది.



# ఘనంగా స్వర్ణపుష్పార్చన

సింహచలం, ప్రభాతవార్త

శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారికి ప్రతి గురువారం స్వామివారికి స్వర్ణ నృసింహా కవచాన్ని అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ నేపథ్యంలో స్వామివారికి స్వర్ణసెంపెంగ పుష్పలతో అర్చనను ఆర్జిత సేవగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తొలినాళ్ళల్లో మూటవిరాట్ సన్నిధిలోనే స్వర్ణపుష్పార్చన సేవకు భక్తుల నుంచి విశేష స్పందన రావడంతో ఆదివారాల్లో కూడా పుష్పర్చన చేయడం సంప్రదాయం చేశారు. ఆదివారం చందనాచ్ఛాలఅధితుడే అర్చన జరిగేది. సాంకేతిక కారణాల నేపథ్యంలో స్వర్ణపుష్పార్చన పూర్తిచేసుకొని అంతరాలయంలో స్వర్ణ నృసింహా కవచంలో అలంకృతుడైన సింహాద్రినాథుని దర్శించుకోని భక్తులు తరిస్తున్నారు. స్వామి నక్షత్రంలో గురువారం రోజున సింహాచలేశుని ఆవిర్భవించారని అందుకే అదే రోజున స్వర్ణ నృసింహా కవచ అలంకారంలో సింహాచలేశుని దర్శనభాగ్యం భక్తులకు అందించడం జరుగుతోందని ఆలయ పెద్దలు చెబుతారు.

## సానుభూతి కార్డుతో ..
# ఆంధ్రుల మనసులు గెలుచుకోలేరు బాబు గారూ!

**-వికేంద్రీకరణకు మద్ధతుగా రాయలసీమ వాసుల ర్యాలీలు, దీక్షలు -వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి -సామాజిక మాధ్యమాల్లో విజయసాయిరెడ్డి ట్వీట్లు**



ప్రభాతవార్త, విశాఖపట్నం

తెలుగుదేశం అధినేత చంద్రబాబు సానుభూతి కార్డుతో ఆంధ్రుల మనసులు గెలుచుకోలేరని వైయస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా విజయసాయిరెడ్డి ఒక ప్రకటనను విడుదల చేశారు. నాకు 2024 అసెంబ్లీ ఎన్నికలే చివరి ఎన్నికలు, అప్పుడు నన్ను గెలిపించి పంపితేనే నేను రాజకీయాల్లో ఉంటాను అంటూ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటనలో ప్రజలను వేడుకున్న తీరు తెలుగుదేశం రాజకీయ భవితవ్యానికి సంకేతమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో నాకు అధికారం అప్పగించకపోతే నేను శాశ్వతంగా ఇంట్లోనే కూర్చుంటా అనే తీరులో మాజీ హైటెక్ ముఖ్యమంత్రి అఖిలాంధ్ర ప్రజానీకాన్ని బతిమాలుకుంటూ బెదిరించడం అం ధ్రప్రదేశ్ పౌరులను దిగ్భ్రాంతి కలిగిస్తోందన్నారు. 1978 నుంచీ క్రియాశీల ఎన్నికల్లో రాజకీయాల్లో కొనసాగుతున్న కుప్పం ఎమ్మెల్యేగారు పొరుగున ఉన్నతమిళనాడు రాజకీయాల నుంచి ఎంతో కొంత నేర్చుకుంటే ఆయనకూ, ఆయన పార్టీకి మంచిదని అన్నారు. ఎందుకంటే ప్రజల సానుభూతి కార్డునుగాని లేదా లూజర్ కార్డును గాని ముఖ్యమంత్రి పదవి వెలగబెట్టిన నాయకుడు జనం ముందు బయటకు తీస్తే ఓటర్లు మెచ్చరని చెప్పారు. అంతేకాదు, ఈ ప్రాంతీయపక్షం అధినేతకు ఆత్మవిశ్వాసం లేదంటూ ఈసడించుకుంటారు. ఈ సందర్భంగా తమిళనాడు రాజకీయ దగ్గజం, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎంకె. స్టాలిన్ తండ్రి ఎం. కరుణానిధి గారి గురించి గుర్తు చేసుకుందాం. వరుసగా మూడు ఎన్నికల్లో ఓడినా కరుణానిధి బీద అరుపులు అరవలేదు అని గుర్తుచేశారు. 1969-76 మధ్యలో దాదాపు 7 సంవత్సరాలు తమిళనాడు సీఎంగా ఉన్న కరుణానిధి వరుసగా 1977, 1980, 1986 ఎన్నికల్లో ఓడిపోయారు. అంటే ఆయన నేతృత్వంలోని ద్రావిడ మున్నేట్ర కజగం పరాజయం పాలయింది. చివరికి నాలుగో ప్రయత్నంలో ఆయన పార్టీ 1989 జనవరి ఎన్నికల్లో విజయం సాధించింది. కరుణానిధి 13ఏళ్ళ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి పీఠం ఎక్కారు. అంతేగాని చంద్రబాబు మాదిరిగా తాను ఓడిపోయిన ఏ అసెంబ్లీ ఎన్నికల ముందు, నాకివి చివరి అసెంబ్లీ ఎన్నికలు నాపార్టీని గెలిపించి నన్ను మిగతా11లో

**మాజీమంత్రి అవంతి ఆడియో లీక్ కేసులో**
## తెలంగాణ యూట్యూబర్‌కి నోటీసులు

**యూట్యూబ్‌లో అప్ లోడ్ చేసింది కోలా చంద్రశేఖర్‌గా గుర్తింపు ఐటీ యాక్ట్ 67,72 సెక్షన్ల కింద కేసు నమోదు**

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు అవంతి శ్రీనివాస్ ఆడియో లీక్ కేసు కోలా చంద్ర శేఖర్ అనే యూట్యూబర్‌కి విశాఖ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 13న మాజీ మంత్రి అవంతి శ్రీనివా సరావు గొంతుతో ఒక మహి ళతో అసభ్యంగా మాట్లా డినట్టు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన విశాఖ సైబర్ క్రైమ్ పోలీ సులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు సైబర్ క్రైమ్ పిఎస్ సిఐ దుర్గాప్రసాద్ రంగంతోకి దిగి చంద్రశేఖర్ అనే యూ ట్యూబర్ ఆ విషయాన్ని అప్ లోడ్ చేసి నట్టు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. అంతే కాకుం డా ఒక మహిళ ఇమేజ్‌తో పాటు తంబ్ నెయిల్ కూడా సోషల్ మీడియా పోస్టిం గ్‌లో ఉన్న ట్టు పోలీసులు గుర్తించారు. ఈనెల 20న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని కోలా చంద్రశేర్‌కు నోటీసులు జారీ చేశారు.

## ప్రజానీటి అవసరాల కోసం
# రూ.3.15 కోట్లతో నిధులు మంజూరు

**-ప్రతి గ్రామానికి ట్యాంకులు ఏర్పాటు -ఇంటింటికి మంచినీటి అవసరాలను తీర్చనున్నట్టు గడప గడపకు : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

అనకాపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త




తాగునీటికి పెద్దపీట గిరిజన గ్రామాల్లో ప్రజల నీటి అవసరాల కోసం సచివాయం శివారు గ్రామలలో 3.15 కోట్ల రూపాయలతో ప్రతి గ్రామానికి వాటర్ ట్యాంకులు ఏర్పాటుచేసి ఇంటింటికి ఉన్న నీటి అవసరాలను తీర్చనునున్నట్లు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్తూ సంక్షేమ పథకాల మొత్తాలను తెలుపుతూ పర్యటించారు. యువతను, వృద్ధులను తనదైన శైలిలో పలకరిస్తూ వారి అవసరాలు తెలుసుకున్నారు. ఎటువంటి ఆదరణ లేని వృద్ధులకు మంత్రి ఆర్థిక సహాయాన్ని అందించారు. గుడివాడ రోడ్లు నుంచి చెరుకుపల్లి వరకు గల 1.5 కిలోమీటర్లు పరిధిలోని రోడ్డు నిర్మాణానికి 90 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. మంచాల గదబూరు లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల లో నాడు నేడు ద్వారా ఆధునీకరించిన 18.00 లక్షలు రూపాయలను మంత్రి ప్రారంభించారు. శివారు గ్రామాలన్నిటికి పూర్తిస్థాయిలో డ్రైనేజీ, సిసి రోడ్డు ఏర్పాటుకు ప్రణాళికలు పూర్తి చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ సర్వేక్షన్‌లో తొలి ర్యాంక్ సాధనకు ప్రణాళిక

**ఒక్కో జోన్‌లో మోడల్ స్లమ్-'యాప్' ద్వారా జీవీఎంసీ కార్యకలాపాలు -రెవెన్యూలో పెరిగిన ఆదాయం -క్యూఆర్ కోడ్‌తో యూజర్ చార్జీల వసూలు -సెంట్రల్ కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం -కొత్తగా 500 మంది పారిశుద్ధ్య సిబ్బంది -నిబంధనలకు అనుగుణంగానే టీడీఆర్‌ల జారీ-అక్రమ భవన నిర్మాణాల తనిఖీలకు 'స్క్వాడ్' : జీవీఎంసీ కమిషనర్ రాజబాబు**

ప్రభాతవార్త, విశాఖపట్నం



వచ్చే ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్‌లో తొలి ర్యాంకు సాధనకు ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు జీవీఎంసీ కమిషనర్ జి. రాజాబాబు స్పష్టం చేశారు. గురువారం ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. అదే విధంగా జోన్‌కు ఓ మోడల్ స్లమ్ చొప్పున ఎంపిక చేసి ఆయాప్రాంతాలపై నిత్యం అధికారుల బృందం పర్యటించి అభివృద్ధి చేయనున్నట్టు వివరించారు. రానున్న మూడు నెలల్లో నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా మల్టీ యుటిలిటీ యాప్ రానుందన్నారు. 98 మ్యాన్ హోళ్ల వద్ద సమస్యలొస్తున్నట్టు గుర్తించామని, అక్కడ ఖచ్చితంగా ఇబ్బందుల్లేకుండా చేయిస్తామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా గుర్తించిన రోడ్ల సమస్య పరిష్కారానికి రూ. 200 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని, వివిధ ప్రాంతాల్లో ఇప్పటికే రూ.120 కోట్ల అంచనాలతో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణానికి పనులు జరుగుతున్నాయన్నారు. మహా విశాఖ నగరపాలక సంస్థలో అనేక జీవీఎంసీ యాప్‌లతోపాటు టోల్ ఫ్రీ నంబర్లనూ ప్రవేశపెట్టబోతోంది. నగరవాసులకు మరింత పారదర్శకంగా పనులు చేసి పెట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోనుంది. ఈ యాప్‌లకు జీవీఎంసీలో ఉన్న సెంట్రల్ కమాండ్ కంట్రోల్‌ను అనుసంధానించడం ద్వారా కాలయాపన అరికట్టడంతోపాటు బాధ్యతాయుతంగా పని చేసేందుకు వీలవుతుందన్నారు. మూడు నెలల వ్యవధిలో ఊహించిన దానికంటే జీవీఎంసీ ద్వారా అద్భుత పాలన అందించేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. టీడీఆర్‌ల జారీ విషయంలో వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ కోర్టు ఆదేశాలతో పాటు నిబంధనలకు అనుగుణంగానే ఇచ్చామని, ఎప్పటి నుంచో ఈవివాదం నడుస్తోందని, అక్రమాలు జరిగాయని తేలితే చర్యలు తప్పవని అన్నారు. టీడీఆర్‌ల జారీలో అనుమానాలుంటే ఎవరైనా జీవీఎంసీ అధికారుల్ని సంప్రదించొచ్చని హామీ ఇచ్చారు. నగర వాసులకు జీవీఎంసీ నుంచి ఎలాంటి సేవలందాలన్నా ఒకే క్లిక్‌తో యాప్ ద్వారా పనులు జరిగేలా సాంకేతికను అభివృద్ధి చేస్తున్నట్టు కమిషనర్ తెలిపారు. తద్వారా నగర వాసులకు నాణ్యమైన, సత్వర సేవలందనున్నాయన్నారు. అదే విధంగా 24జి7 పద్దతిన గ్రీవెన్స్‌ను పరిష్కరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టనున్నామన్నారు. దోమల నియంత్రణకు కార్పొరేటర్ సహా ముగ్గుర్ని బాధ్యుల్ని చేస్తూ ఫాగింగ్ చేయిస్తామన్నారు. అన్ని వనరుల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకూ ఆదాయార్జనే లక్ష్యంగా పనిచేస్తునట్టు తెలిపారు. టౌన్‌ప్లానింగ్‌పా వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రారంభ దశలో నిర్మాణాల్ని పరిశీలించి సబంధిత అధికారి పూర్థి స్థాయిలో బాధ్యుడిగా ఉండేలా, ఒక వేళ నిర్మాణం పూర్తయినా నిబంధనల ఉల్లంఘన కనిపిస్తే చర్యలు చేపట్టేందుకు మొత్తం భవన కొలతల ఆధ్యారంగా జరిమానా వసూలయ్యేలా పర్యవేణకు త్వరలో స్క్వాడ్ బృందాలు రానున్నాయన్నారు. వార్డు సచివాలయాల్లో టాప్ ర్యాంకులో ఉన్న 80 మందిని జీవీఎంసీ కార్యకలాపాలకు ఉపయోగిస్తామన్నారు. పారిశుద్ధ్యం విభాగంలో పారదర్శకత మిగతా11లో

# బహుళ దేశాల నౌకాదళ విన్యాసాలు మలబార్-22

ప్రభాతవార్త, విశాఖపట్నం



బహుళ దేశాల నౌకాదళ విన్యాసాలు మలబార్-22 జపాన్ సముద్రంలో ముగిసింది. ఈ విన్యాసాలకు జేఎం ఎస్‌డిఎఫ్ అతిధ్యం ఇచ్చింది. తూర్పు నౌకాదళ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ రియర్ అడ్మిరల్ సంజయ్ భల్లా నేతృత్వంలో తూర్పు నౌకాదళానికి చెందిన శివాలిక్, కమోర్త నౌకలు భారత నావికాదళానికి ప్రాతినిధ్యం వహించాయి. భారత్, అమెరికా నౌకాదళాలు మధ్య ద్వైపాక్షిక విన్యాసాల రూపంలో మలబార్ పరంపర 1992లో ప్రారంభమైంది. ఆస్ట్రేలియా, జపాన్ కూడా ఈ బృందంలో చేరడంతో విన్యాసాలకు మరింత ప్రాముఖ్యత వచ్చింది. మలబార్-22 సముద్ర దశ విన్యాసాలు యోకోసుకా సమీపంలో ఐదు రోజుల పాటు జరిగాయి. ఆయుధ కాల్పులు, ఉపరితల, విమాన విధ్వంసక, జలాంత ర్గామి విధ్వంసక యుద్ధ విన్యాసాలు, వ్యూహాత్మక విధానాలను ప్రదర్శించారు. సముద్రంపై యుద్ధం కసరత్తు నిర్వహించడం సముద్ర దశలోని మరొక ముఖ్యాంశం. దీనివల్ల నాలుగు నౌకాదళాల సహకార చర్యలను ఏకతాటిపైకి తేవడానికి, వ్యూహాత్మక నైపుణ్యాలను మెరుగుపరచడానికి వీలవుతుంది.

# 'ఉత్తరం'నకు రా'రాజు'!

**వర్గపోరు లేకుండా చేయడంలో సఫలీకృతం -వర్గాలు లేని నియోజకవర్గానికి సీఎం ప్రశంస .. నేనున్నానంటూ అభయం**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)



ఆయన విశాఖ ఉత్తర నియోజకవర్గానికి రా'రాజు'. నియోజకవర్గంలో వర్గపోరు లేకుండా చేయడంలోనూ రా'రాజు'నే. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఏ నియోజకవర్గాన్ని పరిశీలించిన వర్గపోరు సతమవుతోందన్నది అందరికీ తెలిసిన విషయమే. అయితే.. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో మాత్రం గ్రూపుల గోల మాత్రం కనిపించదు. ముఖ్యనేతలను... నాయకులను సమన్వయం చేసుకుంటూ.. పార్టీ బలోపేతానికి విశేషంగా కృషిచేస్తున్న ఆ నియోజకవర్గం వైఎస్సార్ సమన్వయకర్త, నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె.రాజు వ్యూహామే అన్నది ఇట్టే అవగతమవుతోంది. రానున్న ఎన్నికల్లో ఉత్తర నియోజకవర్గం నుంచి అత్యధిక మేజార్టీతో కెకె రాజు గెలుస్తారనేది ఆ పార్టీ కార్యకర్తల విశ్వాసంగా కనిపిస్తోంది. ఎటువంటి వర్గపోరుకు అస్కారంగా లేకుండా పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుసాగుతున్నారు కెకె రాజుతో పాటు ఆ పార్టీ క్యాడర్ కూడా. నియోజకవర్గంలో జరుగుతున్న 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమానికి విశేష స్పందన కనిపిస్తోంది. ప్రతి ఇంటికి వెళ్తూ... సంక్షేమ పథకాలను వివరిస్తున్న కె.కె.రాజుతో పాటు ప్రజలు, క్యాడర్ మమేకమవుతున్నారు. కె.కె.రాజు ఎక్కడికి వెళ్లినా... ప్రజల బ్రహ్మరథం పడుతుండడం కనిపిస్తోంది. దీనికి ప్రధాన మిగతా11లో

# మన్యంలో కనువిందు చేస్తున్న గ్లాడియోలస్ పూలు

చింతపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త



చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో గ్లాడియోలస్ పూలు రంగురంగుల్లో కనువిందు చేస్తున్నాయి. సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో గ్లాడియోలస్ రకాలలోనే అర్కాత్ పూనం, ప్రతామ్, అమర్, వంటి పలు రాకల మొక్కలను నాటారు. ప్రస్తుతం సీజన్ కావడంతో ఈ పూలు విరివిరిగా పూస్తున్నాయి. మన్య ప్రాంత వాతావరణానికి అనుకూలమైన 5 రకాల పూల మొక్కలు పెంచడం జరుగుతుందని ఆచార్య ఎన్‌జి రంగా యూనివర్సిటీ చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం సేద్య విభాగం శాస్త్రవేత్త సందీప్ నాయక్ తెలిపారు. గ్లాడియోలస్, లిల్లీలియం చైనాస్టార్, జరబరా వంటి మొక్కలను చింతపల్లి వైస్ ఛాన్సలర్ డా.విష్ణువర్థన్ రెడ్డి ఆదేశాలమేరకు గత ఏడాది నుంచి ప్రయోగాత్మకంగా పరిశోధనలు చేస్తున్నామన్నారు. గతంలో గ్లాడియోలస్, జరపరా, లిల్లీలియం చైనా స్టార్ ఆరు బయట మిగతా11లో







# నాడు-నేడు పనులకు ముత్తంశెట్టి శంకుస్థాపనలు

అల్లిపురం, నవంబర్ 17, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ 3వ వార్డు పరిధిలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నాడు-నేడులో భాగంగా 99 లక్షలు ప్రభుత్వ కళాశాల కు 1కోటి 26 లక్షలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన హామీలకు 44 లక్షలు నిధులతో పలు అభివృద్ధి పనులకు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు జిల్లా వైసీపీ అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా భూమి పూజ చేసి శంకుస్థాపనలు చేయడం జరిగింది. అనంతరం ఆయన జాతిపిత మహాత్మాగాంధీ అలాగే మంచి వ్యక్తిత్వం కలిగిన నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ మొకర నారాయణ విగ్రహాలకు పూలమాలలు వేసి సమాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు చదువుకోవాలని ఆశ ఉండి ఫీజులు మిగతా11లో





## స్థానిక గ్రంథాలయంలో మహాత్మాగాంధీ ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన పి.వి.



సింహాచలం, ప్రభాతవార్త

55వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా స్థానిక 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం జాతిపిత మహాత్మాగాంధీ ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, సందర్శించారు. అనంతరం ఆయిన మాట్లాడుతూ గ్రంథాలయం విజ్ఞాన గని అని, ప్రతి విద్యార్థి రోజు ఒక అరగంట పాటు పుస్తక పఠనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి నరసింహం, రిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.వి. రాజేంద్రప్రసాద్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపడటమ్మ పుట్టుక మహోత్సవం

### అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

కశింకోట, నవంబరు 17,ప్రభాతవార్త



కశింకోట మండల ఇలవేల్పు శ్రీపడమటమ్మ అమ్మవారి పుట్టుక మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. విసన్నపేట లోవలో వేలసిన అమ్మవారి ఆలయంలో గురువారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారి లోవ నుంచి అమ్మవారిని పల్లకిలో ఊరేగింపుగా కశింకోటకు తీసుకొచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్గించారు. కశింకోటలో గురువారం రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భజనలు, సేవ గరిడీలు, నేల వేషాలు, డాన్స్ బేబీడాన్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సారే ఊరేగించారు. అమ్మవారిని రాష్ట్ర మంత్రిగుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు,ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు, దాడి రత్నాకర్, ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు, జడ్పీటీసీ దంతులూరి శ్రీధర్‌రాజు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు,దాసరి బాబు,గొంతిన రమణ,సూరా భాస్కరరావు,సిదిరెడ్డి శ్రీనివాసరావు,కలగా శివానంద్,శిష్టి అప్పారావు,నడిపల్లి సన్యాసిరావు,గొంతిన అప్పాజీ తదితరులు పాల్గొన్నారు. అనకాపల్లి డిఎస్పీ బి.సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో రూరల్ సిఐ రవికుమార్, కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణరెడ్డి, అదనపు ఎస్సై జె.నాగేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పంచాయితీ కార్యదర్శుల మండల సంఘం ఏర్పాటు



కశింకోట, నవంబర్ 17, ప్రభాతవార్త

మండల పంచాయితీ కార్యదర్శుల మండల సంఘం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గౌరవ అధ్య క్షునిగా ఎ.మేరీజోన్స్, అధ్యక్షుడుగా ఎన్. సత్యారావు, ఉపాధ్యక్షుడుగా బి.చిన్నోడు, సాయిగీతిక, కార్యదర్శిగా వివిఎస్‌వి సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా కె,అనురాధ, కోశాధికారిగా జి.అభిషేక్ ఏకగ్రీవంగా ఎన్నున్నారు. వీరిని మండల ఎంపిడిఓ కొంకి అప్పారావు అభినందించారు.

## గిరిజన విద్యార్థి అనుమానాస్పద మృతితో పాడేరులో ఉద్రిక్తత

### విద్యార్థి మృతదేహానికి పోస్టుమార్టంకు అంగీకరించని తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు- స్పష్టమైన హామీ వచ్చే వరకూ మృతదేహాన్ని తీసుకువెళ్లం

### -రెండు రోజులుగా మార్చురిలోనే విద్యార్థి పాంగి నవీన్ మృతదేహం

### - విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఎస్ఎఫ్ఐ, ఎబివిపి, జిఎస్‌యు విద్యార్థి సంఘాల ధర్నాలు

పాడేరు, నవంబర్ 17,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి(నెంబర్-1) గృహంలో ఏడవ తరగతి విద్యనభ్యసిస్తున్న పాంగి నవీన్ సినిమాహాలు ప్రహరీ గోడ ఆనుకొని వసతి గృహం వెనుక అనుమాన స్పధంగా మృతి చెంది ఉన్నవిషయం విధితమే.. దీంతో పోలీసులకు సమాచరం అందటంతో సంఘటనా ప్రదేశంను పరిశీలించి క్లూస్ టీమ్‌లతో తనిఖీలు నిర్వహించి విద్యార్థి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పాడేరు జిల్లా ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన విద్యార్థి పాంగి నవీన్ శరీరం అంతా దెబ్బలు తగిలి ఉండటమే కాకుండా ముఖంపై కూడా దెబ్బలు కనిపిస్తూ మృతి చెంది ఉన్నారు.విద్యార్థి మృతి సమాచారాన్ని తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం అందించగా గురువారం ఉదయం పాడేరు జిల్లా ఆస్పత్రికి వచ్చి కుమారుడు మృతదేహం వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు. తన కుమారుడు మృత దేహానికి కారకులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అలాగే విద్యార్థి నవీన్ మృతికి ప్రభుత్వం రూ/- 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేసారు. అంతేకాకుండా తమ కుమారుడు మృతికి కారకులనైన వారిని తక్షణమే అరెస్టు చేసి బాధ్యులైన స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.విద్యార్థి చదువుతున్న నెంబర్-1 హాస్టల్ వద్ద, జిల్లా ఆస్పత్రి వద్ద ఎస్ఎఫ్ఐ,ఎబివిపి. గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో ధర్నాలు నిర్వహించారు. తక్షణమే న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. అందుబాటులో గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకు తప్పా జిల్లా కలెక్టర్,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మీటింగ్ నిమిత్తం విజయవాడ వెళ్లడంతో డిడి కొండలరావు బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కోరినా తక్షణ చర్యలు తీసుకోవాలని లేదంటే పోస్టుమార్టంకు కూడా అంగీకరించమని విద్యార్థి సంఘాలు, కుటుంబ సభ్యులు స్పష్టం చేసారు.దీంతో మృతుడు నవీన్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించలేదు.గత రెండు రోజులుగా విద్యార్థి నవీన్ మృతదేహం మార్చురిలోనే ఉంది.విద్యార్థి సంఘాలకు సైతం విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని పట్టు పడుతున్నారు. పోస్టుమార్టం నిర్వహిస్తేనే గానీ ఎలా చనిపోయాడో స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. విద్యార్థి మృతదేహం వద్ద ఈనెల 18వ తేదీ శుక్రవారం ధర్నా నిర్వహించడానికి విద్యార్థి సంఘాలు సన్నంధం అవుతున్నాయి.మృతి చెందిన విద్యార్థి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని,మృతికి కారకులైన బాధ్యులను కఠినంగా శిక్షించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టనున్నారు. శుక్రవారం జరగనున్న స్పందనలో కూడా విద్యార్థి అనుమానత స్పద మృతిపై దర్యాప్తు చేయాలని ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని స్పందనలో వినతిపత్రం ఇవ్వలనున్నారు. విద్యార్థి సంఘాలు నెంబర్-1 వసతి గృహంలోకి రావడానికి ప్రయత్నించగా గేటుకు తాళాలు వేసి ఉంచడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. స్పష్టమైన హామీ ఇస్తేనే మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువెళతామని లేదంటే ఆస్పత్రిలోనే విద్యార్థి మృతదేహం ఉంచేస్తామని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు స్పష్టం చేయడంతో గురువారం విద్యార్థి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించలేదు. న్యాయం జరిగే వరకూ నవీన్ మృతదేహాన్ని ఇంటికి తీసుకువెళ్లమని తల్లిదండ్రులు స్పష్టం చేస్తూ ఆస్పత్రి నుంచి గురువారం రాత్రి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా విద్యార్థి పాంగి నవీన్ అనుమానాస్పదంగా మృతిపై పలు కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థి నవీన్‌ను దారుణంగా కొట్టి చంపి ప్రహరీగోడ పక్కన పడేసి వెళ్లిపోయినట్టు స్పష్టం అవుతుంది. విద్యార్థి నవీన్‌ను చంపడానికి గల కారాణాలు పోలీసులు విచారణలో తేలనుంది.

## జిమ్సర్‌లో జాతీయ ఎపిలిప్సీడే

రుషికొండ, నవంబర్ 17, ప్రభాతవార్త



గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం మూర్ఛరోగంపై అవగాహన కలిగించడానికి న్యూరాలజీ నిపుణుల ఆధ్వర్యంలో జాతీయ ఎపిలిప్సీడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని జిమ్సర్ ప్రొ-వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తూ మెదడులో దీర్ఘకాలిక రుగ్మతకు భావించే మూర్ఛ రోగం బారిన పడేవారు అత్యవసర సమయాలలో తగు అవగాహన ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చునన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం న్యూరాలజీ నిపుణుడు డాక్టర్ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 50మిలియన్ల జనాభా మూర్ఛ రోగంతో బాధపడుతున్నారని వారిలో 80శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉన్నరని దేశంలో 10మిలియన్ల జనాభా మూర్ఛ రోగంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మూర్ఛ రోగం ఉన్నవారికి ప్రత్యేకంగా కార్డులను అందజేస్తున్నామని వాటిపై వారి వివరాలను ముద్రించడం వల్ల బహిరంగ ప్రదేశాలలో మూర్ఛరోగికి సహాయ పడే అవకాశం ఉంటుందన్నారు. రోగి కుటుంబ సభ్యులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తున్నామని తద్వారా వారి జీవన ప్రమాణాలను పెంచే ప్రయత్నం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో జిమ్సర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ, ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ రామాంజనేయులు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జనరల్ మెడిసిన్ విభాగం అధిపతి డాక్టర్ విఠల్ న్యూరాలజీ సీనియర్ డాక్టర్లు డాక్టర్ శిల్పా, డాక్టర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు. మూర్ఛ రోగులకు ఉచితంగా మందులు కిట్‌లు అందజేశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గోపాలపట్నం, నవంబరు 17, ప్రభాతవార్త



మహా విశాఖ 91వ వార్డు పరిధి పాతగోపాలపట్నంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పశ్చిమ నియోజకవర్గం వైకాపా ఇంఛార్జి ఆడారి ఆనంద్‌కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన 20 లక్షల రూపాయల నిధులతో కరణాల వీధిలో రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థలను మెరుగుపరుస్తామన్నారు. కార్యక్రమంలో జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, గునిశెట్టి శ్రీనివాసరావు, జి.ఎ.నాయుడు, గేదెల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వుండని ప్రాంతాలు

గోపాలపట్నం, నవంబరు 17, ప్రభాతవార్త

స్థానిక కొత్తపాలెం 33/11 కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు నిర్వహణ చేపడుతున్న దృష్ట్యా శుక్రవారం సబ్‌స్టేషన్ పరిదిలోని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసురావు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు యల్లపువానిపాలెం, చంద్రనగర్, కొత్తపాలెం, డిఎఆర్‌నగర్, నాగేంద్రకాలనీ, కారవేలనగర్, గణేష్‌నగర్, తుంపాల వీధి, పాతగోపాలపట్నం, నేతాజీ వేది, రైల్వేస్టేషన్ రోడ్డు, గోపాలపట్నం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా వుండదని, వినియోగదారులు గుర్తించి విద్యుత్‌శాఖాధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## 644వ రోజుకు చేరిన ఉక్కు దీక్షలు



గాజువాక, నవంబర్17, ప్రభాతవార్త

కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 644 రోజులకు చేరుకుంది. ఎంఎంఎస్‌ఎం, ఎస్‌టీఎం డిపార్టుమెంట్ కార్మికులు దీక్షలో పాల్గొన్నారు. యూనియన్ కార్మిక సంఘం నాయకులు దశమంతుల ఆదినారాయణ, పిట్టారెడ్డి మాట్లాడుతూ బంగారు బాతు లాంటి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలో బీజెపి ప్రభుత్వం స్ట్రాటజిక్ సేల్ పేరుతో 100శాతం అమ్మకాన్ని తక్షణమే ఉప సంహరించుకోవాలని భారత ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను విలువనిచ్చి విశాఖ ఉక్కును ప్రభుత్వరంగా సంస్థలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రధాని ప్రకటన చేయాలని అన్నారు. కార్యక్రమంలో జీవీ రమణారావు, దేముడు, మహ్మద్, గుమ్మడి నరేంద్రకుమార్, కేఆర్‌కె రాజు, శంకా సూరిబాబు, కె.శ్రీనివాసరావు, ఎస్.గణపతి, ఇల్లపు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

గాజువాక, నవంబర్17, ప్రభాతవార్త



జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక నాతయ్యపాలెం శాఖ గ్రంధాలయంలో గురువారం పరిసర పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. 5గ్రూపులుగా విభజించి పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలలో విజేత విద్యానికేతన్ పాఠశాల ప్రధమ స్థానంలోను, శ్రీ వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్ ద్వితీయ స్థానంలోనూ నిలిచాయి. కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు గవర వెంకటరమణారావు, గోపిశెట్టి రామకృష్ణ, సంద్రాన వరహాలరాజు, గ్రంధాలయ అధికారి బి.కనకరాజు, శ్రీమతి కోమలిదేవి, జి.నర్సింగ్, ఈగల అప్పారావు, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఏసీపీ త్రినాధ్‌ను కలిసిన వైసీపీ నాయకులు



గాజువాక, నవంబర్17, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో సౌత్ ఏసీపీ త్రినాధ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చారు. నియోజకవర్గంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడాలని నాయకులు కోరడం జరిగింది. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, రాజాన వెంకటరావు, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, గొందేశి వెంకటరమణారెడ్డి, తోకాడ అప్పారావు, వెంకటేశ్, తాతారావు, అప్పారావు, రామశాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీకి విరాళంగా అందజేసిన గవర సోమశేఖర్



లంకెలపాలెం, నవంబర్17, ప్రభాతవార్త

ప్రముఖ ఫార్మా కంపెనీలో ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ జనసేనాని ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో చేరి వార్డు ప్రజలకు పార్టీకి మంచి సేవలు అందిస్తున్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు 85వ వార్డు ఇంచార్జి గవర సోమశేఖర్, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్‌కళ్యాణ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నాసేన కోసం నావంతులో భాగంగా ఒక లక్ష నూట పదహారు రూపాయలు (1,00116) డిమాండు డ్రాఫ్ట్ రూపంలో విరాళం అందించారు.

## రెయిన్‌బోలో వరల్డ్ ప్రీ మెచ్యూర్ డే వేడుకలు



ఆరిలోవ, నవంబర్ 17, ప్రభాతవార్త

ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో గల రెయిన్‌బో ఆసుపత్రిలో గురువారం వరల్డ్ ప్రీ మెచ్యూర్ డే వేడుకలు చిన్నారులు వాళ్ళ తల్లిదండ్రులు మధ్య ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. గర్భిణీ స్త్రీలు ఆస్పత్రిలో నెలలు నిండకముందు పుట్టిన ప్రీమెచ్యూర్ పిల్లలకు ఎటువంటి ప్రాణనష్టం కలగకుండా కాపాడడంలో విజయవంతంగా వైద్యం అందించడంలో ముందుందని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైద్యబృందం వెల్లడించారు. ఆరు నెలలు ప్రీమెచ్యూర్ 375 గ్రాములు ఉన్న బాలికను ఎటువంటి ప్రాణన్టం కలగకుండా శాస్త్ర చికిత్స జరిపి కాపాడడంలో దక్షిణాసియాలోనే రికార్డులు నెలకొల్పందన్నారు. మన రాష్ట్రంలో 430 గ్రాములు బరువుతో 26 వారాలు బాలికను కూడా శాస్త్ర చికిత్స ద్వారా ఎటువంటి ప్రాణనష్టం లేకుండా కాపాడిన రాష్ట్రంలో మొదట పిల్లల ఆసుపత్రిగా రెయిన్‌బో గుర్తింపు పొందిదన్నారు. ఆస్పత్రిలో నిష్ణాతులైన పిల్లల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది కారణంగా అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించ గలుగుతున్నామని వైద్య బృందం తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ అవినాష్, డాక్టర్ రాగసుధ, డాక్టర్ సందీప్, డాక్టర్ విశాల్, డాక్టర్ శైలజ, డాక్టర్ అశ్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు బహుమతి కిట్లను వైద్యులు పంపిణీ చేశారు.

## రోడ్డు భద్రతపై ర్యాలీ

కశింకోట, నవంబర్ 17, ప్రభాతవార్త




మండలంలోని సుందరయ్యపేట ఆనందపురం గ్రామంలో రహాదారుల భధ్రత,ప్రయాణికుల భద్రతపై అవగాహన ర్యాలీ,మానవహారం గురువారం నిర్వహించారు.ఈ సంధర్భంగా ద్వాక్రా మహిళలు పెద్దఎత్తున హాజరై భధ్రతపై నినాదాలు చేసారు. హెల్మెట్ ధరించాలని,వేగంకన్నా ప్రాణం మిన్నా, అని వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడకూడదని తదితర అంశాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కె.అరుణ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మాజి,ఉమా,సీఆర్పీలు చింతల్లి, శాంతి, ఏపిఎం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆటియా పాటియా పోటీల్లో శ్రీప్రకాష్ ద్వితీయ స్థానం

పాయకరావుపేట రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త



ఈనెల 15, 16 తేదీల్లో విజయవాడ రైల్వేస్టేడియంనందు ఎన్‌టిఆర్ జిల్లా ఆటియా పాటియా అసోసియేషన్ అలాగే ఆటియా పాటియా అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే నిర్వహించిన ఆటియా పాటియా రాష్ట్రస్థాయి పోటీల చాంపియన్‌షిప్ నందు శ్రీప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థినులు బాలికల విభాగంలో ద్వితీయ స్థానాన్ని సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ భానుమూర్తి తెలిపారు. విజయం సాదించిన విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ఎకడమిక్ ఇంచార్జి శ్రీలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు బాలరాజు, దుర్గబాబు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టుకు శంకుస్థాపనలు



పాయకరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త

పాయకరావుపేట తహాశీల్దార్ కార్యాలయం పక్కన కల్వర్టు నిర్మాణం పట్ల శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి లంకసూరిబాబు, సర్పంచ్ గారా ఉషశ్రీప్రసాద్, వైకాపా మండలపార్టీ అధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, ఉపసర్పంచ్ జగతా భవానీశ్రీను, వార్డుసభ్యులు ధనిశెట్టిబాబి, కేశనకుర్తిసత్తిబాబు, డక్కు మళ్ళనానాజీ, బెందుకుర్తిరమణ తదితరులు ఉన్నారు.

## శాఖాగ్రంథాలయంలో క్విజ్ కాంపిటేషన్

పాయకరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త



పాయకరావుపేట శాఖాగ్రంథాలయంలో 55వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం క్విజ్ కాంపిటేషన్ నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు సీనియర్సు, జూనియర్స్ 120 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు పేట ఉపసర్పంచ్ జగతా భవానీశ్రీను. 12వ వార్డుసభ్యులు నారపురెడ్డిపద్మావతి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి జగతాశ్రీనివాస్ వీరంతా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు. గ్రంథాలయంలో ఉన్న కాంపిటేషన్‌కు సంభందించి ఉన్న పుస్తకాలను సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీసభ్యులు, పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, యోగా మాష్టారు వరప్రసాద్, ఎన్‌టిశ్రీరామమూర్తి, దాడికన్నారావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు

నక్కపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త

గ్రంధాలయ ఉద్యమకారుల కృషిఫలితమే నేడు వాటిని వినియోగించుకుంటున్నామని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అన్నారు. నక్కపల్లి గ్రంధాలయ అధికారి డిగోవిందేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం 55వ గ్రంధాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గ్రంధాలయ ఉద్యమంలో కృషిచేసిన అయ్యంకి వెంకటరమణ, గొడ్డిచెర్ల సర్వోత్తమరావు, రంగనాధన్ వీరికి సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఉద్యమ నాయకులు చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పారావు, కనకరాజు, నాగేశ్వరరావు, స్థానికనేతలు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకై కొండలైనా ఎక్కుతా.. గుట్టలైనా దాటుతా..

### 'ఎద్దుమామిడి'కి రోడ్డు వేయిస్తా -'గడప గడప'లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



కొయ్యూరు, నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకునేందుకుతాను కొండలైనా ఎక్కుతానని, గుట్టలైనా దాటుతానని, గత టిడిపి ప్రభుత్వంలా తమది మాటలప్రభుత్వం కాదని, వైసిపిది చేతల ప్రభుత్వమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఉద్ఘాటించారు. గురువారం మండలంలోని మారుమూల అంతాడ పంచాయితీ ఎద్దుమామిడి, సింగధార గ్రామాల్లో సర్పంచ్ సుర్లచంద్రరావు ప్రత్యేక చొరవతో నిర్వహించిన 'గడప గడపకూ మనప్రభుత్వం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అంతాడ నుండి సక్రమమైన రోడ్డులేకపోయినప్పటికీ కొండలు, గుట్టలతో నిండిన ఘాట్‌రోడ్డుపై అతికష్టంమీద ప్రయాణించిన ఆమె సింగధార, ఎద్దుమామిడి గ్రామాలను సందర్శించారు. ఈ సంధర్భంగా ఎద్దుమామిడి గ్రామంలో గడప గడపకూ వెళ్లిన ఆమె గ్రామంలోని సామాజిక, వ్యక్తిగత సమస్యలను అడిగితెలుసుకున్నారు. అటుపై గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తాను ప్రయాణించివచ్చిన గ్రామరోడ్డును చూసి గ్రామస్థులు పడుతున్న బాధలేమిటో? తనకు అర్థమైందని, అంతాడ నుండి సింగధార, ఎద్దుమామిడి, గంపరాయి, డేకురాయి, పారికెల గ్రామాలకు రోడ్డు మంజూరుకు తనవంతు కృషిచేస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందుకున్న అబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించారు. గతంలో అభివృద్ధి మండల, పంచాయితీ కేంద్రాలకు మాత్రమే పరిమితమై ఉండేదని, కాని జగనన్న ప్రభుత్వంలో గ్రామ సచివాలయ,వాలంటీర్ల వ్యవస్థ కారణంగా గ్రామగ్రామానికి అభివృద్ధి, సంక్షేమఫలాలు అందుతున్నాయన్నారు. మరలా జగన్‌నే సిఎం చేయాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపైనా ఉందన్నారు. అటుపై అంతాడలో గ్రామ సచివాలయ, వెలుగు, ఎన్‌ఆర్‌ఇజిఎస్, రెవెన్యూ,వైద్య,విద్య, ఐసిడిఎస్ అధికారులకు, ఉద్యోగులకు తగుసూచనలు అందించారు. గ్రామాల అభివృద్ధికి సమిష్టికృషి అవసరమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, అంబటి నూకాలమ్మ, జెడ్పీటిసి వారానూకరాజు, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, ఎంపిడిఓ మేరీరోజ్, తహాశీల్దార్ తిరుమలరావు, ఎంఇఒ జి.బోడంనాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్‌జెఇ విశ్వతేజ, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిఓ రాజు, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, పొట్టికపోతురాజు, గాడిఅచ్చిరాజు, నీలాపుసూరిబాబు, సర్పంచ్ రాజకుమారి హౌసింగు గోవిందు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, వైసిపినేతలు కొప్పురాజులమ్మ, సురేష్‌పట్నాయక్, లాలంశేఖర్, నర్సింహామూర్తి,వనంబాబు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 'ఆశ్రమ పాఠశాల' విద్యార్థులకు రగ్గుల పంపిణీ

కొయ్యూరు, నవంబర్ 17, ప్రభాతవార్త



గురువారం మండలంలోని కొయ్యూరు ప్రభుత్వ గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల-2లో విద్యార్థులకు ఐటిడిఎ ద్వారా సరఫరా కాబడిన రగ్గులను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, హెచ్‌డబ్ల్యుఓ దుమంతివేణుగోపాల్, సిబ్బంది సమక్షంలో సుమారు 250 మంది విద్యార్థులకు ఈ రగ్గులను పంపిణీచేశారు. ఈ సంధర్భంగా హెచ్‌ఎం శ్యాంసుందర్, హెచ్‌డబ్ల్యుఓ వేణుగోపాల్ మాట్లాడుతూ చలికాలందృష్ట్యా పంపిణీచేసిన ఈ రగ్గులను విద్యార్థులంతా సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేబుల్ నిర్మాణం.. బూదరాళ్ల రోడ్డుకు శాపం




కొయ్యూరు, నవంబర్17, ప్రభాతవార్త

'కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్టయింది' బూదరాళ్ల పంచాయితీ పరిసరప్రాంత గిరిజనుల పరిస్థితి. బూదరాళ్ల పంచాయితీ పరిధిలోని పలు మారుమూల గ్రామాలకు సెల్, ఇంటర్‌నెట్ సౌకర్యం లేకపోవడంతో ఈ ప్రాంతప్రజల ఇబ్బందులను గుర్తించి అధికారులు ఈ మారుమూల గ్రామాల్లో సెల్‌టవర్ల నిర్మాణానికి, నెట్‌సౌకర్య కల్పనకు చర్యలు చేపట్టారు. ఇందులోభాగంగా ఈ గ్రామాలరోడ్లకు పక్కగా గతకొన్ని రోజులుగా కేబుల్‌నిర్మాణ పనులను కూడా చేస్తున్నారు. ఇక రేపో, మాపో తమగ్రామాలకు కూడా సెల్, నెట్‌సౌకర్యం కలుగుతుందని ఆనందపడుతున్న గిరిజనులు మరొక విచారకర పరిస్తితిని చవిచూడాల్సి వచ్చింది. ఎన్నోఏళ్ల కలగా ఉన్న రాజేంద్రపాలెం-చాపరాతిపాలెం మద్య ఎట్టకేలకు ఏడాదిక్రితమే తారురోడ్డు నిర్మాణం సాగింది. ఈ రోడ్డువల్ల అనేకమంది ప్రజలకు పాడేరు, చింతపల్లి, గూడెం, సీలేరు ప్రాంతాలకు వెళ్లడం మరింత దగ్గరయ్యింది. ఇటువంటి ఈ రోడ్డు ఏడాది తిరగకముందే ఈ కేబుల్ నిర్మాణపుణ్యమాని జెసిబి యంత్రాల తాకిడికి శిథిలావస్థకు చేరుకుంటుంది. రోడ్డు గుంతగుంతలుగా మారిపోతోంది. వర్షాలు కురిస్తే ఈ గుంతల్లో నీరుచేరి ఈ రోడ్డు ఇక పూర్తిగా శిధిలమైపోవడం ఖాయంగా కనిపిస్తోంది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి నివారణాచర్యలు చేపట్టాలని ఈ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు.

తాడేపల్లిలో జరిగిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమీక్షా సమావేశంలో భాగంగా సీఎం జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడుతున్న వైఎస్సార్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు. చిత్రంలో ఉత్తర నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కెకె రాజు కూడా వున్నారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)





## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో సహస్ర తులసిపూజ

అల్లిపురం, నవంబర్ 17, ప్రభాతవార్త



శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి గురువారం నిర్వ హించు సహస్ర తులసిపూజ గురువారం 8 గంటలకు నిర్వహించబడింది. ఈ పూజలో ఇద్దరు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుము రూ. 1500/- ఈ ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తరోడ్డు అకౌంట్ నెంబర్ 060810011006691, ఐఎఫ్ఎస్ కోడ్ యుబిఐఎన్0806081 ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్త బొదిలపాటి సత్యరూపవాణి ప్రత్యేక ఆహ్వానితులు జి ప్రకాష్, ఆలయ సహాయ కార్యనిర్వహాణాదికారి వి రాంబాబు పాల్గొన్నారు.

### శ్రీ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారిని ఎమ్మెల్సీ సిహెచ్ వంశీకృష్ణ యాదవ్ దంపతులు శ్రీ అమ్మవార్ని దర్శించుకుని విశేష పూజ వేద ఆశీర్వచనం అనంతరం అమ్మవారి ప్రసాదము అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహాణాధికారి కె శిరీష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె.సింహాచలం, ధర్మకర్తలు బి అనురాధ, వి మారుతి ప్రసాద్ ఎన్ ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్ సురేష్, ఆలయ సహాయ కార్యనిర్వహాధికారి వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పెల్లిరోజుకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



అల్లిపురం, నవంబర్ 17, ప్రభాతవార్త

విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, వర్మజ దంపతులు పెళ్లిరోజు శుభాకాంక్షలు పలువురు ప్రముఖులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో కార్పొ రేటర్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ వెంకోజీపాలెం గ్రామ పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పిఎంపాలెం నవంబర్ 17 ప్రభాతవార్త

జోన్3 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు చంద్రంపాలెం 11కెవి ఫీడర్ నిర్వహణ పనుల నిమిత్తం మధురవాడ మెయిన్ రోడ్డు, చంద్రంపాలెం, దుర్గానగర్-1, దుర్గానగర్-2, కృష్ణానగర్, పోర్టు కాలనీ ప్రాంతాలలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని వినియోగదారులు సహకరించవలసిందిగా మధురవాడ ఆపరేషన్ ఏఇఇ ఎస్.వి.ఎస్.రామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## 19న గానగంధర్వుడు బాలసుబ్రమణ్యం విగ్రహా ఆవిష్కరణ



అల్లిపురం, నవంబర్ 17, ప్రభాతవార్త

మద్దిపాలెం రైల్వేక్వార్టర్స్ కాలనీవాసులు, కాలనీ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో వన విహార్ పార్క్ నందు ఈనెల 19న శనివారం సాయంత్రం 4గంటలకు గానగంధర్వుడు ఎస్పి బాలసుబ్రమణ్యం 8 అడుగుల విగ్రహాన్ని కాలనీలో గల పార్కు నందు ఆవిష్కరించుటకు జరుగుతుందని తెలిపారు. గురువారం ఉదయం ద్వారకానగర్ పౌర గ్రంధాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ అధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ పాల్గొని దానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ సాంప్రదాయం ప్రకారం సాంస్కృతిక సేవాసంస్థ మెలోడీ క్రియేటర్స్ వారిచే సినిమాటిక్ విభావరి నిర్వహించాలని జరుగుతుందన్నారు. పలు చిత్రాల్లోని గీతాలనుగానానికి సంబంధించిన గాయని గాయకులు ఆలపిస్తారు అని తెలిపారు. ఈ నేపధ్యంలో ప్రోగ్రామ్ కన్వీనర్ కె వీరస్వామి, మెలోడీ క్రియేటర్స్ అధ్యక్షులు సిహెచ్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను వాల్తేరు డిఆర్ఎమ్ అనూప్ కుమార్ సత్పతి వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెలోడీ క్రియేటర్స్ శ్రీరామమూర్తి, కనకరాజు, పోలిరాజు, కుమార్‌బాబు, వరప్రసాదు, ఈశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మేయర్ చేతుల మీదుగా స్కూల్ బ్యాగుల పంపిణీ

ఆరిలోవ, నవంబర్ 17, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు తోటగరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి హాజరయ్యారు. అనంతరం మేయర్ చేతుల మీదుగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్య అందించేందుకు వారికి మౌలిక వసతులు కల్పించేందుకు నాంది ఫౌండేషన్ వారు కృషి అమోఘమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి స్కూల్లో విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని సంకల్పంతో నాడు-నేడు పనుల్లో భాగంగా ప్రతి స్కూలును అభివృద్ధి చేయడంతో పాటు ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టారని తెలిపారు. నాంది ఫౌండేషన్ యాజమాన్యం కూడా కొన్ని పాఠశాలలు ఎంపిక చేసుకొని ఆయా పాఠశాలలో విద్యార్థుల కొరకు పుస్తకాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వి. విశ్వనాథం, పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, ఒమ్మి చిన్నారావు, పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోనాం సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

అల్లిపురం, నవంబర్ 17, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలం కోనాం సచివాలయం పరిధి వాకపల్లి, గుడివాడ, గుంటి, కొత్తూరు పనసగడ్డ గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ప్రతి ప్రాంతంలోని ప్రతి ఇంటింటికి ఆయనే స్వయంగా పర్యటించి అక్కడ ప్రజలను వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు ఏవిధంగా అందుతున్నాయా అని ఆరా తీశారు. ప్రతిఒక్కరు జగనన్న ప్రభుత్వం వలన తమకు సంతృప్తికరంగా వుందని వివరిస్తున్నారు. అవ్వా తాతలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఆశీర్వచనాలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు, అధికారులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై వినతి



ఆరిలోవ, నవంబర్ 17, ప్రభాతవార్త

జీవీయంసీ 9వ వార్డు పరిధిలోగల సంజీవ గాంధీకాలనీలో గురువారం జరిగిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన అనంతరం మేయర్ గొలగాని హారి వెంకట కుమారి, విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మలకు, స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి స్వాతిదాసుకు స్థానిక సమస్యలపై సంజయ్‌గాంధీ కాలనీ యూత్ అసోషియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రీన్ పార్కులో లైట్లు లేకపోవడంతో ఆకతాయిలు మద్యం సేవించి అల్లర్లుకు పాల్పడుతున్నారని, గ్రీన్ బెల్ట్ శుభ్రం చేయించి లైట్లు వేయించాలని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. దీనికి మేయర్, విఎంఆర్డీఏ, స్థానిక కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను వెంటనే నేరవేరుస్తామని హామీ ఇచ్చారు.

## ఔషధ ప్రయోగాలకు జంతువులకు ప్రత్యామ్నాయం

### అంతర్జాతీయ సదస్సులో గీతం ఐసి ప్రొఫెసర్ దయానంద

రుషికొండ, నవంబర్ 17, ప్రభాతవార్త



మానవాళి ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక వ్యాధులకు ఔషధాలను కనుగొనడం ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని ముఖ్యంగా పరిశోధించిన ఔషధాలను జంతువులపై ప్రయోగించి ఫలితాలను చూడడానికి నైతిక అంశాలకు తోడు చట్టాలను అనుసరించాల్సి ఉందని దీనికి అధిక సమయం పడుతోందని ఈ కారణంగా జంతువులపై ప్రయోగాలకు ప్రత్యామ్నాయాన్ని గుర్తించడం అవసరమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం అన్నారు. గీతం విశ్వవిద్యాలయం వేదికగా ఫెడరేషన్ ఆఫ్ ఏషియన్ బయోటెక్ అసోసియేషన్స్ వ్యాస్ కేన్సర్ రీసెర్చి పార్క్, ఎకాస్టా హెల్త్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అడ్వాన్సెస్ ఇన్ యానిమల్ మోడల్స్ అండ్ కటింగ్ ఎడ్జ్ రీసెర్చి ఇన్ ఆల్టర్‌నేటివ్స్ అంతర్జాతీయ సదస్సును గురువారం గీతం వైస్ ఛాన్సలర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ప్రజలకు అవసరమైన యాంటీ బయోటిక్ ఔషధాలకు పాశ్చాత్య దేశాలపై ఆధారపడే పరిస్థితి ఉండేదని కాని నేడు ప్రపంచ దేశాలకు అవసరమైన 10 శాతం ఔషధాలను, 5శాతం టీకాలను భారతదేశం ఎగుమతి చేసేస్థాయికి ఎదిగామన్నారు. అయినప్పటికి దేశంలోని ప్రయోగ శాలల నుంచి కొత్త ఔషధాలను గుర్తించలేదన్న లోటు ఉందన్నారు. దేశంలోని ఔషధ పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు, విద్యాలయాలలోని మేధావులు సమిష్టిగా కృషి చేస్తే కేన్సర్ వంటి మహమ్మారికి సహితం ఔషధాలను గుర్తించ వచ్చునన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో గీతంలోని ప్రయోగశాలలను రూ. 40 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని తద్వారా పరిశోధనా అభివృద్ధి కార్యకలాపాలను పెంచాలని లక్ష్యంతో ఉన్నామన్నారు. గీతం సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ ఎమ్.బాలకుమార్ మాట్లాడుతూ జీవశాస్త్రాలలో స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి దృష్టి సారించామని, సిలబస్‌లో అందుకు తగ్గ అంశాలను చేర్చి ఇప్పటికే 19వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చామన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఏషియన్ బయోటెక్ అసోసియేషన్స్ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ రెడ్డన్న మాట్లాడుతూ ఔషధ ఫలితాలను తెలుసుకోవడానికి జంతువులపై ప్రయోగాల స్థానే నమూనా కణజాలాలను అభివృద్ధి చేయడం కంప్యూటేషనల్ విధానాలను అనుసరించడం సత్వర ఫలితాలను ఇస్తుందన్నారు. బయోటెక్నాలజీ రంగంలో యువతకు గల అవకాశాలపై తమ అసోసియేషన్స్ ద్వారా అవగాహన కలిగిస్తున్నామన్నారు. వ్యాస్ కేన్సర్ రీసెర్చి పార్క్ సిఐఒ డాక్టర్ మందర్ కులకర్ణి మాట్లాడుతూ రానున్న దశాబ్ధిలో దేశంలో కేన్సర్ రోగుల సంఖ్య రెండింతలుగా పెరగనుందని అయితే అందుకు తగ్గ సంఖ్యలో పరీక్ష కేంద్రాలు, ఆసుపత్రులు అందు బాటులో లేవన్నారు. దీనికి ప్రత్యామ్నాయ పరిశోధనలపై తాము దృష్టి సారించామన్నారు. సదస్సు నిర్వహక అధ్యక్షుడు డాక్టర్ సురేష్ పూసల మాట్లాడుతూ అమెరికా తదితర దేశాలలో ఔషధ ప్రయోగాలకు జంతువులకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేసిస్తున్నారని తెలిపారు. వివిధ వ్యాధుల నివారణకు పరిశోధించిన ఔషధ మూలకాలను నమూనా కణాలపై ఏవిధంగా ఉపయోగిస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎరెజెన్ లైఫ్ సైన్స్‌స్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ ప్రతిమా శ్రీవాత్సవ, డాక్టర్ భరద్వాజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మహిళా పిక్నిక్ పెద్ద హిట్ అవ్వాలి

### -జీవీఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్

గాజువాక, నవంబర్ 17, ప్రభాతవార్త



వీరుమామ బ్రాండ్, విజన్ వీ వీ కె ఆధ్వర్యంలో ఈనెల 30న శివాజీ పార్క్ లో జరగనున్న మహిళా పిక్నిక్‌కు మహిళలు అందరూ వెళ్లి జయప్రదం చేయాలని విశాఖలో వీరుమామ అంటే ఒక బ్రాండ్ అని, ఇక ఏ ఈవెంట్ చేసినా తగ్గేదెలా అన్నట్టు ఉంటుంది. కనుక ఇక ఈ ఈవెంట్ కూడా పెద్ద హిట అవుతుందని మేయర్ గొలగాని హరివెంకటకుమారి, వీరుమామ లా ప్రతి నెల ఈవెంట్ నిర్వహించడం ఎవరి వల్ల సాధ్యం కాదని అందుకే వీరు వైజాగ్‌కి బ్రాండ్ అయ్యారని డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ అన్నారు. మహిళా పిక్నిక్ ఇంత వరకు విశాఖలో రెండు సార్లు జరిగిన మహిళా పిక్నిక్‌కు అపూర్వస్పందన లభించిందని ఈసారి కూడా గొప్ప విజయం సాధించాలని అభినందించారు.

## కొటక్ సలేషియన్ స్కూల్ ఆనందాల వజ్రోత్సవ వేడుకలు

అల్లిపురం, నవంబర్ 17, ప్రభాతవార్త



కొటక్ సలేషియన్ స్కూల్ నందు శుక్రవారం బ్రహ్మాండంగా ఘనంగా చూడ ముచ్చటగా కనులవిందుగా వజ్రోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈ వజ్రోత్సవ వేడుకలకు ఎందరో ప్రముఖులు, అతిరథ మహారథులు హాజరుకానున్నారు. వారిలో ప్రముఖ డా.మల్లవరపు ప్రకాష్ బిషప్, కొటక్ స్కూల్‌లోనే చదివి అత్యున్నత స్థాయికి చేరిన ఉప్పు కృష్ణమోహన్ ఫాదర్ బి.సురేష్‌బాబు యం ఎస్ ఎఫ్ ఎస్ ఇంకా ఎందరో గొప్పగొప్ప వ్యక్తులతో పాటు స్కూల్‌లో చదువును పూర్తి చేసుకున్న పాత విద్యార్థులు, ఇప్పుడు చదువు తున్న విద్యార్థుల తల్లిదండ్రులు రానున్నారు. ఈ వజ్రోత్సవ వేడుకలను ప్రియతమ ప్రిని ్సపాల్ అండ్ కరస్పాడెంట్ జె యల్ రవికుమార్ యంఎస్‌ఎఫ్ యస్ ఫాదర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆటలు, పాటలు బ్రహ్మాండమైన సాంస్కృతిక కార్యక్రమాలు, బాణాసంచాలు, మిరుమిట్లు కొలిపే కాంతులతో ఎంతో అద్భుతంగా ఏర్పాటు చేశారు.

## స్వదేశంలో తయారీ ఉత్పత్తుల ఎగుమతులకు ప్రోత్సాహం

అల్లిపురం, నవంబర్ 17, ప్రభాతవార్త

భారతదేశంలో ఎగుమతిదారులకు అంతర్జాతీయ షిప్పింగ్ సరళం చేసే కొత్త లాజిస్టిక్స్ పరిష్కరణ సెండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు దిగ్గజ ఈ కామర్స్ అమెజాన్ ప్రతినిధి చెప్పారు. తన గ్లోబల్ సెల్లింగ్ ప్రోగ్రామ్లో చేరే కొత్త ఎగుమతిదారులకు మొదటి మూడు నెలల సబ్స్క్రిప్షన్ ఫీజును బాగా తగ్గించామన్నారు. దేశంలో ఎగుమతిదారులకు ప్రపంచ వ్యాప్తంగా అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ నుంచి పలు పీక్ షాపింగ్ అవధులకు అందుబాటులో ఉంటుందన్నారు. అమెజాన్ నేడు తన గ్లోబల్ సెలి ంగ్ ప్రోగ్రామ్లో భాగంగా భారతీయ ఎగుమతిదారులకు వార్షిక బ్లాక్ ఫ్రైడే, సైబర్ మండే విక్రయ అవధిలో కోట్లాది మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారులకు ప్రదర్శించేందుకు అవకాశాన్ని ప్రకటించిందని చెప్పారు.

## టెక్స్ టైల్స్ పవర్ లూమ్స్ యూనిట్లను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

అల్లిపురం, నవంబర్ 17, ప్రభాతవార్త



చీడికాడ మండలం శిరిజం గ్రామ శివారు ఎల్ఎన్‌పురంలో స్వాతి టెక్స్ టైల్స్ పవర్ లూమ్స్ జయశ్రీ టెక్స్ పవర్ లూమ్స్ యూనిట్‌లను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అనకాపల్లి ఎంపీ సత్యవతి, సేవసంస్థ అనే స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ సహకారంతో ఏర్పాటు చేసిన సూక్ష్మ స్థాయి పరిశ్రమను 36 లక్షలు రూపాయలతో రెండు యూనిట్‌లను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉపాధి కల్పనకు తోడ్పడుతుందని ఎంపి అన్నారు. పారిశ్రామికంగా చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు మాడుగుల నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి సహాయ సహకారాలు అందిస్తానని డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ ప్రతినిధులు ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడి గడపకు అందివ్వాలని ఉద్దేశంతో గడప గడపకు...

### పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 17, ప్రభాతవార్త



57వ వార్డు ముర్రు వాణి నానాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో సాకేత్ పురం సచివాలయం పరిధిలో గల సాకేతపురం వినాయకుడి గుడి ఏరియాకి సంబంధించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 350 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి మరియు వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటికి పరిస్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 60వ వార్డు కార్పొరేటర్ పి వి సురేష్, 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్ యాదవ్, 56వ వార్డు అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు, 90వ వార్డు నమ్మి శ్రీను, యలమంచిలి చిన్న మిత్ర మండలి చిరంజీవి, రాజు, గోవిందు అప్పు, ఎర్రప్పడు, వేణు, రాజమోహన్, ఈశ్వరరావు, గున్నిశ్వరరావు, హేమలత, అవతారం, అప్పలరాజు, రాజు, పి.అప్పలరాజు, ఇతర ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ఆర్పీలు, యువత, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

### ముఖ్యఅతిథిలుగా మేయర్, విఎంఆర్డీఏ



ఆరిలోవ, నవంబర్ 17, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు పరిధిలో గల సంజయ్‌గాంధీ కాలనీ, విశాలాక్షినగర్‌లో గురువారం వార్డు కార్పొరేటర్ ఉమ్మడి స్వాతిదాసు ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిలుగా నగర మేయర్ గొలగాని హారివెంకటకుమారి, విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా సంజయ్‌గాంధీకాలనీలో ఉన్న సామాజిక భవనంపై అదనపు అంతస్తు నిర్మాణం కొరకు 20 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేశారు. అదే విధంగా విశాలాక్షినగర్‌లో జివియంసి స్థలం అన్యాక్రాంతం కాకుండా సుమారు 40 లక్షల వ్యయంతో 25 సెంట్లు భూమిలో కమ్యూనిటీ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్, విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ మాట్లాడుతూ నగరావృద్ధే ప్రధాన ధ్యేయంగా వైఎస్సార్ ప్రభుత్వం పని చేస్తూ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యలు తెలుసుకొని వెంటనే సంజయ్‌గాంధీకాలనీ వాసులకు సామాజిక భవనం కొరత ఉందని తెలుసుకొని అదనపు అంతస్తు నిర్మాణానికి 20 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేశామన్నారు. అంతేకాక వార్డులో అనేక మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించామని, వార్డులో ప్రధాన సమస్యలు తాగునీరు, పారిశుధ్యం, వీది లైట్లు లాంటి మౌలిక వసతులు కల్పనే కాకుండా రోడ్లు, కాలువలు నిర్మాణముతో పాటు ఆహ్లాదం కలిగించే పార్కుల అభివృద్ధి చేయడం జరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా కళాకారుల క్రికెట్ పోటీలు

### నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వ చేయూత అవసరం

అల్లిపురం, నవంబర్ 17, ప్రభాతవార్త



విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళాకారుల క్రికెట్ పోటీలు అత్యంత ఉల్లాసంగా కొనసాగుతున్నాయి. కైలాసగిరి గ్రౌండ్స్‌లో కొనసాగుతున్న ఆయా పోటీలను గురువారం అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. తొలుత కళాకారులు అందర్నీ ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో శ్రీనుబాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు విజ్ఞానం వినోదం పంచిపెట్టే కళాకారులకు ప్రభుత్వం చేయూత ఎంతైనా అవసరమన్నారు. వారి సంక్షేమానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహాయం అందిస్తే ఎన్నో కుటుంబాలు ఆనందంగా ఉండేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రతిఏటా క్రమం తప్పకుండా విశాఖ కళాకారులు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గౌరవ అతిధిగా వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ ఒక కళాకారులుగా తనకు మిగిలిన వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. గుర్తింపు కార్డులతో పాటు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సదుపాయం కలి ్పంచాలని ఆయన కోరారు. ఆయా పోటీలకు కంచర్ల ఉపకార్ సంస్థ చేయూతను అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు క్యాలు జనార్ధన్ ప్రదాన కార్యదర్శి శివజ్యోతి, ఉపాధ్యక్షులు రమణరావు, సినీ దర్శకులు యాద్ కుమార్‌తో పాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## మహిళ ప్రభుత్వ కళాశాలలో డిజిటల్ లైబ్రరీ ఇన్‌ఫ్లైబినెట్ వంటి పోకడలు నిర్వహణ

అల్లిపురం, నవంబర్ 17, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా డిజిటల్ లైబ్రరీ ఇన్‌ఫ్లైనెట్ వంటి ఆధునిక పోకడలను వివరిస్తూ కళాశాల విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ జోన్ 1 డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. కళాశాల వెబ్‌సైట్‌లో డిజిటల్ లైబ్రరీ గురించి సమాచారం ఉందని తెలిపారు. కళాశాల లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి డా.ఏ ధారిణి, మాట్లాడుతూ లక్షలాది పుస్తకాలు నేడు డిజిటల్ రూపంలో అందుబాటులో ఉన్నామని తెలిపారు., ఇండక్షన్ కార్యక్రమంలో ఏజీఓ డా.సుధ ఐక్యూఏసి కోఆర్డినేటర్ డి అరుణపద్మ, ఏపిఎస్ఎస్‌డిసి కోఆర్డినేటర్ ప్రశాంతి, కల్చరల్ కోఆర్డినేటర్ ఎన్ వి పద్మకుమారి, కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ సునీల్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా జమ కాని రైతులతో అధికారుల సమావేశం

**గూడెంకొత్తవీధి నవంబర్ 17 ప్రభాతవార్త**

వార్త ప్రభావం



గూడెంకొత్తవీధి మండలంలో రైతుభరోసా జమకాని చిన్న అగ్రహారం రైతులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు వార్తాపత్రికలో ప్రచురితమైన రైతు భరోసాకు నోచుకోని చిన్నఅగ్రహారం శీర్షికను స్పందిస్తూ క్షేత్రస్థాయి బృందం ట్రైబల్ వెల్ఫేర్ సెక్షన్ ఆఫీసర్ రాంగోపాల్, మల్లికార్జున్ తనిఖీలు నిర్వహించి రైతు భరోసా జమకాని రైతులకు వివరణ ఇవ్వడం జరిగింది. సాంకేతిక కారణాలవల్ల కొంత మంది రైతులకు నగదు జమ కాలేదని భవిష్యత్తులో అలా జరగకుండా చర్యలు చేపడతామని అన్నారు. పట్టా ఉన్నటువంటి రైతులు అందరూ ఈకేవైసీ, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు ఎన్పీసీఐ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అందుకు సంబంధిత అధికారులకు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్‌రావు, విఆర్ఓ రామారావు, వీహెచ్‌వి పరమేశ్వరరావు, అన్ని పంచాయితీల అగ్రికల్చర్ అసిస్టెంట్స్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

**విద్యార్థి కుటుంబ సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి -ఎక్స్ గ్రేషియ 25 లక్షలు చెల్లించాలి**

**జి.మాడుగుల, నవంబర్ 17 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో గల లోచలిపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి పాంగి నవీన్ మరణించిన ఘటనపై జి.మాడుగుల మండల గిరిజన సంఘం నాయకులు సాగిన ధర్మన్నపడాల్, జగ్గందొర దీనబంధు, జిఓ నెంబర్ 3 సాధనకమిటీ నాయకులు సాగిన కోటేశ్వర రావు డి.లక్ష్మణ్‌లు విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థి మృతి చెందాడని ఇందుకు ఐటిడిఎ పీవో డిడి అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే పాఠశాలలలో విద్యార్థుల మరణాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థి మరణాన్ని ముమ్మాటికీ ప్రభుత్వ హత్య గానే భావిస్తున్న మన్నారు. మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి మృతదేహంపై స్పష్టమైన తీవ్ర గాయలున్నా కాని కేసు నుంచి తప్పించుకునేందుకు పాఠశాల యాజమాన్యం ఆత్మహత్యగా చిత్రికరించే కుట్ర చేయడం తగదన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్‌లపై పోలీసులు కేసు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియ చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జి.మాడుగుల ఆరోగ్య కేంద్రానికి అధికారుల ఆకస్మిక తనిఖీ

**జి.మాడుగుల, నవంబర్ 17 ప్రభాతవార్త**



జి.మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా లెప్రసి ఏడిఎం అండ్ హెచ్ఓ అధికారులు తనిఖీ చేశారు. జి.మాడుగుల ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, బాలింతలు, రోగులు తదితర అంశాలను, వారికి ఇస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం జి.మాడుగుల హై స్కూల్‌ను సర్వేక్షించి లెప్రసి కార్యక్రమం జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.టి.శశికళ, ఏడిఎం అండ్ హెచ్ఓ సుబ్రహ్మణ్యం, హెచ్ లవకుశ, హెచ్ఇ మెనక, హెచ్ఇ ఎస్.సావిత్రి పాల్గొన్నారు.

## సల్లా రామకృష్ణకు బీజేపీ జాతీయ అధ్యక్షులు అరుణ్‌సింగ్ అభినందనలు

**పాడేరు, నవంబర్17, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా, పాడేరు బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణకి బీజేపీ కేంద్ర కార్యాలయం నుంచి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ అభినందనలు తెలిపారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సల్లా రామకృష్ణ నమో యాప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి టాపర్‌గా నిలిచినందుకు, సేవా సుశాసన్, గరీబ్ కళ్యాణ్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారని, వాటిని ఎప్పటికప్పుడు నమో ఆప్ ద్వారా కేంద్ర కార్యాలయానికి చేరవేయటంలో అద్భుతంగా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమాలను మెచ్చిన బీజేపీ కేంద్ర కార్యాలయం నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షులు అరుణ్ సింగ్‌లు అభినందించడం జరిగిందని అన్నారు. మోదీ-20 పుస్తకాన్ని, అభినందన ఉత్తరాన్ని సల్ల రామకృష్ణ అందరికీ చూపించారు. అనంతరం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ మాట్లాడుతూ బీజేపీ కేంద్ర కార్యాలయం నుంచి జాతీయ నాయకుల అభినందనలు రావటం ఆనందంగా ఉందన్నారు. మరింత ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాలు, ప్రజా సేవ చేస్తానని రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నేతలు సల్లా రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాఘవేంద్ర రావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.గోపాలపాత్రుడు, బీజేపీ నాయకులు చిన్నయ్య, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ లేకనే విద్యార్థి పాంగి నవీన్ మృతి: గిరిజన విద్యార్థి సంఘం

**పాడేరు, నవంబర్17,ప్రభాతవార్త**



పాంగి నవీన్ అనే విద్యార్థి ఏడవ తరగతి చదువుతున్నాడని 11వ తేదీ తమ యొక్క స్వగ్రామానికి వెళ్లాడని వెళ్లి ఐదు రోజులు అయినా పాఠశాలకు తిరిగి రాలేదని అప్పుడు పాఠశాల సిబ్బంది పర్యవేక్షించకపోవడమే విద్యార్థి మృతికి కారణమని గిరిజన విద్యార్థి సంఘం వెచ్చంగి నానిబాబు అన్నారు. పాంగి నవీన్ అనే విద్యార్థికి కిరాతకంగా మానవ మృగంగా ప్రవర్తించి హత్య చేశారని ఆ హత్య చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోనీ విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా చూడాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే విద్యార్థి తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం, ఐటిడిఏ అధికారులు ఉపాధిని కల్పిస్తూ న్యాయం చేయాలని హత్య కాబడిన నవీన్‌కు రూ.10 లక్షల ఎగ్స్ గ్రేషియా కల్పించాలని ఎవరైతే నవీన్ హత్యకు కారణమయ్యారో వారు ఎంతటి వారైనా పోలీసులు పర్యవేక్షణ చేసి చట్టపరంగా న్యాయం చేయాలని కోరారు. అలాగే పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య వైద్య సదుపాయాలను అందించాలని అలాగే ప్రతి స్కూల్‌కు హెల్త్ వాలంటీర్స్ వాచ్ మెన్‌ని నియమించాలన్నారు. ఎందుకంటే ప్రతి స్కూల్‌కి హెల్త్ వాలంటీర్స్ లేకపోవడం వల్లనే మరణాలు రేటు పెరుగుతుందని కాబట్టి జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓకి హెల్త్ వాలంటీర్లు నియమించాలని కోరుకుంటున్నామని గిరిజన విద్యార్థి సంఘం సభ్యులు తెలిపారు. గిరిజన విద్యార్థి సంఘం నాయకులు వెచ్చంగి నాని బాబు, కొర్ర ప్రభాకర్, కొర్ర డేవిడ్ రాజ్, గెమ్మెలి ప్రసాద్, తామర్ల దేవదాస్, కొర్ర శిరీష, జర్సింగి చిన్న కొర్ర సూరిబాబు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ రైతుల బకాయిలు చెల్లించాలి: మాజీ మంత్రి కిడారి

**పాడేరు, నవంబర్17, ప్రభాతవార్త**




అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం పాతకోట పంచాయితీ పాతకోట గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సిరగం సూర్యకాంతం ఆధ్వర్యంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌కి గ్రామస్తులు మహిళలు స్వాగతం పలికారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాఫీ రైతులకు రాష్ట్ర వైసిపి ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా రైతులను విస్మరించిందని గిరిజన ప్రాంతాల్లో పండే కాఫీని అంతర్జాతీయ స్థాయికి గుర్తింపు తెచ్చిన ఘనత గత తెలుగుదేశం పార్టీదేనని నేడు అధికారంలో ఉన్న రాష్ట్ర వైసిపి ప్రభుత్వం కనీసం కాఫీ రైతులను పట్టించుకునే స్థితిలో లేదనీ ఏడాదికి కాఫీ రైతులకు రావలసిన బకాయిలు జంగిల్ కటింగ్, లైన్ మార్క్, అగ్గి లైన్ వంటి టాస్క్‌లకు రావలసిన బకాయిలు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని తక్షణమే కాఫీ రైతుల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సిరాగం సూర్యకాంతం, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెం ట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరామణ రాజు, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ ఎఫ్ అధ్యక్షుడు తమర్ల సత్యనారయణ, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, మాజీ సర్పంచ్ పెలమల రామలింగం, కో ఆపరేటివ్ డైరెక్టర్ టమికే నూకరాజు, హుకుంపేట ఎంపీటీసీ పొం దోయ్ లక్ష్మయ్య, ఐటీడీపి కో కన్వీనర్ శివ సాగర్ మురళి, బాబూరావు, కొడ నాగేశ్వరావు, రామకృష్ణ, విశ్వనాధం, సాగర సత్యారావు, సింహాచలం పడల్, రవికుమార్ పనసపుట్టు టిడిపి యూత్, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబలం పూజ



**మాధవధార, నవంబర్ 17 ప్రభాతవార్త**

51వ వార్డు కళింగనగర్‌లో గురువారం గురుస్వామి సీపన శరత్ ఆధ్వర్యంలో ఘనంగా అంబలం పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు కొండ బాబు, మోహన్, 300 శివ స్వాములు, భవానీ భక్తులు, స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల పరిశీలన

**యలమంచిలి, నవంబర్ 17 ప్రభాతవార్త**



జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు, గురువారం జనసేన పార్టీ యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రాంబిల్లి పంచాయితీ శివారులో వాడరాంబిల్లిలో సుందరపు విజయ్ కుమార్‌తో పాటుగా జనసేన నాయకులు జగనన్న ఇళ్లు- పేదలందరికీ కన్నీళ్లు ప్లకార్డ్స్‌తో సోషల్ ఆడిట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడరాంబిల్లిలో 54 ఇళ్ళు మంజూరయి దాదాపు మూడేళ్లు గడిచినప్పటికీ ఇప్పటివరకు ఒక్క ఇంటి నిర్మాణం కూడా చేపట్టకపోవడానికి కారణం కేవలం మౌలిక సదుపాయాలు లేకపోవడమేనన్నారు. ఇదే విధంగా నియోజకవర్గంలో ఉన్న 70 లేఅవుట్లలో కూడా జనసేన సోషల్ ఆడిట్ నిర్వహిస్తుందని అక్కడ ప్రస్తుత వాస్తవాలు త్వరలోనే బయట పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి, అచ్యుతాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్నదొర, కోరుకొండ ప్రసాద్, మండల జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక సమారాధన

**మాడుగుల, నవంబర్ 17 ప్రభాతవార్త**



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కే.కోటపాడు మండలం ఎ.కోడూరులో కార్తీక మాసం సందర్భంగా లెక్కల వారి కుటుంబ బంగారమ్మ అమ్మవారి గుడి వద్ద ఏర్పాటు చేసిన కార్తీక సమారాధన కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అన్న సమారాధన కార్యక్రమానికి రూ.5 వేలను విరాళంగా పైలా అందజేశారు. స్థానిక గ్రామ పెద్దలు, యువతతో మాట్లాడుతూ వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమలో సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, మాజీ సర్పంచ్ లెక్కల మల్లేశ్వరరావు, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహ నాయుడు, రాయవరపు మల్లేష్, లెక్కల జగ్గునాయుడు, లెక్కల కన్నం నాయుడు, లెక్కల సురేష్, లెక్కల ఎరుకు నాయుడు, లెక్కల సోమునాయుడు, లెక్కల చిన వెంకట్రావు, లెక్కల వెంకట్రావు, కోలా మల్లేశ్వరరావు, దొగ్గ గౌరి నాయుడు, కిల్లి శ్రీను, లెక్కల రాము, లెక్కల సత్తిబాబు, లెక్కల చంద్రి నాయుడు, లెక్కల రమణ తదితరులు పాల్గొన్నారు.

## బాబా ఆలయంలో పేదలకు చీరల పంపిణీ

**మాడుగుల, నవంబర్ 17 ప్రభాతవార్త**



కే కోటపాడు షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం దాతల సహాయ సహకారాలతో జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ వేగి రామారావు అన్నారు. ప్రతి గురువారం ఆలయ ప్రాంగణంలో పేదలకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా పేదలకు వస్త్రధారం చేయడం జరిగిందనీ అన్నారు. బండారు మోక్షిత్ పుట్టినరోజు సందర్భంగా బండారు ముత్యాల నాయుడు, ఈశ్వరమ్మ దంపతులు గోవాడ విశ్వనాథ్ పుట్టినరోజు సందర్భంగా శ్రీను, రాము దంపతుల ఆర్థిక సహాయంతో గురువారం ఆలయ ప్రాంగణంలో అన్నదానం, పేదలకు వస్త్రదాన కార్యక్రమం జరిగిందనీ అన్నారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధికి భక్తుల సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కింతాడ సర్పంచ్ బండారు ముత్యాల నాయుడు, గోవాడ శ్రీను, బైలపూడి గౌరి ఆలయ కమిటీ సభ్యులు యాళ్ళ సాయి, యలమంచిలి ధర్మారావు, కుబిరెడ్డి సన్నిబాబు, యాళ్ళ రమణమ్మ, యాళ్ళ వెంకట లక్ష్మి, బండారు లక్ష్మి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



**అనంతగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త**

రాష్ట్రంలో విద్య రంగంలో నెలకొన్న సమస్యలపై తలపెట్టిన సదస్సు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మండలంలో చిలకలగెడ్డ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటీఎఫ్ నాయకులు శెట్టి రాంబాబు అధ్యక్షతన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఐటీడీఏల పరిధిలో జీపు జాతర కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పాడేరులో ఈ నెల 20న గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు రాష్ట్రస్థాయి గిరిజన విద్యాసదస్సు నిర్వహిస్తునమన్నారు. ఐటీడీఏల పరిధిలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు యుటిఎఫ్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు





**ఎస్.రాయవరం, నవంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని పెదగుమ్ములూరు సచివాలయం పరిధిలోగల గ్రామాల్లో సుమారు రూ.1 కోటి 95 లక్షల నిధులతో పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు పలు అభివృద్ధి పనులకై శంకుస్థాపన చేశారు. పెదగుమ్ములూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని, సచివాలయ కార్యాలయాన్ని ప్రారంభించారు. నాడు నేడు పథకంలో భాగంగా స్కూల్ భవనానికి శంకుస్థాపన చేశారు. సీతారాంపురం గ్రామంలో జలజీవన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, గత ఎన్నికల సందర్భంగా చేసిన హామీల్లో సుమారు 98 శాతం నెరవేర్చిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డిదేనని ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేయడం శోచనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





గడప గడప కార్యక్రమంలో భాగంగా జానకయ్యపేట గ్రామంలో ఇంటింటికి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ వారి నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## నాడు-నేడు పనుల పరిశీలన



**నక్కపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని వేంపాడు ఎలిమెంటరీ పాఠశాలలో రెండో విడత జరుగుతున్న నాడు-నేడు పనులను ఎంఈఓ డివిడి ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఆయనతోపాటు ఎంపీటీసీ కుంచె మధు గ్రామానికి చెందిన పల్ల రాంబాబుతో పాటు ప్రధానోపాధ్యాయులు అన్నారు.

## మరిడిమాంబను దర్శించుకున్న ఎమ్మెల్యే గొల్ల బాబురావు

**ఎస్.రాయవరం, నవంబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని దార్లపూడి గ్రామంలో వెలసిన మరిడి మాంబ అమ్మవారిని గురువారం పండుగ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రతీ ఒక్కరికి ఉండాలని, ఇలాంటి గ్రామదేవత పండుగలు గ్రామ ప్రజల మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. ఈయనవెంట వైకాపా మండల నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్‌లో మెంబెర్ షిప్ తీసుకోవాలి : శుభ



**భీమునిపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త**

స్థానిక సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ (సా) గురువారం ఉదయం ఇంటర్నేషనల్ వాకర్స్ కాబోయే గవర్నర్ శుభ, వారి క్లబ్ సభ్యులతో విచ్చేశారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న సభలో ఆమె మాట్లాడుతూ ప్రతి వాకర్ ఇంటర్నేషనల్ క్లబ్‌లో మెంబెర్ షిప్ తీసుకోవాలన్నారు. భీమిలి (సా) సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనిఆడారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న మారోజు గోపికు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో (సా) సెక్రటరీ ఎ.అప్పలనాయుడు, వైస్ ప్రెసిడెంట్ ఎస్. ఆనందరావు, పి.ఆర్.ఓ.లు ఎం.వి.పార్వతీశం, ఎస్. సూర్యనారాయణ, జాయింట్ సెక్రటరీ ఎల్.గణపతి రావు, ఆర్గనైజనింగ్ సెక్రటరీ పి.సింహాద్రి,ఎస్. శంకర్, మరియాదాస్, సుందరరావు, టి.డి.పి. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మాజీ కౌన్సిలర్ మైల్లపల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం : ఆర్ఎంపి అధ్యక్షుడు జోషి

**ఆనందపురం, నవంబర్18, ప్రభాతవార్త**



ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించుకోగలమని సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి అన్నారు. గురువారం ఉదయం వెల్లంకి గ్రామం సుబ్బరామిరెడ్డి కల్యాణమండపంలో జోనల్ కమిటీ సమావేశం నిర్వహించారు. సంగం గౌరవ సలహాదారు మమ్ముల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జోషి మాట్లాడుతూ ఐక్యంగా ముందుకు వెళితే ముందున్న ప్రధాన సమస్యలను పరిష్కరించుకోవచ్చును అన్నారు. మన గుర్తింపు కోసం ప్రభుత్వం ఇచ్చిన జీఓలను అమలు చేయాలనే డిమాండ్‌తో రాష్ట్ర ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఐక్యతగా పోరాటం చేయాలన్నారు. ఈ మధ్య కాలంలో మనలో ఐక్యతను చెడగొట్టి, కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలనే ఆలోచన కొందరు చేయడం విచారకరమన్నారు. ఐక్యతను చాటడానికే ఈ అత్యవసర ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతీ నాయకుడు చిన్న చిన్న పొరపొట్లను పక్కని పెట్టి, సంఘం పటిష్ఠతకు కలిసి కట్టుగా పని చేద్దామని ఐక్యతను చాటుదామన్నారు. సీనియర్ సభ్యుల సలహాలతో జోనల్ కమిటీని పూర్తిగా రద్దుపరిచి, ఉత్తరాంధ్ర పరిధిలో ఆరు జిల్లాలలో పటిష్టమైన కమిటీలను ఎన్నుకొని, వారిద్వారా జోనల్ కమిటీను ఎన్నుకోవాలని కమిటీ సభ్యులు తీర్మానించారు. అంతవరకు వ్యవస్థాపక అధ్యక్షుడు జోషికి సర్వాధికారాలు అప్పచెపుతూ చేసిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జోనల్ నాయకులు గోపాలరావు, శ్రీకాంత్, సుగుణేశ్వరి, చిరంజీవి, అల్లాడ త్రినాధ్, ఎన్ రాజు, కనకరావు, కోటి, నారాయణరావు, ఆకుల శ్రీను, అన్నపూర్ణ, పాడేరు. బాలశుశంకరం, లోగిస గణేశ్, ఉమాశంకర్, రామక్రిష్ణ, రెడ్డి, కోట్ల పైడ్రాజు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై పెసర విత్తనాలు పంపిణీ


**పద్మనాభం, నవంబర్ 17 ప్రభాతవార్త**



వ్యవసాయ కార్యాలయంలో రాగి పెసర విత్తనాలు సబ్సిడీపై పంపిణీ పద్మనాభం నవంబర్ 17న విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభం వ్యవసాయ కార్యాలయంలో గురువారం పద్మనాభం మండలం ఎంపీపీ కే రాంబాబు సబ్సిడీపై వచ్చిన విత్తనాలను రైతులకు అందజేశారు. రాగి 30 క్వింటాలు, పెసలు 13 క్వింటాలు, 25క్వింటాలు మినుములు, రైతు భరోసా కేంద్రాలకు రావడం జరిగిందని రైతులు రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి తీసుకోవాలని తెలిపారు. మొక్కజొన్న విత్తనాలు ఇండెంట్ పెట్టామని అవి కూడా త్వరలో రైతు భరోసా కేంద్రాలకు వస్తాయని వ్యవసాయ అధికారి ఎంవిఎస్ చలం చెప్పారు. 2023వ సం.ను చిరుధాన్యాల సంవత్సరంగా ప్రభుత్వం ప్రకటించిందని అందుకు అనుగుణంగా రైతులందరూ చిరుధాన్యాలను ఎక్కువగా సాగు చేయాలని భీమిలి వ్యవసాయ సంచారకులు బి.విజయ్ ప్రసాద్ రైతులను ఉద్దేశించి చెప్పారు. మొక్కజొన్న విత్తనాలు కూడా 50 శాతం సబ్సిడీపై త్వరలో రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే రాంబాబు మాట్లాడుతూ వీలైనంత త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వ్యవసాయ సంచాలకులను కోరారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షులు కే లక్ష్మణ పద్మనాభ సర్పంచ్ కే పాప విలాస్కాన్ పాలెం సీనియర్ నాయకులు బి సన్యాసినాయుడు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి డి మన్మధరావు పద్మనాభం మండల వ్యవసాయ సలహా చైర్మన్ తాలాడ సూరప్పుడు వివిధ గ్రామాల రైతులు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు 11 మంది ఎంపిక

**ఆనందపురం, నవంబర్ 18, ప్రభాతవార్త**



మండలంలోని సొంట్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 11 మంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కెవి సుబ్బారావు తెలిపారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సిహెచ్. కిషోర్, ఏ మానస, బి.హారిక అండర్-17 ఖోఖో జట్టుకు ఎంపికయ్యారు. 8వ తరగతి విద్యార్థులు ఆర్ అభిషేక్, ఎన్.సౌమ్య, కే గణేష్, 9వ తరగతి వి అనిల్ కుమార్, ఏడవ తరగతి జి మోహన్ అండర్ 14 ఖోఖో జట్టుకు ఎంపికయ్యారు. జి యోగేంద్ర, కే మానస అండర్ 17త్రో బాల్ జట్టుకు ఎంపిక కాగ, కే గణేష్ అండర్ 14 జట్టుకు ఎంపికయ్యారు. కే.ఉదయశ్రీ 400 మీటర్లు, 200 మీటర్లు రన్నింగ్ పోటీలకు అర్హత సాధించింది. ఈ మేరకు వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్ కన్నారావు హెచ్ఎం కెవి సుబ్బారావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొద్దపు బంగార్రాజు, సర్పంచ్ లెంక లావణ్య రాంబాబు, ఉప సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## 23న అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం



**పద్మనాభం, నవంబర్ 17 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పద్మనాభం గ్రామంలో వెలసి యున్న శ్రీ అనంత పద్మనాభ స్వామి దీపోత్సవాన్ని ఈనెల 23న ఘనంగా జరుపుటకు ఆలయ ఈవో కీర్తి శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులు అందరూ ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లలో భాగంగా కొండమెట్లను శుభ్రపరిచి అలంకరించి కొండపై నుండి క్రింది భాగం వరకు 1280 మీట్లు కలిగిన శ్రీ అనంతుని కొండమెట్లకు ఇరువైపులా ఉన్న మొక్కలను తొలగించి విద్యుత్ దీపాలను వెలిగించుటకు భక్తులకు నీటి సదుపాయం కలిగించుటకు వైద్య సదుపాయం కలిగించుటకు తగు చర్యలు తీసుకోవాలని జరిగిన సమావేశంలో అధికారులను కోరారు. ఇదేవిధంగా పోలీస్ వారు ట్రాఫిక్ మళ్లింపు విషయంలో విజయనగరం తగరపువలస నేల కుండీల నుండి వచ్చే వాహనాలను దారి మళ్లింపు విషయంలో పార్కింగ్ విషయంలో తగు శ్రద్ధలను తీసుకోవాలని పోలీసు వారిని కోరారు. ఈ ఉత్సవం రాష్ట్ర పండుగగా భావించి వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని పద్మనాభం మండలం ఎంపీపీ కే రాంబాబు సమావేశంలో పేర్కొన్నారు. ఈ వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షులు కే లక్ష్మణ పద్మనాభం సర్పంచ్ కే పాప ఎంపీటీసీ కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సానుభూతి కార్డుతో ఆంధ్రుల మనసులు గెలుచుకోలేరు బాబు గారూ!

7వపేజీ తరువాయి

సీఎం ను చేస్తే నేను రాజకీఆయల్లో ఉంటా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటా అని తమిళ ప్రజలను వేడుకోలేదు. బెదిరించలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలోఓటమి ఎందురైనా నిరాశ చెందని నాయకులనే ప్రజలు ఇష్టపడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఉన్న దివంగత జననేత వైయస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడినా నిరంతరం జనం మధ్యనే ఉన్నారన్నారు. 2004లో ముఖ్యమంత్రి అయ్యాక ఐదేళ్ళు పదవిలో కొనసాగి 2009 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి మళ్లీ సీఎం అయ్యారు. అంతేగాని ఆయన 2003లో చేసిన పాదయాత్రలో ఎక్కడా నాకు ఇవే చివరి ఎన్నికలు అనలేదు. జనం సానుభూతి కోసం ప్రయత్నించలేదు. దివంగత నేతల కరుణానిధి, రాజశేఖరరెడ్డి రాజకీయ జీవిత చరిత్రలు టీడీపీ అధినేత ఇప్పుడైనా చదివి, సరైన మార్గంలో ముందుకు పోవడం నేర్చుకోవాలని విజయసాయిరెడ్డి హితవు పలికారు. వికేంద్రీకరణతోనే అన్నిప్రాంతాలకు సమాన అభివృద్ధి సాధ్యపడుతుందని ఈ దిశగా చర్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యజ్ఞంలా చేపడుతున్నారని విజయసాయిరెడి పేర్కొన్నారు. వికేంద్రీకరణ రాయలసీమ అభివృద్ధికి దిక్సూచి అని సీమ ప్రజానీకం ర్యాలీలు, దీక్షలు, సమావేశాల ద్వారా చాటిచెప్పారని అన్నారు శ్రీబాగ్ ఒడంబడికకు 85 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా సీమవ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చా కార్యక్రమాలు, సత్యాగ్రహ దీఓలు నిర్వహించారు. భవిష్యత్‌లో వేర్పాటువాదం రాకుండా పాలనా వికేంద్రీకరణ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలన్న సీఎం జగన్ సంకల్పానికి పెద్ద ఎత్తున మద్దతు పలికారని అన్నారు. జీ 20 దేశాల సదస్సులో ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం సత్తాను సాధించిన విజయాలను ప్రపంచదేశాలకు వివరించారని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రపంచంలో 5వ అతిపెద్ద ధనిక దేశంగా గుర్తింపు పొందిన భారతదేశపు ప్రధాని నరేం ద్ర మోదీ 140 కోట్ల ప్రజలకు ప్రతినిధిగా సదస్సులో ఏమి చెబుతారో అని ప్రపంచ దేశాలు ఉత్సుకతో ఎదురుచూశాయని అన్నారు. చంద్రబాబుకు రానున్న 2024 ఎన్నికలే చివరి ఎన్నికలని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. 2019లో బైబై బాబు అని చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు 204 ఎన్నికల్లో బాబుకు గుడ్ బై చెబుతారని అన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌లో తొలి ర్యాంక్ సాధనకు ప్రణాళిక

7వపేజీ తరువాయి

కోసం క్లాప్ సిబ్బందితో పాటు సంబంధిత అధికారులతో అనుసంధానం చేసి మ్యాపింగ్ చేయనున్నామని కమిషనర్ తెలిపారు. కొత్తగా 500 మందిని ఔట్ సోర్సింగ్ ద్వారా పారిశుద్ధ్య సిబ్బందిని నియమించనున్నట్టు చెప్పారు. డెబ్రిస్ పారబోతకు సంబంధించి కూడా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయనున్నామన్నారు. గతంతో పోల్చుకుంటే వీఎల్‌టీ, టీడీఆర్ లాంటి అంశాల ద్వారా సమస్యలు పరిష్కారమవుతున్నాయని, వివిధ సేవల ద్వారా గతంలో 25శాతం ఆదాయమే వస్తే ఇప్పుడిప్పుడే 50శాతం వరకూ పెరిగిందని కమిషనర్ స్పష్టం చేశారు. స్మార్ట్ సిటీ పనుల కింద ప్రభుత్వం నుంచి రూ.120 కోట్లు రావాల్సి ఉండగా ఇప్పటి వరకూ రూ.40 కోట్లు వచ్చాయన్నారు. నగరంలో ప్లాస్టిక్ నిషేధం పక్కాగా అమలు చేసేందుకు బృందాలు తిరుగుతునాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై భారీగా జరిమానా వేస్తున్నామని, అయితే వ్యాపారుల్ని ఆదుకునేందుకు ప్రత్యామ్నాయాలపైనే దృష్టి సారించామన్నారు. మీడియా దృష్టికి వచ్చే ఏ అంశమైనా జీవీఎంసీ సిబ్బంది దృష్టికి తీసుకురావచ్చని, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని కమిషనర్ రాజాబాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పీఆర్‌వో మణిరాం తదితరులు పాల్గొన్నారు.

# 'ఉత్తరం'నకు రా'రాజు'!

7వపేజీ తరువాయి

కారణం.. సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు గెలిచిన ఎమ్మెల్యే పట్టించుకోకపోయనా.. నియోజకవర్గంలో నేనున్నానంటూ వారి చెంతకు వెళ్తూ, ఆయా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నారు కె.కె.రాజు. ఉత్తర నియోజకవర్గం సమీక్షా సమావేశంలో సాక్షాత్తు సీఎం జగన్మోహన్‌రెడ్డి కూడా కెకె రాజు పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తంచేసినట్టు తెలుస్తోంది. నాయకులు, కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించడమే కాదు... గెలిపించే బాధ్యత మీదే అంటూ క్యాడర్‌కు సూచించారు సీఎం జగన్మోహన్‌రెడ్డి. కెకె రాజుకు సమస్యలు, ఏమైనా సాదకబాధకాలేమైనా వుంటే... ఆ వెనుక నేనున్నానంటూ అభయమిచ్చారు సీఎం జగన్మోహన్‌రెడ్డి.

# మన్యంలో కనువిందు చేస్తున్న గ్లాడియోలస్ పూలు

7వపేజీ తరువాయి

పూలు చాలా బాగా పెరిగాయని, ఈ ఏడాది గ్లాడియోలస్ అన్ని రకాల సైజులు పెంచుతున్నారన్నారు. అర్కాతి, తిలక్, అర్కాతిపూనమ్, అర్కాతి ప్రతామ్, అర్కాతి అమర్ అనే రకాల పూల మొక్కలను ప్రయోగాత్మకంగా వేయడం జరిగింది. ఈ ఏడాది అర్కాతి ప్రతామ్ అనే రకం వైలెట్ రంగులో ఉంటుంది. ఇది 45 నుంచి 55 రోజుల్లో పూస్తుంది దీన్ని పుష్పగుచ్ఛాలకు ఎక్కువగా వాడుతుంటారు. వీటికి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఈ పూలు ఉత్పత్తులను విశాఖ, ఆనందపురం, తుని మార్కెట్లో పుష్ప అలంకరణ, పెళ్లిళ్లు, సమావేశ మందిరాలలో అధికంగా అలంకరణ కోసం ఉపయోగిస్తారు. గ్లాడియోలస్ పూలను పెళ్లిళ్ల సీజన్‌లో ఒక్కొక్క పూల ధర కనీసం రూ.8 నుంచి రూ.10లు వరకు అమ్మకాలు చేస్తుంటారు. దేశ వ్యాప్తంగా జరుపుకునే జనవరి 1 వంటి కార్యక్రమాల్లో ఈ పుష్పగుచ్ఛాలను రూ.15 నుంచి 20వరకు కూడా అమ్మకాలు చేపడుతున్నారు. ఈ మధ్య కాలంలో వీటిని విరివిగా అమ్మకాలు చేస్తుండటంతో రైతులకు ఎంతో మేలు అవుతుందని ఆయన అన్నారు.

# నాడు-నేడు పనులకు శంకుస్థాపనలు చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు

7వపేజీ తరువాయి

కట్టుకోలేని పరిస్థితులు గలిగిన విద్యార్థులు కోసం ప్రతీ పేదవాడికి విద్య అందించాలనే ఆలోచనతో దివంగతనేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆనాడు ఫీజు రీయెంబర్స్మెంట్ పథకం పెట్టి ఎంతోమంది ఉన్నత విద్య అభ్యసించడానికి మార్గం వేశారని ఆ విధంగా ఆయనచేసి అందరి గుండెల్లో నిలిచారని ఆయనకుమారుడైన నేటి ముఖ్యమంత్రి కూడా తండ్రి ఒక అడుగు వేస్తే ఆయన పది అడుగులు వేసి విద్యా విధానంలో నాడు నేడులో భాగంగా పలు మెరుగైనా సౌకర్యాలతో నూతన సంస్కరణలు చేసి కార్పొరేటర్ స్కూల్స్ కంటే దీటుగా చేశారని విద్యార్థులు ఉత్తీరణత శాతమైతే నేమి ప్రభుత్వ స్కూల్‌లో జాయిన్ అవ్వడం కూడా అధికంగా జరుగుతుందని భావితరాలకు మనం ఇచ్చే గొప్ప ఆస్థి ఏదైనా ఉందంటే అది కేవలం విద్యే అని చెప్పి చేసి చూపిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అలాగే భీమిలి కళాశాలకు ప్రత్యేక విశిష్టత ఉందని అలాంటి కళాశాలలో ఎంతోమంది ఉన్నత పదవుల్లో ఉన్నారని అలాంటి కళాశాల ను మళ్ళీ అభివృద్ధి చేసే అవకాశం నిండు దక్కడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. శ్రీనివాసరావు చేతుల మీదుగా సియం రిలీఫ్ ఫండ్ అల్లిపిల్లి కిశోర్‌కి అందివ్వడం జరిగింది. అనంతరం అవంతి 3వ వార్డు లో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్దానికులను అడిగి తెలుసుకొని సమస్యలు వెంటనే పరిష్కరం చేయాలని సంబధింత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్దానిక నాయకులు మాట్లాడుతూ ఈ భీమిలి కళాశాల రాజశేఖర్‌రెడ్డి సీఎంగా అవంతి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగింది. ఇప్పుడు మళ్లీ నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని మళ్ళీ మనం జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా అవంతిని ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత మన అందరి మీద ఉందని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో వార్డు కార్పొరేటర్‌లు వార్డు ప్రెసిడెంట్ లు వార్డు ఇంచార్జిలు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయ బృందం కార్యకర్తలు పాల్గొన్నారు.

# రౌండ్ టేబుల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త



రౌండ్ టేబుల్ ఆధ్వర్యంలో ఎంవీపీ కాలనీ సమీపంలో వున్న లెబెన్‌షిల్ఫ్ పాఠశాలలో గురువారం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ పాఠశాలలో మానసిక వికలాంగ పిల్లలను వాస్తవ ప్రపంచంలో నాలెడ్జ్ సాధించినందుకు పాఠశాల యాజమాన్యాన్ని సత్కరించారు. పిల్లలందరికీ స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా వాలంటీర్లందరికీ చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సభ్యులు సౌరబ్ దనుక,. మసూద్ అహ్మద్, రవి వర్మ, అనికేతు, అదిత్య ముప్పిడి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనే లక్ష్యం

అల్లిపురం, నవంబర్ 17, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని రాంబిలిలో యమా రిబ్బన్ తయారీ యూనిట్‌ను కాన్సుల్ జనరల ఝూ లియూ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సజావుగా అభివృద్ధి చెందుతున్నందుకు యమా రిబ్బన్ ను ఆయన అభినందించారు. స్థానిక ఉపాధి కల్పన ఆర్థిక అభివృద్ధికి కంపెనీ అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు. ఈ చైనీస్ కంపెనీకి మద్దతు ఇచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక బాధ్యతలను నెరవేర్చడం వాటాదారుల న్యాయబద్ధమైన డిమాండ్లు దీర్ఘకాలలో ఫలితాలను సాధించడం చైనా-భారత ఆర్థిక వాణిజ్య సంబంధాల అభివృద్ధికి ఎక్కువ సహాకారం అందించడం తదితర పేర్కొన్నారు. కాన్సుల్ జనరల ఝూ సీపీసీ 20వ జాతీయ కాంగ్రెస్‌కు నివేదికలో వివరించిన చైనా ఆర్థిక అభివృద్ధి వ్యూమానికి సంబంధించిన సంబంధిత విషయాలను కూడా పరిచయం చేశారు. లోక్‌సభ సభ్యురాలు భీశెట్టి సత్యవతి,ఏపీ ప్రభుత్వ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ భారతకేంద్ర ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ డైరెక్టర్ ఇతర స్థానిక ప్రముఖులు అధికారులు ఆహ్వానం మేరకు ఈ వేడుకకు హాజరయ్యారు. రిబ్బన్ ప్రపంచంలోని ప్రముఖ రిబ్బన్ తయారీదారు యమా అన్నారు. ఇది 2014లో తన భారతీయ కంపెనీని విశాఖలో ప్లాంట్‌లో స్థాపించిందన్నారు. ఇక్కడ తయారు చేయబడిన ఉత్పత్తులు యూఎస్ మార్కెట్‌కు ఎగుమతి చేయబడుతాయన్నారు. కంపెనీ 600 కంటే ఎక్కువ మంది స్థానిక ఉద్యోగులను కలిగి ఉందన్నారు. ఈ యూనిట్‌లో ప్రొఫెషనల్ ప్లాంట్ సపోర్టింగ్ సౌకర్యాలను నిర్మించడానికి మూడు బిలియన్ రూపాయల పెట్టుబడి పెట్టాలని యోచిస్తుందన్నారు.

# మరో 30 ఏళ్ళు వైఎస్సార్‌సీపీదే అధికారం

## 42వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు షేక్ జుబే

విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త



సీఎం జగన్మోహన్‌రెడ్డి చూపించిన ప్రేమాభిమానాలు జీవితాంతం గుర్తు పెట్టుకొంటామని 42వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు షేక్ జుబేర్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వైఎస్సార్‌సీపీ రావడం తథ్యమని, మరో 30ఏళ్లు జగన్ సీఎంగా జనరంజకంగా పాలిస్తారని ఆయన జోస్యం చెప్పారు. తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో ఇటీవల జరిగిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమీక్షా సమావేశం జరిగింది. ఆ సమావేశం అనంతరం ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం పట్ల జుబేర్ ఆనందం వ్యక్తంచేశారు. గతంలో పలుమార్లు కలసినప్పుడు ఏంతటి అప్యాయత, అభిమానంతో పలకరింపు ఉండేదో సీఎం ఆయన తరువాత కూడా అదే ఆప్యాయత అభిమానంతో పలకరించారని జుబేర్ వివరించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో పార్టీ తరుపున పనిచేస్తున్నందుకు చాలా గర్వంగా వుందని, మాటల్లో వర్ణించలేనంతగా ఆయన సంతృప్తి ఉందన్నారు.

# శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల లీలా మహోత్సవంలో జాన్ వెస్లీ

విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త



స్థానిక 33వ వార్డులో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీగౌరీ పరమేశ్వరుల లీలా మహోత్సవానికి గురువారం ముఖ్యఅతిథిగా రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ పాల్గొని, ప్రత్యేక పూజా కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వాములకు, భవానిలకు అన్నప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శుల భీశెట్టి శ్రీను, శరగడం మోహన్, వార్డు వైఎస్సార్‌సీపీ రంధి గోపాలకృష్ణ, యూత్ విభాగం రాష్ట్ర కార్యదర్శి రమేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు గోపాలకృష్ణ, బొడ్డేటి ప్రసాద్, కణిత బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



పరవాడ,నవంబర్17, ప్రభాతవార్త

భార్య పిల్లలతో స్కూటిపై ప్రయాణిస్తున్న వ్యక్తి సిగ్నల్ పాయింట్‌లో ఆగడంతో వెనుక వచ్చిన వ్యాన్ ఢీ కొనడంతో స్కూటి నడుపుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఈప్రమాదంపై స్థానిక సిఐ ఈశ్వరరావు అందించిన వివరాల మేరకు పెదగంట్యాడకు చెందిన మేడిశెట్టి అప్పలనాయుడు తన భార్య రేవతి, చిన్న కుమారుడు గిరీస్‌లతో కలసి కశింకోట భందువుల ఇంటికి వెళ్లి తిరిగి ఇంటికి వెళుతు లంకెలపాలెం సిగ్నల్ పాయింట్ వద్ద రెడ్ సిగ్నల్ పడడంతో ముందు ట్యాంకర్ లారీ ఉండగా వెనుక వైపున స్కూటి ఆపారని అన్నారు. వెనకనుండి అతివేగంతో వచ్చిన ఒక వ్యాన్ స్కూటిని ఢీకొడంతో స్కూటి పై ఉన్న అప్పలనాయుడు ట్యాంకర్ లారీకి బలంగా ఢీకొన్నారని అతని భార్య, బాబు రోడ్డు ప్రక్కకు పడిపోయారని తెలిపారు. ట్యాంకర్ లారీ క్రిందకు పడిపోయిన అప్పలనాయుడును అగనంపూడి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు చెప్పడంతో మృతుడి భార్య రేవతి తన భర్త మృతికి కారణమైన వ్యాన్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ప్రతీ ఒక్కరికీ పక్కా ఇళ్లు ఉండాలి

నక్కపల్లి,నవంబర్17,ప్రభాతవార్త



ప్రతీ ఒక్క పేదవాడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పక్కా ఇళ్లు ఉండాలనే ఏకైక లక్ష్యంతో జగన్న గృహకల్పద్వారా ఇండ్ల స్థలం మంజూరు చేయడమే కాకుండా ఇళ్లు కూడా మంజూరు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి దేనని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. మండలంలోని జానకయ్యపేట గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడప కార్యక్రమంలో భాగంగా జానకయ్యపేటలో రెండవరోజైన గురువారం పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు పర్యటించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఆయనకు వైకాపా నాయకులు సత్తిబాబు, మామిడి బాబ్జీ, అప్పలరాజు, పంపనబోయిన నూకరాజు, గింజాల నాగేశ్వర్రావు తదితరులు స్వాగతం పలికారు. అనంతరం స్థానిక హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. రుచికరంగా మధ్యాహ్న భోజనం ఉండటం లేదని ఫిర్యాదు చేయడంతో వారం రోజుల్లోగా పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.అంగన్వాడీతో పాటు ఎలిమెంటరీ పాఠశాలను పరిశీలించారు. గడప గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో లబ్దిదారులకు జరిగిన అభివృద్ధి విషయాలు పత్రాన్ని అందజేసి, ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని అడిగి తెలుసుకున్నారు. సక్రమైన రహదారులు లేవని, వీధికాలువలు, రహదారులు, ఇళ్లు మంజూరు కాలేదని, తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలతో ఉన్నవారి వివరాలను తక్షణమే నమోదు చేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఈఓఆర్‌డి వెంకటనారాయణ, మండల స్థాయి అధికారులు ఈశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జే.ఈ, ఎలక్ట్రికల్ ఏ.ఈ కృష్ణ, ఐసిడిఎస్, ఐకెపి అధికారులు, వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, లొడగల చంద్రరావు, యలమంచిలి తాతబాబు, గొర్ల బాబూరావు, సూరకాసుల గోవిందు, పల్లా చినబ్బాయి, పంపనబోయిన శ్రీను(మిలట్రీ)లతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.



# మనసు దోచుకునే అందమైన వైజాగ్ బీచ్‌లు

విశాఖపట్నం, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అందమైన నగరం విశాఖపట్నం, ఈ నగరానికి వాణిజ్యపరంగానే కాక పర్యాటకంగానూ ప్రత్యేక స్థానం ఉంది. సెలవు రోజులను సరదాగా గడిపేందుకు ఇది సరైన గమ్యస్థానం. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా దేవ, విదేశీ టూరిస్టులు కూడా ఏటా అధిక సంఖ్యలో విశాఖ సందర్శనకు వస్తూ ఉంటారు. విశాఖ నగరాన్ని వైజాగ్ అని కూడా పిలుస్తారు. విశాలమైన సాగరతీరం, ఎత్తైన కొండలు, ఉద్యాన వనాలు, నోరూరించే ఆహారపదార్థాలు,షాపింగ్, నైట్ లైఫ్ ఇలా పర్యాటకులకు దొరకనిదంటూ ఏదీ ఉండదు. విశాఖపట్నం వచ్చి ఇక్కడి ప్రముఖ బీచ్‌లను సందర్శించకపోతే మీరు చాలా మిస్ అయిన వారు అవుతారు. తెల్లవారు జామున వాకింగ్ మొదలుకొని సాయంత్రం వేళ సేద తీరే వరకూ సందర్శించాల్సినవి అనేక బీచ్‌లు ఇక్కడ ఉన్నాయి. ఇవి వినోదాన్ని పంచడంతోపాటు మీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. కాబట్టి ఆలస్యం లేకుండా ఆ బీచ్ ప్రదేశాలు ఏమిటీ? ఎక్కడ ఉన్నాయి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆర్.కె.బీచ్ .... అందమైన, సుందరమైన బీచ్...

రామకృష్ణ మఠం ఈ బీచ్‌కు సమీపంలో ఉండడం వలన రామకృష్ణ బీచ్ అనే పేరు వచ్చింది. దీనిని ఆర్.కె.బీచ్ అని కూడా పిలుస్తారు. నగరానికి వచ్చే పర్యాటకులు మొట్ట మొదట ఆకర్షించే బీచ్ ఇదే. దీనిని సందర్శించిన తరువాతే పర్యాటకులు విశాఖలో తమ ట్రిప్ మొదలుపెడుతుంటారు. సాయంత్రం వేళ జనసందోహాలతో ఈ బీచ్ కోలాహలంగా ఉంటుంది. నగరంలో బాగా అభివృద్ధి చెందిన బీచ్‌లలో ఇది ఒకటి. ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లతో పాటు పార్కులు, మ్యూజియంలు, వంటి అనేక పర్యాటక ఆకర్షణలు ఇక్కడ ఉంటాయి. పొడవైన ఈ బీచ్ రోడ్డులో సైకిల్ రైడ్ చేసే వీలుంది. మొబైల్ యాప్ ద్వారా ఈ సైకిళ్లకు కొంత రుసుము చెల్లించి రైడ్‌కు వెళ్లవచ్చు. తొలిసారి సందర్శించే వారికి ఫ్రీ రైడ్ కూడా ఉంటుంది. బీచ్ దృశ్యాలను చూస్తూ రాత్రి బస చేయాలనుకునే పర్యాటకుల కోసం బీచ్ రోడ్డులో అనేక హోటళ్లు అందుబాటులో ఉన్నాయి.

### అందాలకు నిలయం ... రుషికొండ బీచ్....

ఆర్.కె.బీచ్ నుంచి 11.5 కి.మీ. దూరంలో రుషికొండ బీచ్ ఉంటుంది. నగరానికి కాస్త దూరంగా పచ్చదనం మధ్య లేతనీలి రంగులో కనిపించే ఈ బీచ్ దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి. పారా గ్లైడింగ్ స్పీడ్ బోట్ రైడింగ్‌తో పాటు అనేక వాటర్ స్పోర్ట్స్ ఇక్కడ టూరిస్టులకు అందుబాటులో ఉంటాయి. స్నేహితులు లేదా ఫ్యామిలీతో కలిసి ఇక్కడ సరదాగా సమయాన్ని గడపవచ్చు. విదేశీ పర్యాటకుల తాకిడి కూడా ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. టూరిస్టులు బస చేసేందుకు వీలుగా అనేక కాటేజీలు, హోటళ్లు అందుబాటులో ఉంటాయి. సాయంత్రం వేళ రుషికొండలో ప్రకృతి దృశ్యాలు ఎంతో రమణీయంగా అనిపిస్తాయి.

### యారాడ బీచ్... యమ అదుర్స్...

ఆర్.కె.బీచ్ నుంచి 22 కి.మీ దూరంలో యారాడ బీచ్ ఉంటుంది. విశాఖ పర్యటనకు వచ్చే టూరిస్టులు తప్పక చూడవల్సిన బీచ్‌లలో ఇది ఒకటి. విశాఖ నుంచి యారాడ మధ్య ప్రయాణం పర్యాటకులకు ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఇక్కడికి చేరుకోవాలంటే యారాడ కొండ ఎక్కి దిగాల్సి ఉంటుంది. ఈ ఘాట్ రోడ్డు ప్రయాణం, అక్కడి నుంచి కనిపించే సాగర తీర దృశ్యాలు ఎంతో మనోహరంగా ఉంటాయి. ఇక్కడ పర్యాటకులకు నచ్చిన ఆహార పదార్థాలు చాలా తక్కువగా లభిస్తాయి. కాబట్టి కావాల్సిన స్నాక్స్, భోజనం మంచి నీటిని మీ వెంట తీసుకెళ్లడం మంచిది. మీ ప్రియమైన వారితో ఏకాంతంగా గడిపేందుకు యారాడ ఎన్నో సుందర దృశ్యాలను ఆవిష్కరిస్తుంది.

# కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు

ప్రభాతవార , విశాఖపట్నం



చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...



సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికి పుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....



ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమండా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత్యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

### వంజంగి హిల్ స్టేషన్...



ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి- అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్లు దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.

### 3,400 మీటర్ల ఎత్తులో....



సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్స్‌ల్లో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం అయిదుకు పైగా వ్యూపాయింట్స్ ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్‌గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

### అరకు-లంబసింగి- వంజంగి టూరిస్ట్ సర్క్యూట్...



అరకులోయ నుంచి లంబసింగి మధ్య దూరం సుమారు 90 కిలోమీటర్లు... పాడేరు మీదుగా ఈ రోడ్డు సాగుతుంది. అదే పాడేరుకు అర కిలోమీటర్ల దూరంలో ఉండే వంజంగిని కలుపుకొని టూరిస్ట్ సర్క్యూట్గ్ఆ రూపొందించడానికి ఏపీ పర్యాటక మంత్రిత్వ శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. లంబసింగి నుంచి 47, అరుకు నుంచి 50 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది వంజంగి. అందుకే ఈ మూడు ఒకే మార్గంలో ఉండటం వల్ల దీన్ని టూరిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తోంది.

## 19న బీమా సంస్థ ఉద్యోగ యూనియన్ మహాసభలు

**యలమంచిలి, నవంబర్ 17 ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ 48వ మహాసభలు అనకాపల్లి పట్టంలో ఈ నెల 19న జరగనున్నట్లు కార్యదర్శి కె.వి.రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగులతో పాటుగా ఆల్ ఇండియా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఇతర సంఘాల నాయకులు సుమారు 500మంది పాల్గొనున్నారు. 66 సంవత్సరాల పాటుగా ప్రజల సేవలో, దేశ సేవలో అగ్రగామిగా నిలిచిన ఎల్ఐసిలో జరుగుతున్న పరిణామాలు, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గురించి ఈ సభలలో యూనియన్ నాయకులు తమ ప్రసంగాల ద్వారా తెలియజేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్. నాగేశ్వరరావు, పి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## 18వరోజుకు చేరుకున్న నేవి నిర్వాసితుల ఆందోళన

**యలమంచిలి, నవంబర్ 17 ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం వాడ నరసాపురం వద్ద గల నేవీ మెయిన్ గేట్ ముందు ఎనిమిది గ్రామాల నేవీ నిర్వాసితులు రోడ్డుపై బైఠాయించి నేటికీ 18 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళన శిబిరానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు చేస్తున్న పోరాటం న్యాయమైనది, మీ సమస్యలు నేటికీ పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నేవీ నిర్వాసితులకు చేయవలసిన పనులు నేటికీ చేయకపోవడం బాధాకరమన్నారు. 17 సం.లు అవుతున్నా, ఇచ్చిన వాగ్దానాలు రాతపూర్వక హామీలు అమలు చేయకపోవడం అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, జిల్లా అధికారి యంత్రాంగానికి నేవీ నిర్వాసితుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందన్నారు. మత్స్యకారులకు జట్టి కట్టకపోతే ఎలా బ్రతుకుతారని, భూములు ఉపాధి కోల్పోయిన నిర్వాసిలకు ఉపాధి కల్పించకపోతే ఎలా బ్రతుకుతారని, భూములు, ఇల్లు, నదులు, గ్రామాలు తీసుకున్న నేవీ నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తి స్థాయి ఇవ్వవలసిన బాధ్యత పట్టదా అని లోకనాథం మండిపడ్డారు. నేవీ ప్రభావిత గ్రామాలుగా ఉన్న చిన్నకలవలాపల్లి, కొత్తపేట, వాడపాలెం గోవిందపాలెం గ్రామాల నుంచి కూడా భూములు తీసుకున్నారని, ఈ భూముల్లో వారు అనేక రకాల వృత్తి పనులు చేసుకుని జీవించేవారని, వీరిని పిఎఫ్ గ్రామాలుగా గుర్తించి ప్యాకేజీలు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. నేవీ కాలనీ ప్రజలు నేవీ కోసం ఎంతో త్యాగం చేస్తే మీరు వారికి చేసింది ఏమిటని ప్రశ్నించారు. కేజీ పాలెం నుండి రాజాల అగ్రహారం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే రైతులు వ్యవసాయం ఎలా చేసుకుంటారు అని అన్నారు. ఇంకా అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేవీ నిర్వాసితులను తక్షణమే ప్రభుత్వాలు జిల్లా అధికారి యంత్రాంగం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని లోకనాథం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జి.దేవుడునాయుడు, జేసీసీ పెద్దలు, 8 గ్రామాల ప్రజాప్రతినిధులు, వేలాది సంఖ్యలో నిర్వాసితులు పాల్గొన్నారు.

## నేటి నుండి మున్సిపాలిటీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**యలమంచిలి, నవంబర్ 17 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యలమంచిలి నియోజకవర్గ శాసనభ్యులు యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు), డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ రమకుమారి, నేటి నుంచి యలమంచిలి మున్సిపాలిటీలో చిన్నగొల్లలపాలెంలో పర్యటిస్తూ ప్రతీ వార్డులో ఉన్న ప్రజలను కలుస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయో లేదో తెలుసుకొనున్నట్లు గురువారం మీడియాకు తెలియజేశారు.

## గిరిజన విద్యార్థుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి: టిఎన్ఎస్ఎఫ్

**గూడెంకొత్తవీధి నవంబర్ 17 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో పాడేరు పట్టణంలో జరిగినటువంటి గిరిజన విద్యార్థి మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు. విద్యను అభ్యసించాల్సిన విద్యార్థులు వరుస మరణాలకు కారణం ఎవరో నిర్ధిష్టమైన ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కన్నబిడ్డ విగతజీవిగా పడివుండటం హృదయాన్ని కలచివేస్తుందని ఇది ముమ్మాటికీ ఎవరో హత్య చేసి ఉంటారని అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయన్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం గాని ఉన్నత అధికారులు గాని స్పందించ కపోవడం హాస్యాస్పదంగా ఉందని జీకేవీధి టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు అన్నారు. ప్రభుత్వము సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే విచారణ చేపట్టి దోషులను శిక్షించి కుటుంబానికి జరిగేలాగా చర్యలు చేపట్టాలని లేకుంటే ఆందోళనలు చేస్తామని తెలిపారు.

## హత్య కాబడిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి: ఏబీవీపీ


**పాడేరు, నవంబర్17, ప్రభాతవార్త**



ఏబీవీపీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతూ హత్య కాబడిన పాంగి నవీన్ కుటుంబానికి న్యాయం జరగాలని పాడేరు జిల్లా ఆసుపత్రిలో, నెం.1 పాఠశాలలో విద్యార్థి బంధువులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగిని ఆనంద్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో పాడేరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న పాంగి నవీన్ హత్య కాబడిన విషయం తెలిసిందే. ఈ సంఘటన జరిగిన సంఘటన స్థలానికి గాని విద్యాశాఖ అధికారులు స్పందించ రావకపోవడం దారుణమన్నారు. ఇప్పటి వరకు అనేక ఆశ్రమ పాఠశాలలో ఇటువంటి సంఘటనలు జరిగి విద్యార్థులు మరణిస్తున్నా ప్రభుత్వం గాని ఉన్నత అధికారులు గాని పాఠశాలలో పరకేక్షించి చర్యలు తీసుకోకపోవడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. అలాగే విద్యార్థి పాంగి నవీన్ కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే నిందితులని కఠినంగా శిక్షించాలని అంగని ఆనంద్ డిమాండ్ చేశారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అల్లంగి మహేష్ బాబు, హుకుంపేట మండల కన్వీనర్ సీసా సత్తిబాబు, ఏబీవీపీ నాయకులు కిముడు నారాయణ, పాంగి కృష్ణ పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ రేషన్ కొనటం.. అమ్మటం నేరం : జిల్లా సరఫరా అధికారి

**పాడేరు, నవంబర్ 17 ప్రభాతవార్త**



ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన రేషన్ బియ్యం, ఇతర ఆహార పదార్థాలు కొనుగోలు అమ్మకాలు చట్ట రీత్యా నేరమని, అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.శివ ప్రసాద్ హెచ్చరించారు. గురువారం జిల్లా పౌర సరఫరాల అధికారి ఉప తహశీల్దార్ బి.ప్రశాంత్కుమార్తో కలసి పాడేరు మండలం గుత్తులపుట్టు సంతను సందర్శించారు. సంతలో వి.మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ అనే వ్యక్తి ఆరు ప్లాస్టిక్ బ్యాగ్స్లో 275 కేజీల పిడిఎస్ రైస్ కొనుగోలు చేసినట్లు గుర్తించి బియ్యం, ఎలక్ట్రానిక్ తూనిక యంత్రం సీజ్ చేయటం జరిగిందని, ఆ వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయటం జరుగుతుందని డిఎస్ఓ వివరించారు.

## నవీన్ కేసుపై సమగ్ర విచారణ జరపాలి : కిల్లో సురేంద్ర

**ముంచంగిపుట్టు, నవంబర్ 17 ప్రభాతవార్త**




మండల కేంద్రం గిరిజన సంఘం కార్యాలయం ఎదుట గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోగల పాడేరు లోచలపుట్టు నెంబర్ వన్ ఆశ్రమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి పాంగి నవీన్ మరణంపై మండల గిరిజన సంఘం తీవ్రంగా ఖండించారు. అనుమానస్పదంగా మృతి చెందిన విద్యార్థి నవీన్ కేసుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. హత్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాఠశాల యాజమాన్యం వార్డెన్ హెచ్ఎంలు, విద్యార్థులను విచారణ జరిపించి తగుచర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం డిమాండ్ చేశారు. నష్టపోయిన కుటుంబానికి పది లక్షలు ఎక్స్గ్రేషియా మంజూరు చేయాలని, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని గిరిజన విద్యార్థిని విద్యార్థులపై మొండి వైఖరి ప్రభుత్వం నశించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత 6 నెలల్లో 13 మంది విద్యార్థులు మృతిచెందితే ఐటీడీఏ, జిల్లా అధికారులు కనీసం స్పందన లేకపోవడంపై మండిపడ్డారు. గిరిజన సంఘం మండల కార్యదర్శి ఎంఎం శ్రీను, వంతల లైకోన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు డోంబ్రు పాల్గొన్నారు.

## కోర్టు కేసులు విచారణ వాయిదా

**పాడేరు, నవంబర్ 17, ప్రభాతవార్త**

ఐటిడిఎలో ఈ నెల 18న నిర్వహించవలసిన కోర్టు కేసుల విచారణ తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని ఐటిడిఎ పిఓ ఆర్.గోపాలకృష్ణ గురువారం తెలిపారు. కోర్టు కేసులు విచారణ తిరిగి ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామని పేర్కొన్నారు.

## మాతృమరణాలపై సమీక్ష

**పాడేరు, నవంబర్ 17 ప్రభాతవార్త**



ఎఎస్ఆర్ జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయములో అక్టోబర్ నెలలో జరిగిన మాతృ, చిన్న పిల్లల మరణాల గురించి సమీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి, గైనకాలజిస్టు, పీడియాట్రిషన్, జిల్లా నోడల్ అధికారి, వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాతృమరణాలు, చిన్నపిల్లల మరణాలు సంభవించిన కారణాలపైన ఆరా తీసి అవి జరగకుండా ఎలా అపవచ్చో సమీక్షా జారిపి సూచనలను చేశారు.

## డోలీమోతతో తీవ్రంగా శ్రమించి.....

**ముంచంగిపుట్టు, నవంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలో గల ఏనుగురాయి పంచాయితీ కిమలమామిడి గ్రామానికి చెందిన కొర్రా బిమల (73) అనే వృద్ధురాలు ముంచంగిపుట్టు ఎస్బిఐ బ్యాంక్లో రూ.15వేలు దాచుకుంది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలు బిమల బ్యాంక్లో ఉన్న డబ్బులను విత్డ్రా చేసుకోవాలని కొడుకుకు తెలపగా దీంతో కొడుకు అర్జున్ స్థానిక ఎస్బిఐ అధికారులను కలిసి పరిస్థితి వివరించారు. అయినా సరే ఖచ్చితంగా వృద్ధురాలిని తీసుకురావాల్సిందని చెప్పారు. దీంతో సరైన రహదారిలేని కిమలమామిడి గ్రామం నుంచి బంధువులు స్ట్రెక్చర్పై బిమలను ఎక్కించుకుని కొండ మార్గంలో పొలం గట్లమీదగా 6కి.మీ డోలీమోతతో తీవ్రంగా శ్రమించి ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఎస్బిఐకు తీసుకు వచ్చి డబ్బులు విత్డ్రా చేయించి మరల 6 కి.మీ స్ట్రెక్చర్పై డోలి మోతతో గ్రామినికి తీసుకు వెళ్లారు. విత్ డ్రా ఇచ్చేందుకు బ్యాంక్ అధికారుల తీరుపట్ల ఈ డోలిమోత పరిస్థితిని చూసిన వారంతా మండిపడ్డారు. కిమలమామిడి గ్రామానికి సరైన రహదారి లేక నిత్యం అవస్థలు పడుతున్నామని కాలినడకన రాకపోకలు చేస్తున్నామని పరిస్థితిని బ్యాంక్ అధికారులకు చెప్పినా కనికరించకపోవడం బాధించిందని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని వాపోయారు.

## టీడిపి సీనియర్ నాయకుని భార్య పార్థివ దేహానికి ఘన నివాళి

**ముంచంగిపుట్టు, నవంబర్ 17 ప్రభాతవార్త**



క్రీముఖిపుట్ పంచాయితీ క్రీముఖిపుట్ గ్రామంలో టీడీపీ సీనియర్ కార్యకర్త ముక్కి మొంగ్లీ మృతి చెందారు. వీరి భర్త పార్టీ సీనియర్ నాయకులు ముక్కి పెద్ద పులి లేటు. కుమారుడు గోపాల్రావు తల్లి ముక్కి మంగ్లీ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడు తూ తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మండల టీడీపీ సీనియర్ నాయకులు అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు క్రిముఖిపుట్ గ్రామానికి చేరుకుని మంగ్లీ పార్థివ దేహానికి నివాళులు అర్పించి మంగ్లి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి ధైర్యంగా ఉండాలని టీడీపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఆరుకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ శాస్త్రిబాబు మండల అధ్యక్షులు కె.బలరాం పార్టీ సీనియర్ నాయకులు నీలకంఠం పాత్రో ముకుంద పడాల్ కేశవరావు ధనుంజయ్ గురుమూర్తి కొండల్రావు రామదాసు బీజేపీ నాయకులు బీజేపీ నాయకులు లక్ష్మణ్ నారాయణ మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాధవధార తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాధవధార, నవంబర్ 17 ప్రభాతవార్త**

ఏపీఈపీడీసీఎల్ 11 కెవి తెన్నేటి నగర్, 11 కెవి సీతన్న గార్డెన్స్ ఫీడర్లో మరమ్మత్తులు చేపడుతున్న కారణంగా శుక్రవారం 18 నవంబర్ ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 2గం. వరకు కనకదుర్గా ఫంక్షన్ హాల్ జంక్షన్, మాధవధార, గాయత్రీ విద్యా రోడ్డు, జనతా గ్యారేజ్ జంక్షన్, గ్యాస్ గోదామ్ జంక్షన్, సీతన్న గార్డెన్స్, నరసింహ నగర్, ఎంఎస్ఆర్ పార్క్, విద్యా నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కార్యపాలక ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## ఆదర్శనీయులు పార్వతీకుమార్

**మాధవధార, నవంబర్ 17 ప్రభాతవార్త**



నవయుగంలో సాంఘిక, ఆర్థిక, ఆధ్యాత్మిక పర మైన సమన్వయాత్మక జీవనాన్ని సాగించిన ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురుపీఠం) భౌగోళిక అధ్యక్షులు మాస్టర్ కంభంపాటి పార్వతీ కుమార్ ఆదర్శనీయులని మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్ నిర్వాహకులు చింతలపాటి సత్యదేవ్ కీర్తించారు. మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య (మాస్టర్ ఇ.కె) దివ్యజ్ఞానానికి, జీవన విధానానికి ఆయన ప్రచోదనం చెందారు. మాస్టర్ సీవీవీ యోగమార్గాన్ని, మాస్టర్ ఇ.కె తత్వజ్ఞానాన్ని ఆయన ప్రబోధించారు. నేడు పార్వతీకుమార్ సంస్మరణ సభ నవంబర్ 18 శుక్రవారం పార్వతీకుమార్ సంస్మరణ సభను ముప్పిడి కాలనీ రాధామాధవం ప్రాంగణంలో నిర్వహిస్తుందని ట్రస్ట్ కార్యనిర్వాహక బృందం తెలిపింది. అనేక సంస్థల ప్రతినిధులు ఈ సభలో పాల్గొని ఆయనతో గల తమ అనుభవాలను, బోధలను గుర్తు చేసుకుంటారు. విదేశాలలో 66 సార్లు ఆయన పర్యటించి, అనేక యోగ సదస్సులను నిర్వహించి ప్రాక్పశిమ ఆధ్యాత్మిక వారధిగా ఆయన నిలిచారని ట్రస్టు గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.ఎస్.శాస్త్రి ప్రస్తుతించారు. మాస్టర్ ఇ.కె సంబంధిత కులపతి బుక్ ట్రస్టును 1983లో నెలకొల్పడంలో ఎంతో కృషి చేశారని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సిహెచ్.ఎస్.ఎన్. రాజు తెలిపారు. 1986లో సర్కిల్ ఆఫ్ గుడ్ విల్ అనే సామాజిక సేవా సంస్థను నెలకొల్పి తద్వార వేలమందికి విద్య, వైద్య విషయాలలో సహాయ మందించారని సంస్థ కార్యదర్శి బి.ఆర్.కె.రాజు తెలిపారు. 1996లో ఆయన ప్రారంభించిన ధనిష్ఠ ఫౌండేషన్ ద్వారా విరివిగా విద్యాదానం, అన్న, వస్త్ర దానాలు జరుగుతున్నాయని, రెండువందలకు పైగా ఆయన రాసిన గ్రంథాల ముద్రణా బాధ్యతను తమ సేవా సంస్థ నిర్వహిస్తుందని మేనేజింగ్ ట్రస్టీ కంభంపాటి గురుప్రసాద్ అన్నారు. విశాఖ సాగరతీరంలో 1992లో అన్నమయ మంటపం, 1996లో మాస్టర్ ఇ.కె సుందర వనం నిర్మాణానికి ఆయన కృషి చేశారు. 1996లో మురళీ నగర్లో బాలభాను విద్యాలయ భవన నిర్మాణం గావించారు. 2000వ సం.లో భీమునిపట్నం సమీపంలో రామాద్రిని హంసవన పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దారని సంస్థ ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్. మూర్తి పేర్కొన్నారు. 1945 నవంబరు 7న విజయవాడలో జన్మించిన ఆయన 2022 నవంబరు 1న విశాఖపట్నంలో తనువు చాలించారని సామాన్య జనులకు సేవలందించడానికి తాటిచెట్లపాలెంలో పార్వతీకుమార్ మార్గదర్శకత్వంలో మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్ భవన నిర్మాణం జరిగింది.వృత్తి విద్యలలో శిక్షణ పొందిన మహిళలకు నవంబరు 18న సంస్కృతి సదన్లో ధృవపత్రాలను సంస్థ అధ్యక్షులు డాక్టర్ కె.ఎస్.శాస్త్రి అందజేస్తారని కార్యదర్శి బి.ఆర్.కె.రాజు తెలిపారు.

## విద్యా సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**అనంతగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త**

అనంతగిరి మండలం ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు శెట్టి రాంబాబు అధ్యక్షతన ఈనెల 20న పాడేరులో జరిగే గిరిజన సంక్షేమ మరియు విద్యారంగ సమస్యలపై రాష్ట్రస్థాయి విద్యా సదస్సుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జీటిడబ్ల్యుఎస్ చిలకలగెడ్డ కేంద్రంలో సా4.గం.కి జరిగింది. సీనియర్ నాయకులు రాంబాబు మాట్లాడుతూ అక్టోబర్ 17 నుండి 22 వరకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో అన్ని ఐటీడీఏలలో నిర్వహించిన జీపు జాత కార్యక్రమంలో భాగంగా సేకరించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు రాష్ట్రస్థాయి గిరిజన విద్యాసదస్సు నిర్వహిస్తున్నామని, అన్ని ఐటీడీఏల నుండి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు, యుటిఎఫ్ శాఖలు అన్ని ఐ.టి.డి.ఏల నుండి ఎక్కువ మందితో భారీ ఎత్తున సదస్సు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నామని గిరిజన విద్యారంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సదస్సును అందరు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో కుర్రాళ్ళ హల్చల్

**యలమంచిలి, నవంబర్ 17 ప్రభాతవార్త**

పట్టణంలో కొంతమంది కుర్రాళ్ళు రెండు సమూహాలుగా విడిపోయి గురువారం సాయంత్రం సమయంలో ఒక ప్రదేశానికి చేరుకుని కొట్టుకున్న సంఘటనలో ఒక కుర్రాడికి తీవ్ర గాయలవ్వడంతో అనకాపల్లి ఆసుపత్రికి తరలించినట్టు విశ్వసనీయ సమాచారం.

## లంకవానిపాలెంలో దేవుడిళ్ళు నిర్మాణానికి రూ.25 వేలు విరాళం

**మాడుగుల నవంబర్ 17 ప్రభాతవార్త**



కే కోటపాడు మండలంలోని లంకవాని పాలెం గ్రామంలో కొరుపోలు వారి దేవుడిళ్ళు నిర్మాణం నిమిత్తం మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు రూ.25 వేలను విరాళంగా అందజేశారు. గ్రామాల ఆధాత్మిక వైభవాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వున్నదని ఈ సందర్భంగా పైలా అన్నారు. ఇటీవల గ్రామ స్తుల వినతి మేరకు కొరుపోలు వారి దేవుడిళ్ళు నిర్మాణం కొరకు కమిటీ సభ్యులకు గురువారం విరాళాన్ని అందజేశారు. తమకు సహకరించిన పైలాకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేసారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు లెక్కల దేవుడుబాబు, కింతాడ మాజీ సర్పంచ్ నరసింహనాయుడు, డెక్క శ్రీను, కొరపోలు సునీత, కిల్లాడ కృష్ణ, గాడి అక్కునాయుడు, కొరపోలు దేవుడు, కొరు పోలు సాంబయ్య, కొరపోలు తాత, కొరపోలు కాంతిశ్రీ, కొరపాల రాము, కొరపోల రామకృష్ణ, కొరపోలు ప్రసాద్, కొరుపోలు హరీష్, సింగంపల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మార్గం మధ్యలో మహిళ మృతి

**అనంతగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలో మారుముల పినకోట పంచాయితీ గుమ్మంతికి చెందిన గెమ్మిల గంగమ్మ (60)కు మధ్యాహ్నం సమయంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ ఉండగా కుటుంబ సభ్యులు డోలి మోతన పినకోట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్తూవుండగా మార్గం మధ్యలో మృతి చెందిందని రహదారి సదుపాయం లేక సకాలంలో వైద్యం అందక ఆరు నెలల వ్యవధిలోనే ముగ్గురు మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న సీపీఎం నాయకులు గోవిందరావు వార్డు సభ్యుడు కె.జములు అక్కడకు చేరుకుని నివాళులు అర్పించి కుటుంబానికి ఓదార్చారు. గోవిందరావు మాట్లాడుతూ ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మారుముల గ్రామాలకు రహదారి సదుపాయం కల్పించాలని డిమెండ్ చేశారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**నక్కపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని నక్కపల్లితో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం సాంకేతిక కారణాలవల్ల విద్యుత్ సరఫరాను కొంత సమయం నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్కో ఎఇ కృష్ణ గురువారం తెలిపారు. పలుచోట్ల విద్యుత్తు స్తంభాలపై మొక్కలు కొన్నిచోట్ల వైర్లు కింద ఉండడం ఇందులో భాగంగా వీటిని సరి చేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 9గం.ల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత ఉంటుందని వినియోగదారులు గమనించాలని ఏఈ కోరారు. నక్కపల్లి తో పాటు పెద్ద, చిన్న తేనార్ల, నాయంపూడి, కాగిత, జానకయ్య పేట, ఉపమాక, దొండవాక, రాజయ్యపేట, సీతంపాలెం, ఎన్.నరసాపురం సిహెచ్ అగ్రహారం, బోయపాడు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపేత ఉంటాదని తెలిపారు.

## ఎగువపేటలో మహా అన్నదానం



**ఆనందపురం, నవంబర్ 17 ప్రభాతవార్త**

భీమిలి ఎగువపేటలో పెద్దమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఏర్పాటుచేసిన మహా అన్న సమారాధనకు భారీ సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షులు గంటా నూకరాజు, ఆనందపురం టిడిపి యువ నాయకుడు వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్లు ప్రత్యేకంగా పూజలు జరిపి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన అందరిలోనూ ఉండాలన్నారు. దీనితో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని చక్కగా ఏర్పాటు చేసిన ఎగువపేట ప్రజలను, గంటా నూకరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో 5,000 మంది పైచిలుకు భక్తులు అన్నదానం స్వీకరించారు. కుల మతాలకు అతీతంగా అందరూ హాజరు కావడం విశేషం.

## పీరుపిల్లి నరేష్కు సీఎం రిలీఫ్ ఫండ్

**భీమునిపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త**



భీమిలి ఎగువపేటకు చెందిన పీరుపిల్లి నరేష్ 30 సం.లకు వెన్నుపూస, డిస్కులు సమస్యలతో బాధపడుతూ నడవలేని పరిస్థితిలో ఉన్న నరేష్ ఇటీవల కాలంలో ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడం వలన సీ.ఎం రిలీఫ్ ఫండ్కు మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు ద్వారా 3వ వార్డ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నరసింగరావు రికమండేషన్తో పెట్టడం జరిగింది. గురువారం పీరుపిల్లి నరేష్కు సీ.ఎం రిలీఫ్ ఫండింగ్ ద్వారా లక్ష రూపాయలు చెక్కు భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు సమక్షంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు ఇన్చార్జి మైలపల్లి షణ్ముఖరావు, భీమిలి నూకాలమ్మ ట్రస్ట్ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, మూడవ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, చెల్లూరి గౌరి నాయుడు, మున్సిపల్ జోనల్ కమిషనర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాటా మంత్రి కార్యక్రమం



**పద్మనాభం, నవంబర్ 17ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న వివిధ పంచాయితీలలో ప్రభుత్వ విధానాలపై ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై పద్మనాభ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కే రమణ ఆధ్వర్యంలో మాటా మంత్రి కార్యక్రమం గ్రామంలో ఉన్న ప్రతి గడపకు వెళ్లి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనేక గ్రామాలలో ప్రజలు ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై వ్యతిరేకంగా తెలియపరిచారని ధరల విపరీతంగా పెరిగి పేదవాడి నడ్డి విరిచినట్లు ఉన్నాయని ప్రజల వాపోతున్నారని మాట మంత్రి కార్యక్రమంలో అనేక గ్రామాలలో ప్రజల వాపోతున్నారని ఈ సందర్భంగా కే.రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కుర్మిన లీలావతి, వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమం

**పిఎం పాలెం, నవంబర్ 17 ప్రభాతవార్త**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె. విజయలక్ష్మి ఆధ్వర్యంలో చెంగల్రావుపేటలో కళాజాతర బృందాలచే హెచ్ఐవి, ఎయిడ్స్పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కళా జాత బృందాలు వీధి నాటకాల ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్పై అవగాహన కల్పిస్తారని, మూడు జిల్లాల్లో మొత్తం 2 బృందాల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇవి వచ్చే నెల 12 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, డా.పూర్ణేంద్ర డిఎల్డి, డా.రమణారెడ్డి డిపిఎంఓ, వైద్యులు, ఆరోగ్యసిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, శైలజ, శశి, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎన్జీవో నూతన కార్యవర్గం ఏర్పాటుకు ఎన్నికలు జరపాలి

**పీఎం పాలెం, నవంబర్ 17 ప్రభాతవార్త**

ఏపీఎన్జీవో విశాఖపట్నం, జిల్లా శాఖకు కాలపరిమితి జనవరి నెలతో పూర్తి కావస్తున్నందున, కొన్ని తాలూకాల కాల పరిమితి పూర్తి అయినందున నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకునే నిమిత్తం ఎన్నికలు జరుపవలసి ఉన్నదని జిల్లాలో ఉన్న 14 తాలూకాలకు ఎన్నికలు జరిగిన తర్వాత జిల్లా కార్యవర్గ ఎన్నికలు జరుపవలసి ఉందని అన్నారు. అయితే ఇందులో మెజారిటీ తాలుకాల కాలపరిమితి అయిపోయి చాలాకాలం అయినా నేటి వరకు సదరు తాలూకాలలో ఉద్యోగుల సభ్యత్వం కొరకు నమోదు కార్యక్రమం ఇది వరకే జిల్లా అధ్యక్షులు వై.నారాయణరావుకి వినతిపత్రం అందచేశామని, ముఖ్యంగా చాలా తాలూకాలో సభ్యత్వ నమోదుకు కావలసిన రసీదు పుస్తకాలు లేవని సదరు తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు చెప్పడం జరుగుతుందని, సాధారణ వోటర్లకు సభ్యత్వ నమోదుకు ఎక్కడకు వెళ్లాలో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారని ఏపీ ఎన్జీవో రాజ్యాంగం ప్రకారం అందులో నిర్వహించిన ఎన్నికల రూలు 1 నుంచి 9 ప్రకారం చట్టబద్ధంగా ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేస్తున్నామని జిల్లాకు చెందిన ప్రతీ తాలూకాలోని వోటర్లు నమోదు ప్రక్రియ అందరికి తెలిసేలా చేపట్టాలని సదరు తాలూకాలో ఓట్లు నమోదుకు రసీదులతో కూడిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, సదరు తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు గాని, వారు నియమించిన ఆఫీస్ బేరర్ల ఫోన్ నెంబర్లు అన్ని ఆఫీస్లో ప్రదర్శించాలని, ఎన్నికలు షెడ్యూలు రూలు 6 ప్రకారం 20 రోజుల ముందుగా అక్కడ మండల, రెవెన్యూ తదితర ఆఫీసులలో ప్రదర్శించి విస్తృతంగా ప్రచారం చేయాలని డిమాండ్ చేస్తున్నామని సదరు తాలూకాలో ఈ ప్రక్రియ సజావుగా సాగకపోయినా, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా జరిగినా అక్కడి ఉద్యోగస్తులు ఫిర్యాదు చేయవలసిందిగా కోరుతున్నామని మాజీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.రవి శంకర్ తెలిపారు.

## పెద్దగెడ్డ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

**– డిప్యూటీ సీఎంకి వినతి పత్రం అందించిన సిపిఎం నాయకులు**




**పాచిపెంట, నవంబర్ 17 ప్రభాతవార్త :** మండలంలోని గురువారం కేసలి పంచాయతీ మడవలస పంచాయతీలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మడవలస గ్రామంలో పర్యటన సంద ర్భంగా సిపిఎం గిరిజన సంఘం నిర్వా సిక సంఘాలు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు, రెడ్డి పారమ్మ, ఆడివమ్మా, సూకురు రామారావు, మాజీ ఎంపిటిసి సభ్యులు గంగమ్మ మాట్లాడుతూ పెద్ద గెడ్డ రిజర్వాయర్ నిర్మించిన సందర్భంగా భూములు ఇల్లు సర్వం కోల్పోయిన తురైపాడు, మడవలస రెండు గ్రామాల గిరిజనులకు 46 కుటుంబాలకు రెండు ఎకరాలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం సాగుపట్టాలు ఇవ్వడం జరిగింది. 2006 సంవత్సరం సాగు పట్టాలిచ్చి ఇన్నేళ్ళు గడుస్తున్నా గురువారం నేటికీ సాగు భూములు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాగా ఉండేటప్పుడు విజయనగరం జిల్లా కలెక్టర్, ఐటిడిఎపిఒ ఇతర ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదని తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టిన నేటికీ భూములు చూపించలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సిఎం స్పందిచి ఈ సమస్య వెంటనే పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవ వేడుకలు



**సాలూరు, నవంబర్ 17 ప్రభాతవార్త :** జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా స్థానిక వేదసమాజం వీధిలో ఉన్న గ్రంథాలయంలో లైబ్రరీ యన్ టి.రాదాదేవి ఈ నెల 14వ తేదీ నుంచి 21 వరకు ప్రారంభించిన వారోత్స వాల్లో పలు కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న విశిష్ట వ్యక్తులు వావిలాల గోపాలకృష్ణయ్య, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట్రామయ్య చిత్రపటాలకు ఉపాధ్యాయుడు జె.బి.తిరుమలాచార్య చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన సంస్కృత పండితుడు తిరుమలాచార్యకు దుశ్శాలువతో సత్కరించారు. రాధాదేవి మాట్లాడుతూ 55 గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠనం విశిష్ట తపై పలు కార్యక్రమాలు చేశామన్నారు. స్కూల్సలో విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పలు క్రీడా పోటీలు నిర్వహించామన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం



**శృంగవరపుకోట, నవంబర్ 17 ప్రభాతవార్త :** ఎస్.కోటలోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద గురువారం అయ్యప్ప పడిపూజ మహో త్సవం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వ హించారు. తెల్లవారుజామున ఆరు గంటల ప్రాంతం నుంచే పలు కార్యక్రమాలు ప్రారంభమ య్యాయి. ముందుగా గణపతి హోమం, స్వామి వారికి అభిషేకాలు అనంతరం మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల అనంతరం సాయంత్రం ఆరు గంటలకు పడిపూజ కార్యక్రమం భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి భజనలతో అయ్యప్ప ఆలయం మారుమోగిపోయింది. ఈ కార్యక్రమానికి ఎస్.కోట పట్టణంలో ఉన్న అయ్యప్ప స్వాములతో పాటు మండల పరిధిలో ఉన్న పలు ప్రాంతాల్లో భారీ ఎత్తున అయ్యప్పస్వాములు పాల్గొన్నారు. అలాగే భవానీ స్వాములు కూడా పడిపూజ మహోత్సవం కార్యక్రమం అనంతరం అనంతరం, అయ్యప్ప, భవానీ స్వాములు కైంకర్యం నిర్వహించారు. మొత్తం మీద అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం కార్య క్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.

## 19న బ్యాంకు ఉద్యోగుల సమ్మె!

**కోఆర్డినేషన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీ శ్రీనివాస్**



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 17 ప్రభాతవార్త :** ప్రభుత్వ బ్యాంకుల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 19వ తేదీన సమ్మె చేయనున్నట్లు జిల్లా బ్యాంకు ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి కె.మురళీ శ్రీనివాస్ అన్నారు. అల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐబిఇఎ) ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో బ్యాంకు ఉద్యోగుల సమ్మెను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగా ఆరోజు ఉదయం ఎల్ఐసి కార్యాల యానికి ఎదురుగా ఉన్న యూనియన్ బ్యాంక్ వద్ద ఉదయం 10 గంటలకు నిరసన కార్య క్రమం జరుగుతుందని చెప్పారు. "ప్రభాతవార్త"తో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకం వల్ల ఖాతాదారుల సొమ్ముకు భద్రతకు విఘాతం కలుగుతుందన్నారు. ఈ విధానాల వల్ల ఉద్యోగాలతో పాటు ఉద్యోగుల భద్రత కూడా ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఒకరోజు సమ్మె చేయాలని అసోసియేషన్ నిర్ణయించిందన్నారు. సమ్మెలో ఉన్నత ఉద్యోగులు పాల్గొనడం లేదని, కేవలం కిందస్థాయి ఉద్యోగులు మాత్రమే ఆందోళన చేపడతారని ఆయన తెలిపారు.

## ఎస్.కోటకే 80 శాతం నిధులు



**లక్కవరపుకోట (ప్రభాత వార్త) :** శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతి స్తున్నానని, అందుకోసం ఎంపి నిధుల నుంచి 80 శాతం కేటాయి స్తున్నానని విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ అన్నారు. మల్లివీడు పంచాయతీ శివారు కొత్తపాలెం గ్రామంలో ఎమ్‌పి నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను సర్పంచ్ ఆదిరెడ్డి అర్జున్ ఆధ్వర్యాన ఎంపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలానికి తన నిధుల నుంచి కళ్యాణ మండపాలు నిర్మిస్తానని హామీనిచ్చారు. గడపగడపకు కార్యక్రమంలో వస్తున్న సమస్యల పరిష్కారానికి ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. టిడిపి, జనసేన పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మరన్నారు. అనంతరం గనివాడ పంచాయతీ శివారులో రూ.25 లక్షలతో తలపెట్టిన కమ్యూనిటీ భవన నిర్మాణానికి సర్పంచ్ రవ్వ శంకరరావు సమక్షంలో ఎంపి శంకుస్థాపన చేశారు. ఎంపిపి గేదెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, డిసిసిబి చైర్మన్ వేచలపు చినరామునాయుడు, జెడ్‌పిటిసి సభ్యులు తూర్పాటి వరలక్ష్మి, వైస్ ఎంపిపి ఆవాల శ్యామల, వేపాడ ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, వైసిపి నాయకులు కొట్యాడ మహేష్, గేదెల నరసింహనాయుడు, కృష్ణప్ప, కూరాకుల సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పందుల సంచారం



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 17 ప్రభాతవార్త :** విజయనగరం ఆర్టీసీకాంప్లెక్స్ లో పందులు సంచరిస్తున్నాయి. దీంతో ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నగరంలో రోజురోజుకీ పందులు పెరుగుతున్నాయనడానికి ఇదోక చక్కని ఉదాహరణ అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పందుల నియంత్రణకు నగరపాలక సంస్థ హెల్త్ విభాగం అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. పందుల సంచారం పెరగడం వలన తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని, ఇప్పటికైనా పందుల నియంత్రణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## అగ్ని ఆర్థిక సాయం అందించిన ఎంపిపి, జడ్పీటీసీ



**గరివిడి, నవంబర్ 17 ప్రభాతవార్త :** మండలంలోని విజయరామపురం గ్రామ అగ్ని బాధితులకు ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసులు కలిసి ఆర్థిక చేయూత నందించారు. 11 మంది బాధితులు ఒక్కొక్కరికి 15 వందల చొప్పున 16,500 రూపాయల ఆర్థిక సాయం అందించి వారిని అక్కున చేర్చుకున్నారు. నిరుపేద అభాగ్యులైన విజయరాంపురం పశుపోషకులు తమ పశువులు అగ్నికి ఆహుతి కావడంతో నిరాశ నిస్పృహలకు దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఈ దశలో ఎంపిపి జడ్పీటీసీలతో పాటు వైకాపా నేతలు మీసాల విశ్వేశ్వరరావు, కొణిశి కృష్ణంనాయుడు, యడ్ల అప్పారావు, వలిరెడ్డి లక్ష్మణ, మన్యాల అంకులు, గణపతిరాజు రామకృష్ణ రాజు తదితరులు గురూరం వారిని కలిసి వారిలో ధైర్యాన్ని నూరుపోశారు.

## ప్రొఫెసర్ శాంతమ్మకు ఘన సత్కారం



**నెల్లిమర్ల, నవంబరు 17 ప్రభాతవార్త :** ప్రొఫెసర్ శాంతమ్మను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ వ్యక్తిగత వికాస నిపుణులు మహర్షి సాగర్ అన్నారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ద్రవిడ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ పివి అరుణాచలం ప్రేరణతో మహర్షి సాగర్ శిష్య బృందం ఆమెను ఘనంగా సత్కరించారు. అలాగే కొత్తవలస భారత్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ శ్రీదేవి, కర స్పాండెంట్ రాజు తదితరులు ఆమెను పూలమాలతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్ వర్మ, డీన్ డాక్టర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'చిట్టి గురువులు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**– వయోజన విద్యాశాఖ డిడి సుగుణాకరరావు**



**నెల్లిమర్ల, నవంబరు 17 ప్రభాతవార్త :** చిట్టి గురువులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వార్డు సచి వాలయాల్లోని సంక్షేమ, విద్య కార్య దర్శులు కృషి చేయాలని జిల్లా వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ కోట్ల సుగుణాకరరావు సూచించారు. స్థానిక నగర పంచాయితీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వార్డు సచివాలయ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డిడి సుగుణాకరరావు మాట్లాడుతూ 15-50 సంవత్సరాల వయసు మధ్య గల నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చిట్టి గురువులు కార్యక్ర మాన్ని రూపొందించినట్లు ఆయన వివరించారు. 8,9 తరగతుల విద్యార్దులకు అవగాహన కల్పించి తమ ఇళ్లల్లోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా శత శాతం తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బాలాజీ ప్రసాద్‌తో పాటు మండల లిటరసీ అధికారి మురళీ కృష్ణ, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు,సిఓ పోలినాయుడు,పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో సబ్‌కలెక్టర్ సుడిగాలి పర్యటన



**గుమ్మలక్ష్మీపురం (ప్రభాత వార్త) :** మైదాన ప్రాంతంలో గల బిసి, ఎస్‌సి విద్యా సంస్థల కంటే ఏజెన్సీ ప్రాంతం లో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో గురువారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు. పి.ఆమిటి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఇప్పటి నుంచే కష్టపడి చదివి టెన్త్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. గత ఏడాది సాధించిన పరీక్ష ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నీటి సరఫరా, మరుగుదొడ్లు సరిగ్గా పనిచేస్తున్నదీ లేనిదీ పరిశీలించారు. కారివలస, మొరమా పరిసర ప్రాంతాల్లో జరుగు తున్న భూమి రీసర్వే పరిశీలించారు. కారివలసలోని అంగన్వాడి కేంద్రం, ఎయిడెడ్ పాఠశాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార నిర్వహణ, పిల్లల ఎత్తు, బరువు పరిశీలించారు. చిన్నారులతో రాయించారు. ఆయన వెంట తహాశీల్దార్ రాము లమ్మ, అధికారులు ఉన్నారు.

## డిసెంబర్ 3, 4 తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఎస్ఎఫ్ఐ 30వ జిల్లా మహాసభలు డిసెంబర్ 3, 4 తేదీల్లో బొబ్బిలిలో జరగనున్నాయని రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.హెచ్.పావని తెలిపారు. ప్రభుత్వ డెంకాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా మహాసభలు గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యా రంగంలో వస్తున్న మార్పులు, అవి పెద్ద , సామాన్య విద్యార్దులకు ఏ విధంగా ఉపయోగం అనేది ఆలోచించి వాటి వలన వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద, సామాన్యులకు ప్రభుత్వ ఉచిత విద్యను దూరం చేసే విధంగా జాతీయ విద్యావిధానాన్ని అమలు చేస్తున్నాయన్నారు. జాతీయ విద్యా విధానం వలన ప్రైవేటు విద్యకు పెద్దపీట వేసి, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే సంక్షేమ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఉన్నత విద్యను, ప్రాథమిక విద్యను రోజు రోజుకు దివాలా తీయిస్తున్నారన్నారు. జిల్లా మహాసభల్లో విద్యా రంగంలో వస్తున్న మార్పులపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. మహాసభలు విజయవంతం చేసేందుకు మేధావులు, విద్యా వేత్తలు ఆర్థిక, హార్థిక సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, కాలేజీ కమిటీ సభ్యులు పావని, అను, నీరజ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శుక్రవారం, 18 నవంబర్ 2022

**శ్రీ వెంకటేశ్వర స్వామివారిని**

## దర్శించుకున్న ఉప సభాపతి కోలగట్ల



**విజయనగరం (ప్రభాత వార్త) :** తిరుమలలో కొలువై ఉన్న శ్రీ వెంక టేశ్వర స్వామి వారిని రాష్ట్ర శాసన సభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి గురువారం తెల్లవారుజామున స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వెంట శాసనమండలి సభ్యులు డాక్టర్ పి.వి.సూర్యనారాయణ రాజు, విజయనగరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కేదార శెట్టి సీతారామమూర్తి, విజయనగరం పైడితల్లి అమ్మవారి పాలకమండలి సభ్యులు ఎం.కె.బి. శ్రీను, విజయ నగరం జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కాళ్ల సూరిబాబు, గంగాధర్, గోపాలకృష్ణ, చక్రవర్తి, యండమూరి బాబ్జి తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక దృష్టి



**పార్వతీపురం (ప్రభాత వార్త) :** మానవాళికి పెనుముప్పుగా పొంచి వున్న ప్లాస్టిక్ సంచుల నిషేధంపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచా యతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కోన శశిధర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు, జగనన్న భూహక్కు సర్వే నిర్వహణ, ఉపాధి హామీ పనులు, జగనన్న స్వచ్ఛ సంకల్పం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల మేరకు జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం పగడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి ప్లాస్టిక్ సంచుల వాడకం నిర్మూలిం చడంతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి చెంది సుస్థిరమైన ఆదాయం సాధించేలా తోడ్పాటును అందించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో లభించే అటవీ ఉత్పత్తులు మహిళా సంఘాల ద్వారా విక్రయించి ఆదాయ వనరులను పెంపొందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు శతశాతం పనులు గ్రౌండింగ్ జరగాలన్నారు. జలజీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఒ.ఆనంద్, డిఆర్ఒ జె.వెంకటరావు, డ్వామా పీడీ కె.రామ చంద్రరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎం.వి.ఆర్. కృష్ణాజీ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇఇ ఒ.ప్రభాకర రావు, డిఆర్‌డిఎ పీడీ పి.కిరణ్ కుమార్, జిల్లా సర్వే, భూరికార్డుల శాఖ అధికారి ఆర్.రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## చాగంటికి గురజాడ పురస్కారం



**విజయనగరం (ప్రభాత వార్త) :** 2022 సంవత్సరానికిగాను గురజాడ విశిష్ట పురస్కారం చాగంటి కోటేశ్వర రావు ఇవ్వనున్నట్లు గురజాడ సాంస్కతిక సమైక్య అధ్యక్షులు పి.వి.నరసింహారావు, ప్రధాన కార్య దర్శి కాపుగంటి ప్రకాష్ తెలిపారు. గురువారం మహాకవి గుర జాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఏటా నవంబర్ 30న ఉదయం నుంచి రాత్రి వరకు 'గురజాడ సాహితీ చైతన్యోత్సవం' నిర్వహిస్తామని తెలిపారు. అందులో భాగంగా సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖు లను గురజాడ విశిష్ట పురస్కారంతో గౌరవించు కోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ పురస్కారంతో జెవి సోమయాజులు, గొల్లపూడి మారుతీరావు, డాక్టర్ సి.నారాయణ రెడ్డి, కె.విశ్వనాథ్, గుమ్మడి, షావుకారు జానకి, మల్లె మాల, అంజలిదేవి, రావి కొండలరావు, వంశీ, భరణి, చాట్ల, మొదిలి నాగభూషణ శర్మ, సుద్దాల, డాక్టర్ యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, గరికపాటి నరశింహారావు, డాక్టర్ ఎస్‌పి బాల సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ క్రిష్, గేయరచయిత రామజోగయ్యశాస్త్రి సత్కరించుకున్నామని తెలిపారు. ఉత్సవంలో భాగంగా ఉత్తరాంధ్ర రచయితలకు నిర్వహించిన కవితల పోటీ విజేతల స్వీయ కవితా పఠనం, బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి డాక్టర్ గోపాలరావు, గురజాడ అప్పారావు మునిమనవడు ప్రసాద్, ఇందిరా, జక్కు రామకృష్ణ, చక్రవర్తి పాల్గొన్నారు.

**ఏనుగుల దాడిలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి**

## రూ.25 లక్షలు పరిహారం చెల్లించాలి



**కొమరాడ (ప్రభాత వార్త) :** ఏనుగుల దాడిలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, అలాగే ఆటో ఇంట్లో ఒకరి ఉద్యోగం ఇవ్వాలని, ఏనుగులను తక్షణమే అడవికైనా, జూకైనా తరలించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు డిమాండ్ చేశారు. ఇటీవల ఏనుగుదాడిలో మృతి చెందిన మండలంలోని కళ్లికోటకు చెందిన దాసరి గోవిందు కుటుంబాన్ని గురువారం వేణుతో పాటు సిపిఎం నాయకులు బంటు దాసు, కొల్లి సాంబమూర్తి పరామర్శించారు. అనంతరం రెడ్డి వేణు విలేకరులతో మాట్లాడుతూ ఏనుగుల సమస్యపైన సిపిఎం ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక పోరాటం చేసిందన్నారు. అలాగే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కూడా వచ్చి ఈ ప్రాంతాన్ని పర్యటించి ఇక్కడ రైతులు ఏనుగుల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రికి విన్నవించారన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ కూడా దుగ్గికళ్లికోట, గుణానుపురం గ్రామాల్లో పర్యటించిన సమయంలో ఏనుగుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, నేటికీ ఆ హామీలన్నీ నెరవేరని పరిస్థితి ఉందన్నారు. ఐదున్నరేళ్లుగా అటు ఒడిశా నుంచి శ్రీకాకుళం మీదుగా కురుపాం నియోజకవర్గానికి వచ్చిన ఏనుగులు వల్ల ఇప్పటికే 8మంది మరణించగా, సుమారు రూ.4 కోట్ల వరకు పంట, ఆస్తి నష్టం జరిగిందన్నారు. మరణించిన 8 కుటుంబాలకుగాను ఇప్పటికీ రెండు మూడు కుటుంబాలకు ప్రకటించిన రూ.5 లక్షలు కూడా ఇవ్వకుండా రూ.2.50 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకునే పరిస్థితి ఉందని ఇది చాలా అన్యాయమన్నారు. ఏనుగులను అడవికి లేదా జూకు తరలించి ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు, పంటలకు భరోసా కల్పించాలని కోరారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని నాయకులు హెచ్చరించారు.



# సూపర్‌స్టార్ మెమోరియల్ ఏర్పాటుకు సన్నాహాలు!

సూపర్‌స్టార్ 'పద్మభూషణ్' కృష్ణ మృతి యావత్ చిత్రసీమతోపాటు కోట్లాది మంది అభిమానులను ఒక్కసారిగా విషాదంలో ముంచేసింది. ఆ మహానటుడి సినీ జీవితం లోని పలు జ్ఞాపకాలను ఇకపై ప్రేక్షకాభిమానుల ముందుకు తీసుకొచ్చేలా ఆయన కుటుంబం ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. త్వరలో కృష్ణ మెమోరియల్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సంసిద్ధమవుతున్నారు.. ఈ మెమోరియల్‌లో సూపర్‌స్టారన కృష్ణ విగ్రహంతోపాటు ఆయన సినీ జీవితానికి, సినిమాలకు సంబంధించిన ఫొటోలు, షీల్డులను అందరి ప్రేక్షకుల సందర్శనార్థం ఏర్పాటు చేయనున్నారని తెలిసింది.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



గురువారం హైదరాబాద్‌లో సూపర్‌స్టార్ కృష్ణ సంస్మరణ కార్యక్రమంలో ఆయన కుమారుడు స్టార్ హీరో మహేష్‌బాబు, నమ్రత, ఆదిశేషగిరిరావు ఘట్టమనేని కుటుంబ సభ్యులు

# మా హీరోయిన్ ఒప్పుకుంటే 'యశోద' సీక్వెల్స్

## సక్సెస్‌మీట్‌లో దర్శక, నిర్మాతలు హరి, హరీష్, శివలెంక కృష్ణప్రసాద్

సమంత టైటిల్ పాత్రలో నటించిన సినిమా యశోద.. శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు. హరి, హరీష్ దర్శకత్వం వహించారు.. శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలైంది.. అన్ని భాషల్లో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి స్పందన వచ్చింది. తున్నారని అన్నారు ప్రపంచంలో ఎప్పటికపుడు కొత్తగా క్రైమ్స్ పుట్టుకొస్తు న్నాయని, వాటికి పరిష్కారాలూ ఉంటా యన్నారు.. యశోద సీక్వెల్ ప్రయత్నం హరి, హరీష్ నుంచి రావాలన్నారు. చేశామని, త్వరలో విడుదల చేస్తామన్నారు.. యశోదనకు ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమా అనుకోలేదని, కొత్త పాయింట్‌న ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో చేశామన్నారు. మా



ఫస్ట్‌డే అరున్నర కోట్ల గ్రాస్ వసూలు చేసింది.. మూడు రోజుల్లో 20 కోట్లకు పైగా కలెక్ట్‌చేసింది.. అమెరికాలో హాఫ్ మిలియన్ మార్క్ చేరుకుంది.. ఈసందర్భంగా హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించారు. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, సమంతగారి వన్ విమెన్‌షో యశోద అన్నారు. ఈ కథను ఆమెకు వెళ్లి చెప్పగానే వెంటనే ఓకే చేశారన్నారు. కథ మీద నమ్మకంతో అన్ని భాషల్లో చేస్తే బావుంటుందని అనుకున్నామని, సమంత గారు అద్భుతం .. ఆవిడ మాకు ఎనర్జీ ఇచ్చారన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో మబ్బులు ఉంటాయని, ఇపుడు ఆవిడ ఎదుర్కొంటున్నదీ అంతే అన్నారు.. ఆవిడ మళ్లీ సూపర్ ఎనర్జీతో వస్తారన్నారు. యశోద 2 గురించి చాలా మంది అడుగు యశోదకు ట్రెమండస్ స్పందన వసోతనందని, ఫస్ట్‌డే స్లోగా స్టార్ అయ్యిం దన్నారు. ఇవాళ సాయంత్రానికి మౌత్ టాక్‌తో హౌస్ ఫుల్స్ తెచ్చుకుందన్నారు. శని,ఆదివారాలు అయితే ప్రభంజ నమే అన్నారు. ఒక హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాకు ఈ రేంజ్ లో స్పందన యుఎస్‌లో ఈ రేంజ్ కలెక్షన్లను ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయలేదన్నారు. మంచి సినిమా తీస్తే విజయం అందిస్తామని కాన్ఫిడెన్స్ ఇచ్చిన ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. సినిమాకు పనిచేసి ప్రతి ఒక్కరూ అద్భుతంగా చేశారన్నారు. పాటలు లేకుం డా సినిమా ఏంటని మణిశర్మ అడిగితే, రీ రికార్డింగ్ అద్భుతంగా చేస్తావ్.. అదరగొడతావ్ అని చెప్పానని అన్నారు. అద్భుతంగా మణి శర్మ చేశారన్నారు. ఒక ప్రమోషనల్ సాంగ్ నమ్మకాన్ని ప్రేక్షకులు నిజం చేశారన్నారు. ఈసినిమా విషయంలో నాకు మా సహ నిర్మాత చింతా గోపాలకృష్ణరెడ్డి గారు ఎంతో సపోర్ట్‌చేశారన్నారు.. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లు రాజా సెంథిల్, రవికుమార్ సహకారం మరువలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ ఈసినిమాను ప్రేమించి పనిచేశారన్నారు. కార్యక్రమంలో వరలక్ష్మీశరత్‌కుమార్, దర్శకులు హరి, హరీష్, కల్పికా గణేష్, రచయితలు పులగం చిన్నారా యణ, డాక్టర్ చల్లా భాగ్యలక్ష్మి, క్రియేటివ్ డైరెక్టర్ హేమాంబర్ జాస్తి, ఆర్టిస్టులు దివ్య శ్రీపాద, ప్రియాంక శర్మ, మధురిమ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజా సెంథిల్, ఎడిటర్ మార్తాండ్. కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హీరో కార్తీ..'జపాన్' ఫస్ట్‌లుక్

కార్తీ హీరోగా డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాణంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం జపాన్.. రాజు మురుగన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.. కార్తికి ఇది 25వ సినిమా.. తాజాగా జపాన్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.



టైటిల్‌కు తగ్గట్టే ఫస్ట్‌లుక్ చాలా క్రేజీగా ఉంది. ఫస్ట్‌లుక్‌లో కార్తీ చేతిలో బాటిల్ పట్టుకుని, రెండ జంప్‌సూట్‌లో సోఫాలో నిద్రపోతు న్నట్టు కన్పించారు. కార్తీ ఎదురుగా మందు గ్లాసుతో సేదతీరుతున్న ఓ అమ్మాయిని కూడ గమనించ వచ్చు.. ఇక సోఫా వెనుక పెద్ద గోల్డెన్ ఫ్రేములో మరొక డిఫరెంట్ గెటప్‌లో కార్తీ కన్పించారు. బంగారు చొక్కా, మెడలో గొలుసులను ధరించి ఒక చేతిలో బంగారు తుపాకీని మరో చేతిలో గోల్డెన్ గ్లోబ్‌ను పట్టుకున్నట్టుగా కన్పించటం క్యూరియాసిటీని పెంచింది.. ఈ చిత్రంలో తొలిసారిగా కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ జోడీ కడుతోంది.. అర్జున్ చిత్రం లో మంగళం శ్రీను పాత్రలో ఆకట్టుకున్న సునీల్ ఈచిత్రం లో ఓ కీలక పాత్రలో నటిస్తు న్నారు.జివి ప్రకాస్ కుమార్ సంగీతం అందిస్తున్నారు..

# విశ్వక్‌సేన్ మూవీ 'దాస్ కా ధమ్కీ'

యంగ్ హీరో విశ్వక్‌సేన్ టైటిల్ రోల్ పోషిస్తున్న పాన్‌ఇండియా మూవీ 'దాస్ కా ధమ్కీ'. ఆయనే దర్శకత్వం వహిస్తున్నారు.. వన్మయే క్రియేషన్స్,విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు .ఈచిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ మాటలు అందిస్తున్నారు. దాస్ కా ధమ్కీ ఫస్ట్‌లుక్ ను తాజాగా విడుదల చేశారు. ఫస్ట్‌లుక్ విశ్వక్ సేన్ చెవి పోగులు, గడియారం ధరించి స్టైలిష్‌లుక్‌లో కన్పించారు.. తన కనుబొమ్మలను పైకెత్తి ఎవరికో ధంకీ ఇస్తున్నట్టుగా చూడటం ఆసక్తికరంగా ఉంది.. క్యూరియాసిటీని పెంచిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఈచిత్రంలో విశ్వక్‌సేన్ మాస్, యాక్షన్ ప్యాక్డ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారనే భావన కల్గిస్తోంది.. ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇవ్వనుందని మేకర్స్ తెలిపారు. హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు భారీ యాక్షన్ ఉంటుంది. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ యాక్షన్ చాలా కొత్తరకమైన థ్రిల్స్‌ను అందించనున్నారు. ప్రస్తుతం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఈ వారం చివరికల్లా ప్రొడక్షన్ ఫార్మాలిటీస్ మొత్తం పూర్తవుతాయని తెలిపారు. రావు రమేష్, హైపర్ ఆది ,రోహిణి, పృధ్వీరాజ్ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.






# యంగ్ డైరెక్టర్స్‌ను ఆకట్టుకున్న 'మసూద'

విభిన్నకథలను ఎంచుకునే నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై తన మూడవ చిత్రంగా మసూద అనే హారర్ డ్రామాను నిర్మించారు.. ఈచిత్రంతో సాయికిరణ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో సంగీత తిరువీర్, కావ్య కళ్యాణ్‌రామ్, బాంధవి శ్రీధర్, శుభలేఖ సుధాకర్, సత్యప్రకాష్, సత్యం రాజేష్ తదితరులు నటిస్తున్నారు.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా



గ్రాండ్‌గా విడుదల అవుతుంది.. ఈచిత్రం ప్రీమియర్‌ను యూనిట్‌తోపాటు యువ దర్శకులు చూశారు. యూనిట్ మీడియాతో మాట్లాడింది. యువ దర్శకులు మాట్లాడుతూ, హారర్ అంటే హారర్ కామెడీనే అనుకునే ఈ రోజుల్లో చాలా కాలం తర్వాత ఒక ట్రూ హారర్ డ్రామాగా వచ్చిన మసూద సినిమా చూసి థ్రిల్ ఫీలయ్యామని అన్నారు.ఇలాంటి హై టెక్నికల్‌గా రూపొందించిన ఈచిత్రాన్ని థియేటర్‌లో చూస్తేనే వారికి కలిగిన అనుభూతి ప్రేక్షకులకు కూడ కలుగుతుందన్నారు.. ఈ జానర్‌లో ఇంకొన్ని కథలు రావటానికి మసూద ఓ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.. యువ దర్శకుల బృందంలో స్వరూప్ ఆర్ఎస్‌జే, వెంకటేష్‌మహా, వివేక్ ఆత్రేయ, వినోద్ అంతోజు, సందీప్ రాజ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత రాహుల్ యాదవ్, సాయికిరణ్, తిరువీర్ , కావ్యా కళ్యాణ్‌రామ్, భాందవి శ్రీధర్, ప్రశాంత్ ఆర్ విహారి, క్రాంతి పాల్గొన్నారు.

# 'అలిపిరికి అల్లంత దూరంలో'

కాస్కేడ్ పిక్చర్స్ పతాకంపై నూతన నటుడు రావణ్ చిట్టూర ఉహీరోగా రమేష్ డబ్బుగొట్టు , రెడ్డి రాజేంద్ర.పి. నిర్మిస్తున్న చిత్రం 'అలిపిరికి అల్లంత దూరంలో'.. స్టార్ డైరెక్టర్ నందిని రెడ్డి వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసిన ఆనంద్.జె. ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నూతన నటీనటులతో నిర్మిస్తున్న ఈచిత్రంలో శ్రీనికిత, అలంకృత షా, బొమ్మకంటి రవీందర్,



అమృత వర్షిణి సోమిశెట్టి లహరి గుడివాడ కీలకప్తారల్లో నటిస్తున్నారు. యూనిక్ రాబరీ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది .. ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అలాగే మా తిరుపతి పాట సెన్సేషనల్ చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ప్రమోషనల్ మెటరీయిల్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది.. ఈచిత్రం ఈనెల 18న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ఇదే వేదికపై తొలుత సూపర్‌స్టార్ కృష్ణ మృతికి సంతాపం తెలుపుతూ యూనిట్ నివాళులర్పించింది. అనంతరం రావణ్ చిట్టూరు మాట్లాడుతూ, ఈచిత్రం నా మొదటిచిత్రమన్నారు. ఇంత మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావటం ఆనందంగా ఉందన్నారు. తీయెచ్చని ఈసినిమా చూసిన తర్వాత తెలుస్తుందన్నారు. నవంబర్ 18న థియేటర్లలో విడుదల కానుందని అన్నారు. తప్పకుండా ఈచిత్రం అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు.

# ధనుష్ 'సార్' రిలీజ్ డేట్



ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నేతృత్వంలో పలు చిత్రాల నిర్మాణంతో దూసుకు పోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక అడుగు ముందుకేసి రెండుసార్లు జాతీయ అవార్డు గెలుచుకున్న స్టార్ యాక్టర్ ధనుష్‌తో జతకడుతూ సార్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీమతి సాయి సౌజన్య తో కలిసి నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర నిర్మాణ సంస్థ సార్‌కు సమర్పకులుగా వ్యవరిస్తుంది. సార్ ధనుష్‌తో సంయుక్త మీనన్ జోడీగా నటిస్తోంది.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో నిర్మిస్తున్న ఈచిత్రానికి సార్ (తెలుగు), వాతి (తమిళ) చిత్ర నిర్మాణం ముగింపు దశలో ఉంది.. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరి 17న విడుదల చేస్తున్నట్టు చిత్ర నిర్మాతలు గురువారం అధికారికంగా ప్రకటించారు. దీనికి సంబంధించి ఓ ప్రచార చిత్రాన్ని కూడ విడుదల చేశారు. ఇందులో హీరో ధనుష్ కళాశాల మెట్లమీద ఎంతో స్టైలిష్‌గా కూర్చొని ఉన్న వైనం అభిమానులను అలరిస్తోంది.. అలాగే ఇటీవల విడుదల చేసిన మాస్టారు మాస్టారు ..గీతం చాట్ బస్టర్స్‌లో అగ్రగామిగా నిలవటంతో పాటు చిత్రానికి సంబంధించిన ప్రచార చిత్రాలు సార్‌పై ప్రపంచ సినిమా వీక్షకుల్లో అమితాసక్తి కల్గించాయి.. విద్యావ్యవస్థ తీరుతెన్నుల మీద సాగే ఈచిత్రంలో స్పృశించే అంశాలు, సన్నివేశాలు ఆసక్తికరంగా ఉండటమే కాదు.. ఆలోచింపజేస్తాయి.. తెలుగు,తమిళ భాసల్లో సార్ చిత్రం 2023 ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని నిర్మాతలు తెలిపారు.

# అలాంటి వారి కోసమే 'గాలోడు'



'సుడిగాలి' సుధీర్ హీరోగా నటిస్తున్న మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాలోడు'.. గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటిస్తోంది. రాజశేఖరరెడ్డి పులిచర్ల దర్శకత్వం వహించారు. ప్రకృతి సమర్పణలో సంస్కృతి ఫిలింస్ నిర్మిస్తోంది.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న సందర్భంగా హీరో సుధీర్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. గాలోడు కథ నాకు చాలా నచ్చింది.. నా పాత్ర డిజైన్ చేసిన తీరు కూడ బాగుంటుంది.. అందుకే సినిమాను ఒప్పుకున్నాను. ఊర్లో పనీపాట లేకుండా తిరిగే వ్యక్తి సమ స్యల్లో పడి సిటీకి రావటం,, మళ్లీ సిటీలో ఇంకో సమస్యలో చిక్కుకోవటం . ఈమధ్యలో ప్రేమ కథ ఉంటుంది.. చిన్నచినన ట్విస్టులతో మంచి మాస్ కమర్షి యల్ అంశాలతో ఈసినిమా నడుస్తుంది.. గాలోడు కొత్త కథ అని చెప్పను కానీ, మంచి మాస్ కమర్షియల్ అంశాలన్నీ ఉంటాయి.నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్లు బాగుంటే చాలు .ఈసినిమాను ఎంతలో తీశారు.. ఎంత పెట్టారు.. విషయాలు నాకు తెలీదు.. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్లకు లాభాలు వస్తే చాలు.. హీరోగా మాస్ జానర్ అంటే ఇష్టం. ముందుగా ఈకథను రష్మీగౌతమ్‌గారికే చెప్పారు. ఆమె డేట్స్ కుదరలేదు.. మేం ఇద్దరం కలిసి చేయాలని అనుకుం టున్నాం.. మంచి కథ దొరికితే కచ్చితంగా చేస్తాం. ఎపుడేం జరుగుతుందో చెప్పలేం.. ఉన్ననీ రోజులు నవ్వుతూ నవ్విస్తూ ఉండాలని అనుకుంటాను.. ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ అంటే నాకు అంతగా ఇష్టం ఉండదు.. రష్మీగారికి నాకు ఎందుకు అలా కుదిరిందంటే.. మేం ఇద్దరం పట్టుకోం. ముట్టు కోం.. కళ్లతోనే మా భావాలు చెప్పేందుకు ప్రయత్నిస్తుంటాం.. ఆన్ స్క్రీన్‌మీద రొమాన్స్ మాత్రం వద్దని చెబుతాను.. కానీ డైరెక్టర్‌కు నేను చెప్పే పొజిషన్‌లో లేను.. ఆ స్థాయికి వచ్చినపుడు మా త్రం కచ్చితంగా అలాంటివి వద్దని చెబుతా.మాస్ ఆడియెన్స్ పక్కామాస్ చిత్రాలను మిస్ అవుతుం టారు.. అలాంటి వారి కోసమే ఈ 'గాలోడు' చిత్రం.. ఈచిత్రం కచ్చితంగా మాస్ ఆడియెన్స్‌ను నిరాశ పర్చదు.

## బొన్నాడ కుటుంబ సభ్యులకు డిప్యూటీ సీఎం పరామర్శ



**సాలూరు, నవంబర్ 17 ప్రభాతవార్త :**

తమిళనాడు రాష్ట్రం తిరువన్నమలై సమీపంలో రెండు రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాలూరు పట్టణానికి చెదిన పారమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ జొన్నాడ శ్రీను కుటుంబ సభ్యులను డిప్యూటీ సిఎం పరామర్శించారు. గురువారం ఉదయం రాజన్నదొర బొన్నాడ శ్రీను ఇంటికి వెళ్ళి అతను తల్లి, భార్య రోదను చూసి చలించిపోయారు. అతని తంరడి బొన్నాడ కృష్ణను, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. దేవుని సేకుడిగా పారమ్మ కొండ అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా రెండు దఫాలు చేసి కీలకపాత్ర వహించిన శ్రీను అకాల మరణం చెందడం చాలా బాధకరమని పట్టణ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని కొనియాడారు. మానవ సేవ మాదవ సేవ అని అన్నింటిలో ఉత్సాహంగా ముందుండే ప్రజాసేవకుడు, దేవుని సేవకుడు ఇలా మన మధ్య లేకపోవడం బాధకరమని డిప్యూటీ సీఎం తెలియజేశారు.

## పుస్తక పఠనం విజ్ఞాన బాండాగారం



**పార్వతీపురం, నవంబర్ 17 ప్రభాతవార్త :**

పుస్తకపఠనం విద్యార్థులకు విజ్ఞాన బండాగారమని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.డి.వి రమణ అన్నారు. గురువారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక డి.వి.ఎం ప్రభుత్వ మున్సిపల్ స్కూల్‌లో రాష్ట్ర గ్రంథాలయ సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎందరో గ్రంథాలయ పుస్తకాలు చదివి గొప్ప స్థాయికి వెళ్ళారని అన్నారు. పేదరికంలో పుట్టిన అబ్రహంలింకన్ ఎనిమిదో యేటనే ఆరేబియన్ వైట్, వైబ్ డిక్షనరీ ఇచ్చి చదవమని చెప్పిందని, అలా చదవడం మొదటు పెట్టిన లింకన్ అమెరికా అద్యక్షడు అయ్యే వరకూ చదువుకుని ఎక్కడా ఆపలేదన్నారు. మనలో ఆలోచన మొదలైతే పని పూర్తవుతుందని, పని చేసుకుంటే అలవాటు అవుతుందని అలవాటి మన వ్యక్తిత్వం అవుతుందన్నారు. వ్యక్తిత్వం మన భవిష్యత్ నిర్ణయిస్తుందని వివరించారు. మనకు విద్య నేర్పిన గురువు ఎక్కడ కనబడిన సమస్కరించాలని, గురువుపట్ల శిశ్యుడు ఎలా ఉండాలో వశిష్టుడు రాముడుకి నేర్పించడాని తెలిపారు. విద్యార్థులు ప్రతీ రోజు పేపరు చదవడం లన మేథస్సు మెరుగువు తుందన్నారు. చదవడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు విషయ పరిజ్ఞానం కూడా పెరుగుతుందన్నారు. చదవలేను అనే ఆలోచన మానేసి, పైస్థాయికి వెళ్ళాలి అనే లక్ష్యం పెట్టుకుని చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన బెలగాం బీమేశ్వరరావు, పురంశెట్టి ఉమామహేశ్వరరావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి ఎల్.రమేష్, పాఠశాల ప్రదానోపాధ్యాయులు గోవిందరావు, జిల్లా గ్రంథాలయ సంఘం కార్యదర్శి చొక్కాపు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే సీఎం పాలన



**శృంగవరపుకోట, నవంబర్ 17 ప్రభాతవార్త :**

రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే సిఎం ఆశయమని, అదేవిధంగా సిఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారని విశాఖ ఎంపి ఎం.వి.వి. సత్యనారాయణ తెలిపారు. గురువారం ఎస్.కోట నియోజకవర్గంలోని లక్కవరపుకోట మండలం గనివాడ, కొట్టపాలెం గ్రామాల్లో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎం.పి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నారని అలాగే సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఎం జగన్ రాష్ట్రాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమలో డీసీసీబీ ఛైర్మన్ చినరామునాయుడు, జడ్పీటీసీ వరలక్ష్మి, ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, వైస్ ఎంపిపి అవాల శ్యామల, సర్పంచ్ ఆదిరెడ్డి అర్జున పలువురు వైసిపి నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేసలి, మడవలసలో గడపగడపకు కార్యక్రమం



**పాచిపెంట, నవంబర్ 17 ప్రభాతవార్త :**

మండలంలో కేసలి, మడవలస గ్రామాల్లో గురువారం సర్పంచ్ నిర్మల ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్య మంత్రి పీడిక రాజన్నదొర పాల్గొని ఇంటింటికి వెళ్ళి వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రకారం సంక్షేమం ఫలాలు అదుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారు ఎవరికైననా నవరత్నాలు అందకపోతే సదరు వలంటీర్ ద్వారా తెలియజేయాలని నేరుగా నన్ను సంప్రదించాల్సిందిగా ఆయన ప్రజలకు తెలియజేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ఆయన దక్కుతుందన్నారు. అందరి అభిమానాలతో స్థాయికి తీసుకొచ్చిన ఓటరు మహాశయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈయన వెంట జడ్పీ వైస్ ఛైర్మన్ కొర్రజన్ని సింహాచలం, ఎంపిడిఓ లక్ష్మికాంత్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కె.రవీంద్ర, జిల్లా వైఎస్సార్ పార్టీ నాయకులు డోల బాబ్జి, ఎంపిపి ప్రతినిధి వీరంనాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షులు గౌరీశ్వరరావు, కేసలి సర్పంచ్ ప్రతినిధి రామ, మోసూరు సర్పంచ్ ప్రతినిధి గండిపిల్లి రాము, కోటికి పెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు, సాలూరు రూరల్ సి.ఐ ధనుంజయరావు, ఎస్ఐ మామిడి వెంకటరమణ, ఎ.ఎస్.ఐ ముసలినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## దేవుని మహిమ వలన పాదం వెలిసింది!



**రామభద్రపురం, నవంబర్ 17 ప్రభాతవార్త :**

మండలంలోని తారపురం గ్రామంలో జాతీయ రహదారి పక్కన ఉన్న టీకాల లక్ష్మన్నస్వామి దేవుడు చెట్టు వద్ద చెట్టు కింద భాగంలో పాదం వెలిసింది. ఈ విధంగా గతంలో ఎప్పుడూ కూడా ఇక్కడ చూడలేదు. ఆ దేవుడు మహిమ వలన బహుశా పాదం ఆకారంలో వెలసి ఉంటుందని గ్రామ స్తులు చర్చించుకుంటున్నారు. దీనిని చూడడానికి గ్రామస్తులందరూ అలాగే అటుగా వచ్చే ప్రయాణీకులు కూడా తండోపతండాలుగా వచ్చి చూస్తున్నారు. అలాగే గ్రామస్తులు పసుపు, కుంకుమలతో పూజలు చేస్తున్నారు.

## ఏనుగుదాడిలో మృతి చెందిన కుటుంబానికి సహాయం



**కురుపాం, నవంబర్ 17 ప్రభాతవార్త :**

ఏనుగుదాడిలో మృతి చెందిన కుటుంబానికి తక్షణ సహాయం కింద రెండు లక్షల యాభై వేల రూపాయలు అందించారు. గురువారం ఇటీవల ఏనుగు దాడిలో కొమరాడ మండలం కల్లికోట గ్రామానికి చెందిన దాసరి గోవింద మృతి చెందారు. ఆయన కుటుంబానికి తక్షణ సహాయం కింద 2.50 లక్షలు రూపాయలు చినమేరంగి గ్రామంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ ప్రసూన, రేంజర్ రాజబాబు, ఫారెస్టర్స్ అవతారం, సూర్య తదితర ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏనుగుల తరలింపు ఎప్పుడు? : జనసేన నాయకులు



**పార్వతీపురం రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త :**

ఏనుగుల తరలింపు చర్యలు ఎప్పుడు చేపడతారని జనసేన పార్టీ నాయకులు జిల్లా ఫారెస్ట్ అధికారిని ప్రశ్నించారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లా జనసేన పార్టీ నాయకులు చందక అనిల్‌కుమార్, వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీష్, సిరిపురపు గౌరీ శంకర్, మానేపల్లి ప్రవీణ్ తదితరులు జిల్లా ఫారెస్టు అధికారిణి జిపిపి ప్రసూన్నను కలిసి ఏనుగుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లగా ఏనుగులు పార్వతీపురం మన్యం జిల్లాలోని పలు మండలాల్లో సంచరిస్తూ ఇప్పటివరకు ఎనిమిది మందిని పొట్టన పెట్టుకున్నాయన్నారు. 30 వరకు పశువులను మట్టుపెట్టాయన్నారు. కోట్లాది రూపాయల ఆస్తులు, పంటలను ధ్వంసం చేస్తున్నాయన్నారు. ఇంకా భవిష్యత్‌లో ఏనుగులు ఎంతమందిని పొట్టన పెట్టుకుంటాయో తెలియని పరిస్థితి అన్నారు. ఇంత జరుగుతున్న జిల్లా యంత్రా ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ఆమెకు వినతి పత్రాన్ని అందజేశారు.

## బొబ్బిలి పట్టణ అభివృద్ధిలో శంబంగి ముద్ర



**బొబ్బిలి నవంబర్ 17 ప్రభాతవార్త :**

అభివృద్ధి పథంలో బొబ్బిలి నియోజకవర్గంలో దూసుకుపోతోందనడంలో అతిశేయోక్తి కాదు. అభివృద్ధే ధ్యేయంగా బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పల నాయుడు పట్టణ పరిధిలో ఎన్నడు లేనివిధంగా పలు అభివృద్ధి పనులు చేపట్టారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఏ కాలనీ చూసిన ఏమున్నది ప్రగతి అన్న సందంగా ఉండేది. ప్రస్తుతం శంబంగి సోదరులు నాయకత్వంలో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ3.50 కోట్లుతో ఇందిరమ్మ కాలనీ, నాయుడు కాలనీలు గిరిజన గ్రామాలను తలపించేవిగా ఉన్న ఈ కాలనీలను ఎమ్మెల్యే సారథ్యంలో త్రాగునీరు, మురుగు కాలువలు నిర్మాణాలు, సిసిరోడ్లు చూసి కాలనీవాసులు పాలాభిషేకం చేయడానికి సిద్ధ పడుచున్నారు. ఇందిరమ్మ కాలనీ నిర్మాణం జరిగిన నుండి అభివృద్ధికి నోచుకోక నానా అవస్థలు పడుచున్న సమయంలో గడపగడపకు వెళ్ళి అక్కడ సమస్యలపై స్పంధించి పలు అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.30 కోట్లుతో బొబ్బిలి ప్రధాన మెయిన్ రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టారు. రూ.30 కోట్లుతో రైల్వే కూడలి నుంచి దాడితల్లి కాలనీ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపారు. మంజూరైన వెంటనే వాటి పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారు. దశాబ్ధాలు నుంచి పట్టణంలో మంచి నీరుకు ఇంటి ముందు కుళాయిలతో పడిగాపులు కాచిన రోజులు కొద్దిలో నివారించేందుకు ఏషియన్ నిధులతో రూ.93 కోట్లు రూపాయులతో పట్టణంతో మంచినీటి ట్యాంకులు నిర్మాణం, కుళాయిలు వేసేందకు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 10 సంవత్సరాలుగా రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోతే నష్టానికి టెండర్ వేసి పనులు చేపట్టి పూర్తి చేస్తున్న శంబంగి సోదరులదేనని చెప్పవచ్చు. పట్టణపరిధిలో శంబంగి సోదరుడు వేణుగోపాలనాయుడు, మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు కృషితో పట్టణం అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని పలువురు చెబుతున్నారు.

## ఎ.ఎం.సి ఛైర్మన్ కుటుంబానికి ఎంపీ, ఎమ్మెల్యే భరోసా



**వేపాడ, నవంబర్ 17 ప్రభాతవార్త :**

మండలంలోని నీలకంఠరాజపురం గ్రామానికి చెందిన కొత్తవలస మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ మూకల కస్తూరి కుటుంబాన్ని ఎం.పి ఎం.వి.వి సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎ.ఎం.సి ఛైర్మ న్ మూకల కస్తూరి భర్త వైసిపి సీనియర్ నాయకులు మూకల అప్పల సత్యనారాయణ ఈ నెల 10న అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. అలాగే ఎం.పి, ఎమ్మెల్యేలు మార్కెట్‌కమిటీ ఛైర్మన్ పిల్లలు చదువుపై ఆరా తీశారు. ఇటువంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ పరామర్శలో ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, డిసిసిబి ఛైర్మన్ వేచలపు వెంకట చినరాము నాయుడు, కూరాకుల సూర్యారావు, మెరపల సత్యనారాయణ, వేచలపు రామ్మూర్తి నాయుడు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులను ధగా చేసిన జగన్ సర్కార్



**గరివిడి, నవంబర్ 17 ప్రభాతవార్త :**

రైతులను దగా చేసిన జగన్మోహన్‌రెడ్డి సర్కార్‌ని గద్దె దించేటంత వరకు తెలుగురైతు ఆధ్వర్యంలో పోరాటం ఆగదని రాష్ట్ర తెలుగు దేశంపార్టీ తెలుగు రైతు అద్యక్షులు శ్రీనివాసల రెడ్డి హెచ్చరించారు. రైతు బతుకు ఛిద్రం చేసిన జగన్ ప్రభుత్వాన్ని రైతన్నలే దించేందుకు సన్నద్ధమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర తెలుగు రైతు సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారశైలిపై విరుచుకుపడ్డారు. రైతుకు బీమా లేదు బతుకు దీమా లేదన్నారు. వడ్డీలేని రుణంలేదు, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు లేవ న్నారు. దగ్గా పడ్డ రైతుని ఆదుకున్న తెలుగు దేశం ప్రభుత్వం హయాంలోనే ఆయన స్పష్టం చేశారు. జిల్లా తెలుగుదేశం రైతు అద్యక్షులు పైల బలరాం, జిల్లా తెలుగు రైతు ప్రతినిదులు, రాష్ట్ర తెలుగు రైతు ప్రదాన కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొని జగన్ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. ప్రజావ్యతి రేకతను మూటగట్టుకున్న వైకాపా ప్రభుత్వం గద్దెదిగే రోజులు అసన్నమయ్యాయని వారు ఆరోపించారు. రైతు కంట కన్నీరు ఒలికించే ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని వీరు హెచ్చరించారు.

## 19న ఎన్.హెచ్ 26 విస్తరణ పనులు



**గజపతినగరం, నవంబర్ 17 ప్రభాతవార్త :**

ఈ నెల 19న గజపతినగరం పట్టణ పరిధిలో 26న నెంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టేందుకు సంబందిత అధికారులు సన్నద్ధమవుతున్నారని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. గురువారం ఆయన ఎంపిడిఒ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో రహదారి విస్తరణ పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విస్తరణ పనులు సమయంలో ఎటువంటి రహదారులకు తావు లేకుండా చూడాలన్నారు. వ్యాపారులు, దుకాణాల యజమానుల విస్తరణ పనులకు తమవంతు సహకారం అందివ్వాలన్నారు. ఈ కార్య్కమంలో సి.ఐ లెంక అప్పలనాయుడు, ఎస్.ఐ సి.హెచ్.గంగరాజు, ఎంపిడిఒ కె.కిశోర్‌కుమార్, ఉపతహశీల్దార్ సత్యనారాయణ, మండల ఇంజనీరు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రోజాకు శుభాకాంక్షలు తెలిపిన రేగాన



**నెల్లిమర్ల, నవంబరు 17 ప్రభాతవార్త :**

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజాకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు గురువారం నేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రోజా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె స్వగ్రామం తిరుపతి జిల్లా పుత్తూరు మండలం గాజుల మన్యం గ్రామానికి రేగాన గురువారం వెళ్లి ఆమెకు పుష్పగుచ్చం అందజేసి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రేగానతో పాటు ఎపి టూరిజం ఇడి మల్‌రెడ్డి, తిరుపతి డివిఎం గిరిధర్‌రెడ్డి, మేనేజర్ రోషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం

వార్త

25 Glorious years

శుక్రవారం, 18 నవంబర్ 2022

## మీ ఇల్లు అయితే ఇలాగేనా..?

### – తడిసి ముద్దవుతున్న నగరపాలకసంస్థ కార్యాలయం



**విజయనగరం, కార్పొరేషన్, నవంబర్ 17 ప్రభాతవార్త :**

విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో వాటర్‌ట్యాంకు పైపు లీకు అవడంతో నీరు వృధాగా పోతోంది. దీనికితోడు కార్యాలయం భవనం నీటితో తడిసి ముద్దై బీటలు వారుతోంది. మీ ఇల్లు అయితే ఇలాగే ఉంచుతారా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి ఛాంబర్ వెనుక భాగం గత కొన్ని రోజులుగా పైపు లీకు అవుతున్న విషయాన్ని ఉద్యోగులు గుర్తించకపోవడం దారుణం. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ భవనం పైపులీకుతో శిథిలమవుతున్నా ఉద్యోగులు కనీసం పట్టించుకోక పోవడం శోచనీయమని పలువురు వాపోతున్నారు. కార్యాలయం ఆవరణ వెనుకభాగం నీటితో నాచు పట్టడంతో అటువైపు వెళ్ళే ఉద్యోగులు జారిపడి కిందపడుతున్నారు. అటెండర్ దగ్గర నుంచి కమీషనర్ వరకు ప్రతీరోజూ కార్యాలయంలోనే కొలువు తీస్తున్నప్పటికీ ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదు. ఇప్పటికైనా అధికారులు పైపులీకును అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## 'నాడు-నేడు'లో హాస్టళ్లకు మరమ్మతులు..!

### – జిల్లా బిసి సంక్షేమాధికారి యశోధనరావు



**విజయనగరం కలెక్టరేట్, నవంబర్ 17 ప్రభాతవార్త :**

జిల్లాలోని వివిధ ప్రాంతాలలో శిధిలావస్థకు చేరిన వెనుకబడిన వసతిగృహాల మరమ్మతు పనులకు 'నాడు నేడు' కింద ప్రతిపాదనలు పంపినట్లు జిల్లా బి.సి సంక్షేమ శాఖాధికారి ఎం.యశోధనరావు తెలిపారు. దత్తిరాజేరు, ఎం.ఎస్.ఆర్.పురం, ఎ.వి.పురం, భోగాపురం, కలవచర్ల, బొబ్బిలి, బాడంగి, రావాడ, చీపురుపల్లి, గజపతినగరం, కొత్తవలస, అలుగోలులో ప్రి మెట్రిక్ హాస్టల్ భవనాలకు మరమ్మతు పనులు చేపట్టనున్నామన్నారు. గురువారం 'ప్రభాతవార్త'తో ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత పరంగా రెండు దశలలో ఈ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. 50 మందికి పైగా ఉన్న వసతిగృహాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి వీటి పనులు చేపడతామన్నారు. రెండో దశలో మిగిలిన వాటికి మరమ్మతు పనులు చేయనున్నామన్నారు. జిల్లాలో ఉన్న 58 బిసి హాస్టళ్లలో మొత్తం 3480 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారని, వీటిలో ప్రీ మెట్రిక్ హాస్టళ్లు 38 ఉండగా వాటిలో 31 బాలురు,7బాలికల హాస్టళ్లు ఉన్నాయన్నారు.అలాగే మొత్తం 15 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో బాలురుకు 8,బాలికలకు 7 హాస్టళ్లు ఉన్నాయన్నారు. 3,4తరగతుల విద్యార్థులకు రూ.వెయ్యి,5నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 1250 రూపాయలను మెస్ ఛార్జీల కింద చెల్లిస్తున్నామన్నారు. అలాగే ఇంటర్ నుండి పి.జి వరకు చదువుతున్న విద్యార్థులకు 1400రూపాయలను ఇస్తున్నామన్నారు. 3నుండి 6తరగతుల విద్యారులకు కాస్మెటిక్ ఛార్జీల కింద బాలురకు రూ.110, బాలికలకు రూ.130, 7నుండి 10వ తరగతి విద్యార్థులలో బాలురుకు 155 రూపాయలు, బాలికలకు 160 రూపాయలను చెల్లించడం జరుగుతోందన్నారు. ఆయా హాస్టళ్లలో ప్రతినెలా హెల్త్ చెకప్ నిర్వహించడం జరుగుతుందని, రెండు నెలలకోసారి తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా 9,10 తరగతుల విద్యార్థుల కోసం ట్యూటర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే జగనన్న విద్యాదీవెన పథకం కింద ఇప్పటి వరుక బిసిలు నుండి 3, ఇబిసి కేటగిరీలో 2 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. కుటుంబంలో ఒక్కరికి ఈ పథకం ద్వారా అవకాశం ఉంటుందని, ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అభ్యర్థుల వార్షికాదాయం రూ.8లక్షలలోపు ఉండాలన్నారు. ఈ మేరకు తమకు అందిన దరఖాస్తులను స్క్రూటినీ చేసి ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. అర్హులైన విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందన్నారు. 1నుండి 100లోపు ర్యాంకు కలిగిన విద్యాసంస్థలలో పూర్తిగా ఉచిత విద్య లభిస్తుందని, 101 నుండి 200 ర్యాంకు కలిగిన ప్రపంచ స్థాయి విద్యాసంస్థలలో విద్యాభ్యాసం కోసం 50 శాతం రాయితీ లేదా 50లక్షల రూపాయలకు తగ్గకుండా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు గుర్తింపు పొందిన కళాశాలల్లో ఇంటర్ సమాంతర కోర్సుల నుంచి పిజి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల సాలీన ఆదాయం 2.50 లక్షల లోబడి ఉన్న ప్రతీ వెనుకబడిన తరగతులకు, ఆర్థికంగా వెనుకబడిన తరగుతులు, కాపు కులానికి చెందిన విద్యార్థినీ విద్యార్థులకు విద్యాదీవెన, జగనన్న వసతిదీవెన ద్వారా నగదు చెల్లించడం జరుగుతుందన్నారు. అయితే తప్పనిసరిగా 75 శాతం హాజరు కలిగి ఉండాలని సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్ ద్వారా వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఈ మేరకు 2021-22 సంవత్సరానికిగాను బి.సి విద్యార్థినీ విద్యార్థులకు 81.64 కోట్లు, ఇ.బి.సి విద్యార్థినీ విద్యార్థులకు 6.68 కోట్లు, కాపు విద్యార్థినీ విద్యార్థులకు 2.26 కోట్లు ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయన్నారు.

## సహకార నిధి ద్వారా రూ.75 కోట్లు డిపాజిట్ల సేకరణ లక్ష్యం

### –డీసీసీబీ సీఈఓ కెంబూరు జనార్థన



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 17 ప్రభాతవార్త :**

జిల్లాలో సహకార నిధి ద్వారా 75 కోట్ల రూపాయల డిపాజిట్లను సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణధికారి కెంబూరు జనార్థన అన్నారు. డిపాజిట్ల సేకరణపై బ్రాంచి మేనేజర్లు ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. గురువారం సాయంత్రం బ్రాంచిమేనేజర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన సహకార నిధి డిపాజిట్ల సేకరణ పథకాన్ని ప్రారంభించామన్నారు. ఇంతవరకు 50 లక్షల రూపాయలను డిపాజిట్లను సేకరించామన్నారు. మార్చి నెలాఖరులోగా 75 కోట్ల రూపాయల డిపాజిట్ల సేకరణ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఇందుకు బ్రాంచి మేనేజర్లు సన్నద్ధం కావాలని, డిపాజిట్ల సేకరణపై ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఈ డిపాజిట్ల సేకరణ పరిమితి కాలపు ఆఫర్ మాత్రమేనని జనార్థన అన్నారు. 999 రోజుల కాలవ్యవధి డిపాజిట్లపై 8 శాతం వడ్డీ ఇవ్వగా, సీనియర్ సిటిజన్లకు 8.25 శాతం వడ్డీ ఇస్తామని చెప్పారు. ఖాతాదారులకు డీసీసీబీ అందిస్తున్న సరికొత్త పథకమైన సహకార నిధి గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డిజిఎం కె.వి.వి.ఆర్.ఎన్.సత్యనారాయణ (వాసు) తదితరులు పాల్గొన్నారు.

18-11Pg10:Layout 1 11/18/22 12:24 AM Page 1



# ఆట



# సంజూడౌట్.. శ్రేయాస్ ఇన్

## నేడు కివీస్‌తో మొదటి టి20 మ్యాచ్

**వెల్లింగ్టన్:** మూడు టి20ల సిరీస్‌లోభాగంగా తొలి టి20ని న్యూజిలాండ్ జట్టుతోఆడేందుకు సిద్ధం అవుతోంది. టి20 సిరీస్‌కోసం భారత జట్టులో కొందరు బ్యాటర్లు ఆస్ట్రేలియానుంచి న్యూజిలాండ్‌కు చేరుకున్నారు. ఇక సంజూ శాంసన్, శుభమన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లతోపాటు మరికొందరు యువప్లేయర్లు భారత్‌నుంచి కివీస్‌చేరారు. ఈ క్రమంలోమూడు టి20ల సిరీస్‌లోభాగంగా తొలి 20 జరుగుతోంది. ప్రపంచకప్ సాధిస్తాడని ఏరికోరి తెచ్చుకున్న రోహిత్‌శర్మయ టీమిండియా కెప్టెన్‌గా టి20 కప్‌లో నిరాశపరిచాడు. ఈసిరీస్‌లో కెప్టెన్గఆ నిరూపించుకునేందుకు హార్థిక్‌కు ఇది సరైన వేదిక. ఐపిఎల్‌లో గుజరాత్ టైటాన్స్ ఆడుతున్న తొలిసీజన్‌లోనే ఛాంపియన్‌గా నిలిపాడు. ఇక ఐర్లాండ్‌తో జరిగిన టి20 సిరీస్‌లోకూడా కెప్టెన్‌గా రాణించాడు. ఐపిఎల్‌ప్రదర్శనను బట్టి కెప్టెన్‌గా నూరుమార్కులువేయలం, ఐపిఎల్‌లోరాణించి టీమిండియాతరపున ఫెయిల్ అయిన వారిజాబితాకూడా ఎక్కువే ఉంది. అయితే ఈసారి హార్థిక ఐర్లాండ్ లాంటి చిన్నజట్టుకాకుండా న్యూజిలాండ్‌లాంటి బలమైన జట్టుతో జరిగే టి20 సిరీస్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. సక్సెస్ అయితే 2014 టి20ప్రపంచకప్‌లో భారత్‌ను నడిపించే కెప్టెన్లరేసులో ఉంటాడు. ఇక తొలి టి20లో స్టార్ వికెటర్ సంజూశాంసన్ డౌటే. వికెట్‌కీపర్‌గా రిషబ్ పంత్ బరిలోకి వస్తున్నాడు. ఓపెనర్‌గా ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్‌లు ఉంటారని అంచనా. ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్‌సుందర్, సూర్యకుమార్, హార్థిక్ పాండ్యా శ్రేయస్ అయ్యర్ చాహల్‌లతోపాటు పేస్‌త్రయం అర్షదీప్‌సింగ్, భువనేశ్వర్‌కుమార్, హార్షల్‌పటేల్‌లు ఉన్నారు. ఈక్రమంలో సంజూశాంసన్‌తోపాటు దీపక్ హుడాకు కూడా చోటు దక్కే ఛాన్స్‌లేదు.



# శ్రీలంక క్రికెటర్ గుణతిలకకు బెయిల్

**సిడ్నీ:** అత్యాచారంకేసులో అరెస్టు అయిన శ్రీలంక క్రికెటర్ దనుష్క గుణతిలకకు భారీ ఊరట లభించింది. షరతులతోకూడిన బెయిల్‌ను సిడ్నీకోర్టు మంజూరుచేసింది. సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. టి20 ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియాకు వచ్చిన గుణతిలక డేటింగ్ యాప్ ద్వారా పరిచయం అయిన మహిళపై అత్యా చారంచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ మహిళ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సిడ్నీపోలీసులు గుణతిలక హోటల్‌కువచ్చి అరెస్టుచేసారు. గత 11రోజులుగా జైలులోనే ఉండగా బెయిల్ ఇచ్చేందుకు స్థానికకోర్టు నిరాకరించింది. దానితో గుణతిలక ఉన్నతన్యాయస్థానాన్ని కోరాడు. శ్రీలంక క్రికెట్‌బోర్డు కూడాజోక్యంచేసుకోవడంతో 11రోజులతర్వాత షరతులతోకూడిన బెయిల్ లభించింది. కేసు పూర్తయ్యేంతవరకూ దేశం విడిచి వెళ్లరాదని, 1.50 లక్షల ఆస్ట్రేలియన్‌డాలర్లు జరిమానాతోపాటు పాస్‌పోర్టును కూడా స్వాధీనంచేసుకుంది. రెండు రోజులకోసారి పోలీసులకు రిపోర్టుచేయాలని, సోషల్‌మీడియాజోలికి వెళ్లవద్దని ఆదేశించింది. రాత్రి తొమ్మిదినుంచి ఉదయం ఆరుగంటలవరకూ గుణతిలకపై నిఘా ఉంటుందని, తనపై ఫిర్యాదుచేసిన మహిళతో ఎలాంటి కాంటాక్ట్‌పెట్టుకోకూడదని హెచ్చరించి తదుపరి విచారణ జనవరి 12వ తేదీకి వాయిదావేసింది. టి20 ప్రపంచకప్‌నుంచి లీగ్‌దశలోనే వైదొలిగిన శ్రీలంకజట్టు స్వదేశానికి వెళుతున్నతరుణంలో నవంబరు ఆరున దనుష్క గుణతిలకను సిడ్నీపోలీసులు అరెస్టుచేసారు. దీనితో గుణతిలకను అక్కడే వదిలేసిన శ్రీలంకజట్టు స్వదేశానికిరాగా అన్నిఫార్మాట్లనుంచి శ్రీలంక క్రికెట్‌బోర్డు సస్పెండ్‌చేసింది. గతంలోకూడా నార్వేమహిళపై అత్యాచారంచేసినట్లు ఆరోపణలు రావడంతో శ్రీలంకబోర్డు ఆరుమ్యాచ్‌లునిషేధించింది.

### మరడోనా హ్యాండ్ ఆఫ్ గాడ్ బంతికి

# వేలంలో రూ.19.5 కోట్లు!



**బ్యూనస్ ఏరీస్:** అర్జంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం డిగో మరడోనా అనగానే ముందు గుర్తుకొచ్చేది హ్యాండ్‌ఆఫ్ గాడ్ గోల్. ఆనాడు మరడోనా హ్యాండ్‌ఆఫ్ గాడ్‌గోల్ కొట్టిన బంతికి తాజాగా నిర్వహించిన వేలంలో కళ్లుచెదిరే మొత్తానికి అమ్ముడుపోయింది. లండన్‌లో నిర్వహించిన వేలంలో ఆ బంతి అక్షరాల 19.5 కోట్లధరకు అమ్ముడైంది. అయితే ఇంతకాలం ఆ బంతి అప్పటి మ్యాచ్‌కు రిఫరీగా వ్యవహరించిన అలీబిన్‌నాసర్(ట్యునీసియా)వద్దనే ఉంది. తాజాగా వేలానికి పెట్టడంతో భారీ ధరకు అమ్ముడుపోయింది. 1986 సాకర్ వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన క్వార్టర్‌ఫైనల్‌మ్యాచ్‌లో మరడోనా రెండుగోల్స్‌చేసాడు. అందులో ఒక గోల్‌ను చేతితో కొట్టడం అధికారులెవరూ గుర్తించలేదు. తర్వాత మరడోనా కొట్టిన ఆగోల్ హ్యాండ్ ఆఫ్‌గాడ్ గోల్‌గా ప్రసిద్ధిచెందింది. ఈగోల్ అప్పట్లో వివాదాస్పదమైనా మరడోనా తన ఆటతో అర్జంటీనాను విశ్వవిజేతగా నిలపడంతో అందరూ ఆ వివాదాన్ని మరిచిపోయారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన వేలంలోకూడా 1986 ఫిఫా వరల్డ్‌కప్‌లో మరడోనా ధరించిన జెర్సీకి భారీ మొత్తం వచ్చింది. ఇంగ్లండ్‌తోమ్యాచ్‌ముగిసాకా మరడోనా తన జెర్సీని ఇంగ్లండ్‌ప్లేయర్ స్టీవ్ హాడ్స్‌కు అందించాడు. దాచుకున్న హాడ్జ్ ఏప్రిల్‌నెలలో సోతీబై అనే ఆన్‌లైన్‌వేలం సైట్‌లో అమ్మకానికిపెట్టగా ఒక అజ్ఞాతవ్యక్తి 71 లక్షల పౌండ్లకు కొనుగోలుచేసాడు.




# వన్డేలో ఇంగ్లండ్‌కు ఘోరపరాజయం

## 3.1 ఓవర్లు ఉండగానే ఆసీస్‌జట్టు గెలుపు

**అడిలైడ్:** ఆస్ట్రేలియాతో వన్డే మ్యాచ్‌లకు సిద్ధం అయిన టి20 ప్రపంచకప్ విజేత ఇంగ్లండ్‌కు వన్డే తొలిమ్యాచ్‌లో ఓటమి ఎదురయింది. తొలి వన్డేలోనే ఆస్ట్రేలియా జట్టు ఆరువికెట్ల తేడాతో విజయంసాధించింది. ఇంగ్లండ్ బ్యాటర్ డేవిడ్‌మలాన్ క్లాస్ ఇన్నింగ్స్ వృధా అయింది. ఇంగ్లండ్ విదించిన 297 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్‌జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 3.1 ఓవర్లు మిగిలి ఉండగానే సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో 1:0తో ఆధిక్యంలో నిలిచింది. డేవిడ్‌మలాన్‌సెంచరీ వృధా అయింది. మలాన్ ఈ మ్యాచ్‌లో 128 బంతుల్లో 12ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 134 పరుగులుచేసాడు. 287పరుగుల ఛేదనలో ఆసీస్ ఓవర్లు మిగిలి ఉండగానే ఇంగ్లండ్‌ను చిత్తుచేసింది. కంగారూ బ్యాటర్లు డేవిడ్ వార్నర్ 86 పరుగులచేసాడు.

పదిఫోర్లు ఒకసిక్స్‌కూడా సాధించాడు. స్టీవ్‌స్మిత్ 78 బంతుల్లో తొమ్మిదిఫోర్లు, ఒకసిక్సర్‌తో 80 పరుగులుచేసాడు. దీనికతోడు ట్రావిస్ హెడ్‌కూడా 69 పరుగులుచేసాడు. 57 బంతుల్లో పది ఫోర్లు ఒకసిక్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. అలెక్స్ కేరీ కూడా 28 బంతుల్లోమూడుఫోర్లతో 21 పరుగులుచేసాడు. కామరెనూన్‌గ్రీన్ 20 పరుగులుచేసి జట్టు విజయంలో తమ పాత్రను నిలబెట్టుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో డేవిడ్ విల్లీ రెండు వికెట్లు, క్రిస్‌జోర్డా లియామ్ డాసన్ చెరోవికెట్‌తీసారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 287 రుగులుచేసింది. డేవిడ్‌మలాన్ క్లాస్ ఇన్నింగ్స్ సెంచరీ జట్టుకు మంచి స్కోరు అందించింది. చివరిలో డేవిడ్ విల్లీ 34పరుగులుచేసి నాటౌట్‌గానిలిచాడు. ఇద్దరుమినహా జట్టులో ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు. ఆడమ్‌జంపా, ఇంగ్లండ్ కొత్త కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తలో మూడు వికెట్లుతీసారు. మిచెల్‌స్టార్క్, మార్కస్ స్టొయినిస్ చెరోవికెట్ పడగొట్టారు.



# ఉప్పల్‌స్టేడియంలో మరో అంతర్జాతీయ మ్యాచ్?

**న్యూఢిల్లీ:** హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్‌గాంధీ స్టేడియం మరో అంతర్జాతీయ మ్యాచ్‌కు అతిథ్యం ఇస్తోంది. బిసిసిఐ ఈమేరకు చర్చలుకూడాజరిపారు. టి20 ప్రపంచకప్ ముందు హైదరాబాద్‌వేదికగా భారత్‌ఆస్ట్రేలియా మధ్య టి20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ టికెట్లకోసం భిమానులు ఎగబడి తొక్కిసలాటకూడా జరిగింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి మాచ్చినెలలో బోర్డర్ గవాస్కర్‌సిరీస్‌కోసం భారత్‌కు ఆసీస్‌జట్టు వస్తోంది. ఈ సిరీస్‌లోభాగంగా నాలుగు టెస్టులు జరుగుతాయి. అందులో ఓమ్యాచ్‌కు ఢిల్లీ వేదికగా నిలవడం ఖాయం. మిగిలిన మ్యాచ్‌లకోసం అహ్మదాబాద్,ధర్మశాల, నాగ్‌పూర్, చెన్నై, హైదరాబాద్ రేసులో ఉన్నాయి. ధర్మశాలలో ఇప్పటివరకూ ఒకే ఒక్క టెస్టుమ్యాచ్ జరిగింది. 2017 మార్చిలో ఆస్ట్రేలియాతో ఒకే మ్యాచ్‌జరిగింది.ఐదేళ్లక్రితం హైదరాబాద్‌లో శ్రీలంకతో టీమిండియా టెస్టుమ్యాచ్ ఆడింది. రొటేషన్‌పద్ధతిలో ఈసారి ఢిల్లీలో ఒకసారి మ్యాచ్ ఖచ్చితంగా ఆడాల్సి ఉంటుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లోభాగంగా ఈసిరీస్ జరుగుతుండగా ఈ టోర్నీ ఫైనల్‌కు భారత్‌చేరాలంటే ఆసీస్‌ను 4:0తో క్లీన్‌స్వీప్‌చేయాల్సి ఉంటుంది. అయితే హెచ్‌సిఎలో ఉన్న వివాదాలతోపాటు టి20 మ్యాచ్ వైఫల్యంతో ఈసారి ఈమ్యాచ్ డౌటేనని చెపుతున్నారు.

# నా సక్సెస్‌కు కారణం భార్య సపోర్ట్



## నంబర్‌వన్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్

**వెల్లింగ్టన్:** క్రికెటర్‌గా తాను సాధించే విజయాలవెనుక తన సతీమణి దేవిషా శెట్టి ప్రోత్సాహమేనని టి20ప్రపంచ నంబర్‌వన్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. తన భార్యే తనను ముందుకు నడిపిస్తోందని సోషల్‌మీడియాలో అన్నాడు. దేవిషాశెట్టి జన్మదినం కావడంతో ఇన్‌స్టావేదికగా తన శుభాకాంక్షలు తెలిపాడు. ప్రస్తుతం కివీస్ పర్యటనలో ఉన్నసూర్య సతీమణి దేవిషాతో అక్కడికివెళ్లాడు. ప్రాక్టీస్ అనంతరం అక్కడి టూరిస్టుప్రాంతాల్లో ఎంజాయ్‌చేస్తున్నాడు. తనభార్యే తన ప్రపంచమని నాసమస్యలన్నింటికీ ఆమే పరిష్కారమని తనను నిరంతరం మోటివేట్‌చేస్తూ ముందుకు నడిపిస్తుందని పోస్టుచేసాడు. ఆటపై ఫోకస్‌పెట్టేలా, పొగరు తలకెక్కకుండా నిరంతరం తనను పర్యవేక్షిస్తున్నదని అందుకే రాణించగలుగుతున్నట్లు సూర్యకుమార్ అన్నాడు. ఆమె నాకు భార్యగా దొరకడం నేనుచేస్తున్న అదృష్టం అని సూర్య తన ఇన్‌స్టాపోస్టులో వెల్లడించాడు.

# ఇక అన్ని ఫోన్లకు ఒకే ఛార్జర్లు

**ముంబై, నవంబరు 17:** భారత్‌లో అప్పట్లో ఎక్కువగా నోకియా ఫోన్లు వాడేవారు. అప్పుడు ఛార్జర్లు ఒక రకంగా ఉండేవి. ఆ తర్వాత నోకియా ఛార్జర్‌ను మార్చింది. శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ ఎంట్రీతో ఛార్జర్ మళ్లీ మారింది. ఇక ఆపిల్ ఫోన్ ఛార్జరు కూడా డిఫరెంట్‌గా ఉంటుంది. తాజాగా ఇప్పుడు సీపోర్ట్ చార్జర్లు వస్తున్నాయి. దీంతో మనం అనుకోకుండా ఎక్కడికైనా వెళ్తే అక్కడ మన ఫోన్ సరిపోయే ఛార్జర్ దొరకడం లేదు. దీంతో అడప్టర్ కొనాల్సి వచ్చేది. అయితే ప్రతి కంపెనీ ఛార్జర్ ఒకేవిధంగా ఉంటే ఎలాగుటుంది అని ఇప్పుడు అదే దిశగా మొబైల్ పరిశ్రమ పయణిస్తుంది. యూనిఫాం ఛార్జింగ్ పోర్ట్‌ని తయారుచేయడానికి స్మార్ట్‌ఫోన్ కంపెనీలు, పరిశ్రమ సంస్థలు సన్నాహాలు చేసినట్లు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాక తెలియచేసింది. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు, పరిశ్రమల శాఖతో మంత్రిత్వ శాఖ సమావేశంలో దీనికి సంబంధించి నిర్ణయం తీసుకుంది. ఇది వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తుంది. అన్ని పరికరాలకు ఒకే రకమైన ఛార్జర్‌ని ఇవ్వడం వల్ల వినియోగదారులు సౌకర్యంగా ఉంటుంది. స్మార్ట్‌ఫోన్‌లు, బ్లూటూత్ ఇయర్‌బడ్‌లు, బ్లూటూత్ హెడ్‌ఫోన్‌లు లేదా పవర్ బ్యాంకులతో సహా టాబ్లెట్‌లు వంటి మరిన్ని పరికరాలను కలిగి ఉన్న వినియోగదారులు ఈ పరికరాలను ఛార్జ్ చేయడానికి వివిధ రకాల ఛార్జర్‌లను తమ వద్ద ఉంచుకోవాల్సి వచ్చేది. వినియోగదారులకు సమస్యలను దృష్టిలో ఉంచుకుని స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలు ఈ కొత్త నిబంధనను ఒకే రకంగ ఛార్జర్ తయారు చేయాల్సి ఉంటుంది.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల లోని బలహీన సంకేతాలతోపాటు వారాంతపు డెరివేటివ్స్ ఎక్స్‌పైరీ సూచీలపై ప్రభావంచూపింది. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా ఒడుదుడుకుల్లోనే కొనసాగాయి. చివరి అరగంటల్లో అమ్మకాలు జోరందుకొని నష్టాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 230.12 పాయింట్లు నష్టపోయి 61,750.60 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 76.25 పాయింట్లు క్షీణించి 18,343.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఎల్‌అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.57 వద్ద నిలిచింది. కిర్లోస్కర్ గ్రూప్‌నకు చెందిన కంపెనీలు గురువారం ఏడు శాతానికిపైగా లాభపడి యేడాది గరిష్టానికి చేరాయి. అత్యధికంగా కెఇఎల్, కెపిసిఎల్ వంటి షేర్లు చెరో 7శాతం, కిర్లోస్కర్ ఇండస్ట్రీస్ మూడు శాతం చొప్పున పుంజుకున్నాయి. టాటా మోటార్స్‌కు హరియాణా రోడ్డు రవాణా విభాగం నుంచి 1000 బస్సులకు ఆర్డర్ అందింది. అయినప్పటికీ ఈ షేరు 2శాతం క్షీణించి రూ.422.90 వద్ద స్థిరపడింది. బిపిసిఎల్ మాజీ చైర్మన్ అరుణ్ కుమార్‌ను ఓఎన్‌జిసి చైర్మన్‌గా ప్రభుత్వ నియామక కమిటీ ఎంపిక చేసింది. ఈ షేరు గురువారం 0.28శాతం పెరిగి 143.30 రూపాయల వద్ద నిలిచింది.




# వాణిజ్యం

## పెరిగిన పసిడి, తగ్గిన వెండి ధరలు..

**ముంబై, నవంబరు 17:** బులియన్ మార్కెట్లో ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్న విషయం విదితమే. తాజాగా బంగారం ధరలు స్వల్పంగా పెరగ్గా, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. దేశంలో 22 క్యారెట్లపై రూ.200, 24 క్యారెట్ల ధర రూ.210 మేర పెరిగింది. దేశీయంగా కిలో వెండి రూ.700 మేర తగ్గి రూ.62వేలుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.48,150, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,510గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల



ధర రూ.48వేలుగా, 24 క్యారెట్ల ధర రూ.52,360గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,700గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,210గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,410గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,050గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52.410గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర రూ.48వేలుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.52,360గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48వేలుగా ఉంది. 24 క్యారెట్ల ధర రూ.52,360గా ఉంది. విజయవాడ 22 క్యారెట్లు రూ.48వేలుగా ఉండగా, 24 క్యారెట్ల రూ.52,360గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.48వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,360గా ఉంది. ఢిల్లీలో వెండి ధర కిలో రూ.62 వేలు, ముంబైలో రూ.62వేలు, చెన్నైలో కిలో వెండి రూ.68,500, బెంగళూరులో రూ.68,500, హైదరాబాద్‌లో కిలో వెండి రూ.68,500, విజయవాడలో రూ.68,500, విశాఖపట్నంలో రూ.68,500లుగా కొనసాగుతోంది.

# మీడియా, వినోద రంగాల్లో వృద్ధి వేగవంతం

**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఇండియాలో మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమ వేగంగా వృద్ధి చెందుతుంది. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగం విలువ 2022లో యుఎస్‌డి 27-29 బిలియన్ల మధ్య ఉంటుందని ఒక నివేదిక అంచనా వేసింది. ఇది 2030 నాటికి యుఎస్‌డి 55-65 బిలియన్లకు వృద్ధి చెందుతుందని పేర్కొంది. మహమ్మారి సమయంలో కొన్ని ఎదురుదెబ్బలు చవిచూసిన పరిశ్రమ, కొవిడ్‌కు పూర్వపు వృద్ధిని అందుకుందని ఇండస్ట్రీ బాడీ సిఐఐ, బిసిజి సంయుక్త నివేదిక తెలిపింది. ఇంటర్నెట్ తక్కువ ధరకే దొరుకుతుండడం, దేశంలో స్మార్ట్ ఫోన్ వినియోగం భారీగా పెరగడంతో 2022తో డిజిటల్ వీడియో అండ్ గేమింగ్ విభాగం మీడియా వినియోగంలో 40శాతానికిపైగా పెరిగిందని నివేదిక వివరించింది. 2020-2022 మధ్య ఇండియా మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమ మొత్తంవృద్ధి యుఎస్‌డి 6బిలియన్లుగా అంచనా వేశారు. సబ్‌స్క్రిప్షన్ వీడియో ఆన్ డిమాండ్ సబ్‌స్క్రిప్షన్‌లు 2022లో 85-90 మిలియన్లకు పెరుగుతాయని నివేదిక అంచనా వేసింది. ఇది ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నప్పటికీ, మీడియా సంస్థలు, కంటెంట్ సృష్టికర్తలు వీక్షకులకు మరింత దగ్గరయ్యే దిశగా ఇప్పటికే ముందుకు సాగుతున్నారని పేర్కొంది.




# వడ్డీరేట్లు పెంచిన కోటక్ మహీంద్రా

**ముంబై, నవంబరు 17:** ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటైన కోటక్ మహీంద్రా బ్యాంకు లోన్ గ్రహీతలకు షాక్ ఇచ్చింది. వివిధ రుణ కాలవ్యవధి కోసం దాని మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్‌ని పెంచింది. అదే సమయంలో బెంచ్‌మార్క్ ఒక సంవత్సరం టేనర్ రేటును 20 బేసిస్ పాయింట్లు తగ్గించింది. కోటక్ మహీంద్రా బ్యాంకు వెబ్‌సైట్‌ప్రకారం, పెంచిన ఎంసిఎల్‌ఆర్ రేట్లు అమల్లోకి వచ్చాయి. బ్యాంకు బేస్ రేట్ 7.40శాతానికి పెరిగింది. మార్జినల్ కాస్ట్ ఓవర్‌నైట్ వ్యవధికి ఫండ్స్ ఆధారిత లెండింగ్ రేటు 7.80శాతం ఉండగా, నెల కాలవ్యవధికి 8.05శాతం, 3 నెలల కాలవ్యవధికి 8.20శాతం, 6నెలల కాలవ్యవధికి 8.40శాతం, ఒక సంవత్సరం కాలవ్యవధి 8.55శాతం, రెండు సంవత్సరాల ఎంసిఎల్ ఆర్ ఇప్పుడు 8.85శాతంగా ఉంది. ఎంసిఎల్‌ఆర్ రేట్లను పెంచడంతో పాటు కోటక్ మహీంద్రా బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచింది. రూ.2 కోట్ల కంటే ఎక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది.




# ఉద్యోగులకు చుక్కలు చూపిస్తున్న మస్క్

**వాషింగ్టన్, నవంబరు 17:** ఎలాన్ మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన తర్వాత, సంస్థ ఉద్యోగులకు కంటి మీద కునుకులేకుండా అయింది. దాదాపు సగం మంది ఉద్యోగులను ఆయన పీకిపారేశారు. దీంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం మొత్తం పడింది. అంతేకాకుండా దీనికి అదనంగా అద్భుతమైన, అసాధారణ పనితీరు చూపించాలంటూ ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశారు. ట్విట్టర్ 2.0ను నిర్మించేందుకు ఉద్యోగులు ఎంతో కష్టపడి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. లేదంటే మూడు నెలల పాటు వారికి ఎటువంటి వేతనాలు చెల్లించేది లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు ఉద్యోగులకు ఇ-మెయిల్ పంపించారు. ట్విట్టర్ 2.0 ఆవిష్కరణకు, ఎంతో పోటీతో కూడిన ప్రపంచంలో విజయవంతంగా రాణజంచేందుకు మనం ఎంతో కష్టపడాలి. దీని కోసం ఎక్కువ గంటల పాటు, ఉత్సాహంతో పనిచేయాలి. ప్రత్యేకమైన పనితీరుతోనే దీన్ని అధిగమించగలం. ట్విట్టర్ ఇంజినీరింగ్ ఆధారితంగా పనిచేసే ప్లాట్‌ఫామ్‌గా ఉండాలి. డిజైన్, ఉత్పత్తుల మేనేజ్‌మెంట్ ఎంతో కీలకం. కొత్త ట్విట్టర్‌లో భాగంగా కావాలని మీరు కచ్చితంగా భావిస్తుంటే కింద ఉన్న లింక్‌పై యస్ అని క్లిక్‌చేయండి. సాయంత్రం 5 గంటలవరకు యస్ చెప్పనివారికి మూడు నెలల పాటు తొలగింపు ఉంటుంది అంటూ మస్క్ ఇ-మెయిల్‌లో తెలిపారు. అసాధారణ పనితీరుతో కూడిన ప్రతిభావంతులను అట్టి పెట్టుకుని, ట్విట్టర్‌ను సరికొత్తగా తీర్చిదిద్దే సంకల్పంతో మస్క్ ఉన్నట్లు కనిపిస్తోంది.



# కొత్త సిమ్ కార్డులకు యాక్టివేషన్‌లో మార్పులు

**ముంబై, నవంబరు 17:** ఎస్ఎంఎస్‌ల మోసాలను నివారించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) షార్ట్ మెసేజ్ సర్వీస్ సేవలకు సంబంధించి కొత్త నిబంధనను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాతో పాటు టెలికం ఆపరేటర్లను సిమ్ మార్పిడి లేదా అప్‌గ్రేడ్ ప్రక్రియలో ఎస్ఎంఎస్ సౌకర్యాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. కొత్త సిమ్ కార్డులను యాక్టివేట్ చేసిన తర్వాత 24 గంటల పాటు ఎస్ఎంఎస్ సేవలు నిలిపివేయాలని సూచించింది. కొత్త నిబంధన ప్రకారం, సిమ్ కార్డు లేదా నంబర్‌ను మార్చమని రిక్వెస్ట్ వచ్చిన తర్వాత, టెలికం ఆపరేటర్లు, కస్టమర్లకు అభ్యర్థనకు సంబంధించిన నోటిఫికేషన్‌ను కూడా పంపాలి. సిమ్ కార్డ్ హోల్డర్ ఐవిఆర్ఎస్ కాల్ ద్వారా ఈ అభ్యర్థనను మరింత ధృవీకరించాలి. కస్టమర్ ఏదైనా సమయంలో సిమ్‌కార్డు అప్‌గ్రేడ్ అభ్యర్థనను తిరస్కరిస్తే, వెంటనే దీన్ని నిలిపివేయాలి. సిమ్ స్విచ్ స్కామ్‌లు, ఇతర సంబంధిత సైబర్ నేరాలను తగ్గించేందుకు టెలికం శాఖ ఈ కొత్త మార్గదర్శకాలు అమల్లోకి తెచ్చింది. వీటిని అమలు చేసేందుకు టెలికం సర్వీస్ ప్రొవైడర్లకు 15 రోజుల గడువు కూడా ఇచ్చింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.